భారతి

మాసపత్రిక



సంపాదకుడు

శివలెంక శంభుప్రసాద్

జనవరి **1964**

సంపుటము 41 : : సంచిక 1

విడిపత్రిక వెల ఒక రూపాయి

విషయానుక్రమణిక

జనవరి 1964

స్వ విషయము

ఇది "భారతి"కి కొత్త సంవత్సరము. ఇప్పుడు నలుబదియొకటవ సంవత్సరము ఆరంభమగుచున్నది. మాస పత్రికగా ప్రత్యేకతను సంపాదించుకున్నది. ఆంధ్ర సాహిత్యములో అన్ని శాఖల రచనలకు నిలయమై, కేవలము తాత్కాలిక ప్రయోజనము గలదిగాకాక, శాశ్వత ప్రయోజనముగలదిగా ప్రతిష్ఠ తెచ్చుకున్నది. ఆ ప్రతిష్ఠను నిలుపుకొనుటకు యథాశక్తిని సాహిత్యసేవ చేయుటకు సర్వవిధముల ప్రయత్నించుచున్నది. ఈ ప్రయత్నములో సహకరిస్తూవున్న రచయితలకు మా కృతజ్ఞత తెలుపుకొనుచున్నాము. ఇకముందు కూడ పూర్తి సహకారము లభించగలదని ఆశించుచున్నాము.

తెలుగు సాహిత్య ప్రపంచములో ఇప్పుడొక రకమైన విచిత్ర పరిస్థితి కానవచ్చుచున్నది. ఒకవైపున కల్పనాసాహిత్యము విశృంఖలముగా పెరుగుచున్నది. మరొకవైపున ప్రాచీన సాహిత్య పునరుజ్జృంభణ జరుగుచున్నది. ఇది సాహిత్య వ్యాప్తి దృష్ట్యా శుభసూచన. కాని కల్పనాసాహిత్యములో సమకాలీన సమాజముకాని, సమకాలీన సమస్యలుకాని కానరావడములేదు. ప్రాచీనసాహిత్య పర్యాలోకనములో పూర్వము వుంటూ వచ్చిన ప్రత్యేక కృషి, శ్రద్ధ కనిపించడము లేదు. అందువల్లనే ఉత్తమ సాహిత్య సృష్టి లోపముగావున్నది.

కథలలోను, నవలలోను సాంఘిక వాతావరణము కనిపించడము లేదు. సాంఘిక ఆర్థిక సంఘటనలు వ్యక్తులమీద, సమాజం మీద ఏ విధముగా పనిచేయునదీ, ఏ విధముగా పరివర్తనము తెచ్చిపెట్టునదీ విశదము కావడము లేదు. ఆ కారణముననే మన కథలు, నవలలు మనవిగాకాక పరాయివారివివలె వుంటున్నవి. జనసామాన్యములోని మనోభావములకు, కల్పనాసాహిత్యమునకు సాన్నిహిత్యము తగ్గుచున్నది. ఈ లోపము తొలగించుటకు యువరచయితలు కొంత శ్రద్ధచూపి, కొంత సాధన చేయవలసివున్నది. కేవలము ఆవేశమువల్లను, కేవలము భావోద్రేకమువల్లను కల్పనాసాహిత్యసృష్టికి ప్రయత్నించరాదు. సమాజములో సచేతనముగా జీవించి, జీవితాన్ని జీర్ణింపచేసుకున్న తర్వాత సాహిత్యసృష్టికి ప్రయత్నించినప్పుడు ఉత్తమ ఫలితము రాగలదని గుర్తించవలసివున్నది.

ప్రాచీన సాహిత్య పర్యాలోకనము అనునది ప్రాచీన కవుల పదప్రయోగముల పరిశీలన, పాఠభేదముల పరిశోధనకు మాత్రమే పరిమితమై పోరాదు. ప్రాచీన సాహిత్యము వర్తమానమునకు ఆలంబనముగాను, భవిష్యత్తునకు ప్రాతిపదికగాను వుండవలెను. ఇది కేవలం పండితులకు, సాహితీప్రియులకు మాత్రమే ఉద్దేశించినందువల్ల ప్రయోజనములేదు. జిజ్ఞాసువులందరికీ ఈ పరిశోధనా ఫలితములు అందుబాటు కావలెను. అందుకు అనువుగా వీరి రచనాపద్ధతిలో మార్పు అవసరము. పండితులతోపాటు సాహిత్యాభిలాషగల పాఠకులను

హెచ్చుగా ఆకర్షించుటకు ఈ తరగతి రచయితలు ప్రయత్నించుట అవసరము

ప్రస్తుత ఆశయములు పూర్వ సంప్రదాయములనుంచి సహజ పరిణామ మార్గమున రావలసివున్నవి. ఇందుకు స్వీయ సంస్కృతి సాహిత్యములతో సాన్నిహిత్యము అత్యవసరము. దీనిని కాదని, పాశ్చాత్య విధానములను యథాతథముగా స్వీకరించుట, ఆరాధించుట ప్రమాదకరము. ఈ ప్రమాదము తప్పించుకొనుటకు నూతన సాంఘిక దృక్పథమును అవసరము పురాణయుగ ధర్మములను, వైదికమతమును, ప్రచారము చేయడమువల్ల దీనిని సాధింపలేము. వ్యక్తి సమానత్వమును వ్యక్తి స్వాతంత్ర్యమును గుర్తించి, ఆచరించే వ్యవస్థను ప్రతిష్ఠించగల సాంఘిక సిద్ధాంతము దృష్ట్యా ఈ కృషి సాగవలెను. ఇది రచయితలు గుర్తించవలసిన ప్రధానాంశము.

కేవలము సాహిత్యముననే కాక, ఆర్థిక, సాంఘిక, రాజకీయ సమస్యలపై రచనలను కూడా "భారతి" ప్రోత్సహించుచున్నది. యువకులైనవారు ఈ సమస్యలపై శ్రద్ధవహించి, రచనలు సాగించుట అవసరము. అట్టి వ్యాసములకు "భారతి" స్వాగతమివ్వగలదు.

విమర్శ సాహిత్యములో అంతర్భాగము. సాహిత్యాభివృద్ధికి సమగ్రవిమర్శ ఎంతైన అవసరము. దానిని అందరూ అంగీకరించి, ఆదరించవలసి వున్నది. కాని ఆంధ్ర సాహిత్యరంగములో పోకడ ఇందుకు విరుద్ధముగావున్నది. సద్విమర్శలయెడల అసహనము పెరుగుచున్నదే కాని తరుగుటలేదు. ఇతరులను విమర్శించుటకు జంకనివారు, ఇతరుల రచనలను విమర్శించుటకు తమకు అర్హత హక్కు కలదని భావించువారు, ఇతరులు చేయు విమర్శలను సహింపలేకున్నారు. తమకుగల హక్కు, అర్హత ఇతరులకూ వుండవచ్చునని, వుండవలెనని గ్రహించలేకుండా వున్నారు విమర్శను వ్యక్తిగతమైన విరోధముగా చిత్రించుకొనుటయు జరుగుతున్నది. ఇది విమర్శాత్మకమైన సాహిత్యాభివృద్ధికి తోడ్పడదు. సాహితీ వికాసమునకు ఇదెంతమాత్రము శుభసూచకము కాదు. వ్యక్తి ఆరాధన రాజకీయరంగములోవలెనే సాహిత్య రంగములోకూడా హానికరము.

ప్రభుత్వ పరమైన సాహిత్యసంస్థలు, ఆ సంస్థలద్వారా లభించు బహుమతులు పారితోషికములు రచయితల వ్యక్తిత్వముపై దెబ్బతీయగలవని ఆదినుంచి హెచ్చరిస్తున్నాము. దీనివల్ల నిర్దిష్టమైన సాహిత్యము రాదనికూడా సూచించాము. ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ వ్యవహారాలు, దాని ద్వారా ఇప్పటికి వెలువడిన గ్రంథాలస్థితి, మా హెచ్చరిక నిజమని ఋజువు పరిచినవి. ఆంధ్రప్రదేశ్ సాహిత్యఅకాడమీ ప్రభుత్వము ఏర్పరచిన సంస్థ. ప్రజలసొమ్మును వ్యయపరచుచున్న సంస్థ. దాని మంచిచెడ్డలను, కార్యక్రమాల వివరాలను ప్రశ్నించి తెలుసుకొను హక్కు ప్రజలకు వున్నది. వారికి తగిన సమాధానము చెప్పుకొనవలసిన బాధ్యత సాహిత్య అకాడమీ మీద వున్నది. ఇది ప్రజాస్వామిక ధర్మము.

"భారతి" ఒకసంస్థ. దానికి రాగ విరాగములు, ఈర్ష్యా ద్వేషములు లేవు. సాహిత్యమునకు, యథాశక్తి సేవచేయుట "భారతి" లక్ష్యము. ఇందుకు అందరి ఆదరాభిమానములను "భారతి" కోరుచున్నది.

ఒక్కసారి!

శ్రీ బాలగంగాధర తిలక్

ఒక్కసారి
ఒక్కసారి
ఉద్విగ్న హృదంతరం
ఉన్మత్త ప్రభంజనం
రేగనీకు
సాగనీకు
అడవులలో వృద్ధవృక్షాలు అర్ధరాత్రి పరుగులెత్తు
పడవలలో పెనుత్రాచులు నాల్క సాచి బుసలుకొట్టు!

ఒక్కసారి
ఆశబారి
నిస్పృహలో నీరసించి
నెగడువంటి వేదనలో
వాలిపోకు
కాలిపోకు
దిక్కులలో కార్మొయిళ్లు దిగులువోలె క్రమ్ముకొనును
చుక్కలలో తళుకుమాసి ఒక్కటొకటి రాలిపడును!

ఒక్కసారి
మనసుహారి
కలల తోట పెంచిపెట్టి
వలపుచెలియ తొలగనెట్టి
నిశిరాతిరి
నశిపోవకు

చలితుపాను వీచి వీచి అలరుతోట వాడిపోవు
పొలిమేరల మంటలేచి పూరిగుడిసె కాలిపోవు!

ఒక్కసారి
దిక్కుమాలి
కడలిపొంగు కనులతోడ
గడప గడప ముందు నిలిచి
విలపింపకు
వేడుకొనకు
భూకంపమువచ్చి మహానగరమ్ములు ధరక్రుంగును
భూధరములు రగిలి పగిలి భుగభుగ లావా పొంగును!

ఒక్కసారి
ఓనెచ్చెలి
విశ్వాస పునర్నవం
వాసంత కల స్వనం
చిక్కబట్టి
చేరరమ్మ
ద్యుమణికిరణ కాంతి కురిసి ధృవసీమల మంచుకరుగు
తొలిరేవున బంగరెత్తి తెలి వెల్గుల ఓడ కదలు!

అర్ధశతాబ్దపు ఆంధ్రకవిత్వము

ఈనాటి సంరంభము



శ్రీపాద గోపాలకృష్ణమూర్తి

15

నవ్యాధునికులు కవిత్వ రచన కుండిన సంకెళ్ళు నిశ్శేషంగా తెంచిపారేశారు. ఈ యత్నంలో వీ రవలంబించిన రీతుల్ని పట్టుకుని పలువురు కవులు పలు ముఖాలుగా రచన సాగించారు. ఆరుద్ర అనే భాగవతుల శంకరశాస్త్రిగారు స్వేచ్ఛా రచనతో ప్రత్యేక తంత్రాన్ని జోడించి రచించారు. గణ ఛందస్సుని గాని, మాత్రాచ్ఛందస్సుని గాని స్వీకరింపలేదన్న కారణము వల్ల స్వేచ్ఛా రచన చేశా రన్నాను. ఈ రచనమీద వారు నిర్మించిన తంత్రము (1) ఊహలకు బదులు వస్తువుని, అనుభవాన్ని వాడడము. తత్వాలు రచిస్తూ 'గొర్రె కైదాక పెద్ద పులిని కొట్టి నెత్తురు త్రావెరా' అన్న రచనని 'పంచేంద్రియాలూ మనస్సుని పట్టేశాయి' అన్న ఊహకి బదులు వాడుకున్నారు మన సాధువులు. అయితే ఆ పాట అంతా వింటే అర్థము సులువుగా బోధపడని పాదాలు చాలా ఉంటాయి. ఆరుద్ర రచనలో ఊహాప్రసవంతికీ, వారు పట్టి తెచ్చే వస్తువుల—లేదా అనుభవాల—పరసకీ సమాంతరమూ (Parallel) నిరంతరాయ గుణమూ కూడా ఉంటాయి. "నీవు ఎక్కదలచుకున్న రైలు, ఎప్పుడూ ఒకే జీవితకాలం లేటు, ఏళ్ళూ ఊళ్ళూ నిరీక్షించలేక ఎక్కేస్తా వేదో ఒక బండీ, నీ ఆదర్శాల లగేజీ ఎక్సెసంటాడు టి. ఐ. సీ. నీ ఈప్సితాల ట్రంకుపెట్టు కబల బ్రేకులో పారెయ్యాలి .... నువ్వు వెళ్లదలుచుకున్న ఊరు నువ్వు బ్రతికుండగా చేరజాలదా రైలు, దేవుడా! ఇంత చేశావా అని ఉన్న ఊళ్లోనే ఉండు." ఆధునాతన నాగరిక జీవితోపకరణాలు వ్యాకరణం, గణితం, జామెట్రీ, 'టూ వే స్విచ్‌లూ' 'సీళ్ళూ, టెంపరరీ డ్యూటీ, ...: సర్వమూ ఆరుద్ర తంత్రానికి మహాభక్తుల ప్రపత్తిలో లొంగి వస్తాయి. ఈతంత్రంలో రెండో శాఖ : రచనను వస్తు సమితి ఉపయోగానికి సమాంతరంగా సర్దడము. గోడ గడియారానికి 'కీ' ఇవ్వడాన్ని జ్ఞాపకం చేసుకొండి. ఏ త్రిప్పు అయినా దాని కది స్వతంత్రము. అన్నీ చేరి స్ప్రింగుని చుట్టి బిగిస్తాయి, గడియారము పనిచేస్తుంది. అన్ని త్రిప్పులూ సరిగ్గా ఒకే పొడ ఉండవు. చివ్వర కొంచెం టెక్కుతూ త్రిప్పుతాం స్ప్రింగు బిగవదేమో ననీ, తెగిపోతుందేమో ననీను. ఇదుగో ఆరుద్రగారు మనకి 'కీ' యిస్తున్నారు. "అపర్ణ్యాలం, చీకటి దుకూలం, ఆలస్యం నీ, ఓటమి రహస్యం, ఆరంభించిరి, నీచ మానవులు, అత్యాచార వ్యూహమ్ముల్‌, అరంభించర దేంకో, సుజను లాయా వ్యూహ విచ్ఛేదనం .... విజ్ఞానం, వికసించిన మూడవకన్ను వివేకం నీకున్న ఒకే ఒక్కదను". బంధ కవిత్వమనే దానిలో కత్తిరింపు తంత్రం తప్ప ఏ తునకకు దాని అర్థమూ, వీటికి ఎంతో కొంత వైచిత్రీ ఉండవు. గడియారం చిన్న ముల్లుకి పన్రెండే మజిలీలు. మజిలీ మజిలీ సమానము. దేనికి దానికి ప్రాధాన్య ముంది. ఇరవైనాలుగైతే రోజు. ఇదిగో ఒక రోజుకు ఆరుద్ర ఊహాగంటలు. (హోరలు అనండి వైరి సమాసం నచ్చకపోతే) "ఇది నాగలి, ఇది దాగలి, ఇదే పునాది సైతానుకు ఇదే సమాధి" ఇలాగే ఇరవైనాలుగు గంటలూ (పొరపాటున కాబోలు 'ఇది స్వర్గం' అనే ఇరవై అయిదో గంట చేర్చారు) సాగిపోయి రచనని పూర్తిచేస్తాయి. ఈ రీతిగానే అలారం : "లోహాలో లోయలో ఓహో పటాలం, పటాలం ...." అంటూ సాగుతుందీ, పెద్దముల్లూ లోలకం, గడియారపు ప్రధాన భాగాల పనులతో రచనా తంత్రానికి పోలిక ఉంటుంది. ఇక్కడే చెప్పకపోతే చదువరులు 'ఆరుద్ర రచన ఇంత మాత్రమే' అనుకుంటారు, కనక చెపుతున్నా. 'అలారం' లాగే ఆ రచన కూడా చదువరి మనస్సుకి అలారం, హెచ్చరిక; గంటల ముల్లు, గంటల పరిమాణపు పాదములను మాత్రమే కాక జనత గంటలను ఉపయోగించవలసిన పద్ధతిని సూచిస్తుంది' 'ఇది నాగలి, ఇది దాగలి' అంటూ. ఇనుక గడియారం తరతరాల మానవులకు చెప్పవలసిన—పలుమంది చెప్పిన—, పరమసత్యాన్ని సన్నగా ధీమాగా చెపుతుంది. ఆరుద్రకు ప్రపంచమునిండా తెలిసిన వస్తువులే కనబడతాయి. వాటి బ్రతుకును

పట్టి మనకి చూపిస్తూ మనకి ఇంట్రావీనస్ ఇంజెక్షను ఇవ్వాలని ఆయన ప్రయత్నం. ఈ వస్తువులు - చిత్రం— మానవ నిర్మితాలు. వాటి ద్వారా ఉపదేశము చేస్తుం దన డమూ, ఆ ఉపదేశాన్ని అన్వయించడము ఆరుద్ర ఆశయాల్లో ఒకటి. అధునాతన ప్రపంచానికీ మానవ జీవితానికీ పడిప్ప జ్వాలాతోరణము ఆరుద్ర రచనలలోని ఈ శాఖ.

ఆధునిక జీవిత సంరంభాన్ని ఈ సాంకేతిక పద్ధతిలో పట్టిస్తూ ఇప్పటి విలువలూ, సంస్థలూ, ఆశయాలూ నిలవ వని ఆరుద్రగారు చెపుతున్నారు. సాంకేతిక పద్ధతులవల్ల, ఒక్కొక్కప్పుడు వారు నిర్దేశించిన అభిప్రాయం మరుగుపడి పోతుంది. పురుషుల III క్లాస్ బోగీలో చెట్ల గురించి (ధన వంతులు) చిల్పలు కల(రజాకార్ల) గురించి సంభాషణ రెయిన్లో జరుగుతూండగా, చెయిన్సు (సంయమం) లేని మగాళ్ల ముందు, చెదపురుగులు (పరాన్నభుక్కులు) గాని మగాళ్ల ముందు, నిటారుగా నించొని, తన బట్టలు నింపాదిగా తాపీగా ఒలచుకునే నిటారుగా నిస్సిగ్గుగా నించొనే నీతి మంతురాలు (తాను తప్పుచేయని స్త్రీ). ఇది బందరునుంచి బెజవాడ పోయే రైలులో రజాకార్లచేత మానభంగమూ, నగ్న ప్రదర్శనమూ పొందిన స్త్రీ చేసిన చేత అంటారు. ఇలాగ ఒక తెరమాటునుంచే తెలంగాణా తిరుగుబాటునీ ధనికుల భవిష్య త్పతనాన్ని సూచిస్తారు ఈయన.

ఉద్ధతుని దారుణపు టూహల్ని, వ్యర్థజీవుల యదార్థ దృశ్యాల్నీ కూడా చిత్రించా రీయన. 'తోలించు తోలించు తెల్ల గుర్రాలని (white horse wh sky) గళాసు ల్లోకి. అప్రతిష్ఠతో, నిందలతో తడిసిన జీవితాన్ని విప్పి లోకంమీద ఆరవేస్తాను. "సభ్యత విడాకులిచ్చిన సత్యాలను నేసి ధరిస్తాను" అంటాడట రాక్షసుడు స్వగతంలో. ప్రజను పీడించి బలిసి బ్రదికిన సిరిమంతుడి మరణశాసనమట ! 'చనిపోతున్నా ఒకరూ ఏడవరేం. కాలం కాగితమై, దివా కరుడు స్టాంపైతే నా దస్తావేజు (జీవితానుభవం) మీద రేరాజే రాజముద్ర (అన్ని కాలాలికీ అన్ని దేశాలికీ చెందిన ధనికుడు వీడు !).... ఈ నక్షత్రాలతో నా మరణశాసనాన్ని లిఖిస్తున్నాను. .... అరగనట్టి తరగనట్టి అనుభవాల భూమిచ్చా ఏలుకోండి, గుండెల కుంపటిపై (మీ) శ్రమ సెసరుపెట్టి .... రాచ పీను గను తోడు లేనిదే కదలను, మీ కష్టాలను కక్కకట్టి నాతోటే కాటికి తెండి. ఇప్పుడు చెప్పను ఏమేమిటి రాశానో, స్మశా నంలో సగం కాలి పైకి లేచు శవాన్ని కాటికాపు భవిష్యపు దుడ్డుకర్రతో పడగొడితే పగలిన నా కపాలంలోంచే, వినబడు తోంది నా మరణశాసనం" జోలపాట వినండి : పులికోరల చలి గాలులు ఆపిందికి కవచంలా, నడిపినేని పడి బతికే నీ వొంటిని గుడ్డ లేదు.... వైబవాల సురుము (కూడు) లోని మంచు పొరల ముసుగు తన్ని పన్నిక (పెదలక) తొంగో కొడకా. పిడ వెళ్ళ రెళ్లవేడి అదే నీకు చలిమంటా. నిద్రపో నిద్రపో మన ఖర్మం కాదులే, (ధనికుల బాబుల) ఒర్మం నీ కవదులె, శాంతి పెప్పు పడిస్తే సుఖం పలుకు మేలుకొలుపు, అందాకా భూలోకం పరుపుమీద, ఆకాశం కప్పుకొని, కదలి హెూరు గుర్రుపెట్టి, నిద్రపో చిట్టిపాపా." శ్రీ శ్రీ భిక్షువర్షీయసీ, ఈ జోలపాట వ్యభర్తజీవిత యథార్థ దృశ్యాలు. 'ఆరుద్ర 'చోపుదార్ గల్లీపిల్ల' (బోగంవీధి వ్యభిచారిణి) అలాంటిదే. 'ఎలబడి ఉన్నది, మస్తైన గుమ్మం ముందర, ముండా మోసిన విశాఖపట్నపు ముడుతలుదేరిన ముఖమండలంపై చెరిగీ చెరగని కుంకంబొట్టు చోబుదార్ గల్లీపిల్ల' అని ప్రారంభిస్తుంది. పిరిపే (రాజకీయ) పాలనముమీద ఉపాలంభ గీతా లున్నాయి. పట్టి - తిట్లతో ప్రయోజన మేమిటీ ? మనుష్యుల మనస్సుల్ని మార్చే రచనలు చేయగలిగితే, యత్నిస్తే ఏమేనా ఉన్నది. లేకుంటే రాజకీయ పోరాటం ఉండనే ఉన్నది. అంతేకానీ అన్ని దేశాలకీ, అన్ని పరిస్థితులకీ పనికివచ్చే "పాలితుల మెదళ్లకు దళ్ళుకట్టి వాళ్ళ చూపు దారిలో కాపలావాళ్ళని పెట్టి, వాళ్ల కళ్ల కిటికీలు మూసి మేకులుకొట్టి, పరిపాలించబోతోంది రేపటి రాజ్యం" అని ఎంత శక్తివంతంగా తిట్టినా అదే అస్త్రం మీమీదకీ తిరుగుతుంది! "ఆశయాలకు ఆనకట్టలు, ఆవేశాలకు పన్నీళ్ళు, అభిప్రాయా లకు సంకెళ్ళు!, ఆలోచనలకు జేడీలు, ఆదర్శాలకు ఉరిత్రాడు, ఉత్సాహానికి కంట్రోలు, ఉద్రేకాలకు రేషను, ఇహంలో నో ఎక్సెస్సి, పరంలో నో ఎడ్మిషన్, కళ్ళకు కటకటాలు, కనిక రానికి కారాగారం, కడుపులోకి కంకర" అనేది ఏ దేశంలో నైనా, ఏ పరిస్థితుల్లోనైనా ఉండగలిగిన తూతూబాకా.

ఆరుద్ర వస్తూపయోగ రచనాతంత్రాన్ని "రాంగేయ" యట "మిస్ డెమోక్రసి" లో పట్టేరు కొంత. అయితే అక్కడ వస్తువులు మారిపోయాయి అడుగడుక్కీ. 'అందంగా మందంగా సెంట్రల్ పే కమీషన్ చందంగా, నడుస్తోంది ఓ తరుణి అందాల బరిణి. కమ్యూనిస్టు జండాలా ఓష్ఠం, ఇండి యన్ కాన్‌స్టిట్యూషన్‌లా శరీర సౌష్ఠవం, గాంధీ టోపీలా కొన తేరిన ముక్కు, బ్రాందీ బాటిల్ లాగ పొడవైన నెక్కు, వాహ్ ఆమె కెంత టెక్కు ? బుగ్గల్లో ఆవడి ఆదర్శాల నిగ్గులు, మోహంలో కొత్త మంత్రివరేణ్యునిలా నిగ్గులు, ప్రయివేటు రంగంలా విశాల ఫాలఫలకం, పబ్లిక్ సెక్టార్‌లా అందులో చిన్న తిలకం." ఈ వరసిని పోతుంది. విమర్శించేవారే కాక,

విమర్శకు గురియైనవారనా నవ్వుకోవటం ఈ పసని చూసి. ఇలాటివి కోరతగ్గవి.

మొదటినుంచీ బ్రహ్మముడిగానే కూర్చున్నారు శ్రీరంగం నారాయణబాబు. సమావేశాల్లో అంతపెద్దాయనకీ ఉండే వ్యక్తి కలం పట్టగానే బ్రహ్మరాత ఎలాగు రాస్తాడు ? ఆయన వేసే ముళ్ళు విప్పడం ఇప్పటికి ఎవరికీ చేతకాలేదు. 'ముళ్ళు ఎలాగ వేసి ఉంటారు' అన్న జిజ్ఞాసే బ్రహ్మముడిని గురించి విన్నవాళ్ళు చెయ్యగలిగిన పని. ఈయన 'రుధిరజ్యోతి' వ్రాత ప్రతి ఆరుద్ర సౌజన్యంవల్ల నాకు చూడ లభించింది. మొదటి పుటలో "నీ పాటల కత్తులతోనే నా హృదయం నెత్తురుతీసి నే వెలిగించిన ఈ దీపపు కాంతిని నర్తింపుము రా శ్రీ శ్రీ" అన్నారు. పోలిక మాత్రము ఉపయోగిస్తారు తప్ప పోలికలో మంచీ చెడూ ఆలోచించటమూ అన్న ద్వంద్వాలు లేవు ఈయనకు. "రేయి ముసుగు ముదము కొసగి దివసావసానకాష్ఠ జ్వాలల్లో కాలం సహగమనం చేసింది. ఆరిన చితిలోని బూడిద, వెన్నెల (కాంత) యొక్క జారిన ముక్కుపుడక ఒకటే చుక్క. ఇక్కడ పోలిక (లేదా ఉత్ప్రేక్ష) క్షణంలో మారింది. (చితి ఉన్న ఆ) స్మశా వాటుల (లో) వ్రాలిన రాబందులె శరన్మేఘములు. (ఇంకొక) సమాధిలో మృతశిశు వట్టులు జలదాంతరశశి. (ఏదో శక్తి) వ్యోమ మార్గముల సంచరించినది. మూగ కేకలు వేసింది .... విలయవేళల ప్రళయతాండవం చేసే శివునకు వెనుక పాట పాడే కవులుంటే కావాలంటూ. ఆ పిలుపు నారాయణ బాబుకి అందినది. మొగ్గే తొడుగని మొలక ప్రాయంలోనే పెండ్లి చేసేసి చిన్న పిల్లల్ని వధించే సంఘాన్ని దహించి రుధిర జ్యోతి వెలిగించమన్నారు. ఒకరాత్రి పేదవాని కడుపు మంటగా చుక్క, గాజుపెంకుగా నెలవంక, బాలిక చూలాలి అశువులే గాలి, బాలవితంతువు ఆశవలె పాలపుంత గోచరించాయి. ఉపమానమూ ఉపమేయమూ సమాంతరంగా సాగిపోతున్నాయి. ఈ గమనమే పోలిక, పరస్పర సామాన్య గుణము ప్రత్యేకపు పోలికలలో ఉంటే ఏదో కొంచెము లీలగా, ప్రాణాలకు గాలి తోనూ, మంటకు చుక్కతోనూ. రచనను నడిపేది కవి ఉత్క్రోషము. రోడ్డుపక్క కుష్ఠురోగి, (తనకు తోడా వంటి) బండరాయిని 'నా వలపులరాణి' అని పాట పాడతాడు. కాదామరి ! మానవు లెవరూ చేరువకు రారైరి. ఏమి చేసినా సహించే బండరాయే వాని వలపులరాణి. 'నిశాగీతిలో' 'అంధుని కనురెప్పంపై కన్నీరు నా గీతం' అన్నారు. అందని సౌందర్యానికి అన్వేషణ అన్న మాట వీరి యత్నం. 'పాతాళమ్మునే పతితులు పలవించే మాటల జాలిపాట, పాడవలెనని వీరి ఆశయము. 'కాలం నాగు (పాము) వినువీధుల్లో వెన్నెల పడగ విప్పింది'టా, గగనమ్మున చుక్కలు తెల్లని మసూచి కుండ (పొక్కు) లటా, (ఈ) 'బాధకు వెక్కివెక్కి రోదించిన' దట ఆకాశము, 'కాలిన ప్రేయసి దేహం కమురు కంపట ఈ లోకం, గంగిరెద్దు బ్రతుకున ముక్కు తాడై నిధి లాగుతుంటట, బ్రతుకంటే చీకటిలో దీర్ఘమైన చవనీ ఈయన నమ్మకమూ, దక్ష యజ్ఞము ఈయన బ్రతుకు. కనుకనే ప్రకృతి దృశ్యాలన్నీ విలయతాండవంచేసే శివుని కాలిగజ్జెల మోతలుగా అన్వయించారూ, రోడ్డుప్రక్క కుష్ఠురోగి ప్రేయసి బండనీ, చాలీచాలని చిప్పకత్తె పిరనీ, మసిదూ పెళ్ళాం జగడాలు చూసే ఎంద వాటర్నీ, ప్రేయసి చినవాడూ తెలిసినా చేసే దేమి లేక ఊహాగానం చేయగ ఆ రవతల కెళ్ళిన కవినీ, జీవన వైతరిణినీ, పాటగా పాడేరు. 'స్వర్గం నరకం, చావు బ్రతుకు, గొప్ప దీన వ్యత్యాసం, తారతమ్యం లేదు' అని ప్రతిజ్ఞ చేసుకొన్నారు. పర ఫిరంగిని మహాలిగ పిటి, (జీవిత) కవన కురుక్షేత్ర సంగ్రామం నడిపించారు. 'ఏదో దీపకభావం సైరంధ్రీ గీవాన్ని చెరబడితే ఊరుకున్నా—ధర్మరాజలాగ— ఊరుకున్నారు. ప్రేయసి అయిన బండను నిసురదానికేనా లేని కుష్ఠురోగి వేళ్ళా, యముడెక్కడో దింపేసి తన మాత్రం ఎదురయ్యే 'ఇనుపనరకు' యెనుబోతూ, కళ్ళ జోడు పెట్టుకున్న గరుడ పురాణ బ్రాహ్మడు ఘూకమూ, పాడలేని గులకరాళ్ళ పాటవడ్డ సెలయేరూ, ఊరేగే పీరుల్లా ఏత చేత గీత వడ్డ తాటివనం, నారాయణబాబు కళ్ళజోడు చూపుకే దొరికిన విచిత్రపు సరుకు.

ఆరుద్రగారి విశేషణాలకు బదులు విశేష్యములు వాడే తంత్రమూ, నారాయణబాబు 'నీచోపమ' అన్వేషణమూ, వారు వర్ణించే వస్తువులమీద రాతి తెరల్ని పరుస్తాయి. ఈ తెరల్ని బ్రద్దలుకొట్టి, వర్ణ్యవస్తు స్వరూపాన్ని పాఠకులు గుర్తించు కోవలసి ఉంటుంది. పాఠకుల ఎదురుగా ఉండేది రచన మాత్రమే కదా ? కవుల సంకేతాలు వారికి తెలియడానికి మార్గమేదీ ? మాటలూ, వాటి చేరికవల్లా అవి ఉపయో గించబడ్డ సందర్భమువల్లా స్ఫురించే విశేషార్థాలున్నూ. చదు వరి వీటిని చదివి, ఆలోచించుకుని, ఎంత మట్టుకు అర్థ మైతే అంత అర్థమూ చేసుకుంటాడూ, అర్థము కాకపోతే ఆ రచనను దాటుకు పోతాడు. "కంత" యట ఆరుద్ర రచన. దీనిని చదవండి : "కళ్ళల్లో దూలం నుండి, వ్రేళ్ళాడే ఢెందు రాజు మామిడి కొమ్మలు, తలలో తెగ రొదచేసే ఒక పెయ్యి రెక్కల చేతికవ్వం, అవ లింతంత ఎత్తయిన చెట్లక్రింద, పలవ రింతంత ఇరుకు కాలంలో, ఒక పచ్చని మైదానం, రెండు వెచ్చని ప్రాణాలు, అయిదువేల వెలుతురు సంవత్సరాలు, కైవారంలో, యాభై చీకటి గజాల ఆవరణలో రెండు బుసకొట్టే క్షణాలు, ఒక పురి విప్పిన ఘోరం." 'కవ్వం'

దాకా తెలుస్తోంది. ఆవ గింజంత ఎత్తయిన చెట్లూ, పలవ రింతంత ఇరుకైన కాలం, గొప్ప వర్ణనలు. అలాగే యత్నించిన 'అయిదు వెలుతురు సంవత్సరాల కైవారంతో యాన్లై చీకటి గజాల ఆవరణ' అన్నది ఆ శక్తి లేక 'దానికంటే నేను చిన్న' అంటూన్నది. రెండు వెచ్చని ప్రాణాలు అంటే సంకేత స్థలం దగ్గర చేరిన ప్రియులనిపిస్తోంది. రెండు బుసకొట్టే క్షణాలా ? అంటే ఆ స్త్రీ పెండ్లాడిన భర్త కోపమా ? పురి విప్పిన ఘోరం వా రిద్దరి హత్యా ? ఏమో ! మైదానము సంకేత స్థలం కాజాలదు. రహస్యం కాదు గనుక. అయిదు వెలుతురు సంవత్సరాలు కథలో ఇమడవు, రచయిత వర్ణనా శక్తికి భూషణే. మైదానంలో చీకటా ? దాశరథి గారూలు ఆరుద్ర రచనలను గురించి అనుమానాలు వెలిబుచ్చితే ఆరుద్ర తన రచన నొకదానిని వివరించినట్లు జ్ఞాపకము. 'ఏముంటో చెప్పుకో' అన్న ఆటకు అందరు ఏమనుకున్నా సరే కాదు .... ఇలాటి తెరచాటు రచనలు చాలా వస్తున్నాయి నేడు. సరాయిగా. రాజకీయాలు వ్యాఖ్యానం చెయ్యడంలో, ప్రభుత్వ పాలనలో ఉండినంత అన్వేషణను తప్పుకో నక్కరలేదు, ప్రతి వాడూ ప్రభుత్వాన్ని విమర్శించేవాడే నాయెను.. మరి "మృత్యువు కోటలో చీకటి తోటలో విగురించిన హాసంలా, మృత్యువు వేటలో చీకటిబాటలో సకిలించిన మోసంలో, మృత్యువు మాటలో చీకటిపేటలో సవరించిన మెరుపులా ...." అన్న రచన నేమనాలో నాకు స్ఫురించడములేదు. 'అగ్నిశ్రీ' గారి రచన: "పావురాయి పట్టుకోవ కీచురాయి పేజికెక్కను, రోలు తయారీకి బూసె పొరై అది కూర్చున్నది.... పెరువది కాలిన పెనమ్మై చేపలు గట్టెక్కినై .... పిసచలు గట్టెను నాలిక, గుడగుడమనె గొంతేమో శ్రుతి కుదిరింది, రోకలి తలచుట్టర ధన్వంత్రి" ! 'చంద్రమౌళిక' గారిది : దుర్దమ కర్దమ మర్దిత మార్దళ ధింధిం ఝణుతక, ధింధిం ధింధింతక త్రిరిర త్రిఫం విచికిలదళ, వికిర లాస్యవతీ నర్తనతి ధృతి అయపు మోరాకృతి." ఏదో విసరాలని విసరిన రాయి ఇది విసంకి. "సెగంతో పొగ చూరిన మొగాల నిండా సగం కాల్చిన కన్నులలో లంకారాజ్యం, రోమక పట్నం కాల్పులు, ప్రజ్వరిల్లిన మైథిలీ స్తనాన్ని చూచి లోభించిన కాకంచేసిన పాపం. ఇదంతా ఏమిటి అర్థం కావడంటావు, మట్టిబుర్ర నీది." అన్యాలవా రన్నట్లు 'పక్కులూ, ఆశయాలూ దండలుగట్టి పెసి పోయేవా రందరూ' వేసుకుంటున్నారు.

దీని వెనకాల తత్వం ఏమిటి ? అని ఆలోచిస్తే నాకు తట్టిన జవాబు : 'ఏదో ఒక వైచిత్రి'. సుదీర్ఘమైన సర్గ బంధాలు చదివి, వాటి ఉపదేశాల్ని గ్రహించేటంత తీరుబాటు లేక పత్రికా పఠనంతో సంతుష్టిపడే ఆధునికులు ఖండ కావ్యం, కథానికా, నాటికా, వ్యాసమూ చదివేరు. వారికన్నా ఓపిక తక్కువ అధునాతనులకు. ఒకసారి చూడగానే పత్రిక. అట్టమీద ఆకర్షణ ఉండాలి. రేఖా చిత్రాలలో వంపులు బాగుండాలి. చూస్తే చాలు అంటే నడవాలి రచనలు. రమణీయార్థ ప్రతిపాదన కాదు రమణీ—, అర్థ—, వైచిత్రి ప్రతిపాదకం కావాలి శబ్దాలు. రసోదయం వరకూ ఆగరు, ఆగలేరు. కనుక ప్రతిపద వైచిత్రి కావాలి అధునాతన పాఠకునికి. 'కెమెరాలు కన్ను గీటుతున్నాయి, పాదరసంలాగ చిక్కగా, సెలయేళ్ల నవ్వని చిరునవ్వులు, కాగడాల వెల్తురులో కత్తులు దూసే జనులూ, బాధ్యల చెరలో చిక్కిన చేదు బ్రతుకు, పట్టు పెన్నులేరు పరగణాధికారి జలోదరం, శ్రీమతిలో ఉల్లరతో క్షేమంగా ప్రవేశము, ఒక్కటేను ఎన్నాళ్ళ ఓపగలుగుదురా, వక్షోజం ఒకటే ఉంది. ఏదో ఒకటి నువ్వే చెయ్యి, పిల్లలారా ఎగిరిపోండి కాలం, యక్షగానములోని రాక్షసులట్లు, బొగ్గుపులుసుగాలి పిడుగు, ముడికట్టుకున్న దైన్యం .... అన్నవి ఈ అధునాతన రచనలలో నాకు తగిలిన విచిత్రపు మాటలు. వినడానికి ఓపికలేని, కనడానికి తొందరపోని క్షణవిత్తపు జన్మల పాఠకు, దృష్టిని లాగే గాలం, ఈ కాలం. సౌందర్య సామగ్రి పాతగిలిపోతే దొరికే సరుకు నంతా పట్టి కవిత్వానికి మసాలాగా వేసే నేటి పాశ్చాత్య రచయితల తత్వం, కైపు దిగని కామానికి పణ్యాంగన భూదేవి స్తనం అంటూ వ్యభిచారాన్ని బహిరంగా కోరే ఆకలి, మాటల్ని రచనా ఉద్యానంలో వేసి గలగల లాడించే ఉత్సాహమూ, ఉడుకోని ప్రభుత్వానికి పేర్లు పెట్టి ప్రచారంచేసే చిలిపితనమూ, అశక్త రచనా చాపల్యమూ, పిడుక్కాల్ల భావాల గుంపుల్ని వెనుకబడ్డ సమాసాల పురుల్ని నిర్మించే కార్మిక కర్షక సంఘటనమూ, ఉన్నాలు రిజర్వేషనూ, ఇంకా ఇంకల (భూ) దానమూ, అన్నీ తరంగాలై ఈనాటి చదువరిని తాకుతున్నాయి.

తెలుగువారికి వెక్కిరించడమూ, బూతాడడమూ తప్ప హాయిగా నవ్వడము గురజాడవారి కన్యాశుల్కం వచ్చేవరకూ తెలియదు. ఏ నన్నెచోడుడో నాలుగు పదాలు రాసినా ఆసంగతి మొన్న మొన్నటి వరకూ మనకు తెలియలేదు. నవకవులలో వెటకారము చెయ్యడము జలసూత్రం రుక్మిణీనాథ శాస్త్రిగారు బాగా నేర్చారు. ఒక వ్యక్తికున్న విపరీత గుణాలు కనిపించేటట్లు వాటిని పెంచి, వేరే పరిస్థితుల్లో వాటి వైకల్యాన్ని పొదిగి చూపించి చేసేది అపహాస్యమూ, వెటకారమూను. ఆ గుణాల్ని మానవత్వపు లోపాల్నిగా అన్వయించి అందరూ ఆనందించటానికి వెండితెర మీద చూపడము హాస్యము. రుక్మిణీనాథ శాస్త్రిగారి పేరడీలు అపహాస కావ్యాలు—వికట

కవిత్వమన్న వ్యాసంలో మాచిరాజు దేవీప్రసాద్‌గారు వివరించారు. ఒక కవి రచనలో పోలిక మార్చి, ఒక్క మాటను మార్చి, పద్యములోని పాదము మార్చి, సందర్భాన్ని మార్చి, చివ్వరదాకా తెలియని పోలికని (జగ్గ కవిలాగ) ఆఖరి పాదంతో స్ఫురింపజేసి కొట్టి, తెలుగు కవులు—ఆధునికులూ, పూర్వులూ కూడాను—సాధించిన హాస్యమును సూచించారు.

మాచిరాజు వారికి హాస్యము కులక్రమాగత విద్య కాబోలు. బండరాముడు అనే రామచంద్రమూర్తి గారిని తెలుగువారు మరిచిపోలేరనే అనుకుంటాను. వారి సోదరి కూడా పసభోజనాల్లో నిండా భోజనం చేసినవారికి 'చాలా బాధ' హాస్యపు మాటలవల్ల కలిగించేవారట. దేవీ ప్రసాద్‌కి ఆ ప్రసాదము లభించడము మన అదృష్టము. "ఏ దేశ చరిత్ర చూచినా ఏమున్నది గర్వకారణం" అని ప్రారంభించి, శ్రీ శ్రీ ఒక గేయం వ్రాశారు. దానిలోని తొలి పాదాల జోరు శక్తివంతం. ఆ శక్తినే ఇంకొక ముఖంగా ఉపయోగించారు మాచిరాజువారు. "ఏ దారి చరిత్ర చూచినా ఏమున్నది గర్వకారణం రహదారి చరిత్ర సమస్తం ధూళిధూసర పరివ్యస్తం, రహదారి చరిత్ర సమస్తం పైజమ్మాలను పాడు చేయడం ...." ఇలాగే ప్రసిద్ధులకీని. అయితే దేవీ ప్రసాద్ గారి స్వంత ముక్తకాలూ, ఖండ కావ్యాలూ ఉజ్జ్వలంగా ఉంటాయి. "నేను రెస్టారెంటు కేగి వస్తాను అంటె, అల్ రయిట్, మెక్కిరండి సొండసుడు పంపి, మధ్య సాంబారులోన మైమరచియుండ, పచ్చ బెండాను పట్టి పూసాడు వెధవ గార్డ్సుగాడు. నాడొట్టి బ్లాగర్డుగాడు". "సిజరు పీల్చుటందు సిద్ధహస్తు డతండు", నవ్య విధి విధాత, సవ్యసాచి, దినము కొక్క టిన్ను కొనగ కుబేరుండు, ముష్టి అగ్గిపుల్ల, ముష్టి ఎత్తు" కళారాధకుడు, సంక్రాంతి కాన్కలు, చిత్రంగా లలో తప్పక ఉండవలసినది. పదేళ్ల నుంచి భార్య సంగతి ప్రేయసికీ, ప్రేయసి సంగతి భార్యకీ తెలియకుండా గడిపి ఒకనాడు పట్నాన కేసువెంబి ఇద్దరికీ ప్రేమలేఖలు వ్రాసి పడేశాడు—దాని దెబ్బలో దీన్ది దాన్లోను బెట్టి.

అభ్యుదయ కవిత్వము, ప్రజా కవిత్వము అంటూ ఉద్యమాలు బయలుదేరేయి. మొదటలో ఇవి కమ్యూనిస్టు రచయితల నడుమనే ఉండేవి. హఠాత్తుగా కమ్యూనిస్టులు గురజాడ అప్పారావుగారు "నాది ప్రజల ఉద్యమము" అని అన్నట్టుగా గుర్తించి ఆయన్ని తమలో Posthumous మెంబరుగా చేర్చేసుకున్నారు. కారణాలు ఏవయితే నేమి, అంతవరకూ అభ్యుదయ రచయితలకు దూరంగా ఉన్నవారు వారితో చేరేరు. ఒకొక్కరు చొప్పున రచయిత లందరూ సుముఖంగానో, విముఖంగానో అభ్యుదయ రచయితల సంఘంతో సంబంధము పెట్టుకున్నారు. అయితే ఆ సంఘ కార్యకర్తలు తమ రచయితల దృష్టి వైశాల్యము పెంచో, రచనాశక్తి పెంచడానికో వేసవి పాఠశాల నడిపేరు పెదపూడిలో. తెలుగు నాటి రచయితలు—పిలచిన నాటికో నాలుగు రోజుల తర్వాతనో—వచ్చి వివిధ విషయాలను గురించి ఉపన్యసించారు.

వాఙ్మయ ప్రయోజనము శివేతర క్షతయే, సద్యః పర నిర్వృతియే కాక ఉపదేశ (పూర్వకత్వ) మే అని అభ్యుదయ వాదుల నమ్మకము. కవి సంఘంలోనివాడూ, సంఘం ప్రాపు పొందేవాడూ కనుక, సంఘంలో ఉన్న దీనుల పక్షము వహించి తన రచనలవల్ల సాంఘికంగానూ వారి నుద్ధరించాలని వారి ఆశయము. పెదపూడిలో చేరిన యువ రచయిత లందరి దగ్గరా కూలివారి సమ్మెలను గూర్చిన రచనలే కానవచ్చాయి. "పరివర్తనము" అనే నాటకంలో కూడా కవి తన వైయక్తిక భావాల్ని కవిత్వంగా వెలువరిస్తూ సంతోషించుకో కూడదనీ, సంఘసేవకే తన శక్తిని వినియోగించాలనీ సందేశించారు రచయితలు. కళయొక్క ప్రయోజనము సంఘసేవట. రాగము కళ కాదు. అలంకారము కళ కాదు, బుర్ర కథనా ప్రాస్తేనే కళ. సంఘసేవకి ప్రోద్బలిస్తేనే కళ.

కథావివాద మయింది, జాతీయోద్యమము ప్రారంభమైనప్పటినుంచి ప్రజా ప్రబోధము జరుగుతూనే ఉంది. బలిజేపల్లి లక్ష్మీకాంతము, వడ్డాది సీతారామాంజనేయులు, దామోజీపురపు వెంకటనరసింహారావు, గరిమెళ్ల సత్యనారాయణ, మద్దూరి అన్నపూర్ణయ్య వంటి దేశభక్తు లందరూ ప్రజా ప్రబోధము చేసినవారే. అభ్యుదయ రచయితలు వీరి నెవరినీ లెక్కపెట్టరు. కారణము నాకు ఒక్కటే స్ఫురిస్తున్నది. వా రందరూ వీరివలె వర్గ కలహాన్ని కార్మిక కర్షక అభ్యుదయాన్ని జండాకట్టి ప్రచారం చేయలేదు. ప్రజా ప్రబోధమంటే శ్రామికవర్గానికి మకుటము పెట్టడము మాత్రమే అనటానికి వీలులేదు. మనిషిలో, జాతులలో, పల్లెలలో, సంస్థలలో మార్పు రావలసి ఉన్నది. జాతి అంతా పటిష్ఠమూ జాగరితమూ అయి ధనికవర్గ మొక్కటే పురోగతికి అటంకమై యుండిన దేశాలలో ఆచరణలోకి వచ్చిన బలవంత సంస్కారము, హీన సంస్కార దేశాలలో పదవిధారులను మారుస్తుందని తప్ప జాతి పురోభివృద్ధికి దారి వెయ్యదు. అందరూ తమకు కావలసిన మేలునే ముందు నిలబెట్టుతున్నారా అనిపిస్తోంది, ఈనాటి పరిస్థితుల్ని గమనిస్తే. నాదే నిజము, నీది కల్పితము అనడానికి వీలా ? "పేటి నకళ్లు" అన్న వచన పద్యంలో రచయిత దీపంలాంటి గ్రామంలో, దేదీప్యమానంగా వెలుగుతున్న కిరణాలు, వాళ్ళు రైతులు .... పిట్టకు గూడు చెట్టుకు నీరు, గూటినుండి పిట్టను తోలకు, పల్లెనుండి రైతులను పిలువకు, గూట పిట్ట పాడుగుతుంది, మేడకు అది బెదురుతుంది. నాగరికుడా ! పత్తిని పిండి బండికెత్తావు, ప్రత్తిమొక్క నీవెంట రాదుసుమా, వద్దు వద్దు ఆ రాట్నం, ఆ కదురు, ఆ ముసలమ్మను కదిలించబోకు, ఆ పల్లె నేటిది కాదు. వాసుకి భూమిని మోస్తున్నది, జాతిని పల్లెలు మోస్తున్నవి. పల్లె దాపగు పల్లే తీర్చును. పిల్లని యేడ్పును తల్లే మాన్పును, అతని ఏడ్పు ఢిల్లీ తీర్చుకు, అయ్యో నదాన నవ్వైపోవును. పల్లెల్లో పెరిగిన మొక్కకు, నగరంలో పాదులు పెట్టకు. అదిగో వస్తున్నది సభ్యత ముంపు, ఈ రైతు ఈ పాగరి ఏమైపోవును, నాగార్జున సాగరాన, కొండమీది మ్యూజియంలో, వీటికి నకళ్ళు తీసి

ఉంచుము'' అన్నారు. పల్లెటూరి వెన్నెలలో వేణువులాగా లేదూ ఇది ? కాళోజీ గొడవ వినండి : 'మనసులో గల మాట యేదో పైకి పల్కుచు పల్కినట్టుల, చేసి చూపెడు శీలముం గల సాయ మెటుంగని మానవునకు, సాటిలే దిలలోనలేదిల, 'అనుభవమంతా ఒకచోట, అధికారంబది యొకచోట' 'తప్పు' దిద్దగలేను దారి జూపగలేను, తప్పుచేసినవాని దండింపగాలేను, కష్టపడు వారలను కాపాడగా లేను, ఎందుకో నా హృదిని ఇన్ని ఆవేదనలు ?' 'దొంగలు దొంగలు ఊళ్ళు పంచుకుని దొరలై వెలిగే దెన్నాళ్ళు ? కలము పోటున కపటజాలని కావ్యగాన మింకెన్నాళ్ళు ?' 'కుటిలమతులు దేబె మొగాలు జగతిలో రెండేరెండు రకాలు, చతురవర్గ విలాసం కొరకు దేబెల సర్వస్వం ముడిసరుకు'. ఇదంతా అభ్యుదయాకాంక్ష కాదా ? గోపాలుర హృదయార్ద్రి తట్టి వెదురు గొట్టము వేణు వైందీ, వారికి గొడుగైన గట్టు గోవర్ధన మైందీ, స్వార్థ భావము వీడి సకల మానవసేవ చేయమంటారు కాళోజీ. 'కోటి రత్నాల వీణ తెలంగాణా' కోసము ప్రాణములొడ్డి నిలిచి జైళ్లలో కృశించిన దాశరథి గొంతు వినండి : 'పీడిత ప్రజా వాణికి 'మైక్' అమర్చి అభివాదుంకున్ వినిపింపజేసెదన్' అన్నారూ, 'చిరఖేదా గాథ మహాంబుధి విరిసిన బడబానల పద్మంలో వెలిసే విప్లవ బ్రహ్మ నవజగత్తు పుట్టిస్తాడో ! భవ జగత్తు గిట్టిస్తాడో ?' అని సందేహం వెలిబుచ్చారు. అన్నార్తులు అనాథ లుండని, ఆ నవయుగ మదెంత దూరమో, కరువంటూ కాటకమంటూ కనుపించని కాలా లెప్పుడో ? అని ఎదురు చూచారూ, 'రానున్నది ఏది నిజం ? అది ఒకటే సోషలిజం' అన్నారు.

అనంతంగా ఉన్న అధునాతన కవు లేమంటున్నారు ? 'తొలినాటి సంద్రాలు ఇంకిపోతున్నాయిలే' అని పురిపండావారు, 'స్వేచ్ఛాయోచక ప్రతిభావంతుల జీవితాలు నిష్ఫారలుగా నా దేశ జనులలో విరిచిపోయినవి' అని శిష్ట్లవారు. 'అరాజకంబయి లౌకిక లోహపు హద్దులు మారగ ఘోష పెట్టినవి' అన్నారు దేశిరాజువారు, 'మానవ మేధస్సుకు సంకెళ్లను తగిలించిన గత సాంఘిక శిలా శాసనం పడగొట్టను ... నా నిప్పుల కంఠం విప్లవగీతం పలికిందని రామదాసుగారు, పసిఫిక్ రంగంలో, బర్మా అడవుల్లో .... ప్రతి అణువూ ప్రసవించిన యుద్ధాగ్నులు మీకోసం' అని దీనుల్ని హెచ్చవేశారు. ఆయనే, 'సోమరులను, పామరులను నర నరము కదిలించే నరులందరి నడిపించే విప్లవకర మంగళకర మహాశక్తి ఒస్తున్నది.' అని ఏల్చూరివారు, 'ఈ జగతిలో నూత్న జగతి కల్పిస్తాను' అని అనిసెట్టివారు, 'మన్య విప్లవం మా చరిత్రలో వీచిన ఝంఝూనిల వీచిక' అని కందుర్తివారు, 'మానవ స్వాతంత్ర్య 'మాగ్నకార్టా' పైన రక్తాక్షరములతో వ్రాలు చేశాను' అని తెన్నేటివారు, 'కర్షకుడు లేవేరా, నావికుడు లేవేరా, రగిలిందిరా హైదరాబాదునన్, తిరువాన్కూరనే కాశ్మీర ప్రజలు తెచ్చిన ఉప్పిదే' నని సుంకరవారు, 'కోటి గొంతు లొక గొంతుగా శాంతికై .... విప్పండిరా' అని ప్రయాగ. 'కుందనపు కుర్చీ' లో కూర్చున్న లోకమా కూర్చోని కూర్చోని కుళ్లిపోతావులే' అని రెంటాలవారు. ఇవన్నీ ప్రజావాఙ్మయ, అభ్యుదయ కవితా, వాహినులు ! కార్మిక కర్షక—, పీడిత—, ప్రజలకు ఈ సందేశాలు అందునా ? ఇవి వారిని ఉత్తేజపరుచునా ? నా మట్టుకు నాకు, ఇవి కవులకు కవిత్వము లనిపిస్తోంది. వారిని విప్లవ కవిత్వం వ్రాయండని ప్రోత్సహించేవివి. "నీ విక్కడ పూరింట్లో నా దక్కడ నాలు గంతస్తుల మేడమీద. లేరా గడ్డపాఱ పట్టుకుని" అంటే చాలామందికి ఉత్సాహం. లేచిన గడ్డపాఱను ఆపడానికి చాలదు లేపిన అలుసు గొంతు ! వినగా వినగా శేషశాస్త్రులవారితోపాటు మనకు అనిపించే దిది : నడచిన తొంటిదారులు కనంబడ నట్టులు క్రొత్తదారు లేర్పడినవి, దారిచూపెడి దొరలు నీలపు కంటి యద్దము లొత్తడుగుచు చూచి చూపెదరు, తోయధి నేలను నేలతోయధిన్ బడినటు లయ్యె—''

కనుక, శ్రీ. శ్రీ తో 'ఇజాలను నమ్మకండి సోదరులారా, నిజము మాట చెపుతాను వినండి. ప్రిజమ్‌లో చిక్కుపడ్డ ధవళాలోకం ఋజుమార్గం చెడి వక్రగమన వర్ణ వ్యంజిత మైనట్లే, అజరామరమౌ నిత్య సత్య తేజస్సిలపై ఇజ — ఇజాల పోటాపోటీ ఆరాటంలో విభజితమై పూర్ణత్వమేది చూర్ణమౌ తుంది' అనుకుందాం. లేకుంటే, భారతాన్ని స్వర్లోకపు పంచల్లో నిలపాలని పండిట్జీ పూరించే పాంచజన్య శంఖధ్వని అరణ్యమున రోదన మైనదనీ, తెలుగునాట భక్తి రసం తెప్పలుగా పారుతోంది, ప్రెయినేజీ స్కీము లేక డేంజరుగా మారుతోందనీ, అంతులేని చేంత్రాళ్ళుగ అర్థభావ దుర్ద్యోతక డమడమాల సమాసాల మూసల్లో గణాచార్లు కవితను కొలుస్తున్నారనీ; కట్టెదుట అర్ధాంగి కట్టనువలువు లేక అతుకుబొంతల జుట్టి ఆల్లాడిపోతుండ కావ్య నాయిక మేని కనకాంబరపు చీరె కుచ్చెళ్ళ సవరించి ప్రేమ కవితా యుశ్మ కులుకుతున్నారవి; పంచాయతీరాజ్య పర్వదినము— నీకూ నాకూ తెలిసిన వారి చేతుల్లోంచే—వచ్చి ఎదుట మూతి ముడిచి పొంచి కూర్చున్నదనీ; చనువిచ్చిన అమ్మాయికి శనిలాగ దాపురించి పాఠ్య పుస్తకాలల్లో ప్రణయలేఖ లందిస్తూ దారుల్లో కాపువేసి కారుల్లో వెంటనంటి అంగరక్షకోద్యోగం వెలిగించే నవయుగ వైతాళికు లెక్కువౌతున్నారనీ; సిఫారసుల సైంధవులూ స్త్రీ పక్షపాతి అధికారులూ స్వార్థపరులూ కమిషన్ ఇంజనీర్లూ, లక్ష్మీదాసులూ హెచ్చు పెరుగుతున్నారనీ గుర్తించి కవిత్వమనే యమపాశ కొరడా పట్టిన మల్లారెడ్డి ధ్వనిని పార్టీలకు ఎరువివ్వడ మేమీ ?

ఎవరో చెపితే వినే రోజులు ఎపుడో పోయాయి. అయినా చెప్పేవారు చెపుతూనే ఉంటారు. చెప్పవలసిన అందం ఉంటే శక్తివంతంగా చెప్పండి.

స మా ప్త ము

తప్పిపోయిన తండ్రి

శ్రీ గోవిందరాజు శ్రీనివాసమూర్తి

ఏనాటి మాట !

కాలగర్భంలో నాలుగు దశాబ్దాలు కలిసిపోయిన తర్వాత ఏనాటి అనుబంధ మిది !!

నవ్వుగా నవ్వుకుని టేబిల్ మూలకు విసిరేశాడు ఆ ఉత్తరాన్ని.

ఇది రెండో ఉత్తరం.

ఇక ఆ ఉత్తరాన్ని గురించి ఆలోచించలేదు రాజశేఖరం. ఆఫీసు పనిలో నిమగ్నమై పోయాడు.

రాత్రి భోజనాల దగ్గర భార్యతో ఈ విషయం ప్రస్తావించాడు.

"నాకో తండ్రి కుదిరాడు తెలుసా," అని. సావిత్రి పెద్దగా నవ్వేసి ఏమిటో తెలీక వెర్రిముఖం వేసింది.

"నా కర్థంకాని ఉత్తరం వచ్చింది ఇలాగ. నేను ఆయన కుమారుణ్ణట. నలభై యేళ్ళ క్రితం గోదావరి వరదల్లో తప్పిపోయానట. కళ్ళల్లో వత్తులు వేసుకుని ఈ నలభై యేళ్ళూ నాకోసం నిరీక్షించాడట", అని నవ్వుకుంటూ చెప్పుకుపోతూంటే సావిత్రి విరగబడి నవ్వేసింది "భలే తండ్రినే సంపాదించారు" అంటూ.

ఈ సంఘటన జరిగిన నెల రోజుల తర్వాత మళ్ళీ అలాంటిదే మరో ఉత్తరం వచ్చింది.

"నాయనా రాజా,

నేను మునుపు రాయించిన రెండు ఉత్తరాలూ అందాయని తలుస్తాను. నీవు జాబు రాయక పోవటంతో బాధ పడ్డాను. కళ్ళు సరిగా కనిపించటంలేదు. నా కొడుకు ప్రయోజకు డయ్యాడని తెలుసుకున్న తర్వాత నా మనస్సే నిన్ను చిత్రించుకుంది. ఈ ముసలితనంలో దిక్కులేక జీవిస్తున్న నాకు దీపం చూపెట్టు తండ్రీ.

ఇట్లు,

నీ తండ్రి."

ఈ ఉత్తరం కలవరపెట్టింది రాజశేఖరాన్ని.

ఇత డెవరో తన తండ్రట. తనకు గుర్తున్నంతవరకూ తండ్రిని చూసెరగడు రాజశేఖరం. తన చిన్నప్పుడే తండ్రి మరణించడం లీలగా గుర్తు. తల్లి అంతకుమునుపే ఈ లోకం విడిచిపెట్టిందట. మేనమామ నారాయణరావు తనను పెంచడం, చదివించడం, అప్పుణ్ణుంచీ తను మంచి ఉద్యోగం సంపాదించడం—అంతవరకే తనకు గుర్తు.—నా కీతండ్రెవరు ?—మేనమామ నారాయణరావూ ఇహ లోకం చాలించాడు. మరెవర్ని కనుక్కుంటాడు ?

"చిరునామా పొరపాటై ఉండవచ్చు." చిరాకుతో చెత్త బుట్టలో పడేశాడు ఆ ఉత్తరాన్ని.

మరో ఇరవై రోజుల తర్వాత మళ్ళీ ఒక ఉత్తరం వచ్చింది. 'కన్న కొడుకే జాలరుచేయని జీవితం ఎందుకంటూ.'

ఈ ఉత్తరంతో భయం వేసింది రాజశేఖరానికి. ఇక ఊరుకోలేక పోయాడు. ఇది ముదిరితే చాల ప్రమాదం జరుగవచ్చు అనుకుని విసుగ్గా ఓ కార్డు రాశాడు.

"మీ రెవరో నాకు తెలియదు. పొరబడి ఉంటారు, క్షమించ ప్రార్థన."—మూడే మూడు ముక్కలు.

ఆరోజు సాయంత్రం భార్యతో ఈ ఉత్తరం గురించి ముచ్చటించాడు రాజశేఖరం.

పెద్దగా నవ్వేసింది సావిత్రి. ఆరేళ్ళ కొడుకుని దగ్గరకు తీసుకుని "మీ నాన్నగారు నీకో తాతని సంపాదించి పెట్టారు బాబూ" అంటూ తల నిమిరింది.

చిరాకేసింది రాజశేఖరానికి.

కాని, వారం రోజుల తర్వాత వచ్చిన ఉత్తరంతో కంపించిపోయాడు రాజశేఖరం.

"నాయనా రాజా,

నీ ఉత్తరం చూసి ఎంత దుఃఖించానో ఆ భగవంతుడి కెరుక. కన్న కొమారుడే కనిపించని నా బ్రతు కెందుకో [illegible]. జీవితమంతా నే నెవరికోసం బతుకు తున్నాను. [illegible] నీవు బతికున్నావని తెలిపిన రోజున ఎంత [illegible] నీకు తెలియదు. ఎప్పుడో కోల్పోయిన జవ [illegible] తిరిగి నాలో ప్రవేశించినయ్. ఆనందం పట్టలేక [illegible] ఊరంతా చాటి వచ్చాను. "నా రాజా బ్రతికే ఉన్నాడు" అని. నాయనా రాజా, నీకు జ్ఞాపకం ఉండి ఉండదు.. [illegible] నీకు ఆరేళ్ళు. తల్లిలేని నిన్ను కళ్లలో పెట్టుకున్నాను. కాని, కష్టాలనేవి మనకు చెప్పి రావు కదా! [illegible] వివాహానికి వెళ్ళి తిరిగి వస్తూంటే [illegible] తప్పిపోయావు [illegible] ఎటువాళ్లు ఎటు వెళ్లా [illegible]. కన్న కొడుకుని దక్కించుకోలేని నిర్భాగ్య [illegible]. [illegible] నన్నే తనలో కలిపేసుకుంటే [illegible] చూసే దౌర్భాగ్యం లేకపోయేది కదా అని కుమిలి కుమిలి ఏడ్చాను. [illegible] ఈ కథ. ఇన్నాళ్ళకు నరసయ్య [illegible]—నా రాజా బ్రతికే ఉన్నాడనీ, ఒక ఇంటి [illegible], నాకు ఒక మనుమడనీ—వింటూంటే [illegible] వర్ణించలేను రాజా. నా ఆరోగ్య [illegible] మూడిది ఆ సువ్వు ఎంతమాత్రం [illegible] వింటూంటే మళ్ళీ జీవితంమీద ఆశ పుట్టు కొచ్చింది.. నిన్ను చూడాలని ఎంత ఉవ్విళ్ళూరుతున్నానో— [illegible] తండ్రి."

[illegible] ఈ ఉత్తరాన్ని చదువుకున్న రాజశేఖరానికి [illegible].

"[illegible] నమ్మశక్య విషయమేనా. మామయ్య [illegible] ఎన్న వినటంవంటి విషయాలు చెప్పలేదే—ఇదేదో మోసం." [illegible] రాజశేఖరం ఈ ఉత్తరానికి జవాబు [illegible].

[illegible] రోజుల తర్వాత మళ్ళీ ఒక ఉత్తరం వచ్చింది. [illegible] అందలేక చాల ఇక్కట్లు పడుతున్నాడట. [illegible] ఆనటంలేదట. భుక్తికి కూడ సతమత మవు [illegible]. [illegible] చూసేందుకు వీలు లేకపోతే డబ్బేదైనా [illegible]—[illegible] ఉత్తరం సారాంశం.

[illegible] ఊహించినట్టే అయింది. ఇది వచ్చి మోసం. [illegible] వచ్చిన [illegible]. పచ్చగా ఉన్న తనను [illegible]. నరసయ్యా, ఈ 'తండ్రి' కలిసి పన్నిన కుట్ర [illegible]. [illegible] మోసాల పుట్ట. చూచి పాదం [illegible] వచ్చి ఇంటికి వచ్చాడు రాజశేఖరం

సంగతంతా విన్న సావిత్రికి కూడా ఏమీ పాలుపోలేదు. ఇది దగా అని నమ్మింది.

"పోనీ ఆ డబ్బేదో పంపండి. ఇంతటితోనన్నా పిరగడై పోతుంది. ఓ పాతిక రూపాయలు మనకేం ఎక్కువ కాదు గదా" అన్నది.

రాజశేఖరానికి కోపం తారస్థాయికి వెళ్ళింది.

"ఇప్పుడో పాతిక అయితే, రేపు యాభై. దీనికి అంతే మిటి—పోలీసు రిపోర్టు ఇవ్వడమే తక్షణ కర్తవ్యం" అన్నాడు.

ఆ రాత్రంతా అతడిలో తుఫాను చెలరేగుతూనే ఉంది. "ఈ సమస్యను ఎలా విడగొట్టాలి." అదే అతనికి పట్టు కున్న సమస్య.

మర్రోజు ఆఫీసులో ఎంతో పనిలో నిమగ్నమయిన రాజశేఖరానికి చటుక్కున ఏదో గుర్తుకి వచ్చి మనియార్డరు ఫారం పూర్తిచేసి కట్టి రమ్మని పాతిక రూపాయలూ జవాను కిచ్చాడు. సాయంత్రానికి గాని తాను మనియార్డరు కట్టి నట్టు గుర్తుకురాలేదు.

వారం రోజుల తర్వాత మనియార్డరు రశీదుతోబాటు ఓ ఉత్తరం కూడ వచ్చింది. డబ్బు అందుకున్నందుకు చాల ఉప్పొంగిపోయాననీ, తన కొడుకు అండ ఉండగా తనకేం లోటనీ—వద్దామంటే లేవలేని పరిస్థితిలో ఉన్నాననీ ఏదేదో రాసేశాడు.

ఆరోజు రాత్రి సావిత్రితో ముచ్చటిస్తూ,

"ఇంకా నయం, వచ్చాడుకాదు," అన్నాడు రాజశేఖరం.

"ఏమో, కంట్లోకి రాకూడదా" అంది సావిత్రి.

ఇద్దరూ నవ్వుకున్నారు.

ఆ రాత్రి ఎంత ప్రయత్నించినా నిద్ర పట్టలేదు రాజశేఖరానికి. కొంతసేపు ఏదో పుస్తకం తిరగేశాడు. కాని చదవ బుద్ధి పుట్టలేదు. పుస్తకాన్ని గిరవాటేసి సిగరెట్టు వెలిగించాడు. ఆలోచనలు పరిపరి విధాలుగా పోతున్నై.

"ఇత డెవరు ?—మోసం చేయటం మనిషికి సుళు వుగా చేతనైన పని. కాని, కాటికి కాళ్ళు జాపుకున్న అతడికి ఇంకా జీవితంలో ఏ ఆశలు ఉంటై. నిజంగా అతని కొడుకు తప్పిపోయాడేమో పాపం, ఆ కొడుకు కోసం విశ్రాంతిగా నలభై యేళ్ళు నిరీక్షించి ఆఖరుకు కనుక్కున్నానన్న ధీమాలో అతని హృదయం ఎంత పొంగిపోతోందో ! ఇప్పుడు ఈపరి స్థితిలో నేను అతడికి ఏమీ కానని తెలిస్తే ఎంత క్షోభ పడిపోతాడో."

కాని, అంతలోనే సరిపెట్టుకున్నాడు.

తప్పిపోయిన తండ్రి

''లోకంలో బాధాపీడితులు ఎంతమంది లేరు ప్రేమ కోసం, ధనం కోసం ? తిండికంతో ?—నానాజాతి సమితి ఈ లోకం. ఇన్ని రకాల సమస్యల్లో ఏ ఒక్కడూ పరిష్కరించలేడు. లోకంలో అనేకమంది బిచ్చగాళ్ళు—అందరిని తృప్తిపరచగలమా ! ఏ ఒక్కణ్ణో తప్ప .... పోనీ ఈ ఒక్కణ్ణి తను తృప్తిపరచగలిగితే ......

ఈ తలపు వచ్చేటప్పటికి నవ్వొచ్చి భయం వేసింది రాజశేఖరానికి.

మళ్ళీ ఏవో కొత్త ఆలోచనలు.

ఒక్కసారి అటూ యిటూ దొర్లాడు.

''నిజంగా నా తండ్రే బ్రతికిఉంటే !

ఈ వార్ధక్యంలో నామీద ఆధారపడి [illegible] బతుకుతాడు—కొడుకు వృద్ధిలోకి వచ్చి ప్రయోజకుడైతే మరేం కావాలి ఏ తండ్రికి—ఆ ప్రేమకు దూరమైన మనలో ఏదో లోటు కనుపిస్తూనే ఉన్నది. ఎంత సంపాదించినా ఆనందించేవా రెవరూ—కట్టుకున్న భార్య తప్ప—బంధువు లన్నవారు లేని తన జీవితమే తీరని లోటు ....''

బాధగా, మత్తుగా కళ్ళు మూసుకుని దిండులో తల దూర్చాడు రాజశేఖరం.

ఆ రాత్రి అలజడిలో చెలరేగిన ఆలోచనలు ఆ తర్వాత కాలం నిలువలేదు. పొద్దుటే మామూలు మనుష్యుయ్యాడు—మళ్ళీ ఆఫీసూ, భార్యా, సంసారం ......

మరో నెల తిరిగింది.

ఆరోజు సాయంత్రం ఆఫీసునుంచి ఇంటికి వెళ్ళి కాఫీ తాగి మేడమీది వరండాలో పేపరు తిరగేస్తూ కూచున్నాడు రాజశేఖరం. మబ్బు పట్టి మెరుపులు మెరుస్తున్నై. హోరున వర్షం కురవచ్చు. చీకటి పడబోతోంది. ఆ మసగచీకట్లో ఒక మెరుపు వెలుగులో అతడికి కనబడిన దృశ్యం అతణ్ణి మళ్ళీ కలవరపెట్టింది.

ఒక పదేళ్ళ కుర్రవాడు ఒక తాతను చేయి పుచ్చుకుని నడిపించుకుంటూ వస్తున్నాడు. టపటప చినుకులు ప్రారంభమైనై. కుర్రవాడు వడివడిగా అడుగులు వేస్తున్నాడు, తాతకు దృష్టి సరిగా ఆనటం లేదేమో తొట్రుపడుతూ నడుస్తున్నాడు. ఓట్టి[illegible] ఉన్నారు. అలా నడిచి నడిచి తన ఇంటి గోడ పక్కనే ఉన్న చెట్టుకిందికి చేరారు. క్షణాల్లో ఆకాశం పగిలేట్టు మెరుపు మెరిసి కుంభవృష్టిగా వర్షం మొదలెట్టింది. చలికి తాత వణికిపోతూన్నట్టు ప్రతి మెరుపు లోనూ కనిపిస్తూనే ఉంది రాజశేఖరానికి—గబగబ మెట్లు దిగి బైటకు వచ్చి కుర్రవాణ్ణి కేకేసి లోపలకు రమ్మని పిలిచాడు. పిలిచిందే తడవుగా కుర్రవాడు [illegible] కొచ్చాడు. ఆ తొట్రుపాటులో తాత చేయి విడిపోయింది. తాత పడతూ లేస్తూ కుర్రవాణ్ణి అనుసరించ ప్రయత్నిస్తున్నాడు. రాజశేఖరం ఒక్క అంగలో [illegible] వచ్చి [illegible] చేయి పుచ్చుకుని వరండాలోకి తీసుకొచ్చి [illegible] కూర్చో పెట్టాడు.

మర్నాడు ఆఫీసుకు వెళ్ళంగానే [illegible] రూపాయలూ ఇచ్చి మనియార్డరు కట్టి [illegible] ఎందుకు చేశాడో అతనికే అర్థం [illegible].

సాయంత్రం [illegible]

''[illegible]అండి, [illegible]'' [illegible]

తృప్తిగా [illegible]

రాజశేఖరం.

తాను [illegible]

యాభై రూపాయలూ మనియార్డరు [illegible]. ఇంటిలో తాను ఏదో తృప్తి [illegible] రున్నాడు. జీవితంలో తను [illegible] సి—ఇది తన కనీస ధర్మమని సంతోషిస్తున్నాడు.

కాని ఈ సంతోషం ఎక్కువ కాలం నిలవలేదు.

ఆరోజు సాయంత్రం [illegible]. ఆకాశం ప్రచండంగా విజృంభించింది. [illegible] రోడ్డు సరిగా కనుపించటంలేదు. [illegible] అందజేసింది.

''మీ తండ్రిగారు [illegible]'' అని !

హృదయంమీద ఎవరో [illegible] రాజశేఖరానికి.

''[illegible] ?'' అన్నాడు [illegible].

''[illegible] ఉన్నారు.'' అంది [illegible].

హాల్లోకి ఒక్క గంతు వేశాడు [illegible].

తెల్లగా నెరసిపోయిన [illegible], [illegible] ఓ ముసలి, తన కొడుకుని [illegible] [illegible] అని అంటున్నాడు. కుర్రవాడు ''[illegible]'' అని [illegible]స్తున్నాడు.

రాజశేఖరాన్ని చూడగానే కుర్ర[illegible] దింపి నడుం పట్టుకుని [illegible].

''నాయనా, [illegible]''—[illegible] నెట్టు [illegible].

"ఎవరు మీరు ?" అన్నాడు రాజశేఖరం. ఇది అడిగేందుకు అతడికి ఒక నిముషం పూర్తిగా పట్టింది. అతడి గొంతుక కూడ చాల కఠినంగా ఉంది.

"నాయనా రాజా—నేను .... నేను నీ తండ్రిని—రాజా! నలభై యేళ్ళ తర్వాత నిన్ను చూస్తుంటే వళ్ళు తెలియటం లేదు బాబూ .... ఏదీ నిన్నొకసారి స్పృశించనీ .... " అని చాలా కష్టంతో చేయి పైకి ఎత్తగలిగాడు ముసలి.

చటుక్కున దూరంగా జరిగాడు రాజశేఖరం.

"మీ రెవరో నాకు తెలియదు. నేను మీ కుమారుణ్ణని ఇంతకాలం పొరపాటు పడ్డారు. నా తండ్రి ఏనాడో గతించాడు.—నేనా విషయం ఎరుగుదును .... ఇంతకాలం మీకు డబ్బు పంపానంటే అది మీమీది జాలి తప్ప మరేం కాదు. ఎదుటికి వచ్చారు కాబట్టి ఆ జాలి కూడ ప్రస్తుతం కరిగిపోయింది." అన్నాడు రాజశేఖరం ఒక్క గుక్కలో.

తూలి పడబోయి మెల్లిగా నేల చూసుకుని చలికిలబడ్డాడు ముసలి.

"నాయనా రాజా .... ఎంతమాటన్నావు బాబూ—ఈ నలభై ఏళ్ళూ జీవించింది ఈమాట వినేందుకేనా? అన్నీ మరచిపోయి జీవితాన్ని లాక్కువస్తున్న నాకు నీ కబురు చెప్పి నరసయ్య మళ్ళీ నాలో చైతన్యం కలిగించాడు—నువ్వు మళ్ళీ పాతాళంలోకి తొక్కేయకు రాజా ...." అన్నాడు ముసలి. అతని కంఠం రుద్ధమై ఇక నోటంట మాటలు పెగలలేదు.

నరాలు స్వాధీనం తప్పినై రాజశేఖరానికి.

"నేను మీవాణ్ణి కానని పదేపదే చెబుతూ వచ్చాను. జాలిపడి డబ్బు పంపాను..... ఇంతటితో మీకు తృప్తి లేనట్లయితే ఆ డబ్బుకు కూడ నోచుకోరు. మీదోవ మీది" అంటూ చరచర లోనికి వెళ్ళిపోయాడు. సావిత్రి కూడ కంగారుగా భర్త ననుసరించి వెళ్ళింది.

"పాపం, ఎన్ని ఆశలు పెట్టుకు వచ్చాడో—అంత కఠినంగా మాట్లాడి ఉండకూడదు" అన్నది.

"హు, మోసం చేయటం అంత తేలికనుకున్నాడేం !" —సావిత్రి మాట అతడు వినిపించుకోలేదు.

"ఇప్పుడు ఏంచేద్దా మంటారు!" అంది ఏంచేయాలో తోచక.

"ఏం చేసేందు కేముంది. గెంటేస్తాను." అంటూ విసురుగా హాల్లోకి వచ్చాడు రాజశేఖరం.

కుర్రవాడు కళ్ళు నులుముకుంటూ,

"మరే .... మరే .... తాతే .... వెళ్ళిపోయాడు ...." అన్నాడు.

ముసలి వరండాలో కూడా లేడు.

రోడ్డుమీదకు పరుగెత్తాడు రాజశేఖరం.

హోరున వర్షం కురుస్తోంది. ఆ వర్షంలోనే రెండు మూడు సందులు వెతికాడు. ఇంటికి తిరిగివచ్చి నౌకర్ని వెంట తీసుకుని కారులో బయలుదేరాడు.

ప్రతి సందూ, మలుపూ—బస్ స్టాండూ, రైల్వే స్టేషనూ—అన్నీ గాలించాడు. నిరాశతో ఇంటికి మళ్ళాడు.

ఎదురుగానే ముందు సావిత్రి అన్నది : "పాపం, ఎంత బాధపడ్డాడో—ఇంటికి వచ్చినవాణ్ణి, ఆదరం లేకపోగా కసిరి కొట్టారు."

"ఇక ఆ విషయం మాట్లాడకు సావిత్రీ," అని సిగరెట్టు వెలిగించాడు.

ఎంత ప్రయత్నించినా నిద్ర పట్టలేదు. 'తండ్రి' ని గురించే ఆలోచిస్తున్నాడు.

"పాపం—కొడుకుమీద ఎన్ని ఆశలు పెట్టుకున్నాడో. అతని కొడుకు నిజంగా తప్పిపోయాడేమో. లేకపోతే ఈ ముసలి తనంలో నన్ను మోసం చేసేందుకు ఎందుకు ప్రయత్నిస్తాడు? ఇలా తరిమేయబడిన తర్వాత అతడి హృదయం ఫెటిల్లున పగిలిపోయిందేమో—అలా జరిగిన పక్షంలో నాకు నిష్కృతి లేదు.—ఇతడు నిజంగా నా తండ్రే అయితే ఇలా ప్రవర్తించ గలిగేవాణ్ణా... నా కెవరున్నారు ఈ లోకంలో ... ఒక ముసలిని—పోనీ నా తండ్రిలాగానే సాకలేనా ....."

చూస్తూండగానే తెల్లవారింది.

వారం రోజుల తర్వాత ఒకటో తారీఖు వచ్చింది—అలవాటు చొప్పున యాభై రూపాయలూ మనియార్డరు కట్టాడు..

కాని దానికి రశీదు రాలేదు. మనియార్డరే తిరిగి వచ్చింది.

"ఈ అడ్రసుదారుడు చనిపోయినందున మనియార్డరు త్రిప్పి పంపడమైనది" అని రాసిఉంది ఫారంమీద.

కుర్చీలో కూలబడిపోయాడు రాజశేఖరం. తేరుకున్న క్షణంలో ఆఫీసుకు ఓ నెల రోజులు సెలవుపెట్టి ఇంటికి బయలుదేరాడు.

నెల రోజుల తర్వాత మళ్ళీ ఆఫీసుకు వచ్చిన రాజశేఖరం జుట్టు పూర్తిగా తీసేయించిన విషయం గమనించిన ఆఫీసు నౌకరు విస్తుపోయాడు.

గరుడాచలము



శ్రీ కాకరపర్తి ముఖలింగశర్మ

"గరుడాచలము" అను నీ యక్షగానము దినకర తేజః పాదిమవిష్ణు భక్త ఘనుడు ఓబయ మంత్రి కవివరేణ్యుడు వన్నెకెక్కిన నందవర శాసనుడు, విప్రవరాంబా గర్భ సింధు చంద్రుడగు పరమ భక్తిని సమర్పణముగా జేసి వరించి లోక విఖ్యాతి గాంచెను. ఆ చంద్ర తారార్కముగ లోక విఖ్యాతి వెలయ నీ కథ యుండవలెనని కవిచంద్రుని యాశయము. అహోబల క్షేత్ర మహాత్మ్యమును దెల్పు నీ యక్షగానమును పాఠక లోకమునకు పరిచయము చేయుటే ఈ వ్యాస లక్ష్యము.

ఈ యక్షగానము పరిమాణమున చిన్నదయ్యును ప్రమాణమున గొప్పదే యనిపించును. శ్రీ మదహోబల నారసింహస్వామి చెంచు అహోబలుడగుచు కథ ఇందు రమ్యాతి రమ్యముగ వర్ణింపబడినది. నరసింహస్వామి చెంచుభామను పెండ్లి యాడిన గాథ మన తెలుగునాట పెక్కు రీతులుగ ప్రచారములో నున్నది. "చెంచీత" పాట తెనుగు జనులకు సుపరిచితము.

ఓబయ మంత్రి కృతమగు నీ గరుడాచలము సర్వ విధముల ప్రదర్శన యోగ్యము. రసిక సహృదయులు తలలూచి మెచ్చుకొనదగిన కావ్య మిది. కావ్యము గరుడాచల విహార నుతితో ప్రారంభ మగును.

"భావములో వాణిదేవిని, అమృతపు బావిని, శ్రీదేవిని నుతించి, అతులితముగ దేవతలను బ్రోచిన చతురుని గౌరీపతిని భజించి, వీణాక్షిని, మృదుపాణిని, పద్మజరాణిని దలచి, అనవరతి సేయక మునిజన నాయకుడైన వినాయకుని గొల్చి", సద్గుణ భావోన్నతు లగు నాదిమ కవుల నుతించి, గరుడాచలేశ్వరునకు షష్ఠ్యంతములు రచించెను. ఒక చిన్న గేయములో ఇష్ట దేవతారాధన, సుకవిస్తుతి చేసిన తెనుగు కవు లరుదుగ నున్నారు. ఇందలి విశేషము కుకవి నింద లేకపోవుట.

పాడుకొని సకల జన ప్రతతి కుశలోజ్జ్వలము, సేదలకు జయ బలము పెదయహోబలము. నూటెనిమిది తిరుపతుల మేటి బిరుదు పోవస ఫలముగా నహోబలమును నుతించి, నారాయణుడు వేదాచలముపై విహరింపగోరుటను దెల్పును. అట్టి సమయమున పరిచారకులు పసిడిమేడలు, గోపురములు, వైడూర్య పద్మ రాగ మందిరములు, మంజిష్ఠ తెరలు, ప్రాకారములు, మాణిక్య వేదికా మండపములు, మణి ముత్యములతో నమరు వాకిళ్లు, బంగారు తట్టులు, ఉద్యానములు, సరసులు ఇవి—అవి అననేల? సర్వము సమకూర్చిరట. భూషణాంబరముల నలంకృతుడై స్వామి కొలువు కూటమున నుండగా సకల మౌనులు విచ్చేసిరి. సన్నిద్ధరాళ్వారులు పరమ భాగవతులు ప్రస్తుతించిరి. బ్రహ్మేంద్రాది దేవతలు సన్నుతులు చేసిరి. వారి నెల్ల కరుణార్ద్ర చిత్తంబున మన్నించి, నిజ నివాసంబునకు పనిచి, అంతఃపురమున కేతెంచి, జలకములాడి, మాల్యముల హారములు, సొమ్ములు ధరించి, సిరిపొత్తున మధురాన్నములు భుజించిన స్వామి, ఊడిగపు సఖులిచ్చు కర్పూర తాంబూలములు సేవించుచు, సురటిసేవ నంగీకరించు శ్రీ లక్ష్మియొద్ద గరుడాచల విహారమున కనుమతి పొందును. ఎచ్చట కేగినను భక్త జనములు వెంటబడుదురని యెంచి, వారి గనుబ్రామి విల్లునంబులు పూని వేటకాని వైఖరి మెల్ల మెల్లన చనియెనట! ఇట్లు ఘోరాటవులం జొచ్చి కుంభినీధవుడు చారు వినోదమున సంచరించుచు—

"అరుదైన విరిమొగ్గ అమృతంపు బుగ్గ
గరిమ నిండుల గుబ్బ కిపురంబు బుబ్బ
తరుణులలో మేటి ఎగుపట్టి బోటి
కలికి బిత్తర హొంతకారి మిటారి
కులుకు గుబ్బల ముద్దు గుమ్మ వూబొమ్మ
పొరుటాకుల చీరె బాగుగా చుట్టి
పూరితంబైన కొప్పున పూలు చుట్టి
. . . .
నుదుట గుమ్మడి విత్తు రీతి నలువొప్ప కస్తూరి
నామంబు పెట్టి
విల్లు నంబులు పట్టి వేటాడికొనుచు"

వాత్మకము చందమున శైలాగ్రముల దాటి చరులపై కురుకు చెంచెతను అచ్చెరువంది రెప్పార్పక చూచెను. ఈ వేటకాని కావాత్మకము కన్పించినది. ఆ భామ విలాసమునకు చోద్యమంది విధాతృ నిర్మాణ చాతురిని తానే యభినందించెను. స్వామికి కలిగిన సందేహ మిది:

"చెంచు దానికి నీ మిటారపు చెలువ మేలా కల్గును?
చెంచు కొమలికాదు
ఇది క్రొమ్మించుగాని.........క్రొమ్మించు గాదిది కలికి
యని తలపోసియు

"కలికి గాదిది మరుని క్రొన్నెల ములికిగాని" అని అభివర్ణించెను. ఆట తాళములోనున్న ఈ గేయములోని రచన—భావము చదువరుల నాకర్షించును. వెనువెంటనే యా వన

గుహా నాథుండు మనమున మెచ్చుకొని, వనభూమిని చెంచు వనిత సన్నిధి కరిగి కుల గోత్రముల నడిగెను. ప్రారంభ మిది:
''కులుకు వెడ పిలుకు చిలుకలా! నా తోడ పలుకవే సిగ్గేల!''
ఈ మహానుభావునకు చెంచుభామ సిగ్గునవలచుచున్నదని విషయ మెట్లు నగతమగునది? బహుశః వనితా జన సహజమనుకొని యుండవచ్చును. చెంచుభామ చెప్పిన సమాధానమును వినుడు:

''చెంచు మల్లికుడు చికినాథుడు గారాబించిన బిడ్డను నేరా
సుమములు గుములు మా గారెపు చెంచులు యేలెదు
నేటుల నాడుచురాగన్
కరి మృగముల నే దరుముక విడివడి పరికెలు దాటుచు
నగ్గతి నిటుకున్......''

కరి మృగములను దోలు నీ సింగామిని సమాధానములో లజ్జా సంకోచములుగాని, భయములుగాని లేశమును గన్పట్ట లేదు. ఉన్న విషయమును సూటిగా, నిర్భయముగా చెప్పినది.
అంత నాదంటి పల్కులు డా ఇంటిలో నే వినదగి పరికింపుడు:

''శ్రీమించు నీ తండ్రి చెంచు చికినాయకుడు
నా మామ కావలె నాకు మరదలవు నీవు.
బావ రమ్మని నన్ను బక్తి సేయగ ఇట్లు
సావలగునా ఇట్లు పొదలు దాటుదురు
నా వంక దయజూచి నన్నాదరింపవే
తావి చక్కెర బొమ్మ! తగు ముద్దుగుమ్మ''

ఇది పెద్దబుకాయింపు! అంత నా చెంచుకోమలి—

''అవుర! యమ్మక చెల్ల! ఇటువలె నందురా నా వంటి
యింతిని, మేరతో జనుమింక
మావారు వచ్చిన పరువులు పారలేవిక ఇపుడె గొబ్బున
పారిపొమ్మ''న్నది.

ఇందులో నెంత యాక్షేపము స్పష్టమయ్యెనో, అంత రంగాభిలాషయు నంత యస్పష్టముగనే యున్నది. అందుకే కాబోలు నీ సానుభూతి. ఈ సానుభూతి నాధారము గావించుకొనియే—

''అంచ గమనరో! మోవి తేనియలాన నీవె, భాసురాం
బర భూషణము లపారముగ నీ
కిచ్చెద నాసిగా నిన్నేలెదను కడు వైభవమున''

అని ముందునకు సాగి నా డా ప్రభువు! చెంచు జవరాలు ముగ్ధయో నో కాదో మనకేమి, కాని విశిష్టతతో చెంచుచేడియ యున్న పల్కులు గమనింపుడు:

''మెరవన్న కూడెదవు మేర నుండగలేక అరికట్టు
కొని తెరువు కడ్డమయ్యెదవు
విరసంబు లాడెదవు వినవేర పింక్తైన బలువడిని వెను
వెంట బారి వచ్చెదవు
నీ వెవ్వడవు? మరియు నీ యూరి పేరేమి? భావించి
నిజముగా బలుకు నీ వనియె''

ఇది నిలదీసి గద్దించుట. ఈ అనాగరికతరుణి నాయకుని మాటలకు కరిగిపోయి, అతనిపై ప్రాలి సోలి యుగళ గీత మాలపింపలేదు. స్వకర్తవ్యము, బాధ్యత గ్రహించినందుననే చెంచుభామ యతని కుల గోత్రముల నడిగినది. ప్రేమాంధుల కిది పాఠము చెప్పినట్లున్నది. ఆ ఇందిరా రమణు డున్న దున్నట్లు చెప్పినచో తన పరువు మర్యాదలు నిలువవని కాబోలు తన వైభవములను వివరించి, నమ్మింప యత్నించినాడు. ఆమె వదనారవిందము మందహాస సుందరమైనది. ఆ వైభవములో తనకు కావలసినది, తాను కోరుకొన్నది—ఏదివేయులేదు. కనకనే:

''ఇన్ని చిన్నెలు నేర్చి వింతైయున్న నీవు నాతో నున్న తోన్నలు గలసి మెలగుచు నుండగలవా! వెక్కసంబగు వరులు మీసగిరు లెక్కగలవా! గ్రక్కున నిక్కి మరియొక గిరికి చివ్వున నిగుడగలవా! కోటి పొదలకు దూరి దెబ్బలు దాటగలవా! శరములు, [illegible] మృగములను బడుము గలవా! ఇప్పు [illegible] చెదురు దినమ్ము పేరగలవా! ఆకలి యన్నటుక కసు [illegible] వేరగలవా! తారకను [illegible] తేనెలు వడచ [illegible] గలవా! ఇన్ని [illegible] నాతో [illegible] నిలుపురు వచ్చెదవా!''

ఇది ప్రేమ పరీక్ష! కాదు వరుని సామర్థ్య పరీక్ష! ఇప్పుడు స్త్రీ తన యాధిక్యతను నిలుపుకొన్నది. పై జెప్పిన విషయము చెంచు కులము పనులు. తన్ను పెండ్లాడి తన కులము లోనే కూడవలెనని యామె యుద్దేశము. పాప మా ప్రేమ పిపాసి అన్నింటికి నంగీకరించి ''మించుగా మీ కులము వెంచులే నను గొల్వ, చెంచవాలులనిగ సంచరించెదను. అనుమాన మేటికే యంగీకరింపవే, వనజాక్షి నీవు కోరిన బాస లిత్తు'' నని సంశయ నివృత్తి గావింప దొరకొన్నాడు. అప్పటి నా చెంచు గుబ్బెత చూపిన దర్పాంగీకారము. ఒక యూపు నూపి చూడవలెనను కొన్నది. దాని తీరిది:--

''నగవాడ! పడి గండ్ర మాట! నమ్మగరాదు మగవారి మాట!
యెగులు దాకను ప్రేమ మనము తగిలితే మరి చప్పదనము
దొమ్మి సేయకురోరి యోబా! నిన్ను నమ్మలేనుర
చెంచహోబా!

నాటికీ, నేటికీ, ఏనాటికీ ఇది నిత్య సత్యములే కదా! సామాన్యముగా ''నీ మాట నీటి మూట'' అనుట కలదు. అంత కంటె పిక్కటి యుచితమైనదీ ''పడి గండ్ర మాట'' అను నది. ఇది వాస్తవమునకు సన్నిహితము. మనసూ, మాటా యొకటే కల జాతికి చెందిన దామె. తా ననుకొన్నది నిస్సందేహముగ చెప్పినది. వారికి ప్రమాణములందు విశ్వాస మెక్కువ. కావుననే సూర్య చంద్రాదుల సాక్షిగా నుంచి ఖడ్గమునపై హస్తముల నిడి ప్రమాణము చేసె నా భగవానుడు! వా రిరువురు గాంధర్వ వివాహము గావించికొనిరి.

కవి వరేణ్యుడు గంధర్వ వివాహ వైభవమును ద్విపదలో చక్కగా వర్ణించెను. ఈ వివాహమును పూచి కాచిన వృక్ష తతులే పెండ్లి పందిళ్ళు. చిలుకల పలుకులే ద్విజకుల వేద-మంత్రములు. ఇంచు విల్తుడే పురోహితుడు. సలలితం

బగు తెరచాటులు వధూవరుల వలపెసంగెడు సిగ్గులు. వారి శిరో రత్న మాల్యములే తలంబ్రాలు. హరి సతి కొసరించు కంఠాలింగనమే మంగళ సూత్రము. పూల పాన్పుపై వసించుటే వివాహ వేదికపై నాసీనులగుట! తుదలేని తమకనులతో తొడరి హత్తుటలే కొంగు ముళ్ళు! ముత్తెములయిన కెమ్మోవుల రుచులే పొత్తుల భుజియించు బువ్వలు. సెబాస్! చక్కని బాజాభజంత్రి! కవికుల గురువు కాళిదాసుడు తన శకుంతల కిట్టి భాగ్యము కల్గింపలేదు. ఎవరి భాగ్య మెట్టిదో?

అటు, విహారమును కనుమతించిన శ్రీదేవి హరి రాకకై నిరీక్షించి, గరుడాద్రిపై నానా ప్రదేశములు వీక్షించుటకు దూతికల నంపినది. వారు తిరిగి తిరిగి వచ్చి తను యసమర్థతను విన్నవించుకొనిరి. ఇంతలో నారద మహర్షి కిరాత లతాంగీ సమేతుడయిన యహోబలేశ్వరు సన్నిధానమునకు వచ్చి మ్రొక్కులుగొని, యుచితాసనాసీనుండయి యేమనెనో వినుడు:

"కలుష సంహార! దీన రక్షక! కామితార్థ ఫల ప్రదాయక
నలిన లోచన! శ్రీయహోబల నారసింహా!
క్రొత్త పెండ్లికుమారు డార్యుల గోరి దండము సేయదగు
గద !
యుత్తరోత్తరముగను ప్రబలు మహోన్నతముగన్
నచ్చరాని వధూటి నీయుచే నచ్చెరా విల ప్రేమతో
నే పుట్టుటయు నా పుట్టు వదలుట పాడిగాదు
మంచి పరువము నీకి లోహము నహింపి జంట లైన కైవడి
చెంచెతయు నీవు గూడి వన్నె ప్రసిద్ధి కెక్కెన్!"

నిమ్మ దంపతుల గాంచుట నా కన్ను లిప్పుడు పల్లనయ్యెను. కమలనాథా! అటుల కన్నులు నల్లనయ్యెరా? ఒకరి తీరునని యుల్ల మువ్వెంగెనా? ఎవ్వరే మనుకొన్నను వేదాద్రి కేతెరుమని కలహాశనుని ప్రార్థన. వివరణ మెందులకు? తరువాత నారదుడే లక్ష్మిదేవియొద్దకు వచ్చి, ఆ వాటురిని చూపించి యుండునని చదువరుల కవగతమై యుండును. శ్రీదేవి చెలికత్తెలతో నాలోచించి, తర్కించి, నిజమే యయి యుండునని, సోపపత్తికముగా నిరూపించిన దీరు రమణీయము :

"అడవి సింగము రూపమాతం, వనవి చెంచెత యూ
లతాంగియు
చెడిన గంతకు తగిన బొంతయు చెలువ మాయెన్. నాడు
బోయతరాలు
రుచిగొని నమలి ఇచ్చిన పండ్లు డుడా? నేడె క్రొత్త
యటమ్మ యాతని
నీచ గుణము !" నిజమే. రామావతారములో శబరి
యొంగిలితిని—

ఇప్పుడు శబరి సంగతినే కోరినాడు. చెలికత్తెలు లక్ష్మికి వంత పాటలు పాడవలసినదే. కాని వారును స్వామినే సమర్థించిరి. ఆ మాటల నామె పెడ చెవిని బెట్టగా మరియొక పూర్ణేందుముఖి కొంచెము తీవ్రముగా:

"కులము లేవడి యైవనేమగు గులక రాలను బుట్టలేదా?
విలువ యిడగా లేని వజ్రంబులు లతాంగీ!
కాన నీచపు చెంచు కులమున కన్యకామణి పుట్టుటయుగని
దానవాంతకు డేర్చి దక్కగ దాని గొనియెన్
నేర్పు నేరములెంచవల దిక నీవు భామామణివి గావున
నేర్పుతో నడచినను ఘనతయు నొద్దికయును"

ఈ యుపదేశము శ్రీదేవికేనా? కులము లెంచుట కూడనిదనియుని, వర్ణాంతర వివాహ రూపమైన సంస్కరణ కవి యామోదించినట్లు కన్పట్టుచున్నది. కవి యామోదించుట యేమి? సాక్షాద్భగవంతుడే అంగీకరించెను గద! మనము గ్రహించుటలో నెక్కడ లోప మున్నదో తెలియదుగాని, యట్టిడుగు జాతులన్న నా పరమేశ్వరునికి నభిమానమే. తాను కిరాతుడై, పార్వతిని చెంచెతగా చేసి యర్జునుని పరీక్షించినాడు. అహోబలుడు చెంచువారిచే నారాధింపబడును. సృష్టికర్తకు వేరా లెక్కడివి?

ఇంతవరకు బాగుగనే యున్నది. ఆ నరసింహస్వామి యవస్థ కొంచెము గమనింపుడు. చెంచు జవరాలిని గాంచి వేదాచలమునకు పోవుచున్నాడు. కష్ట సుఖములలో నాదుకొని కాపుర మొనరించినది శ్రీదేవి. క్రొత్తగా మనసు కలిసినది, నవ్యత వెరుగనిది చెంచు సుందరి. ఎవ్వరిని విడువలేక పోవుట చేతన్ వేదాచలమునకు పోవుచునగా, నీ వెంబడి నే వచ్చి యచట నీ భామ చేతిలో నే బడ నోప ననెను. అట్టి భయమేమియు నీకు వలదని, అనుగ్రహించినచో నేను సమ్మతి పరచి మిమ్ము సమముగా నెమ్మిలో బ్రోచెదను రమ్మని లాలించి తోడుకొని వచ్చెను. క్షణములో నీ వృత్తాంతము రమాదేవికి తెలిసినది. దైత్యారి నిటకు చేరనియ్యకుడని చిగురాకుబోడి ద్వారపాలకుల కాన తిడి కనక సౌధము లోపలికి పోయెను. ఒయ్యారపు నడకతో వచ్చిన క్రొత్త పెండ్లి కొమరుని, లోనికి రాకుండ నిరోధించినారు ద్వారపాలకులు. నారాయణా! నీతి బాహ్యునకు ఇంటి తలుపులే మూయబడును. అయినను కవాటంబు మూయుటకు కారణమేమున్నాడా నారాయణుడు. ఆ మాట లీ మాటలని వారు లక్ష్మిదేవి యాన నెరింగించిరి.

ఆ లోక పాలకునకు ద్వారపాలకులను బ్రతిమాలవలసిన యవస్థ పట్టినది! మా మనవులు మా తరపున శ్రీ దేవికి తెల్పుడు, మీకంటె నా కాప్తు లెవ్వరని వారి మనస్సుల చూరగొన్నాడు. వారు వెంటనే పోయి, నవదంపతులు భయగ్రస్తులై మూల నొదిగియున్నారనియు, "నిలువు, రాకుము" అన్న నిలిచి రనియు, నీవే దయ దల్పవలసినదనియు శ్రీదేవికి మనవి చేసిరి. ఆమెయు నోటే యొక్క మాట—ఇక నేల, నైనపనికి తలుపులు తెరువుడని యనుమతి ఇడినది. కాని కోపావేశముచే మృదుతల్పమున శయనించినది. సతి కోపము తీర్పవలసిన బాధ్యత పతిదే. అందుచే శ్రీపతి యామె దరిచేరి, ఎప్పుడును నీ వాడనే నీకేమి కొదువ? నవరత్నములు—కౌస్తుభము సర్వాలంకారము లిచ్చెద నన్నాడు. ఆమె యులుకలేదు, పలుకలేదు. నీ తండ్రి రసార్ద్ర హృదయుడు సముద్రుడు. ఆతని గుణ మొకింతయైనను నీకు పట్టువడలేదనెను. అదియు నిష్ఫలము కాగా,

"నెట్టుకొని నీ యెరుక లేకను నెలత నిటకున్ దెచ్చుట
గట్టిగా నావలన దప్పుసుం గిమల నయనా!
దండె దాసరి తప్పునకు నొక దండ మనగా వినవ
దండ మిదుగో నీకు మద వేదండగమనా"

అని రమాదేవి పద పంకజములకు నమస్కరించుటయు, నామె దిగ్గనలేచి యతని శిరంబు గిరంబుల గ్రుచ్చి ఎత్తినది. ఈ వర్ణనముం వలన రెండు విషయములు తెలియుచున్నవి. "దాసుని తప్పు దండముతో సరి" యను సామెతను చక్కగా కవి యుపయోగించుకొనెను. భక్తదాసుడో, భార్యాదాసుడో. ఏమయినను సంది తిమ్మనగారి సత్యభామకంటె యోబయ మంత్రి లక్ష్మి మిన్నయనిపించినది. ఎంత చెడినను, పతి నమస్కరించినప్పుడు పతి లేవనెత్తుట స్త్రీత్వమునకే యలంకార ప్రాయమని నా తలంపు. ఇచ్చట రమాదేవి నిగ్రహము, వాక్చాతుర్యము గమనింపుడు:

"మురువు తోడుత పెండ్లి మ్రొక్కులు మ్రొక్కసందుకు దీవ నిదిగో
వరగ కొడుకుం తండ్రి వగుచు ప్రబలు మింకా
చిన్నెలును వేసాలు సుద్దులు చికిలి పింఛపు కాని వగలును
ఎన్ని నేర్చితి వెంత వింతలు నిన్నెం దూరవలె నీలవర్ణ!

కీర్త్యపకీర్తులు నీకు తెలియునా యున్నది. అంతకంటె నే మనవలె? మెత్తని చీవాట్లే గదయని శ్రీపతి యూరడిల్లినాడు. రెండవ యాపద పొంచియే యున్నది. ఇంతవరకే నాటకమునకు ప్రేక్షకురాలైన చెంచెత, సాటి ఆడుదానికి మ్రొక్కుచున్న మగని నేమనునో వినుడు:

"ఆలి కిటువలె వెరచి పదముల కష్టపడి మ్రొక్కెడి గుణాఢ్యుడ
వేల నన్నిటు వ్రతము చెరచితి వింతపనికి.
వర స్వతంత్రపు బుద్ధి గల మగవానివలెనే తోడి తెచ్చితి
గరిమతో నీ బయిసి యంతయు గానబడెన్"

ఆడుదానికి మ్రొక్కిన మగవాడెంత యందగాడైనను, మగ తనమునకు లోపమేయని మగువ తలంచినది కాబోలు! నీ తొలి భార్య గయ్యాళి కాబోలు—తొలుతనే రానన్నది. లాలించి తెచ్చి, ఆమె ముందరనే పాదాభి వందన మాచరించుట (చెంచు భామయే యగుగాక) దుస్సహమైనది. ఆ ఇరువుర కా పురుషు డేక కాలములో సమాధానము చెప్పవలయును. వెంటనే నేత్రావధానముచేసి, "ఇది యంతయు నటన సుమా" ఒక్క గడియ సేపేమియు నసకుమని చెంచెతను మరియొక పరి లాలించినాడు. ఆమె యేకళనున్నదో అల్లరి చెయ్యలేదు. వెనువెంట చెంచు లతాంగిని రమాకాంత పాదములపై పడవైచి, నెలతకు నే నిచ్చిన ప్రమాణమును నిల్పుమనియు నా పంతము నీ పంతమేయని గరుడాచలాధిపతి పలుకగా నామె ఇట్లన్నది:

"పోడి మిగ లోకములు బ్రోవ నోపుచు నిద్దరాడు వారిని బ్రోచు టరుదేమి నీకు! మనసులో మాకు యోచన చేయనేమిటికి! వన జాత సమనేత్ర! వరమునిస్తోత్రా! ఇన్ని పాట్లుపడి చెంచెతను పెండ్లాడి, అధికారికముగా భోగ భాగ్యములందలేదని కాబోలు శ్రీదేవి స్వయముగా కేళీగృహము నలంకరింపజేసినది. చెలికత్తెలు, ఏలలు, శోభనములు, ధవళములు సుంగాసులు పాడి వధూవరుల కానందము చేకూర్చిరి. ఇంతలో కథ కంచికి వెళ్లవలసినది. కాని వేటకు వెళ్లిన ముద్దుకూతురు గూడెమునకు రాలేదని చికి నాయకుడు చెంచు బలమును పేరు పేర బిలిచి, కూర్మి కొమరితను వెదుక పంపినాడు. అడుగు జాడల యానవాలునుబట్టి చికి నాయకులు గరుడాచలమునకు వచ్చి పేరోలగమున్న నరసింహస్వామిని "మనువు పోవలసిన పిల్లను తెచ్చుట న్యాయమా?" యని మందలించిరి. స్వామి భయపడలేదు. కావలసిన కానుక లిత్తునన్నాడు. చికి నాయకుడు కోపోద్రిక్తుడై మా పిల్ల నొప్పు చెప్పనిదే యడుగు కదల్పరాదని యాన పెట్టినాడు. ఈ దయనీయ పరిస్థితిని లక్ష్మీదేవికి పరిచారకులు విన్నవించిరి. ఆమెవచ్చి, వారిని ప్రార్థించి, హరినంతిపురిలోనికి గొనిపోయి "తల్లి దండ్రులు యనుమతి లేనిదే తెచ్చుట మంచిదా? నా యనుమతి మొదలేలేద"ని మందలించి, వారు కోరిన "కలి" నిమ్మనన్నది. శ్రీహరి యంతిపురినుండి వచ్చి తప్పునొప్పుకొని, యోలి నడుగుమని చికి నాయకుని ప్రార్థించెను. నీకు మా పిల్లయందు వలపున్నచో నీవు మా కులములో కలిసి మమ్ము రక్షించుచుండవలయును. అప్పుడే మా పడుచు తల పొడుగు ధనమోలి గైకొందుమని చికి నాయకుడు పల్కెను. అంత నహోబలపతి సంతోషముతో సంగీకరింప, చికి నాయుడు తన ప్రియసుతను శ్రీదేవి పాదములపై వైచి నీదే భారమని ప్రార్థించెను. ఆమెయు సమ్మతించెను. వారు గరుడాచలంబున నిత్య నిరుపమ వైభవములతో నుండిరి.

ఈ చిన్ని యక్షగానమున నన్ని పాత్రలు చక్కగా పోషింపబడినవి. లయతాళ యుక్తముగ గేయము లున్నవి. శ్రీదేవి యుదాత్త గుణ సంపద, చెంచు భామ స్వకుల ప్రీతి, శ్రీపతి కపట నాటకములు సొగసుగా వర్ణింపబడినవి. వీరశృంగార హాస్య రసపుష్టమై భక్తి భీష్మ ప్రదాయమై ప్రదర్శన యోగ్యమైన ఈ యక్షగానమును రచించిన ఓబయ మంత్రి ధన్యుడు. ఓబయ మంత్రి కాం మెద్దియో, ఇతర గ్రంథము లెవ్వియో పరిశీలింపవలసి యున్నది. ఈ యక్షగానమును సర్వాంగ సుందరముగ ముద్రించి శ్రీ మదహోబల సన్నిధిని ప్రదర్శించుటకు ఆంధ్ర మహా జనులు పూనుకొందురని నమ్ముచున్నాను.

సమస్య



శ్రీ బలివాడ కాంతారావు

పాత్రలు

ఆనందస్వామి — సాధు

సత్యారావు — అమ్మాజీ ప్రేమికుడు

సుడిగుండం — అమ్మాజీ ఆఫీసు బంట్రోతు

కూర్మాచార్యులు — అమ్మాజీ ఆఫీసు హెడ్ గుమస్తా

కుచేలరావు — అమ్మాజీ తండ్రి.

ఊరిబయట తోటలో ఆనందస్వామి వారి నివాసం. తలుపులేని చిన్నపాక కని పిస్తుంది. తోటలో చెట్లు మొక్కలూ వుంటాయ్.

స్థలం

రాత్రి పదిగంటలు

సమయం

తెర లేచేసరికి యెత్తైన ప్రదేశంలో కూర్చొని స్వామివారు జపం చేసుకుంటుంటారు. వయసు 30 ఉంటుంది. కాషాయ వస్త్రాలు, కమండలంతో వుంటారు. చేత తులసిపూసల వుంటుంది.

స్వామి:—శ్లో. గోవింద మాధవ ముకుంద హరే మురారే
శంభో శివేశ శశిశేఖర శూలపాణే
దామోదరాచ్యుత జనార్దన వాసుదేవ
త్యాజ్యాభటాయ ఇతి సంతతమా మనన్తి.
గంగాంధరాంతక రిపోహర నీలకంఠ
వైకుంఠ కైటభ రిపో కమలాబ్జపాణే.

సత్యారావు :—(యువకుడు. విచారంతో బ్రతుకుమీద ఆశ లేనట్లుగా మాసిన బట్టలతో, చింపిరిజుత్తు, పెరిగిన గెడ్డంతో ఉంటాడు. ప్రవేశిస్తూ) ఆనందస్వామిగా రెక్కడ—ఆనందస్వామిగా రెక్కడ .... ఆనందస్వామి ... ఆనందస్వామి. (పిచ్చివానిలా రానురాను స్వరం హెచ్చిస్తుంటే స్వామివారి శ్లోకం స్థాయి తగ్గుతుంటుంది. ఇటూ అటూ అంతా వెతికి చివరకు స్వామివారి చెవి దగ్గరకు నోరు పెట్టి—) చెముడా—స్వామివా రెక్కడ? ఆనందస్వామి ఎక్కడ ?

స్వామి :—(కళ్లుతెరచి ఒకసారి చూసి మళ్లీ కళ్లు మూసి శ్లోకం చదువుతూంటాడు.)
శ్లో. భూతేశ ఖండ పరశో మృడ చండికేశ
విష్ణో నృసింహ మధుసూదన చక్రపాణే.

సత్యా :—(చెమట తుడుచుకుంటూ) నీకు యిలాక్కాదు—ఆ రోజుల్లో పరీక్షిన్మహారాజు చచ్చిన పాము నెత్తిన వేశాడే .... అలా చేస్తే ...నువ్వు జవాబు చెప్తావ్ ..... (గబగబ అక్కడ కమండలంలో నీరు తీసి స్వామివారి మీద జల్లుతూ అరుస్తాడు.) చెప్పు—స్వామివా రెక్కడ?

స్వామి :—(చిన్న నవ్వుతో లేస్తూ) .... అతని పనేముంది నాయనా ?

సత్యా :—త్వరగా అతనితో మాట్లాడాలి !

స్వామి :—ఆ విషయం ఏమిటో నేను వినకూడదా ?

సత్యా :—అది నా జీవితానికి సంబంధించినది ! నేను అతనితో తప్పించి యింకెవరితో చెప్పను.

స్వామి :—అతను తప్పించి యింకెవరూ సహాయం చెయ్యలేరా?

సత్యా :—అతనైనా చేస్తాడని ఎక్కడ ? బయట అంత పెద్ద అక్షరాలతో వ్రాశారు కదా ?

స్వామి :—యువకుడివి—నీకున్న సమస్య ఏమిటి నాయనా ?

సత్యా :—మీతో చెప్పరానిది .... స్వామిగా రెక్కడున్నారు చెప్పండి.

స్వామి :—నేను ఆనందస్వామిగా కన్పించలేదా ?

సత్యా :—మీరా ? ఇంత చిన్నవయస్సు—వారైతే శిష్యులై ఉంటారు ! దబాయించకండి.

స్వామి :—ఇంకేస్వామీ యిక్కడ లేదు.

సత్యా :—మీరే స్వామివారైతే క్షమించండి. నా సమస్య మీతో చెప్పనా ?

స్వామి :—నీ వాక్కు, కళ్ళు, చెవులు, అవయవాలు, ప్రాణం, శక్తి, ఆపదలో నీ సహాయానికి వస్తాయని ఉపనిషత్తులో ఉంది. నీ సమస్యను యివేమీ తీర్చలేకపోయాయా ?

సత్యా :—ఏం చెప్పను ? ఇదిగోండి .... ఈ రాత్రి ఈ కోటలో .... ప్రాణం తీసుకుందామని వచ్చాను.... కానీ .... ఆవేళ బయట పెద్ద అక్షరాలతో వ్రాసిఉంది .... చూడగానే.... చచ్చేముందు .... యిలా ఒకసారి వచ్చాను.

స్వామి :—ఆత్మహత్య చేసుకుంటే వచ్చే దేమిటో తెలుసా ?

సత్యా :—ఈ మోసాన్ని మోయలేని బ్రతుకు ఉండి ఎందుకు?

స్వామి :—ఆత్మహత్య చేసుకుని చచ్చేవారు గుడ్డివారు—వచ్చాక దైవాంశలేని పురుగులై పుట్టుతారు—చీకటిలో కలకాలం దిక్కుతోచక పోతారు. ఇంతకీ నీ ఏడుపుకి కారణం ?

సత్యా :—నా సర్వస్వం ఒక యువతికి ధారపోశాను—ఆమె నన్ను మోసగించింది—ఆమెను చంపి నేను చావాలను కున్నాను—కానీ .... కానీ .... (మాటలు కోపంతో రావు.)

స్వామి :—నీ తెగింపుకి యింత చిన్న విషయమేనా కారణం ?

సత్యా :—స్వామీ నన్ను యిలా తూలనాడకండి. ఆమ్మాయి నాకు చిన్నప్పటినించీ తెలుసు. వాళ్ళు పేదవాళ్ళనీ—ఆమె ఇంటికి పెద్ద పిల్లనీ .... ఆమె చదువుకోసం మా యింట్లో దొంగతనం చేసి కూడా డబ్బిచ్చాను. వాళ్లింట్లో తిండికి సరిగ్గా లేకపోతే .... యింట్లో పెద్దవాడినై ఆమె క్రింద ఖర్చుపెట్టాను .... నలుగురి కాళ్ళు పట్టుకొని నా ఉన్నదంతా అమ్మి వెయ్యి రూపాయిలు లంచం యిచ్చి ఆమెను స్టెనోగా ఉద్యోగంలో వెయ్యించాను.... ఆమె యిచ్చిన వాగ్దానాలు .... చూపించిన ప్రేమ అంతా గుడ్డిగా నమ్మేశాను.

నాతో ఎన్ని షికార్లు కొట్టేంది! ఎన్ని సినిమాలు చూసింది! ఊరంతా అనుకున్నారు, మేము ఏ రిజిష్ట్రర్డు మేరేజో చేసుకున్నామని .... అలాంటి అమ్మాజీ రెక్కలు రాగానే నన్ను మోసంచేసి యెగిరిపోయింది.... నా ప్రేమ నిష్కల్మషమని లోకం తెలుసుకోవట మెలా ? ఏం కృతఘ్నురాలు వెనుకనించి పొడిచిన బాకు పోటును భరించలేను..... స్వామీజీ—భరించలేను .... ఆ నీచురాలను చంపితే, నాకు చేసిన ద్రోహానికి పాపం అనుభవించకుండా పోతుంది. అందుకే .... అందుకే .... యీ రాత్రి ఆత్మహత్య చేసుకోడానికి వచ్చాను ..... అంతపని చేసేముందు ఒక్కసారి మిమ్మల్ని కలుసుకో మని బయట పెద్దక్షరాలలో వ్రాశారు .... చెప్పండి .. ఏం చెప్తారో చెప్పండి .... ఒక్కసారి వినీ మరీ యీ దేహం చాలిస్తాను.....

స్వామి :—ఏ మనిషైతే - తనలో ఎదుటివారిని చూస్తాడో, ఎదుటివారిలో తనను చూస్తాడో అట్టి మానవుడు ఎవరాన్ని యెరగడని ఉపనిషత్తు ఉవాచ. అర్థం చేసుకో నాయనా, అర్థం చేసుకో.

సత్యా :—మీరు చెప్పవలసినది ఇంతేనా ?

స్వామి :—హాఁ ....

సత్యా :—హాఁ—ఆట—హాఁ .... ఈ ఉపనిషత్తులు వినడానికి నేను రాలేదు.... ఆత్మహత్య చేసుకోడానికి వచ్చాను—దొంగ సన్యాసులు .... నాలుగు మంత్రాలు నేర్చుకొని... గెడ్డాలు పెంచి .... కాషాయవస్త్రాలు వేసుకొని—మోసం .... లోకం అంతా మోసమే .... ఎక్కడా మోసమే .... ఆడాళ్ళు మోసం, రాజకీయాల్లో మోసం, వ్యాపారంలో మోసం, మనిషే మోసం .... యిలాంటి యీ మోసంలో నిండిన ప్రపంచంలో బ్రతికెందుకు?

స్వామి :—నిగ్రహం కలవాని మనసు ఆత్మయొక్క బంధువు—నిగ్రహం లేనివాని మనసు ఆత్మశత్రువని భగవాన్ ఉవాచ.

సత్యా :—(కోపంగా) ఈ ఉవాచలు చాలించకపోతే .... చూడ నీ మోసానికి ప్రతిఫల మిచ్చి .... మరీచస్తాను .... దేవుని దగ్గరకు పోతాను.

స్వామి :—హృదయనైర్మల్యం గలవారు దేముణ్ణి చూస్తారని ఏసుక్రీస్తు చెప్పాడు.

సత్యా :—నాలో హృదయనైర్మల్యం లేదని కదూ నీ ఉద్దేశ్యం! ఏయ్, దొంగసన్యాసీ చాలించు.... ఏ కబురు చెప్పకపోతే నీ కడుపు నిండుతుంది ? మరికొందరు మోసపోకుండా నిన్ను ముందు పంపించాలి...ముందు యిక్కడినించి మూటా

ముల్లె కట్టు ....కట్టాన లేదా ? లేకంటే నాడు ఏం చేస్తానో ?

స్వామి :—శాంతించు నాయనా శాంతించు !

సత్యా :—శాంతి .... శాంతి .... ఈ లోకంలో మోసాన్ని చూసి .. శాంతి అన్న పదం యేనాడో పై కెగిరిపోయింది .... ఇంకెవరూ మోసపోకుండా ముందు నీవు కదులు .... ఊఁ, వేగం .... కదుల్తావా లేదా ? ఉండు—నేనే కదిలిస్తాను—(అంటూ .... ఆ కమండలం .... అదీ విసిరేస్తుంటే స్వామీజీ అలా చూస్తూ ఉంటాడు. అది విసిరాక....) కదుల్తావా లేదా ? .... కదలవూ .... నేనే కదిపిస్తాను .... కళ్ళు కూడా మూసేశావే ? ఒళ్ళు తెలియలేదని నేను ఊరుకోనా ? నీ పొగరు [illegible] .... వినవా .... (అంటూ చెయ్యి పట్టుకుని లాగుతూ) హాఁ .... హాఁ .... హాఁ .... (ఉన్మాదిగా నవ్వుతాడు.)

స్వామి :—(పడినవాడు లేచి) నీ కోపం తీరిందా నాయనా ?

సత్యా :—తీరదు—ఎప్పటికీ తీరని కోపం నాది .... నా చేతిలోనే ఒక వంద కుటుంబాలుంటే .... చిందర వందరగా వదిలేద్దును .... మానవాళికి దిక్కు మిగిల్చేస్తాను .... ఈ మనుష్యులకంటే .... కుక్కలు నయం ... వాటికున్న విశ్వాసంలో వీళ్ళకు వెయ్యోవంతు ఉంటే...

స్వామి :—లేదని చూస్తే ఏదీ కనిపించదు ! కాస్త ఓర్పు నాయనా .....

సత్యా :—అర్థం చేసుకోలేదా యింకా నన్ను ? నా పాలలాంటి స్వచ్ఛమైన, అమాయకమైన మనసులో అమ్మాయి పెరుగు పోసింది. నా తెల్లని అన్నంలాంటి అపురూపమైన తలపుల్లో విషం కలిపింది .... నా పవిత్ర ప్రేమ మోసం .... స్వామీ .... మోసం ..... నన్ను చావనీయండి చావనీయండి .... (అంటూ జుత్తు పీక్కుంటూ వెళ్ళిపోతుంటే)

స్వామి :—(అతని చెయ్యి పట్టుకుని) వద్దు నాయనా .... తొందర పడకు .... నిజం నిలకడమీద తెలుస్తుంది.

సత్యా :—ఇంక నిజం ? నా విశ్వాసాన్ని చంపివేసింది. నాకు ఆశ మరి దేనిమీదా లేదు..... ఒక్క చావుమీదే ఆశ పెట్టుకున్నాను.... అది నాకు మనశ్శాంతి నిస్తుంది .... వదలండి—వదలండి (అంటు తప్పించుకోడానికి గింజుకులాడుతాడు.)

స్వామి :—వద్దు నాయనా .... వద్దు.

సత్యా :—వదలండి స్వామీ .... వదలండి ....

స్వామి :—నిండు ప్రాణం అనవసరంగా బలి చెయ్యకు ....ఇంకో పిల్లను పెళ్ళి చేసుకుందువు గాని .....

సత్యా :—నా ప్రేమ నిష్కల్మషం. ఇటువంటి పవిత్ర ప్రేమను ఇంకో యువతికి అప్పచెప్పలేను—ఇంకో మనసు ఆరాధించలేను .... వెళ్తాను—వెళ్తాను (అంటూ పోతుంటే)

స్వామి :—ఆగు .... ఆగు .....

సత్యా :—ఎందు కాగాలి ? మీరు ఆర్చేవారా, తీర్చేవారా ?

స్వామి :—ఆరుస్తాను .... తీరుస్తాను .....

సత్యా :—కబుర్లతో కాదు .....

స్వామి :—చేతలతోనే .... కాని కొంత వ్యవధి నా కివ్వాలి.

సత్యా :—కొద్ది నిముషాలే ఇవ్వగలను—గంటలు కావు ....

స్వామి :—నిముషాలే .... అయితే నేను చెప్పిన పని చెయ్యాలి...

సత్యా :—ఏమిటది ?

స్వామి :—ఓం .... ఓం .... అనగలవా ?

సత్యా :—అనగలను కాని .... బయటకు అనటం నా ఇష్టం లేదు ....

స్వామి :—పోనీ కళ్ళు మూసుకుని ఒక అరగంట మనసులో అనగలవా ?

సత్యా :—అంతలో నా మనసు మారిపోతుందనా ? పిచ్చి !

స్వామి :—కాదు .... నిజం బయట పడుతుంది ....

సత్యా :—మంత్రాలకు చింతకాయలు రాలుతాయా ? అమ్మాయి మనసు మార్చేవి మంత్రాలు కావు .... మూలికలు కావు – ఆడది పెడదారి త్రొక్కితే బ్రహ్మదేవుడైనా తిన్నగ పోనివ్వలేడు ....

స్వామి :—ఆ నిజమేదో తెలుసుకుందాం .... మనం పురుగు లాంటివాళ్ళం నాయనా .... ఎంత పెద్దవాళ్ళమైనా దీపంవేపే ప్రయాణం చేస్తాం.... వెలుగు చూసి చచ్చినా యీ చీకటి బ్రతుకు కంటె నయం ..... అమ్మాయి రాకపోతే—ఆమెను అసహ్యించుకోకుండా చచ్చిపోదువుగాని ....

సత్యా :—స్వామీ .... నా వేడిరక్తం కుతకుత ఉడికిపోతోంది. ఆ కులటకు కత్తివేటు వేద్దును .... కానీ ఇంకా ఆమెపై ఆధారపడే తమ్ముళ్ళూ, చెల్లెలూ ఉన్నారనే కనికరించాను. నా యీ పరాభవం యెవరినో బలి గొనాలి .... ఆ యెవరు యెవరో కాదు .... నేనే ..... నేనే .... (అంటూ గుండె కొట్టుకుంటూంటే)

స్వామి :—రా .... నాయనా .... రా .... నా పక్కలో కూర్చో .... అమ్మాయి నీది ....

సత్యా :—ఇప్పుడు నాదెలా అవుతుంది ? ఆ ఆఫీసర్ని వదలి నా దగ్గరకు మళ్ళీ వస్తుందా ? నేను నమ్మను .... నమ్మను స్వామీ .... నన్ను చావనీయండి .....

స్వామి :—మోతాదు మించిన ప్రేమ పిచ్చి నిస్తుంది .... పిచ్చి ప్రాణం తీస్తుంది.

సత్యా :—నాకా పిచ్చి ? నాది పవిత్ర ప్రేమ .... పవిత్ర ప్రేమ.

స్వామి :—అందుకే .... కూర్చో .... అను ....ఓం .... ఓం.... బయటకు అనటానికి సిగ్గుగా ఉంటే .... లోన జపించు—ఒక్క అరగంటే .... మూసిన కళ్ళనే చెప్పే వరకూ తెరవకూడదు. ఎదుటివాళ్ళతో మాట్లాడ కూడదు. అప్పుడు అమ్మాయి నీ ఆత్మీయురాలౌతుంది.

సత్యా :—నిజంగానా ?

స్వామి :—నా మాటలయందు నమ్మకంలేదా ?

సత్యా :—చూస్తాను .... ఓం .... ఓం .... (అంటూ కళ్ళు మూసుకుని పాకలోనికి కదిలిపోతాడు. స్వామిజీ అటూ యిటూ తిరుగుతూ)

నీటిలోని వ్రాత నిలువక యున్నట్లు
సాటి జగతి లేదు పసరవనకు
మాట మాటకెల్ల మారుసు మూర్ఖుండు
విశ్వదాభిరామ వినురవేమ.

(ఇంతలో సుడిగుండం తొంగి చూస్తాడు. బంట్రోతు డ్రెస్సులో ఉంటాడు. వయసు ముప్ఫయి ఉంటాయి. స్వామికి సాష్టాంగ పడబోతూ తొంగిచూసి ఇంకోవేపునించి కూర్మా చార్యులు రాకచూసి వెళ్ళిపోతాడు. కూర్మాచార్యులు వయసు ఐదు పదు లుంటాయ్. మీసాలు నగం నెరసి ఉంటాయ్. జుత్తు చివరి ముడి. పట్టెవర్ధనాలు దిద్ది ఉంటాయ్. చేతిలో కర్ర ఉంటుంది. అనుమానంగా వస్తూనే యిటూ అటూ చూస్తూ ప్రవేశిస్తాడు. ఈ కూర్మావతారాన్ని చూసి సుడి గుండం నక్కిపోతూ బయటకు జారిపోతాడు. ఇంకా అటు వేపే కళ్ళద్దాలు సవరిస్తూ చూస్తుంటే)

స్వామి :—అంత పరీక్షగా చూస్తున్నారు....

కూర్మా :—స్వామివారు క్షమించాలి ... నమస్తుభ్యం .... ఏదో మృగంబు సంచరించినట్లుండగా.

స్వామి :—నమస్కారం .... ఇంత రాత్రిమీద వచ్చారు .... ఏ ఏ మృగాలైనా ఉండే అవకాశం ఉంది....

కూర్మా :—తమరు బొత్తిగా గ్రామ్య భాషలో దిగుట అవ సవ్యమే—ఈ రోజుల్లో కవిత్వంబు చౌక .... కామంబు చౌక .... కోతలు చౌక .... కొమ్మలు చౌక .... అంతా చౌకబేరమే—మా కాలంబులో యివి యున్నియూ అంత చౌకగా దొరుకుట దుర్లభంబు .... ఈ రోజులలో ఖరీదైన బియ్యం అపరాలు వగైరా మా రోజుల్లో అతి చౌక .... చూసితిరా రోజుల వ్యత్యాసంబు !

స్వామి :—రోజుల్లో వ్యత్యాసంలేదు. మనుష్యుల్లోనే వస్తుంది. మనుష్యుల మనసులబట్టి రోజులు మారుతాయి.

కూర్మా :—తర్కం బాగున్నది. ఈ తర్కశాస్త్రంబు నా చిన్న తనంబున గురుబ్రహ్మలైన శ్రీ శ్రీ శ్రీ తిరుమల పెద్దింటి చినవెంకట పద్మనాభ వరహా నరసింహాచార్యులవారి పాద పద్మసన్నిధి కూలంకషంగా పఠించితిని.

స్వామి :—అయితే తమరు పండితోత్తములా ?

కూర్మా :—అవును కాదు—కాదు అవును. ఉదర నిమిత్తము సంకరభాష నభ్యసించవలసి వచ్చెను.

స్వామి :—తమ నివాసం ....

కూర్మా :—ఈఊరే .....

స్వామి :—కుటుంబం ....

కూర్మా :—నలుగురు పిల్లలు. పుత్రికా రత్నమునకు యిద్దరు సంతానము—

స్వామి :—తమ ఉద్యోగం ....

కూర్మా :—హెడ్ గుమాస్తా గిరి ..... పూర్వకాలంబున ఎంతో విలువ ఉండెడిది. ఆంగ్లేయుడు ఆఫీసరుగా ఉన్ననాడు యీ బొట్టును, యీ జుత్తు ముడిని .... యీ వేషం బును గౌరవించినాడు. విలువను తెలుసుకొనినాడు. మన హైందవ పాలకుడు వీటి విలువను మరచినాడు.

స్వామి :—చాల రాత్రి అవుతోంది. మీ రాకకు కారణం తెలుసు కోవచ్చా ?

కూర్మా :—అబ్బే—యేమియును లేదు. మిమ్ముల నొకసారి దర్శించి పోదమని వచ్చితిని.

స్వామి :—సంతోషం !

కూర్మా :—మీరు వయసుకు చిన్నవారైనా జ్ఞానవృద్ధులని విని సంతసించితిని.

స్వామి :—జ్ఞాని ఎప్పుడూ వృద్ధుడు కాడు. అమృతం త్రాగిన అమరునిలా ఉంటాడు.

కూర్మా :—చిత్తం .... చిత్తం .... నాకో సమస్య ఉన్నది..... మీ విషయం చాలా వింటిని .....

స్వామి :—ఏమిటా సమస్య ..... ?

కూర్మా :—నా భార్య గతించి పదేళ్ళయినది !

స్వామి :—మళ్ళీ పెళ్ళి చేసుకున్నారా ?

కూర్మా :—చాలా అన్యోన్యంగా ఉంటిమి. బుద్ధిమంతుడు లోకా నికి జడవవలసినదికదా ! అందుకే మళ్ళీ పెళ్ళి చేసుకోలేదు.

స్వామి :—బహుశః అవసరం లేకపోయిందేమో ?

కూర్మా :—మీరు రహస్యంగా ఉంచాలి ....

స్వామి :—చెప్పండి .....

స మ స్య

కూర్మా :—(చెవిదగ్గర మూతి పెడ్తున్న సమయంలో సుడిగుండం ఒక కాలు చేతితో పట్టుకుని 'అమ్మో చచ్చాను, అమ్మో చచ్చాను' అని గెంతుకుంటూ వస్తాడు).

స్వామి :—ఏమైంది, ఏమైంది ?

సుడి :—ఏం కుట్టిందో .... బా .... బయ్యా ....

స్వామి :—(పరీక్షగా చూసి) ఏమీలేదు ....

సుడి :—సూడండి .... బా .... బయ్యా .... అమ్మో ....

కూర్మా :—ఔరా ! నీ విక్కడ కెందు కొచ్చితివి ?

సుడి :—ఎవరు ? తమరా ? హెడ్డు గుమాస్తాగారా .... దద దండం బా .... బయ్యా .... దదదదద ....

కూర్మా :—ఏడిశావ్ .... వెధవాయా ! (ప్రక్కకు వచ్చి) పానకంలో పుడకలా వీ డొచ్చాడు. బయలుదేరినప్పుడు వర్జంబు లేదే .... దివ్యమైన నక్షత్రంబు .... ఏం యిటులాయె .... లగ్నంబు సరికాదా .... రాహుకాలంబు కాదే. .... దశమస్థానమందు గురుండుండగా కార్యము నెరవేరవలెనే ....

స్వామి :—(సుడిగుండం కాలు పరీక్షగా చూసి కొద్దిగ మంత్రించి ఏదీ .... ఏ జాగాలో కరిచిందో .... చూపించు .... కూర్మాచార్యుల వేపు తిరిగి ఇప్పుడే వస్తాను .... ఉండండి ....

కూర్మా :—(వాళ్లు వెళ్లగానే అటువేపు తొంగిచూసి)— హమ్మయ్యా .... ఈ వెధవ ఇక పోవును .... తిరిగి రాలేడు. ఈ స్వామిలో మహత్తు ఉండినట్లు కనపడదు. ఇలాంటి స్వామివద్ద వశీకరణ మంత్రా లెక్కడుండును ? ఎలాను వచ్చితిని. అడిగెదను .... ఉండవచ్చును.... నాకా మంత్రంబు అతను కటాక్షించి యిచ్చిన అమందానందంబు పొంది .... నే కోరిన యా వన్నెలాడిని వశపర్చుకొని .... సుఖంబులను పొందెదను....

సుడి :—(ప్రవేశిస్తూ) సుకం సుకం అంటున్నారు .... అదా ... సంగతి .... నీ కన్నూ పడిందీ హెడ్డు గుమాస్తాగారో....

కూర్మా :—వెధవాయా.... నన్ను కేళీ చేయుదువురా ?

సుడి :—బాబూ .... మీలాంటి .... ముసలోడికి .... యెందుకండీ .... ఆ సక్కని సుక్క ?

కూర్మ :—ఎవరు ? ఏమిటి ? సుక్కేమిటి ? ఛీ! ఛీ .... నీచుడా ? అటువంటి అపవిత్రమైన పలుకులు నా చెవిలో వెయ్యక .... (చెవులు మూసుకుంటాడు.)

సుడి :—బాబుగారూ .... ఆ ఆఫీసరు బాబుగారి సెవుల్లో .... వే వేస్తాను .... అప్పుడు .... మీ మీపని .... ఉడాయింపే.

కూర్మ :—ఔరా .... అంతపని చేయుదువురా ? తలుచుకున్న చేయుదువు—ఘటికుడవు.

సుడి :—అందుకే .... యేగిరం .... యెల్లిపోండి .... ఆ స్వామి వారు నాకు వశీకరణ మంత్రం యిస్తామని ఒప్పేసుకున్నారు .....

కూర్మా :—నీకా ? ఉత్తి బంట్రోతు వెధవ్వి ....

సుడి :—నానూ మగాడ్నే బాబూ ?

కూర్మ :—సుడిగుండం .... నిజంబుగా నీవు సుడిగుండంబే ! నీపని చెప్పెదను.

సుడి :—ఓ సెప్పరూ ... ఎందుకు సెప్పరూ .... నా .... కు ..., యీపే రెలా వచ్చిందీ ? .... నా .... అసలు పేరు .... ఉప్పుల తిప్పయ్య .... మా ఊరు యేట్లోను పడిపోతే సుడిగుండం నాకేం సెయ్యనేక పోయింది .... అలాంటి సుడిగుండాన్ని నాను .... ఆఫీసరు బాబుతో నిబ్బగా సెప్పేస్తాను—

కూర్మ :—ఏమని చెప్పెదవురా ?

సుడి :—బాబూ .... మీరు .... వలచిన రంభకు వశీకరణ మంత్రంతో గేగేలాం .... యెయ్యాలని ....ఛీ, ఛీ, ఛీ కూర్మాచార్యులవారు .....

కూర్మ :—ఛీ, వెధవాయ—నీకెంత గుండె ధైర్యంబురా ? లేనిపోని అభాండంబులు నా నెత్తిని వేయుదువా ? ముందు చెప్పుము, నీ వెందులకు వచ్చితివి ?

సుడి :—అందులకే.

కూర్మ :—ఎందులకు ?

సుడి :—అ అందులకు !

కూర్మ :—కామాంధుడా !

సుడి :— అంటే .... గుడ్డోడ్నసే కదా బాబూ అంటున్నారు.

కూర్మ :—ఇంట భార్య ఉండగా నీకేమి పోయేకాలంబురా ?

సుడి :—మీరు ఆఫీసులో అమ్మాయిగారిమీద కన్నేశారు.

కూర్మ :—ఛీ .... ఛీ ....

సుడి :—ఎందుకు బాబూ .... అబద్దం సెప్తారు .... అందరం అమ్మాయిమీద మోజుపడే .... అదిగో .... పర్వతరావు గారూ ....

కూర్మ :—ఎవడురా వాడు ?

సుడి :—పర్వతం .....

కూర్మ :—ఆ బొద్దుగా ఉన్న గుమాస్తా యేనా ?

సుడి :—ఆ బాబే .... మీకు వెక్కిరిస్తుండాడే !

కూర్మ :— వాడే వస్తున్నాడూ .... కొంప మునిగెను .... ఏమి చేయుదును! యీ త్రోవ పోయెదను (ఏ త్రోవ పోదామన్నా సుడిగుండం అడ్డుకుంటుంటాడు) వదలరా .... వదలుము ....

సుడి :—అలా మీరు .... యెల్లటానికి యీల్లేదు—

కూర్మ :—బాబ్బాబూ .... నీకు పదిమంది పిల్లలు. అందులో ఎనమండుగురు మగ సంతానం కలగవలెనని దీవించె దను .....

సుడి :—మీ దీవనలు .... పనిచెయ్యవు ....

కూర్మ :—ఏదో .... యిచ్చుకుందునురా .... విడువుమురా !

సుడి :—ఎన్నోసార్లు .... అలా అన్నారు .... మీ జేబులో .... నిండి పోలాయ్ ....

కూర్మ :—ఈసారి తప్పక యిచ్చెదను—దారి విడువుము....

సుడి :—ఈ సుడిగుండంలో పడ్డారు .... తప్పించుకోలేరు .... బాబయ్యా—తప్పించుకోలేరు .....

కూర్మ :—వదలవా ?

సుడి :—ఊహూఁ ....

కూర్మ :—జాగ్రత్త .... (కర్ర యెత్తుతాడు.)

సుడి :—(చెయ్యెత్తి నిల్చోదని సైగ జేస్తాడు.)

కూర్మ :—(చేసేది లేక తల కొట్టుకొని కూర్చుండిపోతూ) హాత విధీ—గడ్డిపోచలచే యేనుగు బంధింపబడెనే ....

సుడి :—రా .... బాబూ—పర్వతరావు బాబూ .... రా .... రా... ఆచార్యులవారి కింకా .... వదిలెదలా మన్త్రం .... దొరక లేదు ....

కూర్మ :—(గబగబ లేచిపోతూ) ఏడీ—ఏడీ—వచ్చేస్తున్నాడా ? నన్ను పోనిమ్ము—పోనిమ్ము ....

సుడి :—కొట్టాడా .... తిట్టాడా బాబయ్యా ? ఎందుకు భయం !

కూర్మ :—అంతపనీ చేయును. కాగితములపై వ్రాసి గోడల కెక్కించును. అందరితో చాటి నా మర్యాదను గంగ పాలు చేయును.

సుడి :—నానే సామివా రనుకుని—మీరేలొచ్చారో నిజం .... సెప్పండి !

కూర్మ :—వదిలెదవా ?

సుడి :—తప్పకుండా ? సెప్పండి .... పర్వతరావు ఇంకా దూరాన ఉన్నాడులెండి—వాడికి మీరు కనపడకుండా నాను సూస్తుంటాను.

కూర్మ :—హమ్మయ్యా (అంటూ గుండెమీద చెయ్యి వేసుకుని) ఔరా సుడిగుండం !

సుడి :—సిత్తం—బా—బాబయ్యా ....

కూర్మ :—నా హృదయం పగిలినంత పని చేసితివిరా ?

సుడి :—నా గుండె యెన్నిసార్లో పగిలింది—దాని మట్టుకు అదే అతుక్కుంది బాబూ ....

కూర్మ :—నా విషాదగాథ వినుము. ఇంకా వయసు ముదర కండానే ఆ విధి నా ఆలిని గొంపోయినాడు. పిల్లలు పాడగుదురని మళ్ళీ పరిణయ మాడకుండా ఉంటిని. ఇంద్రియ నిగ్రహణము పరమ సాధు పుంగవులకే చెల్లి నది గానీ నాబోటివాళ్లకు సరిపడదు. ఎటులనో ఇంతవరకు నిగ్రహించుక వచ్చితిని. కానీ యీ వన్నె లాడి మన ఆఫీసులో చేరిన రోజునించి .... తపో నిష్ఠలో నున్న విశ్వామిత్రుని ఎదురుగ మేనక నృత్యము చేయుచున్నట్లు తోచుచున్నది. నా దురదృష్టం కొలత్తు ఆమె మేనక కాలేదు. ఇందరు అందగాళ్లూ, యువకులు ఉండగా నా కోరిక ఆమె తీర్చునా ? భరించలేని బాధతో యెన్ని రాత్రుళ్లు కన్నీరు తెచ్చు కుంటిని. గతించిన నా భార్య యుండిన నాకీ కామబాధ యుండెడిదా ? అందులకే ఈ సాధుపుంగవుని దగ్గర వశీకరణ మంత్రంబు పొందుదమని వచ్చితిని .... ఈ గుట్టు నీ దగ్గర పెట్టుకొనుము. ఎయతలచి నన్ను విడువుము—(అంటూ పై మీద పంచతో కళ్ళు తుడుచుకుంటాడు.)

సుడి :—పెళ్లాం ఉండగా మాకే కోరికలు పుట్టాయి గదా ? పాపం తమరి కుండదా ? ఏడవకండి .... బాబయ్యా .... ఆ పర్వతరావు .....

కూర్మ :—ఏడీ ! ఆ పర్వతరావు వచ్చాడా ?

సుడి :—రానీయండి ....

కూర్మ :—నన్ను పోనిమ్ము.

సుడి :—మీరుండాల. ఆ బాబూ ఆ యమ్మమీద కన్నేశాడు. మీరు చిన్నకూతురి పెళ్ళి ప్రశ్నలో వచ్చానని సెప్పండి. ఆ గోరోజనం అణిచేద్దాం—అసలు సంగతి ఆఫీసరు గారితో సెప్పేశామంటే ఆఫ్ట్లి డిస్మిస్ చేసేస్తాడు. మీకూ బాధ తప్పుతుంది.

కూర్మ :—సుడిగుండం .... నీ తెలివితేటలు శ్లాఘనీయం.....

సుడి :—నేనీవార దాగుంటానులెండి. తమరు మాత్రం ఆ పాకలో ఉండండి—యెళ్లండి .... అదిగో వస్తున్నాడు లోంది .... పర్వతరావు గావాల.

కూర్మ :—(గబగబా పాకవేపు నడుస్తూ) ఆ దెష్టునకు ఇందులో నివాసంబు నీయకుము.

సుడి :—నాకేం బోధపడలేదు బాబయ్యా .....

కూర్మ :—వాడ్ని ఇందులోనికి పంపించకోయ్ ..

సుడి :—ఈ భాష యెంత ధక్కగా ఉంది ! ఇంత మంచి బాస వచ్చే అదేదో సంసుతం యెందుకు మాటాడులారు ?

కూర్మ :—అది భాష ..... సద్భాష .... (అంటూ లోనికి వెళ్తూ చప్పున యేదో చూసి వెనక్కి (తుళ్లిపడి వచ్చి ఆయాసంతో) కొంప మునిగెను—కొంప మునిగెను ....

స మ స్య

సుడి :—ఏం బాబూ .... ఏం బాబూ ?

కూర్మ :—(మెల్లగా గొణుగుతూ) ఆ పరాత్పరరావు అప్పుడే వచ్చేను—వచ్చెను.... నా కథ అంతయు పొంచి విన్నాడు. ఆఫీసరు నాపై ఉగ్రు డగును—నన్ను ఉద్యోగమునుంచి ఊడదీయును.

సుడి :—నేను యిక్కడే ఉన్నానే .... ఏ దారిని వస్తాడు?

కూర్మ :—నీకంటే ముందు రాకూడదా ?

సుడి :—ఏడీ .... నన్ను చూడనీయండి ....

కూర్మ :—వాడు ఆఫీసరు అనుగుడు—వాడితో తగువు తెచ్చు కొనకుము—జాగ్రత్త !

సుడి :—ఏం చేస్తా డేంటి బాబో ! బరువు మోసిన గాడిదకు యెక్కడైనా జరిగిపోదా దిలేంటి !

కూర్మ :—నీవు బంట్రోతువైనా.... గుర్రముతో సమానమురా!

సుడి :—పర్వతరావుగారో—పర్వతం .... (అంటూ పాకలోనికి వెళ్తాడు. లోనించే) ఏమయ్యా .... నీకట్లో ఏం చేస్తు న్నావ్ ? మాటాడవేం ? మాటాడ్తావా లేదా ? (బయ టకు గట్టిగా, కోపంగా వినిపిస్తుంటే కూర్మాచార్యులు వణికిపోయి పోక్షణ చేస్తుంటాడు.) ఊరుకుంటే ఏ వెందుకొచ్చావో తెలీదనా ? చెప్తావా లేదా ? నువ్వు వశీకరణ మంత్రానికే వచ్చావు కదూ ? (కూర్మా చార్యులు నేను కాదని చెప్తున్నట్టు సైగచేస్తూ ఉంటాడు. కర్మ నువ్వు అని సంబోధించకురా. ఆఫీ సరులో చెప్పి మసలను పంపుడు) నీ టక్కరి వేషాలు కట్టిపెట్టు. నువ్వా అమ్మాయిని ప్రేమిస్తున్నావు కదూ? (అంటూ బయటకువచ్చి పాకవేపే తిరిగిగట్టిగా) నీకులుకూ వెనుకూ నాకు తెలీదనా ? ఆ ఆఫీసరు బాబుకీ ఆ అమ్మా యంటే యెర్రే ! ఈ కాకుల మధ్య రామచిలుక మీద అందరికీ మోజే ! కూర్మాచార్యులు మళ్లా కొక్కోకం పుస్తకం తెరిచారు. (ఆచార్యులు గుండె ఆగినవాడిలా నటిస్తుంటే గట్టిగా) మన నలుగురి మధ్యకి కడుపు జరక్క లదొక్క అమ్మాయి వచ్చింది—దానంత కూతురున్న హెడ్ గుమాస్తా కూర్మాచార్యులు, పెళ్లాం యిద్దరూ పిల్లలున్న సుడిగుండం, పెళ్లికాని పెద్ద ఆఫీసరు, పర్వతం అరిత కడుపు పెట్టుకుని మేనే జరులా చెలాయిస్తున్న పర్వతరావుని నువ్వు అంతా దాన్ని వలిసేద్దామంటే .... అది పద్దుకుమాలినదా ? కడుపుకి లేకపోయినా—నీతైన పుట్టుక పుట్టింది— అందుకే నీ అందరికీ మంచి బుద్ధి చెప్పింది. మీరేం అన్నా నవ్వింది— ఉత్తి జెజెమ్మలని .... మీ వళ్లో పడలేదని .... వశీకరణ మంత్రాలకి వచ్చారా ? అలాగా.... ఆ ఆఫీసరూ యీ దగ్గర్లోనే ఉన్నాడు ....

కూర్మ :—(కూలబడినవాడు లేచి) ఉన్నాడూ ?

సుడి :—ముందుగా వీడిని పంపించాడు !

కూర్మ :—అయితే సుడిగుండం—ఆ అమ్మాయి ఆఫీసర్ని ప్రేమించలేదంటావా ?

సుడి :—తుప్పున ఊసింది.

కూర్మ :—(లేచి నిల్చొని) నిజం !

సుడి :—ఆ యాఫీసరే చెప్పుకుంటాడు నేనంటే పడి చస్తా దని. దానికి యీ పర్వతరావు లయ లేస్తుంటాడు. అదెక్కడ యీళ్లకి చిక్కుతుంది ?

కూర్మ :—ఆ ఆఫీసరుకి యేం లేదని ! అందము,డబ్బూ, హోదా, దాసదాసీ జనంబు....వాడే భర్తగా దొరికితే— ఇది పేదయింటి పిల్ల కదా అదృష్టవంతురాలగును కదా !

సుడి :—బాబూ—దేనికైనా మనసులు కలవాలి కదండీ—

కూర్మ :—(నవ్వుతూ) అయితే ఆ అమ్మాయి ఆఫీసర్ని ప్రేమించ లేదంటావ్ ?

సుడి :—యిమ్మాటికి .... లేదు .... లేదు .... లేదు .....

కూర్మ :—నీ కెలా తెలుసురా ?

సుడి :—వశపరచుకోవాలని యెన్నో యెత్తులు యేశాడు. బల వంతాన సినిమాలకి తీసికెళ్లాడు. క్లబ్బుకి లాక్కె ళ్లాడు—చీరలు కొన్నాడు. చివరికి ఉత్తరాలు ....

కూర్మ :—ఉత్తరాలే ! ప్రేమ కవిత్వంబే !

సుడి :—ఇంచుమించు అలాగే .... కానీ ఆమె పిచ్చివాడని నవ్వే సింది.

కూర్మ :—ఉష్ ....మెల్లగా మాట్లాడు—పరాత్పరరావు వినగలడు !

సుడి :—ఏం చేస్తా డేంటి ?

కూర్మ :—డిస్మిశ్ ....

సుడి :—ఈ రోజుల్లో అంత సులువుకాదు—

కూర్మ :—ఏజెన్సీలకు బదిలీ చేసేమని పైకి ఒక డి. ఓ. ఢాసేస్తాడు—

సుడి :—హో .... హో .... హో .... (నవ్వుతాడు.)

కూర్మ :—ఉశ్ .... ఊరుకో ....

సుడి :—హో .... హో .... (పగలబడి నవ్వుతుంటాడు.)

కూర్మ :—నీకు పిచ్చి పట్టిందా సుడిగుండం ! సుడిగుండం ఊరుకో .... ఆ పరాత్పరుడు.

సుడి :—వాడేం పరాత్పరుడు బాబయ్యా—ఎవడో సాధువు కళ్ళు మూసుకుని జపం చేసుకొంటున్నాడు.

కూర్మ :—సాధువా ? కమీజు వేసుకున్నట్లు జ్ఞాపకం.

సుడి :—బయటకు లాక్కు రమ్మంటూరా ?

కూర్మ :—వాడి ఊసు మన కెందుకుగానీ .... ఇంతకీ ఆ అమ్మాయి ఆఫీసర్ని ప్రేమించలేదని బల్లగుద్ది చెప్పగలవు !

సుడి :—ప్రేమ—లెంపకాయ వేసింది!

కూర్మ :—హాఁ .... చెంపపెళ్ళే ....

సుడి :—అలాంటిదే మరి ....కొట్టాలా తిట్టాలా బాబూ? నీ అందం, నీ ఆస్తి, నీ ఉద్యోగం మూల పెట్టుకో—నాకు ఆ పేదోడైనా—పైకి తెచ్చినవా డున్నాడు—

కూర్మ :—దాని కొకడు ఉన్నాడా ?

సుడి :—దాన్ని పైకి తెచ్చినవా డొకడు ఉన్నాడు—వాడ్ని తప్పించి ఇంకెవర్నీ పెళ్ళాడదంటే పెళ్ళాడదు.

కూర్మ :—ఖాయమేనా?

సుడి :—నిజం .... ముమ్మాటికీ నిజం ....

కూర్మ :—ఒక్క సంశయంబులే ....

సుడి :—ఏంటి బాబూ !

కూర్మ :— మరి .... యీమధ్య ఆఫీసరు చాల చోట్లకు త్రిప్పెను కదా—బలవంతమే అనుకో .... మరి వాడు అనుమానించడూ ?

సుడి :—వాడంత వెర్రోడు కాడు బాబూ ....

కూర్మ :—మగవాడు కదా ! అనుమానించి నాకొద్దు అని అంటే -

సుడి :—ఏం మీరు ముడేస్తారా ?

కూర్మ :—నన్ను చేసుకుంటుందీ ?

సుడి :—ముందు కుర్రాడిలా తయారవ్వండి.

కూర్మ :—మిగతా పని నీవు చేయుదువా ?

సుడి :—ఆశ—యెదవాశ—మా పెద్దది బాబో .....

(ఇంతలో బయటనించి 'స్వామీ .. . స్వామీ' అని కేకలు వేస్తూ కుచేలరావు ప్రవేశిస్తాడు .... ప్రవేశించగానే సాష్టాంగ పడిపోతాడు. చేత ఒక ఉత్తరం ఉంటుంది. వయసు ఏభై పడి—మాసిన బట్టలతో ఉంటాడు.)

కుచేలరావు :—(సాష్టాంగపడి) స్వామీ .... స్వామీ .... నా సర్వస్వం సరి స్వామీ .... నన్ను ధైర్యంగా నిలిపిన స్వామీ .... ఇప్పుడు మరి బ్రతకలేను స్వామీ. చావే .... చావే .... నాకు శాంతి నిస్తుంది స్వామీ ....

(ఇంతలో మెల్లగా స్వామీజీ ప్రవేశిస్తాడు.)

స్వామి :—(వంగి లేవనెత్తడానికి ప్రయత్నిస్తుంటాడు. కూర్మాచార్యులు, సుడిగుండం యెవరని ఊసులాడు కుంటారు.)

కుచే :—వద్దు స్వామీ .... తలెత్తలేను—భూమాతా—నన్ను నీ పొట్టలో పెట్టుకో తల్లీ (అంటూ భూమిమీద తల కొట్టుకుంటుంటాడు) బూడిదై నీలో కలవనీ తల్లీ .... స్వామీ .... స్వామీ .... మోక్షం యిప్పించండి స్వామీ ....

స్వామి :—లే నాయనా .... లే .... మనసు అదుపులో పెట్టుకో .... తన కష్టంలో కన్నీరు కార్చనివాడే ధన్యుడు .... లే నాయనా .... లే .... (బలవంతాన యెత్తి) ఏమైంది... ఏమిటి ?

కుచే :—నా పెద కూతురు .... ఆమెమీద యెన్ని ఆశలు పెట్టుకున్నాను ! నా బంగారు తల్లి—మా వంశంలో ఒక రత్నం పుట్టింది....ఆ ప్రకాశంతో మా యిల్లు పావనం చేసింది—మా ఆకలి కడుపులను నింపింది· మా జీవితాలను ధన్యం చేసింది—నా వజ్రంలాంటి కూతుర్ని పగలగొట్టేశారు—ఇంకా నన్ను బ్రతికి ఏం చెయ్యమంటారు. ఆ శవాన్ని అలాగే వదిలి ఆత్మ హత్యకు వచ్చాను.... మీ పాదాలు తాకి చచ్చిపోతే ముక్తి వస్తుంది స్వామీ .... మీ పాదాలు తాకనివ్వండి (అంటూ క్రిందికి జారి పట్టుకొని మూలుగు తుంటాడు.)

కూర్మ :—ప్రాణహాని—ఎంత దారుణంబు—

కుచే :—ఎవరూ చంపలేదు. అసలు నేనే నా కడుపుకి జరక్క నా కూతుర్ని ఉద్యోగానికి పంపించాను. నా పువ్వుని గాలిలో వదిలేశానా ? నా కూతుర్ని నా తల యేరోజైనా తాకట్టు పెట్టైనా ఒక పేద యింట్లో వాడికైనా కట్టిపెట్టేవాడ్నా లేదా ? (లేచిపోతూ) నే నొక్కడ నేనా ఆడపిల్లను కన్నది.... మీ అందరూ కనలేదూ.... మీకూ చెల్లెళ్ళు లేరూ ? మీ కడుపుకి జరక్క ఏదో ఒకరోజు మీరూ మీ ఆడపిల్లల్ని, అక్కచెల్లెళ్లను ఉద్యోగాలకు పంపరూ ? నా అగ్గిలాంటి నీతిగల కూతురిమీద ఎన్ని అభాండాలు వేశారు ? ఎన్ని ఎత్తులు వేసి వశపర్చుకోవాలని చూశారు ? నా కూతురు శీలానికి పేరుపడ్డ పవిత్రమైన భారత దేశంలో పుట్టింది. కాపాడుకోడానికి ప్రయత్నించింది—దానికి పర్యవసానం యిదిగో .... మగవాళ్ళంతా ఆమెకు చేసింది—ప్రసాదించింది యిదిగో .... ఆత్మహత్య .... ఆత్మహత్య (కేకలు వేసి కూలిపోతూ ఉత్తరం అందిస్తాడు. స్వామి ఆచార్యులవారికి చదవటానికి యిస్తారు. కుచేలయ్యను లేవనెత్తి పాక దగ్గర కూర్చోబెట్టి చెవిలో ఓంకారం ఉపదేశించి వస్తాడు.)

స మ స్య

కూర్మా :—(కళ్లజోడు సవరించుకొని) నాన్నగారికి నమస్కారములు .... ఇది చివరి ఉత్తరంగా భావించండని వ్రాస్తున్నందుకు మన్నించండి—(తల పైకెత్తి) నేను చదువలేనండి ....

స్వామి :—దృష్టి దోషమా .....

కూర్మ :—గ్రావ్య భాషలో వ్రాసియున్నది.

సుడి :—నాను సదువుతాను .... తెండి బాబయ్యా.
(తీసుకొని చూడకండానే) నాన్నగారికి నమస్కారాలు.

స్వామి :—బాగా చదువుతున్నావే .....

సుడి :—(ఉత్తరం చూసి) ఇ ....ది.... చ కి గుడిస్తే చి .... వ... రకి గుడిస్తే రి రి .... చివరి .....

స్వామి :—ఈ ఉత్తరం అవసరం యింకొకరికి ఉంది (అంటూ పైనించే—రా— నాయనా .... రా ... బయటకు ...' రా .... (సత్యారావు కళ్లు తెరవకండానే బయటకు వస్తాడు.)

స్వామి :—కళ్లు తెరవవచ్చు నాయనా .... తెరు ....

సత్యా :—(కళ్లు తెరవకుండానే) వచ్చిందా ?

స్వామి :—నీ క్లైవరూ చదవలేకపోతున్నారు—ఉత్తరం చదువు... (అంటూ ఉత్తరంవేపు చూసి మనసులో చదువుకుంటూ ఒక్కసారి బాధగా చూస్తాడు.)

సత్యా :—ముందు చెప్పండి .... వచ్చిందా ?

స్వామి :—హోం ....

సత్యా :—(కళ్లు తెరుస్తూ) అమ్మాజీ .... (కేక వెయ్యగానే స్వామి ఉత్తరం అందిస్తాడు.)

సత్యా :—ఏదీ .... ఏదీ .....

స్వామి :—అదిగో.... ఆ ఉత్తరంలో ఉంది..

సుడి :—కొంపతీసి మన ఆఫీసులో అమ్మాజీ కాదుకదా ....!

కూర్మ :—అవెట్లగును .... అవెట్లగును .... భగవానుడు నాబోటివారలు చూసి సంతసించుటకైనా అమెను చంపడు ....

స్వామి :—మీ రందరూ యే అమ్మాజీ కోసం పలవరిస్తున్నారో .... ఆ అమ్మాజీయే ఆత్మహత్య చేసుకుంది !

సత్యా :—నన్ను ద్రోహం చేసింది .... మంచిపని చేసింది.
(సుడిగుండం, కూర్మాచార్యులు గుండె పట్టుకొని కూలబడిపోతారు.)

స్వామి :—ఆమె కాదు నిన్ను ద్రోహం చేసింది. నువ్వే చేశావ్ !

సత్యా :—నేనా .... నేనా ....

స్వామి :—నానా దుర్భాషలతో ఆమెకు ఉత్తరం వ్రాసి ఇక్కడికి వచ్చావుగా ! ఆ ఉత్తరంతోపాటు విషం కూడా పంపించి ఉంటావ్. నా ప్రియుడు ఈసరికి చనిపోయి ఉంటాడు. ఒంటిగా స్వర్గాన తనకోసం వేచియుంటాడని ఆమె ఇంత తెగింపు చేసింది. ప్రేమ ఉన్నది ఆమెకు గానీ .... నీకు ఆమెమీద ప్రేమలేదు.....అసలైన ప్రేమలో త్యాగం కూడా మిళితమై యుంటుంది.

సత్యా :—మీరింతసేపు మాటాడుతున్నది .... నా అమ్మాజీ గురించేనా ?

సుడి :—(లేచిపోతూ) అవును—బాబయ్యా—అవును—అగ్గిలాంటి నీతిమంతురాలు ....

కూర్మ :—(లేచిపోతూ) ఎంత దురదృష్టవంతుడవు—

సత్యా :—స్వామీ .... నా అమ్మాజిని బ్రతికించండి .... స్వామీ ...
(అంటూ కాళ్లమీద పడిపోతాడు.)

స్వామి :—(నిలిపించుకోనట్లే ముందుకువచ్చి) మనిషి అన్న ప్రతి వానికి సమస్య లుంటాయ్. సమస్యలు లేకపోతే పురోగమనం లేదు. కానీ .... యిప్పుడు అమ్మాజీని మీరంతా సమస్య చేసినట్లు—మనిషి మాత్రం ఎప్పుడూ సమస్య కాకూడదు (వాళ్లవేపు తిరిగి) అందరూ లేవండి .... రండి .... (అందరూ లేచి నిల్చొని స్వామి చేతులు జోడించగా అందరూ జోడిస్తారు.)

స్వామి :—గట్టిగా అనండి .... ఓం .... ఓం .... ఓం .... శాంతి శ్శాంతి శ్శాంతిః.

(అందరూ అతనిని అనుకరిస్తూండగా .... తెర)



తిరుమల బుక్కపట్టణం నరసింహాచార్య కవి



శ్రీ కొమాండూరి రామానుజాచార్యులు

ఈ కవి 'సంధ్యాయు ర్మాండవేశ్వర కౌబేర దిఙ్మణి రవి కుటి స్పందన్నభోవాహినీ సార ఘుంఘుంరవలుర్యో వాక్య రచనా సంరంభము,' తో మంత్రవర్మ చరిత్రంబను మహా ప్రబంధమును వ్రాసియున్నాడు — ఇది ఆరాధ్యమగు ఆంధ్ర భాగ్యమనదగు కావ్యము. కవి యతిశోభిత మహా ప్రతిభ్య కావ్య రచన నిపుణుడు. ఆంధ్ర గ్రంథములను సమ్యగాగ సోధర్మ్యము, కవిత్వ రాణితోత్సతిబాగా చరిత్రారము. ఇక్క 'రామతీర్థ నృసింహ' 'హుంకార ముక కన్యక, ఓంకార ప్రకృష్య తపోర, సారసాక్ష్య సకుం, కంకేళిజ సామాజ సి. సంకుశ బాల్యక్రమా ప్రతి సిరిస్థ మకరందిత గమ్యంబై సా... విభూషణుండు.

నివాసము

ఈ కవి నివాసము క్వచిద్విన ట్టి "అల్లూరు పుణ్య గ్రామం" అని చెప్పుచున్నాడు. ఈ అల్లూరను గ్రామము నెల్లూరు మండలమున నున్నదిగా తోచుచున్నది. పోతుప్పు — 'రామతీర్థ నృసింహుడు మన్మ గ్రంథ నాథుడు' అనుట కలు దుబ్బసనియు — అ పేరునకే అంకిత మిచ్చుటయును, నెల్లూరు 'రామతీర్థము', ఈ అల్లూరునకు సమీపమున నుండుట యును. కావున కవి నివాసము నీ యల్లూరనియే నిశ్చయము. కావ్యమునందు వివరము లెవ్వియు లేవు. పరిశోధకులు పరిశోధించి నిర్ణయించునంతవరకు నీ కవిసార్వభౌముడు నెల్లూరు నివాసియే.

కాలము

కావ్యాది యందలి సుకృత పీఠికలో — సంస్కృతాంధ్ర కవుల నుతించుచు — కవిత్రయమును, అల్లసాని పెద్దనను, పోతరాజును, భాస్కరుని, రామకృష్ణ కవిని ప్రస్తావించి యుండుటచే నితడు క్రీ. శ. 17 వ శతాబ్దము వాడుగా నుండి యుండవలయును. కావ్యమున నింతకుమించి యాధార మేదియును గనుపడదు.

కులగోత్రములు

ఆశ్వాసాంత గద్యమువలన — కవి శ్రీవైష్ణవుడనియు — తండ్రి గోపాలాచార్యు డనియు — 'శీతల సద్గుణ నికురంబ' — సీతమాంబ — తల్లి యనియు. శ్రీవత్స గోత్రుడనియు, ఇం... మొదలగునవి తెలియుచున్నవి. 'ఇతి శ్రీరామతీర్థ నృసింహ పద సారసాంతరంగ రామానుజ — తిరుమల — బుక్కపట్టణ వంశ సుధాపారావార శశాంక శ్రీవత్స గోత్ర పవిత్ర — సుకవి స్తుత్య చరిత్ర — అఖిల ప్రబంధార్థ బోధన సమర్థ — సంస్కృతాంధ్రభాషా కవితా నిర్వాహక — చాతురీ ధురీణ — ఆచార్య గోపాలాచార్య — శీతమాంబా తనయ — వినయ వికాస — నరసింహాచార్య ప్రణీతంబైన — మంత్రవర్మ చరిత్రంబను మహా ప్రబంధంబునందు — ప్రథమాశ్వాసము' — ఇట్లు మొదలు చతుర్థాశ్వాసము వరకు — పంచమాశ్వాసము తుదిని కొలది వాక్యములు మాత్రము వ్యత్యాసములైనవి. ఇట్టిది వ్యాప్తి ...లందురు మంత్రవర్మ చరిత్రాంతమును పరిపూర్తిని గలదు.

ఆ[illegible]ము

ఈ గ్రంథమందలి స్వవంశ కథనము వలన — కవి వంశ ... "...ద మును" ... ఇంకను ... అంకిత ... ముని తెలియుచే గాక పూర్వ పురుషు లెవ్వరు 'ఉభయ వేదాంత రహస్యార్థ మనుమహిత వైదుషీ భరిత మేధావు, లని యును. తమకాలే గాక, ఉభయ భాషల మాధుర్య ముట్టిపడ కావ్య నిర్మాణ చాతురీ ధురీణులని గోచరమగుచున్నది. ఇంకను — పూర్వాచార్య లనుగ్రహించిన — భాష్య భగవద్విషయ రహస్యార్థ ములను పుక్కిట బంపి — ఆచార్య పురుషులై — చేతనోజ్జీవనార్థము విశిష్టాద్వైత సిద్ధాంతమును నేల నాలుగు చెరగుల ప్రచారము నొనర్చుచు — శిష్యులను స్వసాంప్రదాయ మర్మజ్ఞులనుగా చేసినట్లు తెలియుచున్నది. పీఠికలోని కవి తండ్రీ గుణవర్ణ నారయుడు:

సీ. భవ్యనీతికి — ప్రతి సురాచార్యుండె, గాంభీర్యమున గంగాప్రియుండె
సత్కళా మహిమకు — సరస శీతాంశుండె — వైదుషీ గరిమకు — వనజాండె
.... నార రాసికి సోం — పొంద విదురుండె, వాక్పటు త్వ ప్రతిభకి యబ్జుడై రి సుతుండె

భగవదారాధన—ప్రౌఢికి సగురుండై—సాహితీ సరణికి—
చక్రవర్తియునై.

యంచు జనములు మెచ్చగ ననుమనుండ
సరస యాచార్య తిరుమల సహిత బుక్క
పట్టణము వేంకటాచార్య పండితేంద్రు
కూర్మి పుత్రుండ గోపాల గురువరుండ. (పీఠి)

శిష్ట సద సద్విజ్ఞాన విలసితాన్వయ జాతుం డవుట 'మేలగు సత్కవుల పద్మ మిత్రుండు'నగా 'పండితమణియై' వెలసినాడు గోపాలాచార్యుడు. ఈవంశమువా రనేకులు విశిష్టాద్వైత సిద్ధాంత గ్రంథముల నెన్నింటినో వ్రాసియున్నారు. కిరీటి వేంకటాచార్యస్వామి ముఖ్యులుగా గల పండితు లెందరో ప్రఖ్యాతులు. అటులనె నీ కవియు నాయా సందర్భములలో—సాంప్రదాయ రహస్యార్థముల నెన్నింటినో మృదుల మృదుల తర మృదుల తమముగ వర్ణించినాడు. ఇంతటి యుత్కృష్ట వంశ సంజాతుం డవుటయు ప్రాచీ నాచారముల ననుసరించి తన కృతిని 'ధనమ్మునకై బజారులో నమ్మనుజేశ్వరాధముల కిచ్చి పురంబులు వాహనంబులు గొనుట' కిచ్చగింపక —సమ్మతి శ్రీ నరహరి కిచ్చి ధన్యాతిధన్యుం డైనాడు. పోతనాది పరమ భాగవతోత్తముల మార్గ మిదియే కదా !

క థా వి ధా న ము

"రాజిత శైలరాజమున—రాజసమొప్ప హరుండు కాంతి వి
భ్రాజితమైన హారముల రంజిలుచుం గొలువున్న వేళ
—యం
భోజభవుండు నింద్రుడును భూరి బలాఢ్యులు దిక్పతుల్
సుతుల్
తేజము మీరంజేసి. రలదీప్త సుగాత్రుని వహ్నినేత్రునిన్.

తదనంతరంబు వారెల్ల కూర్చున్న సమయంబున నందీశ్వర భృంగీశ్వర విఘ్నేశ్వరా ప్రమథ గణంబులును—రంభ మేనక ఊర్వశి, పుంజికస్థల, హరిణాదులైన యప్సరసలును—గరుడ గంధర్వాదియోని భేదంబులు బలసి సేవించి—బహువిధ వినోదంబుల ప్రొద్దుపుచ్చుచు ప్రసంగ వశంబున—మర్త్యలోకంబు నప్పటప్పటికి—ప్రశంసించుచు—చంద్రవర్మ యను రాజన్య చరిత్రంబు నుగ్గడించునెడ .... అట్టి సమయంబున కన్నెదుట నున్న శంభుమోమునట్టె చూచి—యిట్టి పూర్వచరిత లెట్టి వనుచు, పావన పుణ్యశీలుండగు ప్రాప్త చరిత్రుని చంద్రవర్మను కోవిదుండని బల్కితిరి కోరిక నా కం దెప్పుడని శర్వుని—శర్వాణి యడుగగా నీ కథం జెప్పినాడుట—ఇందులకు మూలము 'స్కాంద పురాణమట—' 'సముద్భవంబుగా నా యొనర్పం బూనిన స్కాంద పురాణంబు నుమామహేశ్వర సంవాదంబునందు చంద్రవర్మ చరిత్రంబను పురాణంబునకు కథా క్రమంబెట్టి దనిన" - ఈకవి పరమత సహనము గల శ్రీవైష్ణవు డని తెలియుచున్నది. ఇందులకు కావ్యాంతర్భాగమున ననేకోదాహరణయున్నవి. ఈ కావ్యరచనకై "యొక్క శుభదినంబున—నాలవయామమున—'సాక్షాత్కారము దోచి దాశరథి ప్రొంచ ల్కిల 'గాన్పింప' నప్పేవుని భయ సంభ్రమాశ్చర్యముం బొందియుం—దాక్షిణ్యముతో పెక్కు మ్రొక్కులిడగా, 'వత్సా ! ఘనముగ నీవు చేసెడు కృతి, నెనరుగ యా రామతీర్థ నృహరి కొసంగు, సాహసమొప్ప సేయుబూను కబ్బమ్ము త్వదిష్టసిద్ధిగ నిబంధన తోడుత, రమ్యతానసం బొమ్ము నృసింహదేవునకు నీదకు కోర్కె' తోడనని శ్రీరామదేవుండు తెల్పి యేగిన—ప్రమోదాయత్తముం జెంది యా వృత్తాంతమును ఉషఃకాలంబున లేచి కాల్య కరణీయంబులు దీర్చి పరిశుద్ధుండైన మదీయ గ్రామంబగు—అల్లూరను పుణ్య గ్రామంబున దేదీప్యమానుండై ప్రకాశించు సర్వావతారుండగు శ్రీ జనార్దనుని సందర్శించి—శిష్ట జనంబులు—మత్సహపాఠులును — సుకవులు విని మోదంబుగా బలికిన—వారి యనుగ్రహము వడసి—శ్రీరాముల మనంబున నిల్పుకొని—రామతీర్థస్థ నృహరిం గొనియాడి — చంద్రవర్మ చరిత్రంబునకు ప్రక్రమించెద' నని శ్రీకారము జుట్టినాడట యా కవిలోక భాస్కరుండు. సామాన్యముగ తిక్కన మనీషినుండి ప్రారంభమయిన నీ స్వప్నవృత్తాంతము పందొమ్మిదవ శతాబ్దపు పూర్వ భాగము వరకు వచ్చినది. తరువాత నేలనో ఆ దేవతలు స్వప్నమున కనుపడకుండ 'సమ్మె' చేసినట్లున్నారు. అందుననే నిరువదవ శతాబ్దపు కవులను స్వప్నమున కనుపడి కావ్యములు వ్రాసి యంకితము లిమ్మని కోర్కులు మానినారు. ఈ శతాబ్దమున కనుపడు దేవతలు నాయకమన్యులైన రాజకీయ నాయకులే కదా ! వీరు ప్రత్యక్షముగం గనుపడుచుండిరి కదాయని కాంబోలు నా వృత్తాంతముల పరిత్యజించి యుందురు కవులు. ఈ స్వప్నములు కల్లలని, కపటములని యనలేము. ఎందరో మహానుభావు లుందురుగదా !

కావ్యపరిశీలన: రచనా విశేషములు

ఈ ప్రబంధ తొలి యాశ్వాసమున నగవర్ణన బ్రాహ్మణ క్షత్రియ వైశ్య వర్ణనలు—పుష్పలావికలు— ఇత్యాదులేగాక ఇంద్రసేన మహీపతి అహోబిల యాత్రకు వెళ్లుటలో పర్వత వర్ణనలు మున్నగు కావ్య లక్షణములలో కొన్ని చక్కగ సంగ్రహముగ పొంకముగ 'సంస్కృతాంధ్ర కవితా నిర్వాహకత్వముతో—"చాతురీ ధురీణత"తో దిద్ది తీర్చినాడు. ఈ వర్ణన లన్నియు నూతనత్వముతో గనుపడుచున్నవే గాని—పాత వర్ణనలను కొత్త మూసలో పోయలేదు.' 'కల్పిత కల్పవల్లి కావ్యకళ' ము యథార్థముగా గనుపడుచున్నది

తిరుమల బుక్కపట్టణం శ్రీ నరసింహాచార్యకవి

మఱియాశ్వాసమున చంద్రవర్మ జననము, యౌవరాజ్య పట్టాభిషేకము మున్నగు విషయములతో వివాహ యత్నము—కన్యావరణము వరకు వచ్చి వర్ష, శరదృతువుల వర్ణనలతో ప్రబంధ లక్షణములన్నియు సమయానుసారముగ ఔచిత్యం బనుసరించి యథావస్తు వర్ణనతో కావ్యమున కొక వెలుగును, జీవమును, రసస్ఫూర్తియు గలిగించి 'మంగళమధ్యాని' యన్న వాక్యము సార్థక పఱచినాఁడు.

తృతీయాశ్వాసమున చంద్రవర్మ తన, క్షత్రతేజ మెంల్లగా మృగయా వినోదుండై పర్వతారణ్య ప్రాంతము లన్నియు పరిభ్రమించి ఘన వరాహ శార్దూలా ద్యనేక మృగముల వధించి యలసి సొలసి శాలిహోత్రుని సందర్శించి యనేక ధర్మముల నెఱిగి యాతని యానతి గృహాగతుఁ డగుట - మున్నగు వివిధ విషయములతో నొప్పుచున్నది. ఈ తృతీయాశ్వాసముననే ఆశ్రమమున కళింగరాజ దుహితయగు 'పూర్ణ తిలకను' గాంధర్వముగ వివాహ మాడుటయును.

తురీయాశ్వాసమున అశ్వారూఢుండై—పరిమిత పరివారముతో విహారముగ నొక పర్వతారణ్య ప్రాంతమునకు పోఁగా నట నొక రక్కసుఁ డీతని హయమును నపహరించుటే గాక వీ రిరువురకు మహారణము సంభవించినది. కడకు సీతనితో పోరలేక విసువుచెందిన రాక్షసుఁడు వాఁడి యమ్ము రొమ్మున గ్రుచ్చి చంద్రవర్మ యసువులఁ బాపెను. ఈ వృత్తాంతము పరిజనుల మూలమునఁ దెలిసిన—పూర్ణ తిలక—తత్ప్రదేశమున కేగి తన దుర్భర దౌర్భాగ్యమునకు వగచి వగచి సహగమనాయత్తచిత్తయై యుండు తఱి—అంబ వాణి—తత్ప్రయత్నమును విరమింపఁజేసి—గౌరీ ప్రార్థనము చేయ నీ భర్త పునరుజ్జీవుఁడు కాగలఁడని ఇట్లు బలికెను :

నీవు పతివ్రతామణివి—నీ ప్రియనాథుఁడు—ధర్మవర్తనుం
డవిధినో ప్రమాద మిటు యేర్పడకూడెను యైన నేమియుం
కోవిదులెన్న భావమున—గొబ్బున గౌరిని వేడుకొన్నసం
భావితమౌను కోరిక, శుభం బ్బొడగూడును వేడ్క భామినీ.

యని చెప్పిన నా తరుణి యట్లు చేయగా 'నాతఁడు నిద్దురచెంది లేచినటు' లేచినాఁడు. ఇరువు రశ్వారూఢులై వచ్చుచుండఁ మధ్యేమార్గమున నా పాలసు డింపిపోరు వెను దగిలినాఁడు. అంత శేషి డాతని చేతి యుర్మిక క్రింద పడవైచి ఆతడు తీసికొను సమయమున నా రక్కసుని ప్రక్కలించి దేవియుక్తుఁడై గృహాగతుఁ డైనాఁడు. ఇటు తల్లిదండ్రు లీ వృత్తాంతముఁ దెలిసి పుత్రుని వృత్తాంతము విని వగలబొగులుచుండిరి. ఆగతులయ్యిరని పరిచారకుఁడు చెప్పగా వివిధ వాద్యములతో, సమంత్రి పౌరజనయుక్తుం బుగా హర్షపులకితగాత్రులై తోడ్కొనివచ్చి వివాహము యథాశాస్త్రముగ చేసిరి. ఆతఁడు చతుర్విధ పురుషార్థములను చక్కగ పోషించి—సుఖముండె నంత వరకు మాత్రమే కలదు.—ఈ కావ్యమునకు—జీవము మూఁడు నాల్గాశ్వాసములు. అలగా సందర్భోచిత మనుసరించి రస పోషణము, భావపోషణము జేసినాఁడు. శృంగార వీర కరుణాద్భుత హాస్యరసములు హృద్యముగ పరిపోషింపఁబడినవి. రాక్షస యుద్ధమున భీభత్సమును వర్ణింపఁబడినవి. చంద్రవర్మయందు "మహాసత్వాతి గంభీర క్షమావాన్ అవికత్థనః" అన్న మహావీర లక్షణము చక్కగ సమన్వయ పరచాచినాఁడు. కవిలో నొక యుత్కృష్టత గోచరించుచున్నవి. నాల్గాశ్వాసముల ప్రబంధ మయ్యును—కథాగమనము మాత్రము కావ్యాంతము వరకు నడిపించుటే గాక—కూలంకషమవలె పరువిడును. ఈ లక్షణమున పింగళికవికి సహాధ్యాయుఁడే యనవలయును. వర్ణనలును విపరీతము గాక 'సీతా సర్వాంగసుందరీ' యన్న వాక్యమువలె రెండు, మూఁడు పద్యములలో నవతలి ఘట్టమునకుఁ జేరును. ఆ విషయమున నీతఁడు సిద్ధహస్తుఁడు. పై సిద్ధాంతము ననుసరించియె కావ్యము నొక చక్కని శపథము దొంబ దొల్తనే 'మల్లినాథుని' వలె జేసినాఁడు.

సాహసమొప్ప నే నిప్రుడు—శబ్ద నిగుంభన విస్ఫురద్రసా
మోహన చాతురీ మృదు ప్ర—మోద సులక్షణ గౌఢభావ సం
దోహ విశుద్ధ పూర్వపద దూర్వహ కల్పిత కల్పవల్లికా
దోహళ సర్వసంపద మృదూక్తులఁ జేసెద కావ్య మెన్నగాన్.

ఈ పద్యమందలి ప్రతి పదమును, కావ్యము నాపాద చూడముగ చదివినపుడు సత్యోక్తి యనియే తోచును. ఇంతటి యుత్తము కవిని కావ్యమును గని ఎవరో సమకాలీనులు, యుబుసుపోక కల్ల కపట లాడినట్లు తోచుచున్నది. అందులకై 'కుకవిదూషణ' కన్న మిన్నగ చేసిన నీ దూషణమును గాంచుడు:—

మాటలు చెప్పవచ్చు బహు-మాన్యతగా చదు వందవచ్చు—మైతేటలు జార నర్థము ప్రతీతిగఁ జెప్పగవచ్చు తప్పు....
....పాప బట్టవచ్చు జిగిబాటుల దివ్యసుధా విలాసముల్
మేటిగ జింప సత్కృతులు మేల్పున జెప్ప ప్రయాస
ధారుణిన్,

అని 'రాఘ్నరగంగ, నేనిటి రచించిరేని సమకాలమువారలు మెచ్చరే గదా !' అని కదా చేమకూరి వేంకటకవి వాపోయినది. ఇది సర్వ కాల రచయితల కెల్లరకు ననుభవైకవేద్యము. అందు నిరువదవ శతాబ్దమున నెల్లరు విమర్శకు 'తగుదుమమ్మా' యని ముందున కు నచ్చి మందమతులై మందులగుచున్నారు. ఇది కలికాల ప్రభావం. "సత్కవిగా బుట్టుట దోషమని" పెద్ద లెందరో

పలికిరి. ఇక 'సంస్కృతాంధ్ర కవితా నిర్వాహక చాతురీ ధురీణ' యను బిరుద మన్వర్థమే! ఈ లక్షణము కావ్యము మీద చక్కగ సరిపడును. 'సాహిత్య సరససాలంకారముల' కావ్య నిర్మాణ చాతురియు—సాంప్రదాయమం దభినివేశము కవికి వలసినంత యుండి కావ్యమునకు తుష్టిని పుష్టిని గలిగించుచున్నది.

ఇక పూర్వకవుల నుతించుటలో ద్రావిడామ్నాయోద్ధారకులను, కవి మూలపురుషులను, శ్రీపాద మునీంద్రులను—యామునాచార్యాది, ఆళ్వారాచార్యులను యతి వేలముగ ప్రార్థించినాడు. ఈ యామున స్తోత్రము జదివిచూడుడు:

ఘనుడై యామున దేశికుండు దిశలం గర్వాంధ పాషండ దు
ర్జనులం వాదమునం జయించి ఘనకంసారాతి దుర్ధాంత-సూ
చన గంభీర పటిష్ఠ దీపిత విశిష్టాద్వైత సన్మార్గ— నూ
తన పారస్య మహత్వముం దిశల నోదంబందనిల్పెన్ రహిన్.

ఈ పద్యమున యామునాచార్యుడు (విష్ణుచిత్తుడు) పాండ్యభూపతి యాస్థానమున—ప్రతిపక్షుల నోడించి—నారాయణ పరత్వమును నిర్ణయించిన వృత్తాంతము గోచరించుచున్నది కదా! స్పష్టగ విశిష్టాద్వైత విశిష్టతయు ధ్వనించుచున్నది కదా! ఈ గాథనే రాయలు ఆ విష్ణుచిత్తీయమున పరగుణ పరమాణువును పర్వతముగా చేసి వర్ణించినది. ఇంక సాంప్రదాయ మర్మములనే కాక నాయా స్థలముల నుండు ఆచారములను సాంఘిక ధర్మములను గూడా చక్కగ చూపించినాడు.

ఇంద్రసేనుడు నీతిమంతుడగు మంత్రి ప్రేరితుడై—అహోబిలపతిని సందర్శించుపాంతు తరలి స్వామిని సేవించుటకుం బూర్వము—

పన్నిద్దర నాళ్వారుల నెన్నికతో గాంచి మ్రొక్కి నెనకంగ, నపి
పోన్నతుడగు హనుమంతుని సన్నుతి గావించి స్వామిసన్నిధికి జనెన్.

ఇందొక యుపాచారము తెలియుచున్నది. స్వామి దర్శనమునకుం బూర్వము భగవద్భాగవతాచార్యులను దివ్యసూరులను సేవించి 'సిరియ తిరువడి' ని సేవించియే స్వామిని సేవింపవలయునన్న నియమము తెలిపెడి యుద్యోతిని. ఈలాటి యాచారములు—ద్రావిడ దేశమందు కలవు. ఘటికాచల, శ్రీ కాంచీ, శ్రీక్షేత్రముల తొలుత తాయార్లను సేవించియే—స్వామిని సందర్శింపవలయును. అటులనే నీ క్షేత్రమున నీ యాచార ముండి యుండును.

ఈతని కావ్యారంభము ఒక నూతనమార్గ మన్వేషించినది. ఈ యన్వేషణకు ఆముక్తమాల్యద కారుడు నాందీ ప్రస్తావన మాచరించినాడు. తదుపరి యే యితర కవియు వర్ణించినట్లు తోచదు. అది విష్ణు పంచాయుధములను, అనంతుని, హనుమంతుని ప్రార్థించుట: ఇతనికి చిత్ర కవిత్వము. గూడా నొచ్చిన పిండియే. చక్రబంధ చిత్రకందము :—

అమలాంచిత మునిమానస సమ విలసిత లలితవర్తి సంపన్నామలా
కమలార్చిత సత్కామలా కమలోజ్జ్వల హస్త నిరుత చక్రీ
విమలా.

ఈ చక్రబంధము - సారంగధరచరిత్ర, కుమారసంభవ యయాతులలో శార్దూల, మత్తేభములలో నుండి కవి నామము తెలియుచుండెడిది. కానీ యీ కవియు ప్రయుక్తమతోలెను. కందమునందే చక్రబంధమును వ్రాసినాడు. అది మా కందమై మధుర భావ సమంచితమై తెలియుచున్నది. ఆయారీతులం దనస వించి కలవు సరసుల [illegible] కున్నది. కాని కావ్య మంతయు చాలవరకు వైదర్భ పాంచాల రీతులలో మొదటి నుండి-తుది వరకు—మాధుర్యము నుడివోని శయ్యా సౌకుమార్యముతో—పరమ రమణీయముగ నిర్వహించగల నేర్పు గలదు. స్త్రీ సంబంధముగనే నాక-రసములను గూడా రస పోషణకై పద్యములలో 'ఓహో' యనిపించగల శక్తి ప్రతిపద్యమునందును కానవచ్చుచుండును.

ఎంత సుస్వర ప్రాసమై [illegible] చూడుడు :

విబుధ్ర మధ్య నిపచ పవి దీధితినే [illegible] చూ
పుత్రిత దేశకుండని విరోధి పరాహ సువాహ విద్విష
[illegible] పలుప్ప పరిర్భగవప్ప మానుగా
[illegible] మొగి పర్విడినేగ గనంగ [illegible].
(ఆ—3)

[illegible] :—

[illegible] నొకంబు [illegible] పడేరగా నెల్లి—హ
స్తినగేంద్ర స్ఫురమాయ [illegible] యుత్యాసక్తి చెప్పొంది, న
[illegible] కరీంద్ర బృందముల నం యొంతేని యుంజీకటుల్
[illegible] నిష్ప్రపట్యతం బర్వగన్.
(ఆ—3)

[illegible] గావించెనో చూడుడు:

గోహత్య గురుద్రోహము స్త్రీహత్యయు [illegible]
—సిప్పును జగలిం
గోహత్య గురుద్రోహము స్త్రీహత్యయు జేసితివు—వెంగుడు
పంద్రా.

కావ్య ప్రాశస్త్యము

ఈ కావ్యమందలి రచనా స్థఖరిం గాంచిన సుమారు మున్నూరు నన్నూరు వత్సరముల నాటిదై యుండుననుట

తిరుమల బుక్కపట్టణం శ్రీ నరసింహాచార్యకవి

కావంతయు సందియములేదు. ఇంతకుఁ బూర్వము నేను జూచిన తాళపత్ర గ్రంథములో నుండు రచన లన్నియు నిదే క్రియ నుండినవి. శాసనములందు వలె పద్యాదిలో గాని— పాదిలో గాని—'వ' 'య' కారము లెన్నియో గలవు. పాదాంత ముస 'గదా' మొదలగునవి, ప్రయత్నాసము నసున్నారము, పైగ "వ్యంగ్య" యను సమయమున 'జష్ట' నుపయోగించుట, సం పలగిలక, ఇత్యాదు లసంఖ్యాకములు గలవు. ఇది వచనమందే గాక—పద్యములందు కోకొల్లలు.

> ...ంగ్యారు నీ ప్రతంబ్బులు శృంగారం బొప్పారంగ—పోద్యము
> సడి, సా
> ...బ్బి పద్యములది ... దాసు ద్యార
> ముఖ్యలికి జనెం.

జాతి యమకములను సామెతలు లర్థాంతరన్యాసములు ప్రతిబింబిచుకొని ... సాకము పొందుపరచినాడు.

ఈ కవి వ్యక్తిత్వము—కావ్యములందు, ప్రౌఢిమ్మాయ ... మహించిన సుందరముగ నపుడే కవులు ఆ సాం ... పరిభాష తెన్నిలేనో కావ్యంబులు జేసినాడు—

(1) భావ్యకాలము, (2) ఆశ్చర్యము, (3) సన్నిధి, (4) ..., (5) జయ్యంగార్, (6) ఉత్సవర్, (7) పింగళి, (8) ... లేము, (9) ..., (10) కైంకర్యము.

...: ... ...

ఈ కవి యొక్క—సర్వంకష సాహిత్య సాహిత్య ధురీణుడుగ—పేరొందిన—శ్రీ విశిష్టాద్వైత సిద్ధాంత మతాభిమాని—మతియొకటి శాస్త్ర విద్యారహస్యజ్ఞుడుగా కను ... గాక, ... విషయములు రసనాంచలముల ... జేయుచున్న ... రచనలో—అంతలో సంస్కృత ... దానిలోనే తెలుగు బల్కుల మొత్తములు, ఒక్కొక్క కక్కడనే మహాప్రబంధ ప్రౌఢిమ—అంతలో నవకవి తాశిల్పము గలిగి సకల రసములతో భక్తిరసమును గలిపికొని—ఆయా తత్వములలో ప్రపత్తి మార్గమును జూపుచు లేఖిని గలుగ గాంభీర్యముతో, రీరుతీయములతో—శ్రావ్య సౌకుమార్యాది గుణముల ప్రోగొనర్చుకొనుచు నడపించుచు. అక్కడక్కడ పూర్వాచార్యకృత పాశురముల భావములు ఛాయామాత్రముగ గనుపడుచున్నవి. ఆంధ్రకవి ప్రణీతకృతి సార సుధారస సంపన్నామాధురీ విశేషము లెన్నియో దృగ్గోచర మవుచున్నవి. అఖిల ప్రబంధార్థ బోధనా సమర్థ సంస్కృతాంధ్రభాషా కవితా నిర్వాహ చాతురీ ధురీణుడైన యీ నరసింహాచార్య కవి రత్నము—భగవద్భక్తి ప్రేరితమైన చంద్రవర్మ చరిత్రను రచించి తన వంశమును, తన భాషను తరింపజేసి కీర్తి గాంచినాడు. ఇంతటి రసవత్తర ప్రబంధము ముద్రణకాక—పైన నెవరికిఁ దెలియని మారుమూల కుగ్రామమున నొక సంపన్నుని యింటి యటకపై పొగచూరుచున్నదన నెంతటి దౌర్భాగ్యమో యాలోచింపుడు. ఇప్పటికైనను ఆంధ్ర సాహిత్య అకాడమీవా రిట్టి తాళపత్ర గ్రంథముల సేకరించి వాటికి కనీసము పుత్రిక తైనను సృష్టింపఁజేయుట కర్తవ్యమే కాదు, ధర్మమని నా ప్రార్థన. నాకీ గ్రంథ ప్రతిని బహూకారదరముతో నొసఁగిన—సరసహృదయులు, సాహిత్యాభిమానులు, రామాయణ తిలక కర్తలు, కనిగిరి తాలూకా నాగిరెడ్డిపల్లె వాస్తవ్యులు, బ్రహ్మశ్రీ తూములపల్లి వేంకట సుబ్బయ్యగారికి కృతజ్ఞతాపూర్వక వందనము లర్పించుచు ఈ కవి యొనర్చిన 'పంచాయుధ స్తోత్రము'తో నీ వ్యాసమును భరతవాక్యము బలుకుచున్నాను. విజ్ఞలోకమునకు నా యథాశక్తి పరికీరించి నాల్గు వాక్యములు వ్రాసి లోకమునకీ గ్రంథమును కవిని పరిచయ మొనర్చినాడ—గుణములు గ్రహించి దోసములు త్యజింపవలసినదిగా కోరుచు ఇంకను తెలిసిన వివరములు తెలియజేయ నియాంజలితో ప్రార్థించుచున్నాఁడను.

'పంచాయుధ స్తోత్రము'

1. ... ప్రపంచ ... సర్వ...
... మధ్య ... దీ—ప్తాపాదియం ...
... దిక్కైన రమేశ దివ్య ముఖబంధ ... ప
... గారయ్యలి పేరు '...' సంపూర్ణాద్భుతం ప్రోద్ధృతం.

2. హరి ... తేయుం ... —... వాలెల్లఁ భీకరులై ... చించిపోవ, ... గాదంచు భీతిల్లి—పెంపరయన్ ... యుగ్మమున ... ప్రాలమోచంబునన్ కరమున్ ... చెన్నుంగ చెన్నలరు 'చక్రస్వామి' ప్రార్థించెదన్.

3. కొప్పుల రెండు ... కోమలపద్మ ణ మొప్పియుండు—ద్యుల్లిప్తము మార్గణాలకదురంజిలి, చిత్ర మటంచు బల్కి సం ... మూపున ... నల తాకృతి బోలె వేడ్క చెలుగ ప్పతిలంగసారె కడు నొప్పెడు 'శార్ఙ్గము' మమ్ము బ్రోవుతన్.

4. కమలినరీతి కంకణ వికాసము గల్గియు స్వప్పురంబుచెన్నమరుట, మెక్కురీలి సుమనాధిక పంక్తులఁ బొల్చి సుందరీ క్రమముగ నూపురంబుల ప్రకాశము జెంది ప్రసిద్ధిగాంచు నిత్యమల కడింది కౌరి 'గద' నర్మిలి నన్ను గృతార్థు జేయుతన్.

5. సరళింపై పంఙ్ముగమ్ము రాక్షసచమూ సంఘోద్భటానల్ప విస్ఫురబాణార్చి, నభంబు బ్రాకుటయు సంపూర్ణ ద్యుతిం
వారి, దుస్తర శౌర్యంబు లడంచి మించి గత కృత్యాయత్తసోత్కర్ష, భాసురతం జెన్నగు 'నందకం' బలఘుతానుస్ఫూర్తిచ్ఛిరంజేయుతం.

వేదనాశకలము

✻

శ్రీ కొండముది శ్రీరామచంద్రమూర్తి

చెన్ను తరిగెను ప్రజాస్వామ్య కాంక్షా సుందరీ వదన
కమలము, పశ్చిమాద్రి నెత్తమ్ముల కడిపోయిన నాల్గు
పదుల వసంతాల ధర్మ ఘోష [illegible] చూచి—

చీకటికి లెక్క తప్పి పోయెను, శాంతిదేవత గుండె పగిలెను; మహి
మమతా సమతా నవతా మానవతా మా మహా మూర్తి
మనకు మిగులకుండుట చూచి, యమహోవా నిశ్వసించెను,
సైతానుకే యీటు మిగిలెను—

విభేదాల అడుగు ఘోషాలి, కార్పణ్యాల అడ్డు తొలగించి,
స్వాతంత్ర్యానికి దారితీసు మహోద్యమ స్థంభాలై నిలిచి, మనిషికి
తొలి రోజుకు మార్గం సుగమం చేసిన [illegible] దేహాల మూర్తి
బిడ్డ పుడమికై తన రక్తమిచ్చెను; [illegible] పుణ్య [illegible]
పవలి వేసెను—

అప్రతిహతమగు ఘోషక్కై [illegible] [illegible] [illegible] [illegible]
[illegible] సమ్మోహన రాగమునను [illegible]; [illegible] జనతా
హృదయ దాగిన [illegible] ముద్రాంగిత; మానవులు గుండెలపై
మంటలు రేగి గుండెలలోన చిత్రరంగోన్నతిగ భూ
[illegible] రక్తా పడమరా [illegible] నిశ్వాసము కనుమూసి, సజ్జనుల
[illegible] రక్తించక—

ఎన్ని తెలిసిన [illegible] [illegible]; [illegible] సరోజకోటి, నాకు
తెలుసు మానవతే; స్వాతంత్ర్య [illegible] గిట్టమాస్త, [illegible] [illegible]
[illegible], ఆనవాళ్ళు [illegible] నుండి అనుభవాల అగాధా.
లోకంలో [illegible] సామాన్యునికి [illegible], [illegible] రక్తదానం
తెలిసికొను—దయాగల మహో క్రీస్తు ధరిత్రినేలు మానికాల
మింతలోన కానరాదు!

శ్రీమతి రాధమ్మ



శ్రీ ఆదివిష్ణు

రాధమ్మ అభిమానం పూర్తిగా దెబ్బతిన్నది !

సుబ్బయ్యశెట్టి అంతేసి మాటలంటుంటే వారు కాబట్టి సహించి ఊరుకున్నారు. అదే మరొకాళ్లయితే శెట్టి అహంకారానికీ, అతని తొందరపాటుకీ తగిన బుద్ధి చెప్పి ఉండేవారు.

మంచితనమూ, సహనమూ వారిలో మూర్తీభవించాయి గనక, సౌమ్యులు గనక బ్రతికిపోయాడు శెట్టి.

తన పిచ్చి గానీ—ఆలోచించి చూస్తే శెట్టివల్ల నేరమేమీ కనుపించదు. డబ్బు ఇవ్వవలసినవాడు, అప్పిచ్చినవాడికి లోకువే గదా ! అనుకున్న వాయిదాకి అప్పు తీర్చకపోతే అవతలి వాళ్లు నోరు మూసుకూర్చోడానికి అదేమైనా ధర్మం చేసిన సొమ్మైనా ? కాదుగదా ! అతనూ వెనుకాడ్పి సంపాదించినదే నాయె.

ఎవర్ననుకుని ఏం లాభం ? మాటపడవలసిన రోజొచ్చింది గనక మాటపడ్డారు.

రాధమ్మకి భర్తమీద జాలి కలిగింది.!

సమస్య లన్నింటినీ ఆయన గుప్పెట్లో దాచిపెట్టుకున్నారు. సంసారాన్ని గుట్టుగా సాగించేరు. ఇంట్లో ఏనాడూ గూడా 'ఇది లేదనే' పదానికి తావివ్వరే ఆయన ! బాబు చదువూ, సావిత్రి పెళ్లి, రాజు ఓ. పి. అతని పెళ్లి— ఇవన్నీ ఆయన ఒక్కరి చేతిమీదుగానే జరిగాయి. ఎలా జరిగాయి ?

తలుచుకుంటూంటే రాధమ్మకి భయంగా ఉంది. అందుకే వారంటే రాధమ్మకి జాలి, ఎంతో గౌరవమున్నూ !

చివరి కీనాటికి వారు శెట్టికి చులకనయ్యారు.

రాధమ్మ కళ్లల్లో నీళ్లు తిరిగాయి !

"ఇదిగో నిన్నే ! నా పెన్నెక్కడుందో కనిపించడం లేదోయ్ ?" రాఘవరావు భార్యని పిలిచేడు.

ఆయ నప్పుడే శెట్టి మాటలు మరిచిపోయేరు కాబోలు !

"వాడు .... బాబు పట్టుకుపోయేడేమో—రాత్రి అడిగేడు కూడాను .... నిన్నే ఒకమాటిలా రావోయ్ !"

రాధమ్మ అతని గదిలోకి వెళ్లింది.

"రాత్రేమయ్యిందో తెలుసా ? వాడి పెన్ను పోగొట్టుకున్నాడు కాబోలు—'ఒకపూట మీ పెన్నిస్తారా !' అని అడిగేడు బాబు. లేదు పొమ్మని కసురుకున్నాను. ఇది అదను కాదనుకున్నాడో ఏమో—ఉదయం కొట్టేసి ఉంటాడు. ఇది వాడి పనే."

"అనవసరంగా వాడి నెందు కనుమానిస్తున్నారూ ! ఎక్కడ పెట్టారో జాగ్రత్తగా వెదికి చూడండి" అన్నది రాధమ్మ.

"రెండు రోజుల క్రితం వాళ్ళ రాజు బాబాయిని పెన్ను కొనిపెట్టమని అడిగేడుట గూడాను"- తన అనుమానాన్ని బలపరుచుకుంటూ అన్నాడు రాఘవరావు.

రాజుపేరు వినగానే రాధమ్మకి కోపం వచ్చింది.

"అతని ఖర్చులు అతనికే చాలవుగానీ వీడికో పెన్ను గూడా కొనిస్తాడా ఖర్మం."

"ఊఁ .... సర్లె .... ముందు నా పెన్నేమయ్యిందో ..." రాఘవరావు మాట పూర్తికాలేదు. లక్ష్మి గుమ్మం దగ్గర నించుంది. ఆమె చేతిలో పెన్నూ ఉంది.

"సర్సరే—నీదగ్గ రున్నదా !" అన్నాడు రాఘవరావు నవ్వుతో.

"ఉత్తరం రాద్దామని—మీ టేబిల్‌మీద పెన్నుంటే తీశాను." అన్నది లక్ష్మి.

"చూశావుగా లక్ష్మి,_మీ బావగారి హంగామా ! ఏమీ తెలుసుకోకుండానే బాబుని తిట్టేశారు."

"ఏమిటోయ్ నీ బడాయి ! వాడికి పెన్నుతో అవసరం గనక, వాడేమైనా తీశాడేమో అన్నాను. ఇది తప్పా. నువ్వు చెప్పమ్మా !"

లక్ష్మి ఏమీ మాటాడలేదు. పెన్నిచ్చి వెళ్లిపోయింది.

కోటు తొడుక్కుంటూ భార్యతో అన్నాడు రాఘవరావు—

"ఏమిటోయ్ ! ఆపిల్ల అలాగున్నదీ ?"

"..... ....

"రాజాగాడు ఏమైనా అన్నాడా ?" అవునవును. నేనూ గ్రహిస్తూన్నాను. ఈమధ్య వాడు బాగా మారిపోయాడు. ఆపిల్ల గురించి ఏమీ పట్టించుకోడంలేదు."

"షికార్లూ, సరదాల్లోనే అతనికి సరిపోతుంది గదూ !"

"చాల్లే ఊరుకో."

"ఒక విధంగా అతన్ని పాడుచేసింది మీరు. తల కెక్కించు కున్నారు. ఇంటిబాధ్యతలేం తెలుస్తాయి ? ఉద్యోగం వచ్చి సంవత్సరమైనా ఒక్క పైసా ఇంట్లో యిచ్చిన పాపాన పోలేదు."

"మొదలెట్టావ్ డబ్బు గొడవ."

"ఆ శెట్టి—"

"రాధా!—" అతనికి కోపం వచ్చింది. "నీ కేమైనా మతి పోతోందా ? ఇలాటి విషయాలు వాడి చెవిని పడ కూడదు. వాడు వట్టి అర్భకుడు. కాకి నలుపూ, కొంగ తెలుపూ అనుకునే బాపతు. ఇవన్నీ వాడికి తెలుస్తే, మనసు పాడైపోయి పిచ్చాడిలా రోడ్లవెంట తిరుగుతాడు."

"పెళ్లయింది. తండ్రి కాబోతున్నాడు. ఇంకెప్పటి కండీ అతనికి బాధ్యత తెలిసేది ?"

"పోనీలే ! నే నున్నంతకాలమైనా వాడు నిశ్చింతగా బ్రతకనీ ! నీకు తెలీదు రాధా ! వాడు మా అమ్మకి ముద్దుల కొడుకు ! సర్లె .... ఇప్పు డివన్నీ ఎందుకూ ? అన్నట్టు ఆ పిల్లని ఒక కంట కనిపెట్టు. ఉత్తమనిషి కూడా కాదు. అవతల వాళ్ల పెద్దవాళ్లు మనల్ని నమ్ముకున్నారు .... చూడూ—నే నొహమాటా చెప్తా విను. రాజుకి ఒక నలుసు కలుగుతేనే గానీ వాడికి బాధ్యతలు తెలీవు. అంతవరకూ వా డిష్టమొచ్చినట్టు జరగనివ్వు. సరేనా ? మరి నే నొస్తాను, వేళయింది. వస్తా మరి." హడావిడిగా వెళ్లిపోయాడు రాఘవరావు. మళ్లా రాత్రికిగాని ఇంటిమొహం చూడడు. ఆయనకు విశ్రాంతి లేదు.

రాధమ్మ నిట్టూర్చింది.

ఇలాంటి మంచి మనుషులకి దేవు డెప్పుడూ సాయం చేస్తాడు. ఇంత మంచితనం అందరికీ ఉంటుందా ? రాధమ్మ తన అదృష్టానికి పొంగిపోని రోజు లేదు. కానీ—

రాధమ్మ వద్దనుకుంటూనే శెట్టిని లోలోన తిట్టు కుంది.

తన యింట్లో అడుగుపెట్టే నాటికి అత్తగారు మంచంమీద ఉన్నారు. రాజా, సావిత్రీ చిన్నపిల్లలు. పెళ్లయిన రెండేళ్లకి వాసు పుట్టాడు. అత్తగారు కన్ను మూశారు. అప్పట్నుంచీ భర్తకి బాధ్యతలు పెరిగేయి. ఆయన కాబట్టి సరిపోయింది, మరొకాళ్లయితే స్వార్థానికి లొంగి సావిత్రినీ, రాజానీ అన్యాయం చేసేవుండేవారు.

సావిత్రికి పెళ్లి చేయడంతో ఒక పెద్ద బరువు దించుకున్నట్టయింది. రాజు బి. ఎ. పాసయ్యాడని తెలిడంతో రాధమ్మ ఉబ్బి తబ్బిబ్బయింది. భర్తకి కొంత బాధ్యత తీరినట్టు భావించింది. రాజుకి చక్కటి ఉద్యోగం ఉన్న ఊళ్లోనే దొరకడంతో ఆమె ఆనందం అవధులు దాటింది. అతని పెళ్లి వైభవంగా చేశారు.

చెప్పినంత తప్పు ఉంది కూడా వారు శెట్టితో సావాసం చేస్తారు !

శెట్టి మాటలు మళ్ళా తలపుకి రాగానే ఆమె మనసు కలతచెందింది. తెప్పరిల్లింది. గబగబా దొడ్లోకి వెళ్లింది. లక్ష్మి నీళ్ళు తోడటం చూచి అదిరిపడింది రాధమ్మ.

"లక్ష్మీ ! ఇలారా !"

కొంగుతో చేతులు తుడుచుకుంటూ లక్ష్మి వచ్చింది.

"నీ కెన్నిసార్లు చెప్పాలి బరువు పనులు చెయ్యొద్దని! మధ్యాహ్నం అక్కమ్మ వచ్చిన తర్వాత ఆ పనులన్నీ చూసు కుంటుందిలే".

లక్ష్మి మాటాడకుండానే లోపలికొచ్చి కూర్చున్నది. దొడ్డి తలుపు గడియవేసి తానూ లక్ష్మి దగ్గర కొచ్చి ఆమె పక్కనే కూర్చున్నది.

"రాజా కొడుకుని ఎప్పుడు చూస్తామా అని మా అందరికీ తొందరగా ఉంది లక్ష్మీ !"

లక్ష్మి మౌనంగా తల దించేసుకున్నది.

"ఆయ నంటూంటారు—వాళ్లింట్లో మొదటి కాన్పు మగపిల్లవాడేనట"—రాధమ్మ మెల్లిగా నవ్వుతూ అన్నది. అప్పటికీ లక్ష్మి ఏమీ మాటాడకపోడంతో, ఆమె మొహంలోకి తిన్నగా చూచింది రాధమ్మ. తర్వాత ఆమె చేతిని తన చేతు ల్లోకి తీసుకుంటూ—

"నువ్వు గనక ఆడపిల్లని కన్నావో—అన్నదమ్ము లిద్దరి మొహాలూ వాడిపోతాయి. మా సావిత్రికి అందమైన కోడలు మాత్రం దక్కుతుంది. వాళ్ల చెల్లెలి ఆశ తీరుస్తావో, అన్నదమ్ముల కోరికనే ఖాయ పరుస్తావో ఒక్కమాట చెప్పు. వినాలని ఉంది."

అప్పటికీ లక్ష్మిలో చలనం కనుపించలేదు. రాధమ్మ కొంచెం కలతచెందింది. దగ్గిరగా జరిగి అడిగింది—

"ఈమధ్య నువ్వదోలా ఉంటున్నావు."

శ్రీమతి రాధమ్మ

"…. …. …. …."

"ఏమీ దాచుకోవద్దు."

"…. …. …."

"రాజా, నిన్నేమైనా అన్నాడా? చెప్పు నాతో. అతన్ని నే కోప్పడతాను."

"…. …. …. …"

"పెద్దాడి క్రితం అటు బాబులా చదువుకునే కుర్రాడు. ఇప్పటికే స్నేహితులని, సరదాలని ఉంటాయిగదా. అ సరదాకోస్తే రాజాలాటి [illegible] యింతే."

"అదేం కాదక్కా!"

"మరింకేమిటమ్మా! .... ఓహో, అర్థమైంది! ఎదా [illegible]యం! పిచ్చిపిల్లా! మనం ఆడవాళ్ళం. ప్రపంచంమీద మన [illegible] [illegible] లేదు. ఉండు—మీ బావగార్తో చెప్పి నీ ప్రయాణానికి ఏర్పాటు చేయిస్తాను. సరే, నువ్వు [illegible] వస్తావు. నీ [illegible] దాచుకుంటానే రాజాకి విన్నపం చేసుకోడానికి [illegible]న్నాను. తెలుసా. మరి నవ్వు."

"అక్కా!" లక్ష్మి కళ్ళల్లో నీళ్ళు గిర్రున తిరిగేయి.

రాధమ్మ గుచ్చిచూసింది. ఆమె గుండెల్లో భయం [illegible]డిపోయింది. లక్ష్మి ఎల నిముషంలో "భయపడకు లక్ష్మీ! మేముందరమూ ఉన్నాం. మీ బావగారు రాజా నేమీ అనరనేగాని సమయమొస్తే అతని చెవులోంచి నువ్వు చెప్పినట్టు చేయించ గలరు. ఏం జరిగిందో చెప్పమ్మా. నన్ను తొందరపెట్టకు."

లక్ష్మి చెప్పింది—

"ఆయన దారుణ [illegible] [illegible] [illegible]. [illegible] [illegible] [illegible] అడిగితే 'ఇప్పుడు [illegible] [illegible] [illegible] వచ్చాయి. [illegible] [illegible]. పిచ్చి పిచ్చి కోరికలు'—" [illegible] చెప్పలేక మొహాన్ని చేతుల్లో దాచుకుని ఏడ్చింది.

రాజాని, అతని కరుకు స్వభావాన్ని అసహ్యించుకున్నది రాధమ్మ.

"నీకు తెలిదక్కా! ఆ ఏ [illegible] [illegible] [illegible] [illegible]."

రాధమ్మ [illegible] మండిపడింది.

"డబ్బు ఎలా నీళ్ళలా ఖర్చుపెడితే ఎవరు [illegible] [illegible]? [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible]! పొద్దున శెట్టిగారి—"

"నేనూ విన్నాను."

"శెట్టిగారి అప్పెలాగో తీరుస్తాము. కొంచెం తాకట్టు పెట్టో, నా నగలమ్మో ఎలాగోలా ఆ అప్పు తీరుతుంది. కానీ .... ఈమనిషి మారేదెలా? భార్య ముచ్చటపడి చీర కొనిపెట్టమని అడిగితే [illegible]? ఇలాగైతే రేపు పుట్టబోయే పిల్లవాడి కోరిక లెలా తీరుస్తాడు? ఇతన్ని వాళ్ళ నాన్నగారలా ఇలాగే పెంచారా? అతను రానీ—నిలబెట్టి అడుగుతాను."

"వద్దక్కా. నే చెప్పినట్టు తెలిస్తే యింకా మండిపడి పోతారు." అన్నది లక్ష్మి భయంగా.

"మరెంతకాలమని నోరుమూసు కూర్చోమంటావ్? [illegible] .... [illegible] [illegible] బుద్ధి వస్తుందిరా భగవంతుడా? పోనీలే లక్ష్మీ! నువ్వు బాధపడకు. మీ బావగారితో చెప్పి [illegible] చీర తెప్పిస్తాను."

"[illegible] [illegible]. నన్నిలాగే [illegible]."

లక్ష్మి [illegible] [illegible] [illegible] [illegible]పోయింది.

రాధమ్మ బాధపడ్డది. [illegible] [illegible] రోజులు ఇలాగేనా గడుస్తాయి? ఆ [illegible] మధ్య వాళ్ళ అభిప్రాయాలూ, [illegible] [illegible] [illegible] [illegible] ఉన్నాయి [illegible] రాధమ్మ.

మధ్యాహ్నం [illegible] [illegible] [illegible] [illegible] నుంచి [illegible]. [illegible] [illegible] [illegible] [illegible] [illegible] గురించి చాలా [illegible]. [illegible] [illegible] [illegible] [illegible]. [illegible] [illegible] [illegible] [illegible].

రాధమ్మ [illegible]. [illegible] ముందే వాళ్ళ బాబాయి [illegible] మండిపడింది. [illegible] [illegible]. వాళ్ళమ్మ [illegible] [illegible] [illegible]. [illegible] [illegible] [illegible] అన్నాత రాధమ్మ [illegible].

"[illegible] [illegible] [illegible] [illegible] చెప్పకే [illegible]."

[illegible] [illegible] [illegible] [illegible] [illegible] రాధమ్మ [illegible]. కానీ, [illegible] [illegible] [illegible]. [illegible] [illegible] [illegible]. [illegible] భవిష్యత్తు గురించి [illegible] [illegible] [illegible].

అకస్మాత్తుగా ఆమెకో ఆలోచన వచ్చింది. [illegible] లక్ష్మి దగ్గరకు వెళ్ళింది. గుమ్మం దగ్గరే కూర్చుని లక్ష్మిని పిలిచింది. ఈవేళప్పుడు రాధమ్మ [illegible] [illegible] తనని పిలవడంతో ఆశ్చర్యపడ్డది లక్ష్మి.

"రాజా మా అందరితో [illegible] [illegible], వాళ్ళనాన్నగారు అతనికి బాధ్యతలేమీ అప్పగించకపోవడంవల్లనూ అతనిలా విచ్చలవిడిగా ఖర్చు చేస్తున్నాడు. నిజమంటావా?"

లక్ష్మి తలూపింది.

"నువ్వు నన్ను [illegible] [illegible] నీకో సలహా చెప్తాను. చేస్తావా?"

"....   ...."

"తప్పనిసరైతే—అతని బాగుకోసం మన మేదైనా సరే చేసితీరాలి. ఇవ్వాళ మనం ఒక చిన్న నాటక మాడదాం."

"నాటకమా !"

రాధమ్మ ఫకాలున నవ్వేసింది—

"మరే. నిజంగా నాటకమే. రాజా యింటికి రావడం చూచి, నువ్వూ నేనూ లగాదా పెట్టుకుందాం."

"లగాదానా ?" మరింత ఆశ్చర్యపోయింది లక్ష్మి.

"నేరింటి కాపురం కాపాడుకుంటే, అది ఆడవాళ్ల వల్లనే సాధ్యమవుతుంది. దీన్లో కొంచెం నీ సహాయం అవసరం"

"అక్కా !"

మళ్లా నవ్వేసింది రాధమ్మ.

"పిచ్చిపిల్లా ! భయపడకు. రాజు బాగుపడాలంటే, అతనికి బాధ్యతలు తెలియాలంటే ఇది చాలా మంచి పద్ధతి."

"నువ్వు చాలా చిత్రంగా మాటాడుతున్నావక్కా! వారికి నారై తెలుసుకోవాలే గాని ఇలా వేరుపడటానికా నా బొందిలో ప్రాణముండగా జరుగకూడదు. నీలాటి దేవత నొదిలి దూరంగా బ్రతకడం నా చాతకాదు." అన్నది లక్ష్మి గాద్గదికంగా.

రాధమ్మ కరిగిపోయింది. లక్ష్మిని హృదయానికి హత్తుకున్నది. ఆమెను బుజ్జగించింది. అక్కడ్నుంచి లేచి వచ్చేస్తూ అనుకుంది—

"ఇంతమంచి పిల్లనా రాజుకోసం దూరం చేసుకోవాలని నేను ఆలోచిస్తు !"

—మూడు గంటలకి కాఫీ తాగిన తర్వాత అప్పుడే వచ్చిన సావిత్రి ఉత్తరం చదివింది రాధమ్మ.

"ప్రియమైన అమ్మాజీ !

లోగడ నేను రాసిన ఉత్తరానికి జవాబు రాయనే లేదు. ఈ ఉత్తరానికైనా జవాబు వ్రాస్తావని తలుస్తాను. సంక్రాంతి పండుగకు మేము మీ తావుకి రావలయుననుకుంటున్నాను. కావున మీరు తగు జాగ్రత్తలు తీసుకొనగలరు.

పెద్దన్నయ్య ఆరోగ్యం ఎలా ఉన్నది ? మొన్నోనాడు నిద్రలో అన్నయ్య గురించి కలవరించానుట. దాంతో వారు యిప్పటికీ నన్ను గేలి చేస్తూనే ఉన్నారు. అన్నయ్య నెప్పుడు చూస్తానా అని తొందరగా ఉంది. ఆ వచ్చే సంక్రాంతి త్వరగా రాకూడదూ ? చిన్నోదిన సంగతు లేమిటి ? ఆవిడ ఆరోగ్యం జాగ్రత్త అని చెప్పవలెను. రాజన్నయ్యకి మంచీ చెడూ తెలియవు.

చిరంజీవి భాస్కరం యిప్పుడిప్పుడే అల్లరి చేస్తున్నాడు. తాత, అక్క అంటున్నాడు. వాడిని అన్నయ్యలకు చూపించాలని తొందరగా ఉన్నది. బాబు చదువెలా ఉన్నది. వాడి పరీక్షల్లో పాసైతే మంచి బహుమానం యిస్తానని చెప్పవలెను. ఇంతే సంగతులు—

సావిత్రి.

రాధమ్మ లక్ష్మితో అన్నది—

"ఈ ఉత్తరం చదువు. సావిత్రి మనసెంత మంచిదో తెలుస్తుంది. నిజం లక్ష్మీ—మగపిల్లల కంటె ఆడపిల్లలకే మమకారం ఎక్కువ."

"అవునే—సంక్రాంతికి ఆవిడగారి అల్లరి ఒక ప్రత్యేక తన్నమాట" అన్నది లక్ష్మి చిన్నగా నవ్వుతో.

రాధమ్మ కూడా నవ్వేసింది.

నువ్వు చూస్తావ్‌గా—వసపిట్టలా ఇరవైనాలుగ్గంటలూ ఖబుర్లు. ఆమె చేసిన వంకాయ కూర మొదలుకొని, వాళ్లాయన చేయించిన నెక్లెసు వరకూ చెప్పిందే చెపుతుంది. పసిపిల్లలా నన్నొదిలి క్షణమైనా ఉండలేదు. సావిత్రే కాదు. మొన మొన్నటి వరకూ రాజా అంతే—"

రాజు విషయం వచ్చేసరికి, క్షణం క్రితం లక్ష్మి కున్న ఉత్సాహం చప్పున చల్లారిపోయింది. ఇది గమనించి రాధమ్మ నొచ్చుకుంది.

—ఆరోజు రాత్రి ఎనిమిది గంటలకుగాని రాజు ఇంటికి రాలేదు. బైట సైకిలు దిగి 'అమ్మాజీ' అని పిలిచేడు. ఆ పిలుపుతో గుమ్మం వరకూ వెళ్లిన రాధమ్మ మళ్లా వెంటనే వెనక్కు తిరిగి గబగబా తన గదిలోకి వెళ్లిపోయింది. ఇది గమనించేడు రాఘవరావు. ఇప్పటివరకూ రాధమ్మ తనకి బోధించిన తమ్ముని వైనం జ్ఞాపకాని కొచ్చింది. కళ్లజోడు తీసి మొహాన్న యింత కోపం పులుంకుని గుమ్మంవైపు చూసేడు. సైకిలు గోడ కానిస్తూ అన్నయ్య నుద్దేశించి—

"అమ్మాజీ ఏది ?" అని అడిగేడు.

"చాలా పెందరాళే వచ్చావోయ్"—దెప్పి పొడిచేడు రాఘవరావు.

"ఇవ్వాళ ఆఫీసులో హడావిడిగా ఉంది. అమ్మాజీ ఎక్కడ ?"

"నాకు తెలీ కడుగుతాను. అంతెక్కువ పని ఏడ్చిందేవిట్రా మీ ఆఫీసులో ?"

"లాస్ట్‌వీక్ కదూ ! స్టేటుమెంట్సు డ్రాఫ్ట్ చెయ్యాల్సి వచ్చింది."

తమ్ముడు చెప్పేదాంట్లో నిజం లేకపోలేదని సమాధాన పడ్డాడు, రాఘవరావు.

"అయినా నీ పద్ధతేం బాగోలేదురా అబ్బీ !" అన్నాడు నిష్ఠూరంగా.

తేలిగ్గా నవ్వినట్టు మొహంలో మార్పు తెచ్చుకున్నాడు రాజు.

"సర్లే. ముందు భోజనం చెయ్యి. ఇదిగో రాజు వచ్చాడోయ్ !" అనేశాడు యథాలాపంగా. తర్వాతగాని గుర్తుకు రాలేదు. ఇంట్లో ఆడవాళ్ళ రాజుపైన సాగించ బోయే దండయాత్ర. వెంటనే మాట మార్చి—

"మీ వదిన నీమీద కారాలూ, మిరియాలూ నూరు తోంది."

"ఎందుకనిట ?"

"ఏమో. ఆవిడ్నే అడుగు" ఆ విషయంలో తనకేమీ సంబంధం లేనట్టు మళ్ళా కళ్ళజోడు పెట్టేసుకుని సీరి యస్‌గా పేపరు చదివేస్తున్నాడు రాఘవరావు.

మానులా నుంచుండిపోయాడు రాజు. తలుపుచాటుగా నిలబడ్డ లక్ష్మి తన కంట పడ్డది.

"అమ్మాజీ !" మళ్ళా పిలిచేడు.

"ఏవిటా గావు కేకలూ ? వింటూన్నవాళ్ళకి చెవు డొచ్చిం దనుకున్నావా ?" కోపంగానే అనేసింది రాధమ్మ గది నుంచి బయటి కొస్తూ.

రాజు కిది కొత్తనిపించింది.

"మరేంలేదు. నాకు ప్రమోష నొచ్చింది." అనేశాడు గభాలున.

పేపరు చదువుతూన్న అన్నయ్యా, తలుపుచాటున నిల బడ్డ లక్ష్మి, రాధమ్మా, బాబూ అందరి మొహాల్లోనూ ఆనందం మెరిసింది.

"నేనీ శుభవార్త చెప్పడానికొస్తే మీరేమో ...." చిన్న బుచ్చుకుంటూ అన్నాడు రాజు.

"అబ్బే ! అదేం కాదురా ! మీ వదినకి ...." అన్న య్యేదో సర్ది చెప్పబోయాడు గానీ అంతలోనే రాధమ్మ అతని మాట కడ్డుపడింది.

"నే నొకటి చెప్తాను విను రాజా ! నీకు ప్రమోష నొచ్చిందంటే మా అందరికీ సంతోషమే గానీ నువ్వు యీ యింటి విషయాలు పట్టించుకోడం లేదంటే బాధగా ఉంది. ఆలోచించే జ్ఞానం నీకుంది. మాతో చెప్పించుకోడం ఏమంత మంచిదికాదు. తర్వాత నీ యిష్టం..... అన్నట్టు ఈ శుభ సమయంలో మీ ఆవిడకి ఒక మంచి బహుమానం ఆపిల్ల కిష్టమైనది యివ్వు. లేదూ—నువ్వు వైకమిస్తే మీ అన్నగారితో చెప్పి నేనే ఏదోఓటి కొనిస్తాను. అర్థ మయ్యిందా. సరె .... ముందు స్నానం చెయ్యి. వెళ్ళు" అన్నది రాధమ్మ.

అతను వెళ్ళిన తర్వాత భర్త నుద్దేశించి అన్నది.

"చూసేరా ! అతని ప్రమోషను విషయంలో నాతో చెప్పడాని కెంత యిదై పోయేడో !"

"అవునవును. నీ సమయస్ఫూర్తికీ మెచ్చుకోవచ్చు. వాడికి రెండు వడ్డించనూ వడ్డించావూ, లక్ష్మికొ్కావలసిన బహుమానమూ ఏర్పాటు చేశావు. అలా ఉండాలి. దక్షతంటే" భార్య తెలివికి మురిసిపోయేడు రాఘవరావు.

—భోజనాలు ముగిశాయి.

అప్పటిగ్గాని రాజు అసలు సంగతి చెప్పలేదు—

"పుట్టి పెరిగిన ఊరునీ, మిమ్మల్నీ వదిలి దూరంగా వెళ్ళాలంటే నాకు దిగులుగా ఉంది అమ్మాజీ !"

రాధమ్మ ఉలిక్కిపడ్డది.

"ఏమిట్రా నువ్వన్నది ?" రాఘవరావు ఖంగారుగా అడిగేడు.

"ప్రమోషన్‌తోబాటు బదిలీ గూడా వచ్చింది. రాజ మండ్రి వేశారు." రాజు దిగులుగా చెప్పేడు.

ఆ రాత్రంతా అన్నదమ్ము లిద్దరూ ట్రాన్స్‌ఫర్ విషయమై మాటాడుకున్నారు. రాధమ్మ వాళ్ల మాటల్లో కలుగజేసుకోలేదు. ఆమె నొచ్చుకున్నది. ఏనాడూ లేనిది, యీరోజు వేరింటి కాపురం గురించి లక్ష్మితో చెప్పింది. తథాస్తు దేవత లుంటా రన్నది నిజమేనేమో.

రాజు వెళ్లిపోతాడు. ఇది రాధమ్మ భరించగలదా ?

రాజు ఒక్కడే రాజమండ్రి వెళ్ళాడు. ఇల్లు కుదుర్చు కున్న తర్వాత లక్ష్మిని తీసుకెడతానని చెప్పేడు. అతను వెళ్ల బోయేముందు, ఇంటి గుమ్మం దిగి రాధమ్మ వైపు ఓ క్షణంపాటు చూసేడు. ఏమనుకున్నాడో ఏమో మళ్ళా వెనక్కు తిరిగొచ్చి రాధమ్మ పాదాలకు నమస్కరించేడు. కళ్ల నిండా నీళ్ళు నింపుకుని గాద్గదికంగా అన్నాడు—

"నన్ను క్షమించు అమ్మాజీ ! .... వెళ్ళొస్తాను."

'పిచ్చి తండ్రీ— !'

అతని వినయాన్నీ, తనపట్ల అతనికి గల గౌరవ భావాన్నీ తలుచుకుంటూంటే రాధమ్మకి ఆనందంగా ఉంది.

అత నెక్కిన రైలు ఈసరికి కదిలి ఉంటుందని అనుకోగానే దుఃఖమూ పెల్లుబుకుతోంది.

మమకారం పెంచుకోకూడదు. కూడదు. అన్నింటికీ అతీతంగా బ్రతకాలి. చిత్రమైన తన యీ నిశ్చయానికి

వెంటనే సిగ్గుపడింది. కళ్ళు తుడుచుకుని లక్ష్మివైపు చూచింది. ఆపిల్ల కిటికీ దగ్గర కూర్చుని వేపచెట్టు వేపు చూస్తోంది. రేపు యీ లక్ష్మిని తీసుకుపోతాడు రాజు. సావిత్రి రెండేళ్ళ క్రితమే వెళ్ళిపోయింది. ఇక మిగిలేది—తనూ, బాబూ, వారు. బాబు కాలేజీకి, వారు ఆఫీసుకీ వెళ్ళాలి. ఇంత ఇంట్లోనూ బిక్కు బిక్కు మంటూ ఒకర్తె సాయంత్రం వరకూ గడపాలంటే తనపాలిటి శిక్ష !

—రాజుని రైలెక్కించి వా రొచ్చారు కాబోలు. వీధిలో ఎవర్తోనో బిగ్గరగా మాటాడుతున్నారు. వెంటనే రాధమ్మ వీధిగుమ్మం దగ్గర కొచ్చి నిలబడ్డది. రఘువరావు ఇంట్లోకొస్తూ అన్నాడు—

"రాజు నా తమ్ముడు. లక్షకీ కోటికీ అలాటివాడు ఒక్క డుంటాడు. ఇదేమైనా గ్రహించావా నువ్వు. పైగా—వాడి గురించి నాకు ఫిర్యాదులు చేశావు. నాచేత గూడా వాడిని మాటనిపించావ్." రఘువారావు ధోరణికి రాధమ్మ ఆశ్చర్యపోయింది.

"ఏమైం దిప్పుడు ?" కుతూహలంతో అడిగింది.

"స్టేషన్లో రైలెక్కబోయేముందు అడిగేడు, 'వదినకి నామీద కోప మెందుకొచ్చింది' అని. నేను అన్ని విషయాలు చెప్పేను. వాడు బాధపడిపోతూ లేని నవ్వు మొహాన్న అంటించుకుని చెప్పేడు—ఈ ఏడాదిపాటూ ఇంట్లో డబ్బివ్వకపోడానికి కారణ మేమిటో తెలుసా ?"

".... ...."

"వాడికొచ్చే జీతాన్ని బేంకిలో వేస్తున్నాట్ట."

"దాచడమా !" మరింత ఆశ్చర్యపోయింది రాధమ్మ.

"ఆ .... లక్ష్మరాజా దాచడం. వెయ్యి రూపాయిలు పోగుచేశాడు. శెట్టి అప్పు నెల రోజుల్లో ఫైసలు చేస్తానన్నాడు. ఇప్పుడైనా వాడి బుద్ధి అర్థమయ్యిందా రాధా? వాడినా మనం అనుమానించడం ?"

"మరి .... మరీ విషయం మనతో చెప్పాడుగాదే యిన్నాళ్ళా."

"చెబితే—ఆ డబ్బుని సగం నాటికనీ, పేటికనీ, ముచ్చట్లనీ, మురిపాలకనీ తగలేస్తామని వాడి భయంట. అందుకే చివరికి లక్ష్మికి గూడా యీ రహస్యం చెప్పలేదుట. ఇక వెళ్ళు. తీరుబడిగా కూర్చుని వాడిని అవమానించినందుకు విచారించు. వెళ్ళు." రఘువరావు విసురుగా తన గదిలోకి వెళ్ళిపోయాడు.

ఇదంతా వింటూన్న లక్ష్మి కళ్లింతవి చేసుకుని రాధమ్మ వైపు చూచింది.

"అక్కా !" అన్నది బాధగా.

రాధమ్మ కొంగుతో కళ్ళొత్తుకున్నది.

"నేను .... నేను చాలా మూర్ఖురాలిని అక్కా ! వారిని అపార్థం చేసుకున్నాను." అన్నది లక్ష్మి పశ్చాత్తాప పడుతూ—

"ఇన్నేళ్ళు పెంచిన నేనే రాజుని అర్థంచేసుకోలేక పోయాను" రాధమ్మ పేలవంగా నవ్వేస్తూ అన్నది.

క. కలదిందు ద్రాక్షితతియుగ
కలపటు ముక్కంటిపండ్లు, కదళీఫలముల్
వలసిన వెల్లను జేకొనుఁ
డెలమి రసికులార! యలగుండి కృతి తోటన్.

కొక్కొండ.

జలాలుద్దీన్ రూమీ

శ్రీ ఎస్. సదాశివ

[క్రీ. శ. పదమూడవ శతాబ్దియందు పారసీకభాషలో 'మస్నవి' అను పేర సూఫీ మధురాద్వైత ప్రతిపాదకమగు దివ్య మహాకావ్యము రచించిన మౌలానా జలాలుద్దీన్‌రూమీ ఋషికల్పుడు. తొలుత ఇతడు విద్వాంసుడుగా, కవిగా, మాత్రమే విశ్రుతుడు. "షమ్స్ తబ్రీజ్" అను యోగిపుంగవుని వలన సూఫీ తత్త్వోపదేశము పొంది విరాగియై 'మస్నవి' రచనచేసెను. మస్నవీరచనకు ప్రేరకుడు హిసాముద్దీన్]

శ్రోతల మానసంబులు స్పృశించి, కదల్చి, రసాను భూతినే
కైత యొసంగు నయ్యదియె కైత; అదైనను నాత్మతత్త్వ వ్యా
ఖ్యాతమ యేని శ్రేష్ఠతమ, యట్లు కవిత్వము చెప్పినట్టి వి
ఖ్యాతకవీంద్రులే ఋషుల కారణబంధులు నూతనాళికిన్.

పరమార్థ ప్రతిపాదకంబయిన దివ్యప్రేమ భావంబు నె
ల్లరకింపైన విధాన గాథలుగ బల్కంజాలినావెట్టి నే
ర్పరివో! ఎందరో పారసీకమున గావ్యశ్రేణి నిర్మించి రం
దరలో శ్రేష్ఠుడవీవె రూమి సుకవీ! తత్త్వ ప్రభాభారవీ!

లౌకిక విద్యలందు విపులంబగు పాండితి పొందినట్టి సు
శ్లోకుడవీవు; శాస్త్రపరిశోధన జేయుచు శిష్యకోటికిన్
ప్రాకటలీల సంశయముబాపి ప్రబోధ మొసర్చువాడవో
యీ, కవిరాజ! నీకు దలయొగ్గని వాడపుడుండ నేర్చునే!

అంతటి నీశిరంబొకని యంఘ్రుల సన్నిధి వంగె; చిత్త వి
భ్రాంతి తొలంగె; 'నేను' నెడి భావమశేషముగా నశించె; "ఈ
యంతయు నొక్కటే యెదియు నన్యములేద"ను శుద్ధ తత్త్వమా
సాంతము భాసిలెన్ గనవయ్యె; పురాకృత పుణ్యమెట్టిదో!

చదివిన శాస్త్రముల సారహుసారము; విద్యలెల్ల భ్రాం
తిదములు; లౌకికంబగు ప్రతిష్ఠ యహంతకు కారణంబు; సం
పదలును బంధుజాలమును బంధనముల్; గురుపాద పద్మముల్
వదలని వారె ముక్తులపవారిత సంసృతి తాపులెన్నగన్!

షమ్సుత్ర్బీజ నెడు గురు చరణసీమ
నిట్టి నదమల జ్ఞానంబు నెఱిగి; యాదియె
ఆర్తులకు ముముక్షువులకు నంద జేయ
గడగి కలము బూనితివి జగద్ధితముగ.

నీవు వ్రాసిన 'మస్నవీ'[1] నేటిదాక
విశ్వకావ్యంబు నాగను వెలయుచుండె
దాని రచన కారకుండైన నీదు
హితుడు 'హిసామునీను'[2] విశ్రుతుడు మిగుల

అమృతము జాలువారు ద్విపదావళి నద్భుత కల్పనాపటి
ష్ఠములగు సత్కథల్ కుసుమ సంచయమున్ బురుడింప; నన్నిటిన్
గ్రమమున గూర్చు సూత్ర మన గాలు "తసవ్వుఫు" పేరనొప్పు తత్
త్వము; రమణీయ కావ్యమగు తావక 'మస్నవి' నెందు జూచినన్.

1. మస్నవి అనగా రెండుపాదముల పద్యము—ద్విపద.

2. హిసాముద్దీన్ జెయాపుల్లాఖ్—ఇతడుకూడ షమ్సుత్ర్బీజ శిష్యుడు. మస్నవిరచనకై మౌలానా రూమ్‌ను ప్రోత్సహించి శ్రోతగా, లేఖకుడుగా వ్యవహరించిన మహాశయుడు.

ఆల్డస్ హక్స్లీ



శ్రీ బుచ్చిబాబు

చిన్నతనంలో ఒకరు మనిషికి ఇష్టులయ్యారంటే అందుకు కారణం వారు మన కంటికి బాగుండడమే అంటే నాతో ఎందరు ఏకీభవిస్తారో చెప్పలేను. మనం అభిమానించిన ఆ వ్యక్తి, గొప్ప తత్వజ్ఞుడుగానో, గాయకుడుగానో, రాజకీయవేత్తగానో పేరుపడి ఉండొచ్చు. ఈ కారణంవల్లనే మనకి ఆ వ్యక్తంటే అభిమానం ఏర్పడిందని తర్వాత సమర్థించుకున్నా, నిజానికి మనకి ఆ వ్యక్తిపట్ల మొదట్లో అంత ఇష్టం ఏర్పడ్డానికి కారణం, ఆ వ్యక్తి మన చూపుని ఆకర్షించడమే అనిపిస్తుంది. రవీంద్రుడు, స్వామి వివేకానంద, జిడ్డు కృష్ణమూర్తి, ఇంగ్లీషువారిలో మిల్టన్, షెల్లీ, బైరన్ లను ఇల్లాంటి వ్యక్తులలో కొందరుగా ఉదహరించొచ్చు.

ఆల్డస్ హక్స్లీ చిన్నప్పటి ఫోటో చూడగానే నాకాయన పట్ల అభిమానం ఏర్పడింది. అది 1938. కళాశాలలో విద్యార్థిగా ఉంటున్నాను. అంతకుముందు హక్స్లీ గురించి నాకేమీ తెలియదు. పెన్‌గ్విన్‌వారు ప్రచురించిన, హక్స్లీ నవల పేరు 'క్రోమ్ ఎల్లో' (Chrome-Yellow). ఆ నవల వ్రాసినప్పుడు ఆయన వయస్సు 27. ఫోటోలో ఆయన వయస్సు కూడా అంతే ఉంటుంది. పల్చటి కోల మొహం,—పొడుగాటి నాజూకైన ముక్కు, తీర్చి దిద్దిన నోరు, నుదురు, వంకులు తిరిగి, ఎగదువ్విన క్రాపింగ్, నల్లరంగు ఫ్రేమ్‌లో కండ్ల జోడు, మెడ కొంచెం వంచిన భంగిమ—తెలివైన, చురుకైన మొహం, విజ్ఞానాన్ని, సంస్కారాన్ని సూచిస్తుంది. ఆ ఫోటోలో మొహం బాగుంది గనుకనే, ఆ పుస్తకాన్ని చదివాను.

ఆ నవల పూర్తిగా అర్థమైనట్లు గాని, రుచించినట్లు గాని జ్ఞప్తి లేదు. అందులో కొన్ని భాగాలు చక్కిలిగింత పెట్టి, కవ్వించి, నవ్వించినట్లు జ్ఞాపకం. నాగరీకుల పోకడలను అధిక్షేపించే భాగాలెన్నో ఉన్నాయి అందులో. చమత్కారంలో కూడుకున్న హేళన ధోరణి శ్రుతిలా మోగుతూ ఉంటుంది. కాని, హేళన హాస్యం—వీటిని సాహిత్యంలో హర్షించే స్థితి నాలో ఆనాడు ఏర్పడలేదు. ఈ రెంటినీ నిత్య జీవితంలో ఎరుగుదును. అప్పటికి, రవీంద్రనాథ్ టాగూర్, హార్డీ నవలలు మాత్రమే చదివి ఉన్నాను. శృంగారం, భగ్న హృదయాలు, తెగిన తీగెలు, విధి దౌర్జన్యం, కన్నీరు—వీటితో నిండిన నవలలవి. అందుచేత విఫలమైన ప్రేమ, దాన్నుండి జనించిన బాధని చిత్రించేదే మంచి నవల అన్న అభిప్రాయం అప్పట్లో నిల్చిపోయింది. ఆ రోజుల్లోనే, పి. జి. వుడ్‌హౌస్ ది 'చిక్కుల్లో పడ్డ చక్కని చుక్క' (A Damsel in distress) అన్న నవలపేరు చూసికొని చదువుతూ అదంతా భగ్న హృదయం చిత్రణగా ఊహించుకుని కన్నీరు కార్చడానికి సిద్ధపడేవాడిని. నిజానికి అది హాస్యపూరితమైన నవల. కాని, హాస్యాన్ని సాహిత్యం ద్వారా స్వీకరించే స్థితి నాలో ఏర్పడలేదు. ఫోటోలో హక్స్లీ నన్ను దగా చేసినట్లు భావించాను.

హక్స్లీ మొదటి నవల క్రోమ్ ఎల్లో—చివరిది 'ది ఐలెండ్' (The Island). 1962 లో చదివాను. పరదేశీయుల పాలన నుండి విముక్తిపొంది, స్వాతంత్ర్యాన్ని సంపాదించుకున్న ఒక ప్రాక్ దేశం ఎట్లా అభివృద్ధి చెందుతున్నదీ, దాన్ని చూసిన పాశ్చాత్యులు, ఆ ఆదర్శ సమాజం నుండి నేర్చుకోవల్సినవీ హక్స్లీ అరవైఐదో ఏట వ్రాసిన ఈ నవలలో చిత్రితమైనాయి. ఆయన శక్తులు వార్థక్యంలో నన్నగిలలేదు. పరిశీలనాశక్తి, ఆశయాల విమర్శ, గంభీరమైన భావాలను, నిర్మోహమాటంగా, స్ఫుటంగా తేలికగా వితర్కించడం, సున్నితమైన హాస్యం, పైకి పెద్ద కబుర్లు చెప్పి, ప్రవర్తనలో నిజాయతీ కనబర్చని వ్యక్తులని వ్యంగ్యంగా హేళన చెయ్యడం, అసాధ్యమైన ఆదర్శాల గాలి బుడగకి కంత పెట్టడం—ఆత్మవికాసాన్ని పెంపొందించాలన్న తృష్ణ—ఈ రెండు నవలల్లోనూ, మిగత నవలల్లోకి మల్లే సమంగా కనబడతాయి. మిగత నవలలలో పోకడలు క్రోమ్ ఎల్లోలో దర్శన మిస్తాయి. కావున అందులోంచి కొన్ని వాక్యాలు ఉదహరిస్తాను.*

“మనం అనుభవించే ప్రతి దానికీ ఆదర్శంతో కూడుకున్న కారణాలు వెదకాలి. ఏదో కథ అల్లి, దాన్ని సత్యంతోనూ మంచితనంతోనూ ముడెట్టితే గాని సౌందర్యాన్ని ఆస్వాదించలేము. అరాజకమైన మహా గంద్రగోళంతో నిండిన జీవితంలో ఒక క్రమాన్ని వెదకి చూపిన ప్రక్రియనే 'కళ'గా స్వీకరిస్తాము. త్రాగుడు, సెక్సు, ప్రేమ—వీటిల్లో ఆనందం ఉన్నా, ఆనందాన్ని అనంతంతో ఐక్యం అవడంగా సిద్ధాంతీక

* తెనుగు చేసిన హక్స్లీ వాక్యాలన్నీ చటుక్కున భావం అర్థమవాలన్న ఉద్దేశంతోచేసిన స్వేచ్ఛానువాదాలు మాత్రమే — మక్కికిమక్కి, చేసిన తర్జుమా కాదని గుర్తించాలి.

రిస్తాము. శక్తి స్వరూపిణి—స్త్రీ ద్వారా పరమాత్మని తెలుసుకోవాలి.''

నిలబెట్టి ఆలోచించేటట్టు చేసే ఇట్లాంటి చర్చలు చాలా ఉన్నాయి ఆ నవలలో. కాని, పాఠకుడు నవలలో కోరేది ఆలోచన, తర్కం కాదు. ఆలోచనలో నిమిత్తంలేని, ఉద్రేక పూరితమైన ఒక మానసిక స్థితిని కోరతాడు పాఠకుడు. తన్ను తాను మరిచిపోయి, నవలాకారుడు సృష్టించిన సంత జగత్తులో ఉద్రేకంలో లీనమైపోవాలి. అందుకు, కథ, సన్నివేశాలు, పాత్రలు, వారి అంతరంగాలు తోడ్పడతాయి. కాని హక్స్లీ నవలలో ఇవి అంత ప్రధానమైనవి కావు. పెద్దలు ప్రతిపాదించిన జీవితపు విలువల్ని పరామర్శించడం తప్ప, అందరి పాత్రలకి నేనే మనుష్యుల్ని లోచడు. హక్స్లీ లోని స్త్రీత్వం, పురుషత్వం, విడిపోయి, వేర్వేరు పాత్రలుగా అవతరించి జీవితంలో సమాధానం కూర్చుకునే ఉద్దేశంతో, యీ విమర్శలు, శాస్త్రీయ చింతనలు కొనసాగిస్తున్నాయా అని అనిపిస్తుంది. ఆ పాత్రలకి మెదడే గాని హృదయం ఉన్నట్లు కనబడదు. అంతమాత్రంచేత యీ నవలలో ప్రేమ ఘట్టాలు లేవనుకో కూడదు. అందులోనూ నాయికా నాయకు లున్నారు. వారు ప్రేమించుకుంటారు. కాని 'ప్రేమించుకోవాలి గనక ప్రేమించుకుంటున్నాం' అన్న జిజ్ఞాసతో ఆ పనికి పూనుకున్నట్లనిపిస్తుంది. ఇందలి నాయకుడు డెన్నిస్. ప్రేయసితో అతని సంభాషణ కొనసాగిన విధానం చూద్దాం :

'ఆమెను ముద్దిడుకున్నాడు. ఆమె మొహం పక్కకి తప్పేసింది—ఆ వంగిన మెడని ముద్దెట్టుకున్నాడు.

''వద్దు'' అంది ఆమె.

''ఏం ?''

''మన స్నేహం చెడిపోతుంది.''

''పోదూ ..... '' అన్నాడు హేళనగా.

''అవును. ఇది మనం చేయకూడని పని.'' ఆమె చెప్పింది. నిజమేనేమో అనిపించింది. ఆమె తనని, ప్రియుడుగా అంగీకరించ లేదు. అతను చిన్నవాడనా ? మరి కాకపోతే ఎట్లా వర్ణించాలి ?

''మనం ఆ పని ఎందుకు చెయ్యకూడదూ ?'' అన్నాడు డెన్నిస్.

''ఇప్పుడొద్దు, మరొకసారి—ఇప్పుడు నాపాదం నెప్పెడుతోంది. వెళ్లి వేడినీళ్లతో కాచాలి'' అన్నదామె.

అప్రయత్నంగా, శరీరంలో ఒక అవయవానికి ఏదో పేచీ వచ్చిం దనగానే అతని నోరు మూతపడింది. ఆమెని లేవదీశాడు.

''నిన్ను మోసి కెడతాను'' అన్నాడు. ఇట్లాంటివి సినిమాలో నాయకుడు ఇట్టే చేసేస్తాడు.

''నన్ను మొయ్యలేవు'' అన్న దామె.

''మొయ్యగలను.'' అంటూ ఎత్తుగున్నాడు. అబ్బా ! ఎంత బరువు ! ఐదారడుగులేసి, ఆమెని ఒక మూటలా పడేశాడు.

''నీవల్ల కాదన్నానుగా—అమాయకుడవు'' అంది.

అతను చిన్నబుచ్చుకున్నాడు. ఆమె అతని చేతుల్లో పసిదానిలా గుంది.

అతని చేతిపట్టు సడలి నేలమీదకి దిగగానే, ఆమె తన ఆధిక్యతని ప్రకటించింది. దూరమైందిగా, అందరాని దానిగా కనబడసాగింది. ఎత్తుకు మోసికెళ్లడం లాంటి విన్యాసాలకి ఫీట్లకీ తనెందుకు పూనుకోవడం ?'

ఈవిధంగా ఆదర్శతత్వ దృష్ట్యా ప్రేమని శిఖరానికి తీసుకెడుతూ, శిఖరం చేరకముందే, క్రింద లోయలోకి గెంటేసి, తాత్కాలికమైన ఒక భౌతిక ప్రయోజనంతో ముడెట్టి పాత్రలని, పాఠకుణ్ణి, స్థూల జగత్తులో ఒక గదిలో పడేసి, తలుపు గడియవేసే తంతు, హక్స్లీ నవల లన్నింటిలోనూ జరుగుతూ ఉంటుంది. ''ఐలెస్ ఇన్ గాజా'' అనే నవలలో, ప్రేయసీ ప్రియులు, ఒక ఇంటి కప్పుపైన పడుకుని, హృదయాలు విప్పుకుని ప్రణయం చేసుకుంటూ ఉండగా, పైన నింగిలో ఒక విమానంలోంచి జారి పడిన కుక్కపిల్ల వారిమీద పడి ఆ శృంగారమయ వాతావరణాన్ని కలుషితం చేసిన సన్నివేశం ఉంది.

ప్రేమని గురించి పుస్తకాల్లో చదవకపోతే, చాలా మంది జీవితాల్లో ప్రేమించడం అనేదే ఉండదన్నాడెవరో. పుస్తకాల్లో, ఉపన్యాసాల్లో, వ్యక్తుల ఊహల్లో మాత్రం మనుగడ సాగిస్తూ ఉన్న ఆదర్శ ప్రేమ తత్వాన్ని పరామర్శించి, చులకన చెయ్యడం, హక్స్లీ నవలల ద్వారా సాధించిన లక్షణాలలో ప్రధానమైంది. ధనం, తిండి, ఆరోగ్యం—ఈ మూడూ లభ్యమైనవారికే ఆదర్శ ప్రేమ సాధ్యమౌతుంది. చాలా మందికి ఈ మూడూ అందవు గనక, ఆదర్శప్రేమని ఊహించుకుని దాని ద్వారా వాస్తవ జీవితాన్ని తృప్తి పడే దౌర్భాగ్య పరిస్థితి ఏర్పడింది. ఈనాటి నాగరిక సమాజాలలో 'సెక్స్' ఏదో మేరకు మాత్రం ఉంటుంది. ఇదే ఆదర్శ ప్రేమ అనుకోవడం అత్యవసరం. ఆదర్శప్రేమ ఈనాటి సమాజంలో వ్యభిచారంగా అంతమొందక తప్పదేమో. అట్లా కానప్పుడు ఆదర్శప్రేమంటే ఏమిటో తెలియని ప్రతివాడూ వ్యభిచారాన్ని ఖండించడం ఎందుకు ? అది కాక, శరీరంలో నిమిత్తంలేని ప్రేమ ఎక్కడో ఉందనుకుని దానికోసం వెతుకుతూ పడి మోకాళ్లు గాయపరచుకోవడం ఎందుకు ? మానవుడు నిత్య జీవితంలో కనబడలేని నైతిక విలువలు, సామాన్యులకి సాధ్యమనని ప్రేమ తత్వం, ఆధునికులు పాటించక పోతేనే మానవుడు సుఖపడతాడన్న అభిప్రాయాన్ని బుజువు చెయ్యడం కోసం, ఒక కథ, పాత్రలని కూరుస్తాడు హక్స్లీ. పెద్దలు ప్రతిపాదించిన నైతిక విలువల్ని, వైజ్ఞానిక దృష్ట్యా సమాజవికాసం దృష్ట్యా చమత్కారంగా, విపులంగా, సోదాహరణంగా అధిక్షేపించిన నవల క్రోమ్ ఎల్లో.

అప్పటి కింకా రవీంద్రుని 'గోరా' చదవ లేదు.
తొలిసారి విలువలని నవల ద్వారా వ్యంగ్యంగా పరామర్శిం

ఆల్డస్ హక్స్లీ

చదడం అదివరలో నే నెరగను. అందుకనే ఆ నవల ఆనాడు నాకు రుచించలేదు. సమాజపు పునాదుల పరిశీలన నవలలో ప్రధాన లక్ష్యంగా స్వీకరించే సాహితీ ప్రయోజనాన్ని హక్స్లీ మొదటి నవల 'క్రోమ్ ఎల్లో' సాధించిం దనొచ్చు. అంతకు ముందు నాటకరంగంలో యీ ప్రయోజనాన్ని సాధించిన పాశ్చాత్య రచయిత బెర్నార్డ్‌షా "ఎవడు, ఎవత్తెని పెండ్లి చేసుకుంటే ఎవడిక్కావాలి ? ఇది తెలుసుకోడం కోసం, టిక్కెట్టు కొనుక్కుని, నాటకం హాల్లో మూడు గంటలు కూర్చోవాలా ?" అని వాదించి, తన నాటకానికి. శృంగారం కాక, సమాజ స్థితిగతుల పరిశీలన వస్తువుగా స్వీకరించి, విజయాన్ని సాధించాడు షా. వ్యభిచారం, వేశ్యావృత్తి, ప్రేమ, పెండ్లి, విడాకులు— వీటి వెనకాల్ను ఆర్థిక, చారిత్రక స్థితిగతులను గూర్చి సుదీర్ఘమైన చర్చలతో నిండి ఉంటాయి, షా నాటకాలు. ఈ పద్ధతికి పునాదులు వేసింది ఇబ్సెన్. భావాలతో నిండిన నాటకాన్ని ప్రచారంలోకి తెచ్చింది షా. ఈరకం నాటకాన్ని ఆకర్షకంగా చేసింది, కేవలం భావాల వల్ల అనుకోకూడదు. ఆ నాటకాల్లో, షా నాటకీయత, ప్రతిభ ఉన్నాయి. ఆ ప్రతిభ లోపించినప్పుడు, భావాలు ఎంత గొప్పవైనా, నాటకం చప్పగా తయారవుతుంది. భావాలతో కూడుకున్న నవలకి ప్రచారం తెచ్చింది హక్స్లీ అనొచ్చు. షా రహదారి సిద్ధం చేశాడు. మైలురాళ్ళు వేస్తూ వచ్చిన రచయిత హక్స్లీ. ఏ ఊరో సూచించే సైన్‌బోర్డులు వేస్తూ వచ్చింది హెచ్. జి. వెల్స్. కనుకనే, తన ఇరవయ్యో ఏట వ్రాసిన యీ నవలతో, ఆంగ్ల సాహితీ రంగంలో ముఖ్య స్థానం సంపాదించుకున్నాడు హక్స్లీ. నవల ఎక్కువమంది చదువుతారు గావున, నవల ద్వారా, భావాలు కూడా ప్రచారంలో కొచ్చాయి. మొదటి ప్రపంచయుద్ధం తర్వాత, పెద్దలు ప్రతిపాదించిన సూత్రాల పట్ల, చేసిన నిర్వచనాల పట్ల, ప్రజల విశ్వాసం సడలింది. తాము మోసపోయినట్లు భావించసాగారు. వాటిని మనం ఎందుకు పాటించాలి ? అని ప్రశ్నించసాగారు, అక్కడి ప్రజ. ఆ సమయంలో హక్స్లీ నవల వారిని ఆకర్షించడంలో ఆశ్చర్యం లేదు. ఇంచుమించు హక్స్లీ చర్చించిన విషయాలనే బెర్ట్రండ్ రసెల్ కూడా అనేక వ్యాసాల ద్వారా చర్చించి ప్రచారంలోకి తెచ్చాడు. కాని రసెల్ తత్వజ్ఞుడు—నవలాకారుడు కాదు. నవల ద్వారా ప్రజాబాహుళ్యానికి సులభంగా భావాలని •అందచెయ్యవచ్చునన్న నమ్మకంతో, జార్జి ఆర్వెల్ హక్స్లీలు నవలా రచనకి పూనుకుని కృతకృత్యు లయ్యారు.

1923 లో హక్స్లీ రెండవ నవల 'ఏంటిక్ హె' (Antic Hay) వెలువడింది. 1928 లో పాయింట్ కవుంటర్ పాయింట్ (Point Counter Point) వెలువడింది. 1932 బ్రేవ్ న్యూ వరల్డ్ (Brave New world) అన్న నవలతో యూరోప్ సాహిత్యరంగంలో హక్స్లీ ప్రముఖ రచయితగా ఖ్యాతి పొందాడు.

1932 నాటికి అంతర్జాతీయ రచయితగా స్థిరపడి పోయ్యాడు హక్స్లీ. ఏ కొత్త గ్రంథం వెలువడినా, అందులో హక్స్లీ భావాలను పేర్కొని ఖండించటమో, ఆమోదించడమో జరిగిపోతుండేది. ఉపన్యాసాలలో ఆయన భావాలని, ఎదుర్కొని నిలిచేవారుండేవారే. అంతేకాదు. ఈ భావాలే ఆధునిక తత్వానికి ప్రాతిపదికగా పేర్కొనబడ్డాయి. 1930 లో ఇంగ్లండులో మత గురువులు కొందరు మత ప్రచారానికి అంతరాయంగా రేడియోలో ప్రసంగించే సమర్థుల గోష్ఠి ప్రారంభించారు. అందులో ఒకరు అన్న మాట యిది:

"సంఘటితంగా కొందరు ప్రఖ్యాత రచయితలు స్త్రీ, పురుష సంబంధాన్ని గూర్చి ప్రచారం చేస్తున్న భావాలు క్రైస్తవమత సూత్రాలకి వ్యతిరేకంగా ఉన్నందుకు చింతిస్తున్నాము" అని. ఈ వ్యాఖ్యపై వ్యాఖ్యానిస్తూ, టి. ఎస్. ఎలియట్ (T. S. Eliot) చెప్పిన మాటే, హక్స్లీ ప్రతిష్ఠ ఎంతటిదో తెలుపుతుంది. కొందరు దాన్ని అప్రతిష్ఠ (Notoriety) గా భావించారు.

"ఈ మత గురువులు ప్రఖ్యాత రచయితలుగా ఎంచి చెప్తున్న వ్యక్తు లెవరు ? డి. హెచ్. లారెన్స్, జేమ్స్ జాయిస్‌లా ? వీరికి ఇంగ్లండులో అధికారరీత్యా పలుకుబడి లేదు. లేక బెర్ట్రండ్ రసెల్ ఆల్డస్ హక్స్లీలా? అయ్యాక్నైతే వీరు భయపడ నక్కర్లేదు. తమకున్న పలుకుబడంతా ఒకప్పటి తత్వాన్ని ప్రచారంలోకి తెస్తున్న ఈ యిద్దరి అభిప్రాయాలని నేటి యువకులు స్వీకరిస్తారనుకో నక్కర్లేదు. (హక్స్లీ భావాలూ, రసెల్ భావాలూ ఒకేరకమని అనుకోకండి. ఏ తత్వమూ లేకుండానే యీ ప్రపంచం ఎంత అధోగతిలో ఉందో నిరూపించటం మినహా హక్స్లీలో నాకే తత్వమూ కన్పడలేదు.)" అని ఎలియట్ వ్యాఖ్య. సంప్రదాయ విరుద్ధమైన వైజ్ఞానిక తత్వం అనే భావం, దానిమీద నిలవేసిన ఆధునిక తత్వం అనే జెండా, ఆనాటి యువకులని ఎంతగా ఆకర్షించినదో తెలుస్తుంది ఈ వ్యాఖ్యవల్ల. ఈ తత్వం సారం ఏమిటి ? హక్స్లీ మాటల్లో చెప్తాను :

మతాలు బోధించే సూత్రాలని యదార్థమైనవిగా బుజువుచేసే ప్రక్రియలు లేనందున మనం ఏ మతాన్నీ స్వీకరించ నక్కర్లేదు. అన్నింటిలోనూ కొంత మంచి ఉంది. మంచిని స్వీకరించి ప్రవర్తనలో ఆ మంచిని చూపెడదాం.

వైజ్ఞానిక దృష్ట్యా ఆధారంలేని వన్నీ మనం నమ్మకూడదు. స్వీకరించకూడదు. స్వేచ్ఛకి, ఆనందానికి అంతరాయాలుగా ఉంటున్న ప్రాచీన తత్వాన్ని త్రోసిపుచ్చాలి. మంచి చెడ్డల ఫలితాలకి పరమాత్మ బాధ్యుడుకాడు. సమాజాన్ని నిర్మించుకున్న మానవుడే బాధ్యుడు. అసలు పరమాత్మ ఉన్నాడనుకున్నా ఈ లోకం పోకడని అరికట్టే శక్తి, శాసించే శక్తి దైవానికిలేదు. మానవుడికే ఉంది. పైకి చెప్పే నీతి ఒకటీ— అనుసరించే నీతి మరొకటీ. ఇట్లాంటి దగా చేసే నీతి మన కొద్దు. మానవుడికి ఆనందాన్నిచ్చేవి, మానవుడికి సాధ్యమయ్యేవి—ప్రకృతిసిద్ధంగా సంక్రమించిన శారీరక అవయవాలలో దేన్నీ మరుగుపరచకుండా, విసర్జించకుండా, అన్నింటికీ పని కల్పించి, వికసింపజేసే నైతిక స్థితులను లెటుస్థింపజేసి అనుభవించగలగాలి. ఈ ఆధునిక తత్వం నీరలు హక్స్లీ మొదటి నవలలో కూడా కనిపిస్తాయి. ఈ వాక్యాలు చూడండి:

"నాగరికుం వెనక ఘోరాలు, హత్యాకాండలు జరుగుతాయి. ఈ క్షణంలో టాన్స్ ఐర్లండును కలవర పెడుతున్నారు. సైబీరియన్లను పోల్స్ హింసిస్తున్నారు. ఫాసిస్టులు ప్రజల్ని హత్య చేస్తున్నారు. నేను వీటి నన్నింటినీ స్వీకరిస్తాను, దేనికీ ఆశ్చర్యపడను" అంటాడు, నవలలో ఒక పాత్ర. ప్రపంచంలో అన్ని దేశాలవారూ ఒకే మానవ కుటుంబానికి చెందినవారనీ, యుద్ధా లుండకూడదనీ, ప్రాంతీయ, జాతీయ అభిమానాల స్థానే విశ్వమానవ సౌభ్రాతృత్వం పట్ల అభిమానం ఏర్పడాలనీ, విజ్ఞానశాస్త్రం పరిశోధించి యదార్థాన్ని బుజువుచేస్తే తప్ప, ఏ మత సూత్రాన్నీ, సత్యాన్నీ విశ్వసించ నక్కర్లేదనీ—మొదలైన ఈ భావాలు, ఇప్పుడు కొంత పాతవిగా కనపడినా, 1920—1940 మధ్య, అధునాతన మైనవిగా పరిగణించబడి, పూర్వాచారపరాయణుల విమర్శలకు గురై మరింత ఎక్కువ ప్రచారాన్ని పొందాయి. ఈ భావాలకు ఇంగ్లండులో కంటె, యూరప్‌లో ఎక్కువ ఆదరణ లభించింది. ఇందుకు రసెల్ వ్యాసాలు, హక్స్లీ, జార్జ్ ఆర్వెల్‌ల నవలలు తోడ్పడ్డా యనొచ్చు. ఈ ప్రచారం విజయవంతంగా కొనసాగి, ఫలితాన్ని సాధించింది గనుకనే సాహితీ ఖండాలుగా వీరి నవలల ప్రాముఖ్యం సన్నగిలిందనొచ్చు నేమో కూడా.

హక్స్లీ నవలలన్నీ నిజానికి వ్యాసాలే. కొద్ది మార్పులు చేస్తే, నవల వ్యాస సంపుటంగా తయారవుతుంది. ఇదివరలో నవలలు చదవడంలో మనం పొందిన అనుభూతినివ్వవు ఈ నవలలు. ఇందలి వస్తువు మెదడుకి మేత. తార్కిక చింతన పట్ల, వైజ్ఞానిక విమర్శన పట్ల అభిరుచిని పెంపొందిస్తాయి యీ నవలలు.

హక్స్లీ 1894 లో జన్మించాడు. ఈయన అన్నగారు జ్యూలియన్ హక్స్లీ ప్రసిద్ధ శాస్త్రజ్ఞుడు. 1946 నుండి 48 వరకూ యూనెస్కో సంస్థ డైరెక్టర్ జనరల్‌గా పని చేశాడు. హక్స్లీ ఈటన్, ఆక్స్‌ఫర్డ్ కళాశాలల్లో విద్య పూర్తి చేసి, వైద్యం చదివాడు. కాని, కంటిజబ్బువల్ల ప్రాక్టీస్ చెయ్యలేదు. 1919 లో మారియానైస్ (Maria Nys) లనే బెల్జియన్ కన్యను వివాహ మాడాడు. అథినేయమ్ పత్రికలో పనిచేశాడు కొంతకాలం. మరి కొంతకాలం నాటకాల విమర్శకుడుగా పనిచేశాడు. 1923 నుండి 1930 వరకూ ఇటలీలో ఉన్నాడు. 1947 నుండి కాలిఫోర్నియాలో ఉండి పోయాడు. 1963 నవంబర్‌లో కాన్సర్ వ్యాధికి గురై చనిపోయాడు

1945 లో కాలేజీలో పనిచేస్తూ ఉండగా, హక్స్లీ నవం 'బ్రేవ్ న్యూ వరల్డ్' చదివాను. ఆయన రచన లన్నింటిలోనూ ఉత్తమమైందిగా ప్రసిద్ధికెక్కిన నవల ఇది. అనేక భాషలలోకి అనువదింపబడింది. ఓ విధంగా చూస్తే ఇది నవల కాదు. విజ్ఞానశాస్త్రం సాధించిన ఫలితాలను, పాలకులు విని యోగించుకుని తమ ఆదేశం ప్రకారం అవతరింపజేసిన ఒక కృత్రిమ సమాజం చిత్రణ యీ గ్రంథంలో ప్రధాన అంశం. రష్యన్ శాస్త్రజ్ఞుడు పావ్‌లావ్ (Pavlov) అమెరికన్ శాస్త్రజ్ఞుడు డాక్టర్ వాట్సన్ (Dr. Watson) కొన్ని పరిశోధనలు చేసి, వాటి ఫలితాలను మానసిక శాస్త్రానికి అన్వయించి ప్రచారం చేశారు. శరీరానికి లొంగక, స్వేచ్ఛగా పనిచేసే మనస్సు అంటూ ఒకటి లేదు. ఆత్మ అంటూ వేరే లేదు. మెదడులో ఉన్న జిజ్ఞాసాసహితమైన ఆదోలోకం, శారీరకమైన అవసరాల సృష్టి కాని, శరీరంతో నిమిత్తంలేక మరో జన్మ నుంచి వచ్చి, మరో జన్మకి తరలిపోయే అసాధారణ శక్తి కాదు. ఆత్మ, సమాజం నేర్పిన నియమాలను అతిక్రమించకుండా శరీరాన్ని కాపాడే అంతరాత్మ కూడా శరీరానికి బానిసే

ఇవీ, వీరు ప్రచారం చేసిన కొన్ని మానసికశాస్త్ర సూత్రాలు. పసిబిడ్డను యీ సూత్రాల ననుసరించి, శిక్షణలో పెడితే, మనం ఎల్లాంటి మనిషి కావాలని కోరుతామో, అట్లాంటి మనిషిగా తయారుచేయవచ్చు. పసిబిడ్డకి ఆహారం ఇచ్చేముందు, పెద్ద చప్పుడు చెయ్యి. ఆ చప్పుడుకీ, ఆహారానికీ ఆ బిడ్డ మెదడులో సమన్వయం కుదురుతుంది. చప్పుడైనప్పుడల్లా, ఆహారంకోసం గోల పెడుతుంది. అల్లాగే ఆహారానికీ, మనం ఆశించిన మరో పరికరానికి బిడ్డ మెదడులో ఒక లంకె ఏర్పరచొచ్చు—అల్లాగే పుష్పాలు, బొగ్గు,

అల్డస్ హక్స్లీ

తుపాకులు, పుస్తకాలు, వీటికీ ఆహారానికీ ముడిపెడితే, బిడ్డ ఎదిగాక, వాటినే అభిమానిస్తాడు. ఉదాహరణకి, బొగ్గు తుపాకీలకి ఆహారంతో లంకె ఏర్పరిస్తే అతను సైనికు డవుతాడు. పుస్తకాలు, పుష్పాలు, వీటితో ముడిపెడితే కవో చిత్రకారుడో అవుతాడు. ఈవిధంగా చిన్నతనంలో తర్ఫీదిచ్చి, మనం కోరిన 'మనిషిని' కృత్రిమంగా కర్మాగారంలో సృష్టించవచ్చు నన్నమాట.

'బ్రేవ్ న్యూ వరల్డ్' అనే నవలలో ఇట్లా కృత్రిమంగా పరిశోధనాలయంలో తయారైన వ్యక్తుల సమాజం స్వరూపం చిత్రితమైంది. అందులో 'టెస్ట్ ట్యూబ్'ల ద్వారా, పిల్లల్ని సృష్టించబడతారు. వారి ఆలోచనలు, అభిరుచులు పాలకులు ఆదేశించినవిగా రూపొందుతాయి. అందరివీ ఒకే రకం ఆలోచనలు, అభిరుచులు. వైవిధ్యం ఉండదు. వ్యక్తిత్వం ప్రకర్ష ద్వారా సంక్రమించే లికమకలు, రహస్యమైన ఊహలు మానసిక సంఘర్షణలు—యివేవీ వారిలో ఉండవు. ఇంద్రియ సౌఖ్యం కోసం కావల్సినప్పుడల్లా 'సోమా' బిళ్ళలు తీసుకుంటారు. కులాసాగా గడపాలంటే (ఫీలీస్) పుచ్చుకుంటారు. సెక్స్ ప్రకర్ష తాత్కాలికం—శాశ్వతబంధం కాకూడదు. పరిశోధనాలయంలో ఏదో పొరబాటు జరిగిన ఫలితంగా, ఒక వ్యక్తి, స్త్రీ నుండి శాశ్వత స్నేహం ఆసిస్తే, అతన్ని పరాయివాణ్ణిగా వెలివేస్తారు. హింసిస్తారు, దూషిస్తారు. వీలైతే మరమ్మత్తు చేస్తారు. ఎవరూ, దిగులుగా ఉండకూడదు. రహస్యమైన ఆలోచనలు సాగించకూడదు. తాత్కాలికావసరానికి తప్ప, స్నేహభావం, ప్రేమచూపకూడదు. ప్రమాణం చెయ్యాల్సి ఒస్తే 'ఓదైవమా' (Oh God!) అనడం బదులు, 'ఓ ఫోర్డ్' (Oh Ford!) అంటారు, ఆ సమాజంలో వ్యక్తులు—'ఫోర్డ్' ధనికవర్గానికిచెందిన పాలకుంలో ముఖ్యుడన్నమాట—అతనే దైవం, ఈ కృత్రిమ సమాజంలోకి, మన మెరుగున్న సమాజంలో మనిషి ఒకడు ప్రవేశిస్తాడు. అక్కడివారు అతన్ని అడవిమనిషిగా వ్యవహరించి, వింతగా చూస్తారు. అతని అలవాట్లు, అభిరుచులు, అభిప్రాయాలు, ఆదర్శాలు వారి సమాజాన్ని తారుమారు చేస్తాయి. ఈవిధంగా చమత్కారమైన సన్నివేశాలతో, హాస్యధోరణితో, బుద్ధిగ్రాహ్యమైన వినోదాన్ని కలిగించే గొప్ప గ్రంథం ఇది. విజ్ఞానశాస్త్రం సమకూర్చిన ఆయుధాలని వినియోగించి, ఒక కృత్రిమ సమాజాన్ని తయారుచేస్తే అది ఎట్లా పరిణమిస్తుందో, హేళనతో విమర్శించడం యీ నవల సాధించిన ప్రయోజనం. ఇట్లాంటి ప్రయోజనాన్ని సాధించిన మరొక గొప్ప నవల, ఆర్వెల్ రచించిన '1984'. నియంతల పాలనలో విజ్ఞానశాస్త్రం పునాదులపై లేచిన పోలీస్ సమాజం ఎల్లా తయారవుతుందో '1984' చిత్రిస్తుంది.

బ్రేవ్ న్యూ వరల్డ్ వ్రాసిన పాతిక సంవత్సరాలకి, ఆ కృత్రిమ సమాజాన్ని మళ్ళా సందర్శిస్తే, అది ఎట్లా మారిందీ, వ్యాఖ్యానిస్తూ హక్స్లీ, 'బ్రేవ్ న్యూ వరల్డ్ రీ విజిటెడ్' అనే మరో గ్రంథం వ్రాశాడు. బ్రేవ్ న్యూ వరల్డ్ తెలుగులోకి అనువదించాల్సిన మంచి గ్రంథం. కాని, అందలి విషయాలు పూర్తిగా అర్థమవాలంటే, విజ్ఞానశాస్త్రం బైటపెట్టిన వాటిని గూర్చి కొంత వ్యాఖ్యానం—టీకా తాత్పర్యం సహా పొందుపరచాలి.

చాలామంది విమర్శకులు, హక్స్లీ నవల లన్నింటిలోకీ 'పాయింట్ కవుంటర్ పాయింట్' ఉత్తమ మైందిగా పరిగణిస్తారు.

నవలలో మనం ఆశించే అనుభూతి ఇందులో కూడా దొరకదేమో. పాశ్చాత్య భావ ప్రపంచాన్ని కూకటివేళ్ళతో పెకళించి, పరామర్శించి, అందలి లోపాలను ఎత్తి చూపుతుంది ఈ నవల. ఈ రకం పరామర్శలో పేచీ లేకపోలేదు. రచయిత ఏది మంచి దంటున్నాడో మనకి తెలియదు. ఇవన్నీ బాగానేవు సరే. మనం చెయ్యాల్సింది ఏమిటి ? ఏ విలువల్ని స్వీకరించాలి ? అంటే స్పష్టమైన సమాధానం దొరకదు. ఏకపత్నీవ్రతం మంచిదా ? అంటే సమాధానం: ''పాటించ కలిగితే మంచిదే. పాటించలేకపోతే, దానికోసం ఏదో త్యాగంచేసి, శరీరాన్ని హింసించడం మంచిదికాదు.'' స్వచ్ఛంద ప్రేమ మంచిదంటారా హక్స్లీ స్వాములూ ? అని ప్రశ్నిస్తే, సమాధానం : ''అనను. ప్రతి సృష్టికి పూనుకున్న కళాకారులకి కొన్ని శక్తు లవసరం. వారికి మనోబలం, దీక్ష, ధ్యానం కావాలి. బ్రహ్మచర్యం పాటించేవారికిగాని అవి సాధ్యంకావు'' అంటాడు.

బస్తీలు విడిచేసి హాయిగా ప్రకృతి మధ్య ఏకాంతంగా నివసించడం మంచిదా మనిషి ?

మనిషి స్నేహాన్ని కోరతాడు. పైగా అడవుల్లో పురుగు పుట్ర, క్రూర జంతువులు ఉంటాయి. ఆకు అలములు తిని నిలబడలేడు' అని సమాధానం.

కావల్సిన పను లన్నింటినీ, యంత్రాల ద్వారా చేయించుకుని బస్తీలో ఉంటేనే మెరుగేమో ?

''కాని యంత్రాల మధ్య జీవితం అసహజం. ప్రకృతి విరుద్ధం. ఈ గంద్రగోళం నుంచి పారిపోయి, ఏకాంతంగా పరమాత్మని సాక్షాత్కారం చేసుకోండి.''

పరమాత్మని సందర్శించడం అందరికీ సాధ్యమా ? అంటే ''మెస్కలిన్—డ్రగ్గుని వాడండి. సోమపానం, అద్భుత

మైన కళాఖండం, సమాధి, సెక్స్ అనుభవం, ధ్యానం—ఇవి చవిచూసినవారు పొందే ఆనందం 'మెస్కలిన్' పానీయంతో లభ్య మవుతుంది.''

ఏ ఒక్క దృక్పథానికీ ఉద్రేకంతో లొంగిపోకుండా, ప్రతి దాన్నీ, అన్ని కోణాల నుండి పూర్తిగా పరామర్శించి చూస్తే, సహజమైన ఉద్రేకం నిరసించొచ్చు. మనిషిలో ఒక ప్రధానమైన అనుభూతి దూర మవచ్చు. హక్స్లీ సిద్ధాంతం ప్రకారం అట్లా జరక్కూడదు. మరెట్లా ? 'పాయింట్ కవుంటర్ పాయింట్' లో యీ వాక్యాలు చూడండి :

''మన చుట్టూ జరిగే దురంతాలను సహించలేం. మనకి ప్రాప్తించే బాధని సహించలేం. సహించలేక వాటి నుండి తప్పించుకుని పారిపోవడానికి కొన్ని సాధనాలు ఉపకరిస్తాయి—త్రాగుడు, కళ, పుస్తకాలు, నాట్యం, సినిమాలు, రేడియోలు లాంటివి. సత్యాన్వేషణ కూడా ఇట్లాంటిదే, ఎటొచ్చీ కాస్త సంస్కారంతో కూడుకున్నది. త్రాగుబోతు, కళాకారుడు, గ్రంథకర్త, నటుడు మైకంలో పడి ఆనంద మొందినట్లుగానే, సత్యాన్వేషి కూడా మైకంలో పడి ఆనంద మొందుతాడు. సినిమాలతో, శీలంతో ప్రవర్తించడం కంటె సత్యాన్వేషణ సాగించడం సులువుగా ఉంది ! ఏమైనా గాని, దాన్నుండి పారిపోకూడదు.''

అట్లాగే, 'ఆఫ్టర్ మెనీ ఎ సమ్మర్' (After many a summer) అనే నవలలో ఒక పాత్ర ఇట్లా ప్రశ్నిస్తాడు, ''యోగులు, బుద్ధులు చెప్పేది అర్థంలేని మాట లంటావా ?''

దానికి సమాధానం : ''వారికి తెలిసిన విషయాలే చెప్తారు. కాని, వారికి తెలిసింది చెప్పుకోతగింది కాదు. ఎందుకంటే వారికి తెలిసింది అనుభూతి ద్వారా సాహిత్యం కాని, అనుభవం కాదు.'' అని.

1930 కి ముందు హక్స్లీ వ్రాసిన నవల లన్నింటి లోనూ, శరీరాన్ని ఆరాధించడం, ఆత్మని త్రోసిపుచ్చడం కనబడుతుంది. విజ్ఞానశాస్త్రం పట్ల అమితమైన గురి కుదరడమే ఇందుకు కారణం అనిపిస్తుంది. హక్స్లీ గొప్ప పండితుడు. ప్రపంచంలో చలామణీ అవుతున్న తత్వా లన్నింటినీ తెలుసుకున్నవాడు, మహా మేధావి, అన్ని శాస్త్రాలూ, అన్ని దేశాల చరిత్రలూ బాగా చదివినవాడు. అతడొక విజ్ఞాన సర్వస్వం లాంటివాడు. అయినా, విజ్ఞానశాస్త్రంపైననే అతనికి నమ్మకం ప్రబలింది. హేతువాదం, మానవతా వాదం, బుద్ధి గ్రాహ్యం—వీటిపై తన చూపుని నిల్పినప్పుడు, శరీరం ప్రధానమైందిగా తోచడంలో ఆశ్చర్యంలేదు. అపరోక్ష జ్ఞానానికీ (Intuition) బుద్ధికీ జరిగే సంఘర్షణ ''దోజ్ బేరన్‌లీవ్స్'' (Those Barren leaves) అన్న నవలలో బహు శక్తివంతంగా చిత్రించబడింది. అందులో ప్రధాన పాత్ర కార్టన్ ఇట్లా వాపోతాడు, వార్ధక్యాన్ని తల్చుకుంటూ:

''చివరికి ఆలోచనలూ, అనుభూతి ద్వారా బ్రహ్మ సాక్షాత్కారాలూ లేవు. బాధ, మైకం, రోకులు ఉంటాయి. శరీరంతోపాటు ఆత్మ కూడా నశింపవుతుంది. దేవుడు, దయ్యం, అనంతం—అంతా మాయ. శరీరం ఆత్మని పీడించి చంపేస్తుంది మూలుగుతో చస్తాడు—మనిషి అనే జంతువు.''

1932 తర్వాత, హక్స్లీ పరమార్థ చింతనలో పడి, తత్వజ్ఞు డయ్యాడు. భౌతిక శాస్త్రజ్ఞులు ప్రతిపాదించిన 'థెర్మో డైనమిక్స్ రెండో సూత్రం' (The second law of Thermo Dynamics) తోనూ, ఐన్‌స్టీన్ రిలెటివిటీ సిద్ధాంతాలతోనూ, భావ ప్రపంచంలో సంచలనం బైలుదేరింది. విజ్ఞానశాస్త్రానికి అతీతమైన జీవిత రహస్యం ఒకటుండనీ, దాన్ని తెలుసుకోడానికి భక్తి జ్ఞానయోగ వైరాగ్యం తప్ప మరో మార్గం లేదనీ, హేతువాదులు కూడా గ్రహించసాగారు. హక్స్లీ వేదాలు, గీత, బౌద్ధ తత్వం శ్రద్ధగా చదవడమే కాకుండా, అవి చెప్పిన వాటిని తన నిత్య జీవితంలో అనుకరించసాగాడు. ఆయనలో వచ్చిన యీ మార్పు 1932 తర్వాత వ్రాసిన నవలల్లోనూ, వ్యాసాల్లోనూ కన బడుతుంది. అన్ని తత్వాలలోని సారాంశాన్నీ, మహాపురుషుల నిర్వచనాలపై వ్యాఖ్యానంతో 'పెరెన్నియల్ ఫిలాసఫీ' Perennial Philosophy) అనే గ్రంథాన్ని వ్రాశాడు. 1939 లో ఆయన వ్రాసిన 'ఆఫ్టర్ మెని ఎ సమ్మర్' అను నవలలో ఆయన చెప్పిన పాఠం 'అన్నింటికీ అహం శత్రువు' అన్నది. ఈ వాక్యాలు చూడండి : ''ఏమిటి నాగరికత ? వస్తువుల సంఖ్య పెరుగుదల. కొత్త రుచులు, కొత్త పదార్థాలు, కొత్త కోరికలు—వీటిని సంతృప్తిపరిచే ప్రతి వస్తున్నూ, బాహ్య జగత్తులోంచి రావాలి. బాహ్య ప్రపంచానికి దాసులం మనం. వాటిపై ఆధారపడకపోతే దాస్యం తొలుగుతుంది. రెండుగా విభజించబడని జిజ్ఞాసలోనూ బాహ్య జగత్తులో కలిసిపొయ్యే మనస్సులోనూ, ఎంతటి ఆనందం ఉంది !''

నేను చెప్పినదాన్నిబట్టి హక్స్లీ నవలల్లో సాహితీ విలువలు లేవనుకోకూడదు. వాటిల్లోనూ కథ, పాత్రలూ, సన్నివేశాలూ, కలం వ్యక్తులపై తెచ్చే మార్పులు ఉంటాయి. భావాలతో కుస్తీ పట్టడాలు అంతగాలేని మంచి నవల 'జీనియస్

అండ్ ది గాడెస్' (Genius and the Goddess) చమత్కృతి, హేళన, హాస్యమే కాకుండా హక్స్లీ శైలిలో కవితావేశం, ఊహాబలం కూడా ఉంటాయి. అద్భుతమైన సన్నివేశం చిత్రించేటప్పుడు, విషాదాన్ని, నాలుగో పరిమాణానికి అనువైన దైన్యాన్ని ప్రస్ఫుటం చేయగల శైలి అయినది. ఆ శైలి ఎలాంటిదో యీ వాక్యాలు చూస్తే తెలుస్తుంది :

"ఒక బొట్టు, లంసుతో కదిలే సూక్ష్మక్రిములు— వానపాములో వెయ్యో భాగం లాంటివి—ఆమె గర్భంలో కదిలి, ఎప్పుడో మనిషవుతుంది. ఎదిగిన మనిషి ఏడుస్తాడు, నవ్వుతాడు, ప్రేమిస్తాడు, ద్వేషిస్తాడు, ఆలోచిస్తాడు, స్మరిస్తాడు. ఆమె గర్భంలోంచి జిగురుముద్ద బైటపడి, దైవాన్ని సృష్టించి ఆరాధన సాగిస్తాడు. ఒక చిన్న చేపపిల్లలాంటి ప్రాణి, సృష్టికి పూనుకుంటుంది. మంచి చెడ్డల సమరానికి అనువైన యుద్ధరంగాన్ని సృష్టిస్తుంది. ఆ చీకటి గర్భంలో కళ్ళు కనబడక, దేవుణ్ణే ఆ పాలపురుగు నక్షత్రాల కేసి చూస్తుంది. సంగీతం వింటుంది. కవిత్వం చెబుతుంది.— ఒక మనిషై, శరీరమై, మనస్సవుతుంది."

తాను సృష్టించుకున్న సమాజంలో మానవుడు ఎల్లా ఉన్నాడో చూపడమే నవల ఉద్దేశ్యం. బాహ్య జగత్తులో శక్తులతో ఎల్లా సమాధానం కుదుర్చుకున్నాడు.? తన అంతరంగ జగత్తులో జరిగే సంఘర్షణని ఎల్లా పరిష్కారం చేసుకున్నాడు. ఈ రెంటినీ— బాహ్య, అంతరంగ జగత్తులు —సమగ్రంగా ప్రదర్శించిన నవల గొప్ప నవల. హక్స్లీ నవలల్లో బాహ్యజగత్తులోని శక్తులతో సమన్వయం కుదుర్చుకోడం, అద్భుతంగా చిత్రితమైంది. అంతరంగ జగత్తులోని లోతులు, శిఖరాలు, మెలికలు, సంఘర్షణలు అంతగా కనబడవు. ఆ జగత్తులో ప్రవేశించే శక్తులు హక్స్లీలో లేకపోలేదు. ఇవి 'ఐలెస్ ఇన్ గాజా' (Eyeless in Goza) అనే నవలలో బాగా కనబడతాయి. కాని, ఎందుచేతనో ఆ శక్తులని అంతగా వినియోగించినట్లు తోచదు. మధ్య ఏదో అడ్డు తగులుతూ ఉంటుంది. తనలో తాను సమాధానం కుదుర్చుకోడం కోసం తాపత్రయ పడుతాడు రచయిత. "నన్ను నేను తెలుసుకోడం కోసం వ్రాశాను యీ గ్రంథాలన్నీ"* అని చెప్పుకున్నాడు హక్స్లీ ఒక గ్రంథానికి పీఠిక వ్రాస్తూ.

తన అంతరంగంపై రచయిత దృష్టి కేంద్రీకరించినప్పుడు, బాహ్య జగత్తులో పాత్రలు స్పష్టంగా కనపడకపోవడం అసహజం కాదు. ప్రతి నవలలోనూ, తీవ్రమైన ఆవేదన గోచరిస్తుంది. అందుకనే 1959 లో అమెరికన్ సాహిత్య ఎకాడెమీ ఆయనకి 'ఆర్డర్ ఆఫ్ మెరిట్' (Order of Merit) సమర్పించి సన్మానించారు. కాని, స్వయం ప్రకర్షలో ఉత్పన్నమైన ఆవేదన, ఉద్రేకం, కళా స్వరూపంలో అవతరించక, విమర్శగా మారి అల్లానే ఉండిపొయ్యాయా ? హక్స్లీవి అన్నీ మంచి నవలలే, కాని గొప్ప నవలలు కానేమో అనుకుంటా.

కథానికకి తీవ్రమైన జిజ్ఞాస, శిక్షణ అవసరం. భావాల విస్తృత స్థితిగతుల వ్యాఖ్యానాలకి యిందులో వీలులేదు. రచయిత వ్యక్తిత్వ ప్రకర్షకీ, స్వీయ పరిశీలనకీ తావులేదు. అందుచేతనే హక్స్లీ చాలా మంచి కథలు వ్రాయగలిగాడు. ఆయన తొలి రచన గేయ సంపుటి. రెండోది కథల సంపుటి. మొత్తం ఐదు కథానికా సంపుటాలు ప్రచురించాడు. 'గియొకొండా స్మయిల్' (The Giocond‌ı Smile) అనే కథ ఉత్తమమైందిగా నిలువబెట్టారు విమర్శకులు. ఇది డిటెక్టివ్ కథలా గుంటుంది. నా కిష్టమైంది 'రెస్ట్ క్యూర్' (Rest cure) అనే కథ. ది గొప్ప కథ. ఇందలి వస్తువు కొత్తది కాదు— పాత చింతకాయ పచ్చడి, వ్యభిచారం. చాలామంది రచయితలకి అభిమానమైన వస్తువు. ఈ వస్తువుతో జాగ్రత్తగా మసలాలి. లేకపోతే కథ చౌకబారుగా తయారయ్యే ప్రమాదం ఉంది. కాదని బుజువయ్యే వరకూ, గేయం, సాహిత్యంగా పరిగణింపబడుతుంది. అవునని బుజువయ్యే వరకూ నవల, సాహిత్యం కాదు. ఈ వస్తువుని ఏసుకుని వ్రాసిన ఎన్నో కథలు, సాహిత్యంగా గాక, బూతుగా తయారవడం జరిగింది— మొపాసా, బాల్జాక్, జోలా, మామ్, లారెన్సుల కథలు ప్రజామోదాన్ని పొందినా, వాటిపైన సాహిత్య ముద్ర పడిందా ? అన్న ప్రశ్న విమర్శకులు అడుగుతూనే ఉన్నారు.

'రెస్ట్ క్యూర్' తో కథ ఏమిటో చెప్తాను. 'మొయిరా' తల్లీ, తండ్రీ చిన్నతనంలో చనిపొయ్యారు. తాతగారి చేతుల్లో అతి గారాబంగా పెరిగింది. టార్విన్ అనే శాస్త్రజ్ఞుడికిచ్చి పెండ్లి చేశారు. టార్విన్ ధనికుడు. బాగా చదువుకున్నవాడు. ప్రపంచం అంతా తిరిగొచ్చాడు. వయస్సు ముప్పై ఐదు. విజ్ఞానశాస్త్ర పరిశోధనకి జీవితం అంకితం చేసుకున్నవాడు. విజ్ఞానశాస్త్ర పరిశోధకుడు అనగానే మొదట్లో నేను భయపడ్డాను. జీవశాస్త్రం గురించి, రచయిత కసరత్తు, గారడీ సాగిస్తాడేమోనని. కాని, అల్లా జరుగలేదు. అప్రస్తుతమైన వ్యాఖ్యానాలు లేవు ఇందులో. పాత్రలు వ్యక్తులుగా ఉండిపోతారు. పరిణతి చెందుతారు. వారికి శరీరాలు, ప్రత్యేకమైన మనస్సు, మెదడూ, హృదయం ఉంటాయి. హక్స్లీ తన్ను తాను మరిచిపోయి, ఆ పాత్రలను సానుభూతిలో చిలకించాడు.

మొయిరా భర్తతో ఐదేళ్ళు కాపురం చేసినా, భర్త పట్ల గాఢమైన అనురాగం ఏర్పడలేదు. ఆమెకి మొదటి నుంచీ మనుషులంటే భయం. యువకుడు పెండ్లి చేసుకోమని పదే పదే అడిగాడు. సరేనని—పెండ్లి చేసుకుంది. తాను చేసిన పరిశోధనలు ఫలితాలు గురించి చెప్తాడు. వినమంటాడు. వ్యాసాలు చదువుతాడు భర్త. ఆమెకి విసుగు. ఇది నిజమైన జీవితం కాదు. 'చచ్చిన కప్ప కాలుని, విద్యుత్ ప్రసారం ద్వారా కదపడం లాంటిది' అనుకుంటుంది. నరాలు నీరసించి కృశించింది మొయిరా. డాక్టరుకి చూపెట్టారు.

ఆమె నరాలు చెడ్డాయి. విశ్రాంతి కావాలన్నాడు. డాక్టర్. భర్తతో తన ఆరోగ్యం విషయం ముచ్చటించింది. తన మోకాలుపై ఆనించిన భర్త తలని చూసి జాలిపడింది. అస్తమానమూ చదువు, ఆలోచన. తలమీద వెంట్రుకలన్నీ ఊడిపొయ్యాయి. గెథే కవిత్వం వినమంటున్నాడు. గెథే గేయాలంటె ఆమెకి తలనొప్పి.

"ఏదో అస్తమానమూ మాట్లాడుతూనే ఉంటావు. నువ్వు ఎవ్వరినీ ప్రేమించలేవు. ఎప్పుడూ నిన్ను గురించే ఆలోచించుకుంటూ ఉంటావు. సౌందర్యం అంటే ఏమిటో ఎరగవు. ఆ గెథేకి ఎంత తెలుసునో నీకూ అంతే. అందమైన స్త్రీ దగ్గ రున్నప్పుడు, ఎల్లా ప్రవర్తించాలో తెలుసు గానీ, సహజమైన కాంక్ష నీకు లేదు." అంటుంది మొయిరా.

"అంతేనా, నన్ను గురించి నువ్వేరుగున్నది?" అంటాడు భర్త బిత్తరపోయి.

"అవును. నే చెప్పిందే నిజం. నీవన్నీ తల దాటిన ఊహలు—ఆ తలమీద ఒక్క వెంట్రుకా లేదు" అంటూ వెర్రిగా నవ్వుతుంది.

ఇటలీ వెళ్ళి విశ్రాంతి తీసుకోడానికి ఏర్పాటైంది. ఆమె వెడుతుంది. ఒక పెద్ద బంగళాలో వంటిగా విశ్రాంతి తీసుకుంటూ గడుపుతుంది. అక్కడ 'టొనినో' అనే ఒక ఇటలీ యువకుడితో స్నేహం ఏర్పడుతుంది. అతను హోటల్లో పనిచేసేవాడు. కారు నడుపుతాడు. చిన్నచిన్న ఇంటి మరమ్మత్తులు చేసి జీవితం గడుపుతాడు. ఇంటి సరుకులు కొనడంలోనూ, తోట పెంచడంలోనూ, మొయిరా దగ్గర కూలి పనికి ఉంటుండగా ఒక రోజున పెద్ద గాలివానకి ఆమె భయపడిపోయి, టొనినోని రమ్మని కబురు చేస్తుంది. ఆ స్నేహం, గాఢమైందిగా ప్రబలి, ఆమె వ్యభిచరిస్తుంది. అతను లేనిదే ఆమెకి క్షణం గడవదు. అస్తమానూ అతన్ని రమ్మంటూ ఉంటుంది. ఖరీదైన దుస్తులు, వాచీలు, సిగరెట్ కేసులు బహూకరిస్తుంది.

ఒకసారి ఏదో మీటింగ్‌కి వెడుతూ ఆమెని చూడ్డానికి వస్తాడు భర్త. భార్య టొనినో పట్ల చూపుతున్న చనవుని మందలిస్తాడు. 'వాడు అల్పుడు, నీచుడు—పోరంబోకు. డబ్బు కాజేస్తాడు జాగ్రత్త' అని చివాట్లు పెడతాడు భార్యని. భర్త వెళ్ళిపోతాడు. 'అమ్మయ్యా!' అని నిట్టూర్చింది. ఆమె మనస్సు ఆనందంతో నిండింది—ఆ సమయంలో భర్తని తల్చుకుని జాలిపడసాగింది. ఒకవిధంగా అతనికి కృతజ్ఞత చూపాలి. అతనివల్లనే నిజమైన ప్రేమంటే ఏమిటో తెలుసుకోగల్గింది. టొనినోని మరింత గాఢంగా ప్రేమించసాగింది. అతన్ని చూడకుండా ఒకరోజు కూడా గడపలేకపోతోంది.

టొనినోపైకి ఇష్టంగా ఉంటున్నా, ఆమెని తప్పించుకు తిరగడం మొదలెట్టాడు. మరొక యువతితో స్నేహం ఏర్పడింది. ఏదో పనుందని సాకు చెప్పి, ఆ క్రొత్త ప్రియురాలితో రహస్యంగా విహరించడం సాగించాడు. డబ్బు చిక్కుల్లో పడ్డాడు. మాయమాటలు చెప్పి, ప్రేమ చూపి, మొయిరా వద్ద నుండి, పెద్ద మొత్తం తీసుకెడతాడు. వెళ్ళి తన ప్రియురాలితో వినోదిస్తుండగా మొయిరా కంట పడతాడు. మొయిరా మనస్సులో గొప్ప ఆవేదన రేగుతుంది. తన భర్త మందలిస్తూ అన్న మాటలు జ్ఞప్తికొచ్చాయి. "వాడు పోరంబోకు—డబ్బు కాజేస్తాడు." అన్న మాటలు. నిస్పందేహంగా టొనినో నీచుడు. అతన్ని కేకేసి, నాలుగూ పెడుతుంది. ఆమెను ముద్దిడబోతాడు.—మూతిమీద కొడుతుంది. రక్తం కారుతుంది. అతను వెళ్ళిపోతాడు. అతన్ని వెదుకుతూ కార్లో వెడుతుంది. మలుపు తిరగడంలో కారు రాళ్ళకి తగిలి బోల్తా పడుతుంది. ఆమెకు గాయాలు తగల్లేదు. మళ్ళా ఇంటికొచ్చేస్తుంది. అద్దం ముందు అలంకరించుకుంటూండగా, ఇందాక టొనినోతో మాట్లాడేటప్పుడు, మంచంమ్మీద పడేసిన పర్సు జ్ఞాపకం వస్తుంది. పర్సు కనబడదు. ఇది టొనినో పనే అనుకుంటుంది. పిస్తోల్ పేల్చుగుని చనిపోతుంది. నలుగురూ పోగై ఆమెను మంచంపై నుండి కిందికి దించుతారు. పర్సు మంచం మీదనే ఉంటుంది.

ఇది గొప్ప కథ. సహజమైన పాత్రలు, అద్భుతమైన సన్నివేశాలు, అనవసరమైన వాక్యం ఒక్కటి గాడా లేదు. ముగింపుకి పాఠకుడు చెకితు డవుతాడు—అతనితో ఏదో మాట్లాడుస్తుంది—అదెట్లాంటిది ? ఎందు కొచ్చింది ? అని ప్రశ్నించుకునే వ్యవధి దొరకనీయని ఉత్తమ కళాఖండం.

హక్స్లీ ప్రాక్పశ్చిమ దేశాలు పర్యటిస్తూ 1926 లో ఇండియాలో కొన్ని ముఖ్యపట్టణాలను సందర్శించి, తన అనుభవాలను, 'జెస్టింగ్ పైలేట్' (The Jesting Pilate) అనే యాత్ర గ్రంథంలో పొందుపరచాడు. తాను సందర్శించిన స్థలాల వాతావరణం చిత్రించడంలో నార్మన్ డగ్లస్, టామ్ లిన్సన్, డి. హెచ్. లారెన్సులు నిపుణులు, హక్స్లీ రచనా నైపుణి స్థలాల వర్ణనలో కంటె, మనుషుల్ని వారి వేషభాషలని వర్ణించడంల్లో ప్రబలంగా ప్రకటితమౌతుంది. సెకండ్ క్లాస్ పెట్టెలో లాహోర్ వెడుతుండగా, ఒక బైరాగి తన పెట్టెలో ప్రయాణం చేస్తాడు. అతను గమనించిన వాటిని ఈవిధంగా వర్ణిస్తాడు :

"ఆయన భక్తుడే కావచ్చు, యోగే కావచ్చు. కాని ఆ మురికి దుస్తులు, ఆ వాసనా భరించలేకపోయాను. ఆయ

ఆల్డస్ హక్స్లీ

నతో ఉన్న అనుచరులు కూడా వాసన నొచ్చేశారు. అతి పరిశుభ్రతని టాల్స్టాయ్ అధిక్షేపించాడు. అతి శుభ్రత ఒక తెగకి చిహ్నంట. డబ్బున్నవాళ్లకే అంత శుభ్రంగా ఉండటం సాధ్యంట. కాయకష్టంచేసి పొట్ట పోసుకునేవాడు వాసనెయ్యడం తప్పదు. పని ప్రార్థనతో సమం. పనంటే వాసన, కాబట్టి వాసన ప్రార్థనతో సమం."

హక్స్లీ తాజ్ మహల్ని సందర్శించాడు. దాన్ని ఎల్లా మెచ్చుకుంటాడోనని ఆత్రుతతో చదివాను. ప్రపంచ వింతలలో ఒకటైన తాజ్ని చూసి అసంతృప్తి చెందాడు. సంధ్యలో చూచినా ఆయనకి నచ్చలేదు. ఎక్కువ ఖరీదైన కట్టడాల అందానికి తట్టుకోలేక పోవడంవల్ల, అతనికి నచ్చదని కారణం చెప్పుకున్నాడు.

"అంత ఖరీదైంది కాబట్టే దాన్ని అందరూ మెచ్చుకుంటున్నారు—దాని నిర్మాతల ఊహాబలాన్ని శంకిస్తాను—ఆ నాలుగు బురుజులూ బొత్తిగా బాగాలేవు—మార్బుల్ రాతి కట్టడం కాబట్టి గొప్పదంటే ఒప్పుకోలేను—పాపం అన్నింటినీ మార్బుల్ కప్పివేస్తుంది కాబోలు." ఇవీ ఆ వ్యాసంలో ఆయన వ్రాసినవి. తాజ్ మహల్ సందర్శించినప్పుడు హక్స్లీ యువకుడు. ప్రాచీనులు చెప్పిన వాటినీ, చేసిన వాటినీ యువకులు ఖండించి తమ ఆధునిక తత్వాన్ని నెలకొల్పాలన్న దృక్పథాన్ని ప్రచారంచేసిన ఆ రోజుల్లో, హక్స్లీ అల్లా వ్రాశాడంటే ఆశ్చర్యపడ నక్కర్లేదేమో. అందరూ మెచ్చుకున్నదాన్ని నేనెందుకు మెచ్చుకోవాలి ? టాల్స్టాయ్ షేక్స్పియర్ విషాదాంత నాటకాన్ని మెచ్చుకోలేక పోవడమూ, షెల్లీ గేయాలని, మాథ్యూ ఆర్నాల్డ్ మెచ్చుకోలేకపోవడమూ, పాశ్చాత్య సంస్కృతి జగత్తులో ఇట్లాంటి వింతలే.

హక్స్లీ వారణాసి వెళ్లినప్పుడు సూర్య గ్రహణం జరిగింది. అది పూర్తి గ్రహణం కాదు. హక్స్లీకి భయపడనే లేదుట. సర్పాలు సూర్యబింబాన్ని భక్షించడంవల్ల గ్రహణం ఏర్పడుతుందన్న నమ్మకం గూర్చి వ్రాస్తూ:

"నేను కోటీశ్వరుణ్నయితే, నాస్తిక దృక్ప్రచార కేంద్రానికి ఆ డబ్బంతా వినియోగిస్తాను" అని వ్రాశాడు.

ఏ నా దేశాల అభిరుచులపైనా, ఆచారాలపైనా ఆయన అభిప్రాయాలు ఇంత ఘాటుగానూ, నిర్మొహమాటంగానూ ఉంటాయి. ముప్పై ఏళ్ల నాడు ఒక మేధావి దృష్టిలో ప్రపంచంలో కొన్ని దేశాలు ఎట్లా ఉండేవో తెలుసుకోదల్చినవారికి హక్స్లీ యాత్రా గ్రంథాలు ఉపకరిస్తాయి.

పన్నెండు నవలలు, రెండు జీవిత చరిత్రలు, ఐదు కథల సంపుటాలు, మూడు యాత్రా గ్రంథాలు, గేయ సంపుటాలు కాకుండా హక్స్లీ పదిహేను పైగా వ్యాస సంపుటాలు ప్రచురించాడు. నన్నెక్కువగా ఆకర్షించింది సిద్ధానికి ఆయన వ్యాసాలే. తన అంతరంగాన్ని శోధించదల్చుకున్న రచయితకి వ్యాసం ఉపకరించినట్లుగా మరే సాహితీ ప్రక్రియా ఉపకరించదు. ప్రతి వ్యక్తీ, అహాన్ని పెంపొందించుకుంటూ ఒంటిగా ఉన్నప్పుడు తనని గురించే ఎక్కువగా ఆలోచించుకుంటూ గడిపినా, పదిమందీ 'నన్ను గురించి చెప్పవయ్యా' అనగానే, తబ్బిబ్బై, సిగ్గుపడి, నోట మాట రాక, మౌనం వహిస్తాడు. పదిమంది మధ్యలోనూ, దుస్తులు తీసేసి నగ్నంగా నిలబడటం లాంటిది, స్వీయగాథ చెప్పుకోవడమంటే. అందుకనే చాలామంది రచయితలు, తమ వ్యక్తిత్వాన్ని, ప్రత్యేక సమస్యలనూ, నవలగా అల్లి, అందులో పాత్రలతో తమ అహాన్ని పంచుకుని, సమన్వయానికీ, పరిష్కారానికీ పూనుకుంటారు. అందుచేతనే ప్రథమ నవల, కళా దృష్ట్యా తృప్తికరంగా ఉండదు. టి. ఎస్. ఎలియట్ అన్నట్లు, వ్యక్తిత్వప్రకర్షకంటె, వ్యక్తిత్వనిరాకరణమే ఉత్తమ కళకి గీటురాయి.

అంతరంగంలో పేరుకు రేగే, బాహ్య జగత్తులో మార్పులు తెద్దామని, సంఘ సంస్కారానికి పూనుకున్న మరి కొందరు స్వీయ చరిత్రలు వ్రాసుకుంటారు. బాల్యంలో యవ్వనంలో తమకి సంక్రమించిన అపూర్వ అనుభవాలని, ఇతరులతో పంచుకుంటారు. కాని, ఆ అనుభవాలు టాల్స్టాయ్ అనుభవాలకి మల్లే చాలా అపూర్వమైనవైతే తప్ప, పాఠకుడికి విసుగు పుట్టించడం జరుగుతుంది. చిన్ననాటి జ్ఞాపకాలు వ్రాసుకుని పాఠకుడికి ఆనందాన్నిచ్చిన రచయిత గోర్కీ, ఆంద్రెజీద్, అక్సకోవ్‌లు కృతకృత్యులు కారేమ. నవల, స్వీయచరిత్రల ద్వారా సాధించలేని ఆత్మ పరిశోధన వ్యాసం ద్వారా కొందరికి సాధ్యపడుతుంది. ఈ రకం రచనలో ఉద్దండుడైన పాశ్చాత్య రచయిత మాంటెయిన్ (Montaigne) తన సమస్యలను ఇతరుల సమస్యలుగా భావించి, రచన ద్వారా వాటిని పరిష్కరించడానికి యీ వ్యాసంలో యత్నం జరుగుతుంది. ఈ రకం వ్యాస రచనలో ఛార్లెస్ లాంబ్, స్టీవెన్సన్, యీ శతాబ్దిలో మాక్స్ బీర్ బోమ్, రాబర్ట్ లిండ్, జె. బి. ప్రీస్ట్లీ (J. B. Priestley) మనవారిలో ఎస్. వి. వి. S- V V., ఆర్. కె. నారాయణ్ అగ్రగణ్యులు. మరొక రకం వ్యాసంలో వ్యక్తి ప్రకర్ష ప్రధానం కాదు. ఇందులో రచయితకి ప్రత్యేకమైన మానసిక ఆవేదనలు. పేరుకుపోయి ఉన్నట్లు కనబడదు. జీవితాన్ని అందంగా చేసుకోడం ఆ రచయితకి తెలుసు. ఎట్లాంటి మనస్తత్వాన్ని అలవరచుకుంటే, జీవితం సాఫీగా, నిండుగా, సుఖంగా సాగిపోతుందో అతనికి తెలుసు. తాను తెలుసుకున్నదాన్ని నలుగురికీ చెప్పి వారి జీవితాలు కూడా ధన్యం చెయ్యాలన్న ఒక తృష్ణతో వ్యాస రచనకి పూనుకుంటాడు. లోకజ్ఞానం సంపాదిస్తాడు. అది ఉపయోగపడుతుందా లేదా అన్న ప్రశంస లేకుండా సమాజ వికాసానికి, మానవాభ్యుదయానికీ తోడ్పడుతుం దనుకున్న ప్రతి విషయం గూర్చీ, యీ వ్యాసకర్త సమగ్రంగా, తీవ్రంగా ఆలోచించి, కొన్ని నిర్ణయాలు చేస్తాడు. ఒక్క నిర్ణయాని వచ్చేముందు ఆ విషయం గురించి ఇతరులు చేసిన

వాటిని తెలుసుకుంటాడు. విజ్ఞానసర్వస్వం తిరగవేస్తాడు. ఆయా ప్రాంతాలకి స్వయంగా వెళ్లి తెలుసుగుంటాడు.

ఈ కృషి ఫలితంగా వ్రాసిన వ్యాసంలో, కొంత విషయ సమీకరణ ఉంటుంది. బోధ ఉంటుంది. బోధించడం—అందంగా వినోదం కల్గించేదిగా ఉండడానికి యత్నం జరుగుతుంది. ఇట్లాంటి వ్యాసకర్త హాజ్‌లిట్, ఈ శతాబ్దిలో రసెల్, జె. బి. ఎస్. హాల్డేన్, హక్స్‌లీ లు— అమెరికాలో హెచ్. ఎల్. మెంకెన్‌లు ప్రథము లనుకుంటాను.

హక్స్‌లీ వ్రాసినన్ని వ్యాసాలు, మరే రచయితా వ్రాశాడనుకోను. ఒక్క సంఖ్య విషయంలోనే కాదు. ఆయన వ్రాసినన్ని విషయాలు మరెవ్వరూ వ్రాశా రనుకోను. మానవుడు ఆలోచించతగ్గ ప్రతి విషయం గురించీ వ్రాశాడు.—మతం, రాజకీయాలు, విద్య, న్యాయశాస్త్రం, సాహిత్యం, చిత్రలేఖనం, సంగీతం, శిల్పం, జీవశాస్త్రం, ఖగోళశాస్త్రం, పట్టణ నిర్మాణం, వైద్యం, నీతిశాస్త్రం, ప్రభుత్వ నిర్వహణ, దుస్తులు, తిండి, సినిమాలు, నాటకాలు, నృత్యాలు, అలవాట్లు, ప్రాచీన మానవుడి ఆచారాలు, చరిత్ర, మానసికశాస్త్రం, తత్వం, గోళ్లు గిల్లుకోవడం, పిల్లలు, ఎలకలు, కామసూత్రాలు, బూతు, దయ్యాలు, చేతబళ్లు, తపస్సు, కండ్లజోడు, కాలిజోడు—ఒకటేమిటి, ఇట్లా వ్రాసుకుంటూ పోతే, ఎన్ని పేజీలేనా నింపొచ్చు. నాకు తోచనప్పుడు, హక్స్‌లీ ఏ విషయం గురించి వ్రాయలేదో చూద్దామని, ఆ విషయాల పట్టీ వేస్తే 'తుమ్మపూడిలో పంచాయితి ఎలక్షన్ రాచారంలో పొలమ్మి వేలు గడించిన రంగమ్మ ఉదంతం లాంటివి'—ఏ నాలుగైదుంటాయో ! షా కూడా ఇట్లాంటి విషయాలపై వ్యాఖ్యలు చేశాడు విజమే. కాని వాటిని వ్యాసా లనలేం. తన నాటకాలకి ఉపోద్ఘాతాలవన్నీ.

ఈ వ్యాసాలలోని విషయాలని పరామర్శించడం నా ఉద్దేశం కాదు. డాక్టరేట్ డిగ్రీకోసం, థీసిస్ వ్రాసేవారు, యీ పనికి పూనుకుంటూనే ఉన్నారు. ఎట్లాంటి భావాలను ఏ ధోరణిలో చర్చిస్తాడో కొన్ని ఉదాహరణలు మాత్రమిస్తాను.

వైవిధ్యంలో ఐక్యతని గురించి : చెట్లు, బల్ల, కాగితం, కృత్రిమ సిల్కు—వీటి తయారీలో కర్ర వాడతారు. కాని, అన్నీ వేర్వేరు వస్తువులు.

అభిప్రాయాలు మార్చుకోడం గురించి : మార్పు లేకుండా ఎప్పుడూ ఒకేలా గుండడం ఒక్క చచ్చిపోయినవారికే సాధ్యం. అనేక సమయాల్లో, అనేక పద్ధతుల్లో జీవితం కొనసాగించాలి. ఆధునిక యుగంలో నిష్పేచీగా బ్రతకాలంటే, ద్వంద వ్యక్తిత్వాన్ని అలవరచుకోవాలి.

వర్డ్స్‌వర్త్ కవి యవ్వనంలో ఫ్రెంచి విప్లవాన్ని హర్షించాడు. ఫ్రెంచి కన్యను ప్రేమించాడు. ఆమెకు బిడ్డ పుడుతుంది. ఆ రోజుల్లో గొప్ప కవిత వ్రాశాడు. తర్వాత మర్యాదస్తుడై వివాహం చేసుకుని సదాచారాలని పాటించే కుటుంబీకుడుగా చప్పటి కవిత్వం వ్రాశాడంటూ, రసెల్ 'మంచివారు చేసే హాని' అనే వ్యాసంలో పేర్కొన్నాడు. హక్స్‌లీ కూడా యీ విషయం గురించి ఇట్లా వ్రాశాడు.

"చిన్నప్పుడు చేసిన తప్పుడు పనులకు పశ్చాత్తప్తుడైన వర్డ్స్‌వర్త్‌ని క్షమించనేలేను."

ఏకాంతాన్ని గురించి : ఒంటిగా యావజ్జీవ కారాగారం అనుభవించడం అన్నమాట మన జీవితం. నిజంగా మనం ఇతరులకి ఏమీ చెప్పుకోలేము. మన ఉద్రేకాల సారం, భావాల పుట్టు పూర్వోత్తరాలు బైటపడక, ఆత్మ అనబడే తాళం వేసిన కొట్టు గదిలో భద్రంగా ఉండిపోతాయి.

సఫలమైన ఆదర్శాల గురించి : తమాషా! మనం అడిగింది ప్రాప్తిస్తుంది. కాని, చిత్రం ! చేతికొచ్చేవరకూ మనం అడిగిం దేమిటో మనకే తెలియదు.

అనుభవం గురించి : మనకి జరిగిందల్లా అనుభవం అనుకోకూడదు. జరిగిందాన్ని ఏవిధంగా వాడుకున్నామో అదే అనుభవం.

విజ్ఞానాన్ని గూర్చి : తెలుసుకోడం యిష్టంలేదు గనుక నే ఆ విషయం తెలియదు.

అజ్ఞానం గురించి : జ్ఞాన సముపార్జనలో ఎంత ఆనందం ఉందో, అజ్ఞానంలో అంతా ఉంది.

స్వేచ్ఛ గురించి : పరిస్థితులను ధిక్కరించాలంటే వెర్రి పనులు చెయ్యాలి. అట్లా చెయ్యడం ఆధ్యాత్మిక స్వాతంత్ర్యాన్ని ప్రతిపాదించడం అన్నమాట. బుద్ధిశాలి ఎంతో దూరం ప్రయాణంచేసి, తనకి తెలుసున్న సత్యాంనే మళ్లా తెలుసుకుంటాడు. చివరికి పరోక్ష జ్ఞానం ద్వారా బుద్ధిహీనుడు చేరుకున్న శిఖరానికే చేరుకుంటాడు.

పనిని గురించి : అందరి మంచివారికి మల్లె నాకూ పని అంటే తల నొప్పి.

హక్స్‌లీ సాహిత్యం గురించి వ్రాసిన వ్యాసాలలో 'విషాదము—సంపూర్ణ సత్యము' అన్నది గొప్ప వ్యాసం. గ్రీకు పౌరాణిక గాథ—హోమర్ వ్రాసిన 'ఒడిస్సీ' (Odessey) లో ఒక సన్నివేశాన్ని వర్ణిస్తాడు హక్స్‌లీ. సిల్లా అనే రక్కసుడు ఒడిసియస్ అనుచరులలో ఆరుగుర్ని చంపుతాడు. మిగిలినవారు వెనక్కి మరలుతారు. చనిపోయిన అనుచరులను తల్చుకుని వారెల్లా శోకించారో వర్ణిస్తాడు హోమర్. "ఆకలి దప్పులు తీర్చుకున్నాక, చనిపోయిన మిత్రులను గూర్చి దుఃఖించి కన్నీరు కారుస్తూ మధ్యలో అట్లానే నిద్రపొయ్యారు" అని.

దానిపై హక్స్‌లీ వ్యాఖ్యానం. "ఎంత దుఃఖం వచ్చినా మనిషి తినాలి, త్రాగాలి అని హోమర్‌కి తెలుసు ! కడుపు నిండాక—దుఃఖించడానికి మానవుడు సిద్ధం. పరిపూర్ణ సత్యం తెలిసిన మహా రచయిత హోమర్." అని. హక్స్‌లీ లారెన్స్

ఆల్డస్ హక్స్లీ

గురించి వ్రాసింది మరొక గొప్పవ్యాసం. లారెన్స్ రచనలని బూతు పురాణం క్రింద జమకట్టి, వాటిని నిషేధించి అతన్ని దుయ్యబట్టిన మొదటి రోజుల్లో లారెన్స్ ప్రతిభని కనుక్కొని, అతని రచనలలోని విశిష్టతలని పదిమందికీ తెలియజేసి, ఉత్తమ సాహితీ విలువల ప్రతిపాదనకి పూనుకున్న వ్యక్తులలో ప్రథముడు హక్స్లీ. ఎన్నో జరిగాక, ఎందరో పూనుకున్నాక యీనాడు ఐరోపా సాహితీ జగత్తులో లారెన్సుకి, ప్రధాన స్థానం స్థిరపడింది.

ముప్ఫైయేళ్ళ క్రితం లారెన్సును గురించి, హక్స్లీ వ్రాసిన వ్యాసంలో కొన్ని వాక్యాలు చూడండి :

"నేను మనసారా గౌరవించి, మెచ్చుకునే కొద్దిమందిలో లారెన్స్ ఒకడు...... మృత్యువుని సందర్శించి బ్రదికి వెనక్కొచ్చి అద్భుతమైన ప్రపంచపు వెలుగును చూసి కళ్ళు తుడుచుకున్న వ్యక్తి లారెన్స్....... అతను ఎల్లప్పుడూ జబ్బు తగ్గి కోలుకుంటున్న వ్యక్తిలా జీవించాడు. ప్రతిరోజూ ఆ గండం గడిచి బైటపడి, కొత్త జీవితానికి పూనుకోడం లాంటిది అతని జీవితం ...... చెట్టుగా, పువ్వుగా, చందమామగా, కెరటంగా ఉండటం అంటే ఏమిటో అతను స్వయంగా అనుభవించి తెలుసుకున్నట్లుంది. ఒక జంతువు చర్మం వెనక్కి వెళ్ళి, అక్కడి విషయాలు చెప్పి నమ్మిస్తాడు .... మానవుడు చూడవల్సిన దానికంటె ఎక్కువ చూస్తాడు..... అందుకే అతను మానవుణ్ణి ద్వేషిస్తాడు. ప్రేమిస్తాడు కూడా."

నాకు లారెన్స్ రచనలంటే రోత. హక్స్లీ వ్యాసం చదివాక, లారెన్స్ని గౌరవించాను. అతని రచనలు తిరిగి చదవడం ప్రారంభించాను—అని 'నన్ను మార్చిన పుస్తకం' అనే వ్యాసంలో దిలీప్కుమార్ రాయ్ చెప్పుకున్నాడు.

'టెక్స్ట్స్ అండ్ ప్రిటెక్స్ట్స్' (Texts and Pretexts) అన్న మరో గ్రంథంలో 'ప్రేమ' 'మృత్యువు' 'వివాహం' 'నిద్ర' 'వార్ధక్యం' 'జ్ఞాపకాలు' 'స్వప్నాలు'—ఇట్లా అనేక విషయాలపై, కవులు, తత్వజ్ఞులు, యోగులు చెప్పిన వాక్యాలను సుదీర్ఘమైన వ్యాఖ్యానంతో ఉదహరిస్తాడు హక్స్లీ. తెలుగులో కూడా యీ రకం రచనకి ఎవరన్నా పూనుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది.

1940 తర్వాత సాగిన హక్స్లీ రచనలు, ఎక్కువగా తత్వ పరిశీలనతో నిండిఉంటాయి. మెస్కలిన్ (Mescalin) అనే ఓషధితో తయారుచేసిన ద్రావకం పుచ్చుగుంటే ఎట్లా ఉండేదీ, తాను స్వయంగా పుచ్చుగుని తన అనుభవాన్ని 'డోర్స్ ఆఫ్ పెర్ఫెక్షన్'.(Doors of Perfetion) అనే వ్యాసంలో వర్ణించాడు. అది పుచ్చుగున్నాక, చూపుకి కొత్త తీక్షణ కలుగుతుందిట. వస్తువులు మరింత ప్రస్ఫుటంగా కనబడతాయట—సమాధి, నిర్వాణం, యోగ సాధన—వీటివల్ల, పారమార్థిక చింతన సాగించినవారికి సాక్షాత్కారమయ్యే సత్ చిత్ ఆనందానుభూతితో సమమైన అనుభూతి పొందొచ్చుట ఆ ఓషధివల్ల.

ఆయన యాభై రెండోయేట వ్రాసిన గొప్ప గ్రంథం 'పెరిన్నియల్ ఫిలాసఫీ' అనే తాత్విక చింతన గూర్చిన వ్యాసాల సంపుటి. 'పరోక్ష జ్ఞానం ద్వారా జీవితరహస్యాన్ని, ఆత్మని శోధించిన మహాయోగు లున్నారు. వారి మాటలే మనకి ప్రమాణం. అందుచేత, తత్వాన్ని బోధించే ఆచార్యుల నిర్వచనాలని, కవులు చెప్పిన వాటినీ విడిచేసి, దైవ సాక్షాత్కారం పొందిన బ్రహ్మజ్ఞుల మాటలనే ఎక్కువగా ఉదహరించాను. యీ గ్రంథంలో.' అని పీఠికలో చెప్పుకున్నాడు హక్స్లీ. భగవద్గీత, ఉపనిషత్తులు, బైబిల్, జైన్ కథావళి మొదలైన మహాగ్రంథముల నుండే కాక, కీర్కెగార్డ్, ఎకార్డ్, కబీర్, జలాలుద్దీన్ రుమి, పాస్కల్, శంకర, అరవిందులు, అగస్టిన్, లవోట్సు, బ్లేక్, బోహిమ్ మొదలైన యోగి పుంగవుల నిర్వచనాలెన్నో యిందులో ఉదహరించబడ్డాయి.

ఏదో ఒకదానిపై దృష్టి కేంద్రీకరించి, దాని రహస్యం తెలుసుకున్నంతమాత్రాన, చరితార్థు లయారనుకో కూడదు. పరోక్ష జ్ఞానం, ప్రార్థన, సాధనల ద్వారా 'బ్రహ్మన్' ని తెలుసుకున్నవారే ధన్యు లంటూ తన జీవితాన్నంతా జీవశాస్త్ర పరిశోధనకి వినియోగించిన డార్విన్, వార్ధక్యంలో కళ, మతం, కవిత్వం పట్ల ఎట్లాంటి కుతూహలమూ చూపలేకపోయిన సంగతిని ఉదహరిస్తాడు. బ్రహ్మన్ని దర్శించినవారికి విముక్తి సాధ్యమవుతుంది. అట్టివారు కర్మ, ధ్యానం—కాలమూ, అనంతమూ, సంసారం, నిర్వాణం, అనబడేదీ, కనబడేదీ—అంటూ ద్వంద్వాల వ్యత్యాసం విస్మరించి, ఏకాగ్రత సాధిస్తారు.' అన్న దానిపై వ్యాఖ్యానం యీ గ్రంథం. ప్రపంచంలోని బ్రహ్మజ్ఞుల అనుభవాల సారం అంతా ఇమిడ్చిన యీ గ్రంథం, ఆంగ్లభాష ఉన్నంతవరకూ ఉంటుంది.

కొన్ని సంవత్సరాల క్రితం హక్స్లీ ఇల్లు పరశురామప్రీతైంది. ఎన్నెన్ని దేశాల పర్యటనలలోనో పోగుచేసిన గ్రంథాలు, బొమ్మలు, శిల్పాలు, కళాఖండాలు దగ్ధమై పోవడం చూసి హక్స్లీ కంట నీరెట్టుకున్నాడుట. హిందూ మత గ్రంథాలని బాగా చదివి, అందలి తాత్విక సూత్రాలని నిత్య జీవితంలో ఆచరిస్తూ వచ్చిన హక్స్లీ విచారించాడంటే అతనికి సౌందర్యం పట్ల ఎంతటి కాంక్ష ఉందో తెలిసొస్తుంది. మానవాభ్యుదయానికి కృషిచేసిన హక్స్లీ చివరి వరకూ నిండు మానవుడుగా వర్ధిల్లాడు.

హక్స్లీ రచనల్లో మానవతా వాదం స్ఫుటంగా కనబడుతుంది. కాళిదాసు శకుంతల నాటకం చూశాక, దాన్ని గురించి తన అభిప్రాయం చెప్పవల్సిందిగా పత్రికా విలేఖరు లడిగితే, హక్స్లీ సంభాషణ ఎట్లా సాగుతుందో అప్పుడప్పుడు ఊహిస్తూ ఉంటాను :

హక్స్లీ : దుష్యంతుడు ఆమెను ఎందుకు గుర్తించడు ? ఒకామెని ప్రేమించి, గర్భం దాల్చిన ఆమె దగ్గర

కొన్ని సీనూ గానా సంబంధం లేదు, మున్వెవరిపో ఏ నేరు గన్న పో, అని నేనా మన్స్నా అంటే, జైల్లో పెడతారు. దుష్యంతుడు అంత చెడ్డవాడు కాదు. అతని శకుంతల గుర్తిం చకపోవటానికి కారణం దృష్టి సరిగ్గా ఆనకపోవటమే. ఆ రోజుల్లో కండ్లజోళ్ళు లేవు కదా. అందుచేత ఆ నేర మాయ తప్పుకోను. విజ్ఞానశాస్త్ర 'శకుంతల' నాటకన్ని ఈ కోణంలో అధ్యయనం చెయ్యాలని అభిప్రాయము.

పత్రికా విలేఖరి : "క్షమించాలి. ఈ నాటకానికి సరైన ముగింపు ఎట్లా చేశారు.—మీకు తెలియదు.

హక్స్లీ : ఆన పనికి రాని వాదనలు వాదిస్తున్నారు ! అది నిజమైతే నైతికంగా అతని ప్రవర్తనని సమర్థించే అక్కరే లేదు మనకి. అట్లాంటప్పుడు కాళిదాసు ఈ నాటకం ఎందుకు వ్రాసినట్టు ? కణ్వుడు, తన తపోబలాన్ని కొంత కూతురుకి ధారపోసి, అప్పుడు కూతురుకి వశు డయ్యేటట్టు చేసుకోవచ్చుగా.

కాళిదాసు కేరళ వచ్చాడో లేదో తెలియదు. కేరళలో ఇట్లాంటి మంత్రాలు ఎన్నో ఉన్నాయని విన్నాను. ఇట్లానై తేకూడా, కాళిదాసుని జాతీయ కవిగా మీ రెట్లా పరిగణిస్తారు ?

పత్రికా విలేఖరి : ఉన్న కథని నాటకంగా అల్లాడు—మార్పులు చెయ్యకుండా .... దుష్యంతుడికి శాపం...

హక్స్లీ : శాపం, మంత్రాలు అని చెప్పకండి. కాళి దాసు సంపూర్ణ మానవుడు. గర్భిణిగా ఉన్న భార్య పుట్టింటి కెళ్ళినప్పుడు, భర్తల అవస్థ ఎట్టిదో కాళిదాసుకి తెలుసు. దుష్యంతుడు మహాకాముని ప్రేమించాడు. అట్లా ప్రేమిం చడం తప్పని అతనికి తెలుసు. అపచారం చేసినవాడి మన స్తత్వం (Guilt Complex) ప్రవర్తించాడు — తన నేరానికి, తాను ప్రేమించిన స్త్రీ శిక్ష పొందాలి. ప్రేమించినదాన్ని హింసిస్తాడు మానవుడు— యూంగ్ (Jung) గారి పరిశోధనలు తెలుసుకోండి—కాబట్టే భార్యని తిరస్కరిస్తాడు. ఎటొచ్చీ కాళిదాసు ఆ విషయాలేవీ నాట కంలో చెప్పడు. అందువల్లనే కాళిదాసు మహాకవి—అంత గొప్పవాడు కవి అంటున్నాను.

పత్రికా : ఇందాక జాతీయ కవిగా వ్యవహరించి నందుకు ఆక్షేపించారు ?

హక్స్లీ : జాతీయ కవి కాకుండా, అంతర్జాతీయ కవి కావడం అసంభవం కాదు. ఆధునిక భౌతిక శాస్త్రజ్ఞులు చెప్పిన సూత్రం ప్రకారం, ఎలక్ట్రాన్, మధ్య స్థలం గుండా వెళ్ళకుండానే ఒకచోటు నుండి, మరొక చోటుకి చేరు కుంటుంది—తిన్నగా వెళ్ళవల్సిన కాంతి కిరణం. 1910 లో జరిగిన సూర్యగ్రహణంనాడు, వంపు తిరిగినట్టు విశదమై, ఐన్‌స్టీన్ సిద్ధాంతాన్ని బుజువు చేసినది మీ రెరుగరా ?"

ఈ ఊహా సంభాషణలో హక్స్లీ పోకడలన్నీ ఉన్నాయి. ఒక విషయాన్ని అనేక కోణాలనుండి చూడగలగడం—దాన్ని విజ్ఞానశాస్త్రం, తత్వంతో ముడిపెట్టడం, మానవుడికి ఉపకరించే భావాన్ని వ్యక్తం చెయ్యడం, నిర్మొహమాటంగా చెప్పడం, ప్రామాణికమైన వాటిని, పెద్దలనూ, సమకాలీకుల నెరు గ్రంథంలో వేసి చూడడం—మొదలైన పోకడ, దాని వెనక నిజాన్ని తెలుసుకోవాలన్న తృష్ణ యివన్నీను.

హక్స్లీ రచనల నుండి నేను తెలుసుకున్నవి ఇట్లాంటివే. ఏదన్నా కొత్త భావం రాగానే, అది మనకి ఉపకరిస్తుందా లేదా అన్నది పట్టించుకోక, దాన్ని నలువైపులా తరచి చూడాలి. ఉద్రేకానికీ, ఆవేశానికీ లొంగిపోకూడదు. ఉద్రేకం ప్రకర్ష గుంపు లక్షణం. ఉద్రేకం కలిగించిన ఆ విషయాన్ని మనస్సులో ఒక మూల పడెయ్యాలి. అది ప్రబలమైందీ, విశిష్టమైందీ ఐతే, మనం కోరినప్పుడు అది బైటపడి వాడకంలో కొస్తుంది. నిరుపయోగమైందైతే నశించిపోతుంది రచనలో. వస్తువుకీ, సందర్భానికీ అనువైన విషయాల పరామర్శ కొంత జరగాలి. జరిగినప్పుడే ఆ పాత్రల వెనక ఒక సమాజం, దాని వెనుక ఒక చరిత్ర ఉన్న ధ్వనుం టుంది. అక్కడక్కడ సూక్తులు, జీవితం గురించిన నిర్వచ నాలూ ఉండాలి. ప్రవర్తనలో, శీలంలో సంస్కృతి కన బడాలి.—ఉద్రేకంతో వ్రాయడంలో మట్టుకే కాదు. రచ యిత అంతరంగానికి, రచనకీ పొత్తు కుదరాలి—కుదిరితేనే రచయితలో నిజాయితీ వ్యక్తమౌతుంది.

ఈ ధోరణి గూర్చి ఒకటి, రెండు శంక లున్నాయి. లారెన్సును గురించి హక్స్లీ వాడిన మాటలే, హక్స్లీ గురించి వాడ బుద్ధేస్తుంది నాకు. హక్స్లీకి చాలా తెలుసు., తెల్సుకో వలసిన దానికంటె ఎక్కువ తెల్సుకున్నాడు. చూడవల్సిన దాని కంటె దూరం చూశాడు. మరీ ఎక్కువ తెలిసిన వ్యక్తి ఊహలోంచి, చింతనలోంచి, కిందికి కార్యరంగంలోకి దిగి రాలేడు. ఏపని చెయ్యాలన్నా అది మంచిదా, చెడ్డదా అన్న సంశయం ఏర్పడి కార్యదూరుడవుతాడు. ఈ లక్షణాలే ఆయన నవలలో వ్యక్తులు కూడా చూపుతారు. పాత్రలు ఆలోచిస్తారు. మాట్లాడతారు. కాని, కార్యానికి పూనుకోరు. కథ ప్రారం భంలో ఎట్లా ఉన్నారో, చివరలో కూడా అట్లాగే ఉంటారు. ప్రవర్తన ఫలితం శీలంగా ఎట్లా పరిణితి చెందిందీ, కాలం వారిలో తెచ్చిన మార్పు—ఇవి నవలలో ఉండకపోతే, అది

ఆల్డస్ హక్స్లీ

గొప్ప నవల కాదు. అందుచేత రచయితకి అన్నీ తెలిసిపోయి, సర్వజ్ఞ డవకూడదేమో. హక్స్లీ అన్నట్లు కాస్తంత అజ్ఞానం, అమాయకత్వం అవసరమేమో !

ఫోటోలో హక్స్లీ నచ్చడం వల్లనే అతని రచనలంటే యిష్టం ఏర్పడిందన్న మాటలతో యీ వ్యాసం ప్రారంభించాను. ఆర్. కె. నారాయణ్ కాలిఫోర్నియాలో హక్స్లీని సందర్శించినప్పుడు, ఆయనకి. డెబ్బై అయిదో ఏడు. మనిషి చూడ్డానికి బాగున్నాడనీ, ఆయన మొహం పక్కకి తిప్పినప్పుడు, అల్లా ఎంతసేపైనా చూస్తూ కూర్చోవాలనిపించేటంత ఆకర్షణీయంగా, గంభీరంగా ఉందనీ వ్రాశాడు నారాయణ్. గాయత్రి ధ్యాన మంత్రం గురించి ఎన్నో ప్రశ్న లడిగాడుట. జీవితం అనే పాఠశాలలో ఉపాధ్యాయుడి దక్షత పొంది కూడా విద్యార్థిగా ఉండిపోయిన ధన్యజీవి హక్స్లీ.

హక్స్లీ రచనలవల్ల ప్రభావితులైన రచయిత లెందరో ఉన్నారు. ఈ తరం యువక రచయితలలో, లారెన్స్ డ్రెల్, హక్స్లీ ధోరణిలో వ్రాస్తా డంటారు. హక్స్లీ ప్రభావం ఎట్లాంటిదో చెప్పడం కష్టం. ఒక్క ముక్కలో చెప్పాలంటే, ఆ ప్రభావంయొక్క ప్రధాన అంగం, మానసిక స్వాతంత్ర్యం అనొచ్చు. ఇప్పుడు మనకి హక్స్లీ భావాలలో చాలాభాగం పాతవిగా కనబడినా, మొదట్లో వాటిని బైట పెట్టడానికి ఎంతో సాహసం కావాలి. ఆ సాహసం, ధైర్యం ఆయన కున్నాయి. తాను మనసారా నమ్మినదాన్ని నిర్మోహమాటంగా చెప్పగలగడంలో నిజాయితీ ఉంది. నిజాయితీ గల రచయిత హక్స్లీ.

వెనుకబడిన దేశాలు, స్వాతంత్ర్యం సంపాదించుకుని, పురోగమించే ప్రతి ఉద్యోగానికీ, చేయూత నిచ్చిన శ్రేయోభిలాషి హక్స్లీ. రాజకీయ స్వాతంత్ర్యమే కాక, ఆర్థిక, భావ స్వాతంత్ర్యాలు కూడా ప్రతి ఒక్కరికీ లభ్యమవాలన్న ఆయన అభిలాషకి 'ఎండ్స్ ఎండ్ మీన్స్' (Ends and means) 'విజ్ఞానశాస్త్రము, శాంతి, స్వాతంత్ర్యము' అనే గ్రంథాల నిదర్శనం.

విజ్ఞానం, బుద్ధి, తర్కం, వీటికి అతీతమైన జ్ఞానం ఒక్క మానవుడికే సాధ్యం— అని ఆయనకి తెలుసు.

తుమ్మెద నుద్దేశించి ఆయన వ్రాసిన గేయంలో యీ రహస్యం యిమిడిఉంది :

కాలం సాగిపోతుంది—

చెట్లమ్రానుల నడుమ తొంగిచూస్తుంది చందమామ
ఈ తికమక రాత్రిని వెలుగించు మరొక వెలుగేది ?
జాడలు దిగవిడచని శూన్యం మన నిష్క్రమణ !
దైవ సమానమైన హేతు రాహిత్యం నువ్వు.
ఆకుల నడుమ అక్కసులేక పాడుకుంటావు—
జ్ఞానం కసరదు, కంట తడెట్టదుగా మరి !
నీవు నేర్పిన జ్ఞానానికి ఉప్పొంగిపోతాను నేను.

ఆత్మవికాసం కోసం యీ శతాబ్దిలో రచన ద్వారా కృషి చేస్తున్న ఆంగ్ల మేధావులలో టి. ఎస్. ఎలియట్, బెర్ట్రండ్ రసెల్, హక్స్లీలను ముఖ్యులుగా పరిగణిస్తాను. మొదటిద్దరికీ నోబెల్ బహుమతు లొచ్చాయి. హక్స్లీకి రాలేదన్న చింత ఉండిపోయింది. ప్రజాస్వామ్యంలో భావ స్వాతంత్ర్య ఆవశ్యకతని పదే పదే తన పుస్తకాల ద్వారా గుర్తుచేస్తూ వచ్చిన హక్స్లీకి యీ వ్యాసం ద్వారా కృతజ్ఞత చెప్పుకుని వ్యాసాన్ని అంకితం చేస్తున్నాను.

ఎల్లవారికి శకునంబు లెల్లఁ బలికి
బల్లి తాఁబోయి తొట్టెలోఁ బడినరీతి
నొకరి నననేల తాఁజేసికొనిన పనికి
వెనుకఁ జింతించు టెల్లను వెఱ్ఱితనము.

—ముద్దు పళని



హైదరాబాదులో (1893) వివేకానందుడు

శ్రీ వివేకానందస్వామి యతిగీతము



శ్రీ విశ్వనాథ సత్యనారాయణ

ఆ మహారణ్య మధ్యంబునయందున నీలోకవాసన లేనఁగఁ బోవు
ఆ పర్వతోగ్రదరీ ప్రాంతములయందు కామాది వాంఛలు కదలలేవు
ఆ పర్ణశాలాంగణా మృతాధ్వములందు నెడదఁ గోర్కులు తలలెత్తలేవు
ఆ తీర్థభూత నదీతీరములయందు నజ్ఞాన తిమిరంబు లాడఁబోవు
అచటఁ బుట్టిన నదీశాంతి విమలగీతి—ధీర సన్న్యాసి! పలికించురారు వార
సేంచు శంత్రీ సుధాకంఠ మైత్రిజ్ఞాన-నియాస మోహాంధ్వములు పల్లవించునట్లు.

తెమలించురా! శృంఖలములెల్ల హేమ మయంబులౌనో యయోమయంబు లౌనో
విదలించురా! ద్వంద్వవీథులు రాగమో ద్వేషమో లేమియో విభవమోను
బానిస యెప్పుడైన బానిసయే శృంఖలమ్ము లేవేన్ శృంఖలమ్ములయగు
బంగరుతో చేయఁబడ్డట్టి సంకెలల్ పట్టి చేతులు ముద్దుపెట్టుకోవు
ధీరసన్న్యాసి! విచ్ఛిదిచి విదల్చికొమ్ము-ప్రణయ కోపాదులయిన ద్వంద్వములుచిద్రుప
చిద్రుప లౌనట్లు సాధుసచ్చిత్క-శాస్త్ర-దీప్త సంవిన్మహాజ్యోతి తీర్చునట్లు.

పదరించి పాయలు పాయలు విడద్రొక్కి కడద్రొక్కరా యంధకారమెల్ల
కొరవి దయ్యాల వెల్గులుచూచి భ్రమయకు కాంతికాదది చీకట్ల-పుట్ట
ప్రాణాలతీపి నార్భంజూడు మది మాయలేడి దాని తురంగలింపుల వధి
మాలిన జననముల్ మరణముల్ గానుండు నాత్మనిగ్రహమే తద్వనన శీలి
ధీర సన్న్యాసి! లొంగకు పూరదాని కా హారిణమాత్త మారీచమైన ప్రతిభ
పొలుచు దూరముగా దానిఁ బోవనీకు-సీత చెంగటనే వధచేయుదాని.

శ్రీ మహాదేవ! తాఁజేసికొన్నట్టివారికిఁ 'జేసికొన్నంత; కృతము కర్మ
మంచికి మంచియు మఱియుఁ జెడ్డకుఁ జెడ్డ ముంగిటిలో బొసిపోవుపంట
కాలికిఁగాదేని ప్రేలికిఁ దప్పదు పడక తాతాచార్యపంట వారిముద్ర

ఈ కర్మసూత్రమ్ము నింతింత తుంపుగాఁగ జ్ఞానాసిచే ఖండనంబు
చేయుముర ధీరసన్న్యాసి! చేయుమయ్య-నామ రూపమ్ములకు నందనిదియాత్మ
ఆత్మనీవు నీ వాత్మయం చది తెలియుము. తెలివిపొలములు పొలపొల పుంకరింప.

ఏమి స్వప్నంబులోయీ! ఏమి స్వప్నంబు లీతఁడు జనకుండు నీమెజనని
యీతఁడు పుత్రకుఁ డీతడు మిత్రుండు నెవనికిఁ దండ్రి వీఁ డెవని తల్లి
యీమె యెవ్వరి పుత్రు డితఁడు స్నేహితుఁ డెవ్వనికి విరోధియు నెవ్వనికి నితండు
నిర్లింగమైనట్టి నిర్గుణమైనట్టి యాత్మయే తానైన యట్టివాడు
తెలిసికో ధీరసన్న్యాసి! తెలిసికొమ్ము-ఆత్మ యనునట్టి గీన . పూాత్మమైన
వేఱయును లేదు మిథ్యాను పాదితమ్ము-తెలిసికో! తెల్విపొలములు పుంకరింప.

నీవు స్వతంత్రుండ వీ వేకరుండవు నీవు జ్ఞాతవు మఱి నీవు నీవ
నీవు నిరాకారుఁ డీ వకలంకుఁ డవును నామరహితుఁ డవును ద్వయియ
సంకల్ప జన్య మీ సకల ప్రపంచ మీ యఖిలంబునకు నీవయగుదుసాక్షి
వట్టి వీనుండి మాయామార్గమునఁ దోచునట్టి యీ యఖిలమ్ము నరిసికొమ్ము
తెలిసికో! ధీరసన్న్యాసి! తెలిసికొమ్ము-ఆత్మకృతమైనట్టి కావ్యంబునందు
తగులు కొనునట్టి కవిపోలెఁ దగులుకొనక-ప్రణవ పర్యాయజప సుధాప్లవము
గొనుము.

ఓ యూర్ణనాభవ దుర్గతాత్మ ప్రదవరజ్జు సంతాన ధారాని బద్ధ!
ఓయీ! స్వేచ్ఛాకాముకా! యెచ్చటెచ్చోట వెదకె దవోయి నిస్స్వేచ్ఛకొఱకు
ఇహలోకమందైన నెండమావులువోని సుఖవాంఛ లెంతయు నుడియఁజేయు
బరలోక మందైనఁ బరిభుక్తమగు స్వల్పపుణ్యాంత వేళనిన్ భూమిద్రోయు
నెచటనోయీ స్వేచ్ఛాభావ మెచటన్నీకు-నీవ నిర్మించుకొందువు నిన్నుగట్టు
త్రాళ్ళ వానిని కర్మసూత్రములు త్రెంపు-ధీరదండి ఓంతత్స దధీనవదన!

ఊర్ధ్వలోకముల నేరుండిరో స్వర్గలోకంబులను వారిలోన నేను
అల నధోలోక జీవులలోన నేను పాతాళాదిలోక సంతానమందు
మధ్యమ లోకసంపన్న నానా జీవరాసిలో నేను దారాత్మమూర్తి
అఖిలంబునకు స్వస్తియగుఁగాక! యెవ్వరికొకయెడ నార్తిలేకుండుఁ గాక!
స్వర్గ నరకంబులకును నాశకు నిరాశ-కును సుదూరస్థుఁడేను నేనగుచు నీవు
ధీరదండి! ఓంతత్స దధీనచిత్తుఁ-డై యమృత గీతికను పాడుమయ్యనీవు.

శ్రీ వివేకానందస్వామి యతిగీతము

ఒడలిద్ది యుండిన నుండనీ! పోయిన పోవనీ! నీదేమి పోవఁగాదు
కర్మ తరంగ సంఘటనంబునన్ గొట్టుకొని పోవనిమ్ము నీకును బనేమి
శ్రీ పుష్పదామ భూషితమైనఁగానిమ్ము కానిమ్ము మఱి పదాఘాతమైన
నిందించువాఁడును నిందింపఁబడువాడు పొగడెడువాఁడును బొగడబడెడు
నట్టివాఁడును తారొక్కఁడై నయపుడు-నింద యెట్టిది పొగడిక నిజమదెట్టి
దేది యెటులైనఁగాని నీకేమి చెపుము! ధీరవంది! ఓం తత్సదధీనబుద్ధి!

వాఁడు పాతుండగు వనితాయ శోధన వాంఛల కెవ్వాఁడు వశుఁడౌ వాఁడు
వాఁడెప్పుడంతియే వనితనొక్కతె తన భార్యయంచును మోహపడెడువాఁడు
అల్పాల్పములకుఁ బ్రాణానిలం బొడ్డుకమనువాఁడు జన్మ జన్మముల నంతె
అమిత శోకమునకు నమ్మడు పోవువాఁ డంతకంతకుఁబోవు నడుగడుగుకు
నీరలెవరు మాయాద్వార విధురవీథి-నిర్క్రమింపను జాలరు నీవు వాని
వంకఁ బోకుము మఱి వానివంకఁ గనకు-ధీరవంది! ఓం తత్సదధీన చిత్త!

నీయింటి పైకప్పని ప్మృతతారకలతో రమ్యమా చాందినీరా యతీంద్ర!
నీదుశయ్యావీథి నిద్దంపుఁ బచ్చిక పచ్చముఖ్మల్ పరుపయ్యె యోగి!
నీదు నాహారంబు నేను తెచ్చని మద్రసోపేతరమ్యంబు రేపు కంద
మూలంబు లెల్లండి ముడుచుక పండుకొనుటయు నెల్లయును సమానంబు గాఁగ
నదులు వర్షర్తువుసఁ దటీనదదుదార-జలములయ్యె సేనంగికి సైకతముల
వఱలుఁ గార్చిచ్చులట్లు నీ వలెనె యోగి!-ధీరవంది! ఓం తత్సదధీన బుద్ధి!

ఒక్కఁడు నవ్వ నింకొకఁడు పంక్తిగిలించు చెట్టయొక్కఁడు నిన్ను నీదరించు;
నీ వొక్కనికిఁ దృణభావమ్ముఁగల్పింతు, మఱియొక్కరుఁడు నిన్ను మందలించు;
ఏకాంత మందియో యెటుగంగలాదు నిస్నఖిల సమాను చిదగ్నిరూపు
ఓయీ! భిక్షూ! నీకు నొక్కఁడు తక్కున యొక్కఁడెక్కువ పేద యూరనూర
తిరిగి మాయాపిధానంబు తెరలఁజేసి-కలిసి యొక్కనితోఁగూడఁ గలియకుండ
నిట్టి దివ్యయ వెలిగించు మింటనింట-ధీరవంది! యోం తత్స దధీనవదన!

ప్రారబ్ధంబగు కర్మమిప్పగిది స్వర్వంబున్ నశింపన్ సదా
ధారంబై చనుఁ జిత్స్వరూపము తనంత స్నిగ్ధమై జన్మ మృ
త్యూర్వ దూఘంబగు మాయదాటి చనుమయ్యా! ధీరసన్న్యాసి యా
త్మారాముండవు పీడలేని వెలుఁగై ధ్యానంద దీపంబవై.

హిచ్ కాక్ చలనచిత్రకళ



శ్రీ ఎరిక్ రోడ్

ఫిల్మ్ విమర్శకి సంబంధించినంతవరకు మన 'యుగా'న్ని 'మూఢ నమ్మకపు యుగం' అనవచ్చు. సినిమాకి 'పూజా వేదిక' ల ముందు వివిధ వర్గాలవారు ఒకరి ముందు ఒకరు విశృంఖలంగా తిరుగుతూ ఉంటారు. దేనికోసం వెతుకుతున్నారో ఎవరికీ తెలిసినట్లు కనిపించదు. ప్రతి ఒక్కరూ బిగువులేని, పెద్ద సిద్ధాంతాలను ప్రతిపాదిస్తూ ఉంటారు. అసలు ప్రశ్నకి— 'శుద్ధమయిన 'సినిమా' అనేది ఉందా లేదా లేక, విమర్శకుడు పాఠకులను మనస్సులో పెట్టుకొని సాహిత్యం సంగీతం మొదలయిన లలితకళల కొలతలనే దానికి వినియోగించాలా అనే దానికి—సమాధానం మాత్రం దొరకదు.

"యౌవనంలో ఉన్న కళ మాత్రమే విశేష ప్రజాదరణని పొందగలుగుతుంది." అని వ్రాశాడు ఆర్నాల్డ్ హాసర్ 1951 లో. "ఎందుచేతనంటే, దాని వయస్సు పెరిగిన కొద్దీ, దానిని అర్థం చేసుకొనటానికి, అది ఇంకా అభివృద్ధి పొందుతున్న దశలతో పరిచయం అవసరం అవుతుంది." హాసర్ చెప్పిన యీ సిద్ధాంతం అప్పటికి ఇంచుమించు నిరాధారమే అయినప్పటికీ చివరికి అతనిమాట నిజం అయింది. 'ది సోషల్ హిస్టరీ ఆఫ్ ఆర్ట్' ప్రచురణ పూర్తి అయిన సమయానికి సినిమా పరిస్థితి బాగాలేదు. 'సర్రియలిజమ్' మీద మోజు తగ్గింది, ఐసెన్‌స్టెయిన్ 'పరిశోధనలు' ఎటూ కాకుండా పోయినాయి, 'నియోరియలిజమ్' పని అయిపోయినట్లు కనిపించింది. చాలామంది విమర్శకులు 'నియోరియలిస్ట్' ల 'సాహిత్య సిద్ధాంతా' లని అనుసరించేవారు.* ఎవరో తప్ప హాలీవుడ్ వారి కథాగమనపు సంప్రదాయాలని ఎదిరించే వారు కాదు. ఇది ఇలా ఉండగా, 1960 కాన్స్ సినిమా ఉత్సవంలో ద్విగుణీకృతమైన ప్రాముఖ్యత కల ఒక సంఘటన జరిగింది. ఆంటోనియోని తీసిన 'లవెంచ్యురా' ప్రదర్శనం. లవెంచ్యురా ఒక పెద్ద అలజడిని లేవదీసింది. కేకలతో, అవరింపులతో ఆహ్వానించారు దీనిని. భయంకరంగా కనపడే దాని స్వరూపాన్ని చూసి ప్రేక్షకులు నిర్విణ్ణులయ్యారు. అందులోనూ ఒక 'సొవిడి' వెంబడే పరుగెత్తుతున్న ఒక అమ్మాయిని వాలుగా చూసే ఒక 'పెట్‌ని' చూసి మరీ నిర్విణ్ణులయ్యారు. కథ చెప్పే విధానం ఆంటోనియోనికి అసలే తెలియదనుకున్నారు. ఈ దృశ్యాన్ని అతను ఎందుకు కత్తిరించివెయ్యలేదు? అసలు ఆ చిత్రాన్ని ఇంకొక గంట ఎందుకని తగ్గించలేదు?

ఈ అలజడి రేగిన సమయానికి కొందరు 'యువ ఫ్రెంచి' దర్శకులు—ముఖ్యంగా అలైన్ రెనే, ఫ్రాంస్వా త్రుఫో, జాన్—లుక్ గొడార్డ్—ఎన్నో పరిశోధనలు జరుపుతున్నారు. వినిపించే సంభాషణ బదులు నిశ్శబ్ద చలనచిత్రాలలో వాడే 'కాప్షన్' లు 'స్లో, ఫాస్ట్ మోషన్ షాట్' లు మొదలైనవి వినియోగించే వీరిని విమర్శకులు వెకిలివారన్నారు. కాని, క్రమంగా ఆంటోనియోని లాగే ఈ దర్శకులు కూడా కేవలం అలంకరించిన 'స్క్రిప్ట్', లేక సచిత్రమయిన నవల మాత్రం కాని కొత్తరకం సినిమా ఒకదానిని సృష్టిస్తున్నారని గ్రహించారు.

మిగిలిన ప్రశ్న: కేవలం అలంకరించిన స్క్రిప్ట్‌లు కాని ఈ చిత్రాలని ఏవిధంగా పరిగణించాలి? ఈ ప్రశ్నకి సమాధానం స్పష్టంగానే ఉంది. వీటిని మన సొంత కళ్లతో చూసి, నిశ్శబ్ద చలనచిత్రాలని పరీక్షించినంత ఏకాగ్రతతో వాటి ప్రతిబింబాలని పరీక్షించాలి. మన కళ్ళకి బద్ధకం అలవాటయిపోయింది. హాసర్ చెప్పినట్లు గతంలోకి వెడితే కాని, వర్తమానం అర్థం కాదు. సినిమా భాషని మనం మళ్ళీ నేర్చుకోవాలి. మల్లార్మె పద్యాలు చదివినప్పుడు ఒక నిశ్చితమయిన సంజ్ఞా వ్యాకరణ సిద్ధాంతాల ద్వారా ఎలా ఆలోచిస్తామో ఈ సినిమాలు చూసినప్పుడు ఒక నిశ్చితమయిన చిత్ర ప్రతిబింబ వ్యాకరణ పద్ధతి ద్వారా చూడాలి. ఈ కొత్తరకం సినిమా 'దృష్టి' (Vision ని మాటల సాధనంలోకి మార్చలేము. 'కాహియర్ డ్ సినెమా' అనే ఫ్రెంచి మాసపత్రికకి వ్రాసే ఫ్రెంచి సినిమా డైరెక్టర్లు ఈ దృష్టిని విపులంగా వర్ణించారు. కెమెరాకీ, మానవుడికీ, (మారిపోతూ ఉన్న) అతని పరిసరాలకీ మధ్య ఉండే చక్కటి ప్రధానమయిన సంబంధాన్ని వినియో

గించి చిత్రం నిర్మించటంలో ప్రదర్శకుడి సామర్థ్యం గురించి వ్రాశారు.

అయోమయ పరిస్థితి ఏర్పడి, నూతన నమ్మకాల యుగం ఈవిధంగా ప్రారంభమయింది. విమర్శకులు తమ న్యాయాన్యాయ విచక్షణ శక్తులను ఉపసంహరించుకున్నారు. చిత్రాలు కనుక ఉత్త ఆలంకారికమైన ప్రిన్సిపుల్స్ కాకపోయినట్లయితే తమ నిరర్థకపు కొలతలు పనికిరావేమో! విమర్శ భావనాశక్తి ఒకే వ్యక్తిలో కలిసి ఉండలేవన్న సంగతి మర్చిపోయి 'కాహియర్' పత్రికవారు ప్రచారం ప్రారంభించారు. ఆ పత్రికలో ప్రతిపాదించబడ్డ 'మిసాన్‌సెన్' సిద్ధాంతాన్ని అందరిచే ఉదాహరణం కోసం మాత్రం [illegible] కర్తవ్యంగా పెట్టుకున్నారు.

(ముందు పేరాగ్రాఫ్‌లో వివరించిన సిద్ధాంతానికి Mise en scene అని ఫ్రెంచి మాటలు వాడారు క్రిటిక్స్. దానికి తెలుగు అనువాదం చేసే బదులు, అర్థం కొంత వరకైనా తెలుస్తూనే ఉంది గనుక, ఆ మాటలనే తెలుగులో వ్రాసివెయ్యటం జరిగింది— అ.)

ఒకసారి పత్రికలో కాలువేశారు కాబట్టి ఈ పత్రికలోని అభిప్రాయాలు వింతగా తోచినప్పుడు తామే అనాగరికులమా అనే అనుమానం (విమర్శకులకు) కలిగేది. 'మిసాన్‌సెన్' సిద్ధాంతం ఒక మంత్రంగా తయారయి కూర్చుంది. దాని ఉచ్చారణతో ఎన్నో వాదాలని ముగించేశారు.

* * *

'మిసాన్‌సెన్' పద్ధతిని పూర్తిగా సాధించినవాడు ఆల్‌ఫ్రెడ్ హిచ్‌కక్ అని కాహియర్ పత్రిక నిర్ధారించుకుంది. అతని నిర్మాణాలు తను మెచ్చుకునే దర్శక చిత్రాలలో అగ్రగణ్యంగా పేర్కొన్నది. ఇప్పటికీ వారి పొగడ్తలు ఇంతా అంతా కావు. అతనిని గురించి ఒక పుస్తకం వ్రాయటానికని ఫ్రాంస్వా త్రూఫో ఒక సంవత్సరందాకా సినిమాలు తియ్యటం మానుకున్నాడని వినికిడి. 'హిచ్‌కాక్' అనే పుస్తకంలో రచయితలు ఎరిక్ రోమర్, క్లోడ్ షబ్రోల్ హిచ్‌కాక్ గొప్ప మార్గదర్శకుడని వ్రాశారు. మానవచిత్త స్వరూపాల పరిశోధనలో [illegible], ఐన్‌స్టీయిన్ తప్ప ఇతనితో పోల్చటానికి అర్హత కలవారు కూడా ఎవరూ లేరన్నారు.

ఈ అపూర్వ దృక్పథం వీరి ఇద్దరిలో ఏర్పడటానికి కారణం— నా అభిప్రాయంలో— హిచ్‌కక్— 'మిసాన్‌సెన్' సామర్థ్యమే. ఈ సామర్థ్యం ఉంటే చాలు వారు దానిని ఒక పెద్ద శాస్త్రంగా మార్చివేస్తారు, పెద్ద పెద్ద వ్యాఖ్యానాలు చేస్తారు. మంచి 'కథా నిర్మాణం' ఉంటే చాలు బాగా అమ్ముడుపోయే ఏ సినిమాకైనా పెద్ద వ్యాఖ్యానాలు చెయ్యవచ్చు. అసలు కథల నిర్మాణాల వైవిధ్యంలో కూడా పరిమితి ఉంటూ ఉంటుంది కదా, సంసారపక్షంగా, సర్వ సాధారణంగా ఉండే సన్నివేశాలని పురాణాలలోని సన్నివేశాలతో పోల్చవచ్చు. అందుకనే షబ్రోల్, రోమర్‌లు హిచ్‌కాక్ నిర్మాణాలని 'రోమన్ కాథలిక్' మత సిద్ధాంతాలు అనే శస్త్రాలతో పరిశోధిస్తారు. ('ఈ ఆంగ్లేయుడు జెసూట్‌ల వద్ద విద్యాభ్యాసం చేశాడన్న సంగతి మర్చిపోరాదు.') ఫలితం, హిచ్‌కాక్ తీసిన 57 చిత్రాలలో ప్రతి ఒక్క దానిలో 'ది వెబ్ ఆఫ్ ఇవిల్', 'ది నీడ్‌ఫార్ కంఫెషన్', 'ది ట్రాన్స్‌ఫరెన్స్ ఆఫ్ గిల్ట్', 'ది సర్చ్ ఫార్ గుడ్ (లేక గాడ్ ?)' అనే భావాలు నిండి ఉన్నట్లు నిరూపిస్తారు.

ఈ 'వ్యాఖ్యానం' సరి అయినదేనని హిచ్‌కాక్ ఒప్పుకున్న సందర్భం ఒక 'హిచ్‌కాక్ సన్నివేశాని'కే సాటి. అతన్ని 'ఇంటర్‌వ్యూ' చేసిన ఆంద్రీ బాజిన్, హిచ్‌కాక్ కావాలని తన తెలివిని కప్పిపుచ్చుకున్నాడని వ్రాశాడు! బాజిన్ 'కాహియర్' విమర్శకులలో అగ్రగణ్యుడు.

అరవైయేళ్ల హిచ్‌కాక్‌కి పరిహాసాలంటే చాలా సరదా. ఇటీవలే శవపేటికలతోనూ, సమాధి శిలలతోనూ నిండిన సెట్లో పార్టీ ఇచ్చాడుట. ఇంటిముందు ఎనిమిది శవ వాహనాలు నిల్చోపెట్టాడు. నల్ల దుస్తులలో ఉన్న అతిథులందరూ 'బ్లడీ మేరీ' పానీయాలు సేవించారు. 'సైకో' చిత్రానికి హిచ్‌కాక్ చేసిన ప్రచారం గుర్తుకి తెచ్చుకుంటే చాలు, హిచ్‌కాక్‌కి ప్రేక్షకులతో 'సరసా'లు ఆడటం సరదా అనే విషయం తెలుస్తుంది. 'ఇంటర్‌వ్యూ'లలో అతని ముఖవైఖరి అర్థంలాగ మారిపోతూ ఉంటుంది.—అతని చిత్రాలలో మనకి ఏది కావాలంటే అది కనిపించినట్లే. హిచ్‌కాక్ భక్తులు తరుచు మోసపోతూ ఉంటారు. అసలు అతని చిత్రాలన్నీ మనని మోసం చెయ్యటానికి తీసినవే అని కూడా అనవచ్చు. ఈ సిద్ధాంతం కూడా హిచ్‌కాక్ సన్నివేశాలలాగే ఉండటంచేత తక్కిన వాటిలో లాగే అతి ప్రయాస ఉందా అనే అనుమానం కలగక మానదు.

'ది బర్డ్స్' చిత్రం ఈ ప్రశ్న మన ముఖాలలోకి విసుర్తుంది. ఇది కేవలం ప్రేక్షకులను అదరగొట్టటానికి తీసిన చిత్రమా లేక, హిచ్‌కాక్ చెప్పుకుంటున్నట్లు, 'దారుణ—ప్రమాదం చిత్రమా ?' దాఫ్నె డుమారియర్ రచించిన కథ ఆధారంగా తీసిన ఈ బొమ్మ—[illegible]లో పక్షులన్నీ కలిసి మానవజాతిని నాశనం చెయ్యటానికి ప్రయత్నిస్తాయి— హిచ్‌కాక్ నైపుణ్యానికి నిజమయిన సవాలు. పక్షుల కదలి

హిచ్‌కాక్ చలనచిత్రకళ

ళ్ళని ప్రతీకరించటం ఎలా ? అవన్నీ మానవులమీద దాడి తీసినట్లు చూపించటం ఎలా ? 'ది బర్డ్స్' చూసినవారు హిచ్‌కాక్ ఈ సమస్యలని అద్భుతంగా పరిష్కరించాడని ఒప్పుకుంటారు. దీనితో పోలిస్తే 'సైకో'లో భయంకర సన్నివేశాలు అతి సామాన్యంగా కనిపిస్తాయి.

అయినా ఏమైనప్పటికీ, భయాన్ని కలిగించే దృశ్యం తోనే రెండు గంటలని నింపటం కష్టం కాబట్టి హిచ్‌కాక్, తక్కిన వివరాలతో చిత్రాన్ని నింపుతాడు. దీనిని 'పాడింగ్' అంటారు. సాంకేతికంగా అతి సామాన్యంగా ఉంటుంది.

ఏంచి భావాలని ఇలా పాడుచేశాడని హిచ్‌కాక్‌ని నిందించలేము. హిచ్‌కాక్‌కి మనుష్యుల బుద్ధులు ఏవిధంగా పనిచేస్తాయో, 'సమాజం' ఎలా ప్రవర్తిస్తుందో సరిగ్గా అర్థం అయినట్లు కనిపించదు. 'ది బర్డ్స్' లో పాత్రల సంభాషణ మరీ సూత్రప్రాయ పరిభాషమీద ఆధారపడినట్లు తోస్తుంది. ఇటువంటి చౌకబారు 'ఫ్రాయిడియనిజమ్'లు చిత్రాలలో ఉండకూడదని హిచ్‌కాక్ నమ్మకమేమో !

మనశ్శాస్త్రం వ్యాఖ్యానాలు కథలు చదివేవారిలో ముందు జరుగబోయేది తెలుసుకుందామనే కుతూహలాన్ని ఎలా చంపివెయ్యగలదో హిచ్‌కాక్‌కి తెలిసే ఉంటుంది. అజ్ఞానంతోనే కుతూహలం ఏర్పడుతుంది. రహస్యాన్ని బైట పడితే మాంత్రికుడు కనికట్టువాడుగా మారిపోతాడు. 'పో' (Poe) గనుక 'ది ఇన్‌టర్‌ప్రెటేషన్ ఆఫ్ డ్రీమ్స్' చదివితే ఎంత బాధపడేవాడో హిచ్‌కాక్ కూడా మనశ్శాస్త్ర సిద్ధాంతాలవల్ల అశక్తుడినవనే భావానికి గురి అవుతూ ఉండి ఉండాలి. ఈ పరిస్థితిని అలానే, కొంచెం స్థూలంగా వివరించాను. ''ఉపాకాయం దృశ్యం 'టు కాచ్ ఎ థీఫ్' లో పూర్తిగా 'ఆర్గాస్మ్'. (స్ఖలనం కన్నా ఇంగ్లీషు మాటే ఉచితంగా ఉంది— అ.) 'నార్త్ బై నార్త్ వెస్ట్' లో చివరి దృశ్యంలో కనిపించే సొరంగం కూడా లైంగిక చిహ్నం.''

అనుకోకుండా నవ్వుల పాలయ్యే సాహసగాథ (థ్రిల్లర్) కన్నా బాధాకరమైనది ఏదీ ఉండదు. లలను సూచించే నిలకడ నిజమైనది కాదు కాబట్టి తన సరసం ఎదురు తిరుగుతుందేమో అని భయపడే విదూషకుడి ఆదుర్దా కూడా హిచ్‌కాక్‌లో కనుపిస్తుంది. అందుకనే ఏదో ఒక కవచం ధరిస్తాడు. 'సైకో' లో 'గోథిక్' (Gothic) వాతావరణం భయం కలిగించేట్లూ, చిత్రం గోథిక్ సంప్రదాయాన్ని వెక్కిరించేట్లూ కూడా ఉండాలని హిచ్‌కాక్ సూచిస్తాడు. నమ్మదగ్గట్లుగా కనిపించని నార్మన్ బేట్స్ నిజ జీవితంలో తారసపడే వ్యక్తిగా స్వీకరించమంటూనే మనశ్శాస్త్రజ్ఞుడి వ్యాఖ్యానాన్ని విని నవ్వుకోమంటాడు హిచ్‌కాక్. పాత రోజుల్లో దుర్మార్గంలో అపరిమితమయిన దౌష్ట్యం ఉండేది. వీరిని చివరి రీల్‌లో నాశనం చేసేవారు. ఇటువంటి దుష్ట స్వభావాన్ని ఇప్పుడు హాస్యంతో (కాని, మనోవ్యాధిగా గాని) చిత్రీకరించటం జరుగుతుంది. 'డయల్ ఎం ఫర్ మర్డర్' లో మాత్రం 'విల్లన్'ని పెద్దవాడుగా చూపించాడు. ఈ సినిమా దర్శకత్వం విషయంలో హిచ్‌కాక్ అంత శ్రద్ధ వహించలేదు.

'ది బర్డ్స్' లో మానవజాతికి చెందిన విలన్లు లేకపోవటంతో హిచ్‌కాక్ భీభత్సాన్ని సంతృప్తికరంగా చిత్రీకరించలేకపోయాడు. (పక్షులు మనుష్యుల మీదికి ఎందుకు దాడి తీస్తాయో మాత్రం చెప్పుకోండి).

* * *

హిచ్‌కాక్ ఫిల్మ్ చూస్తే, అదివైపిల్లలదాకా నచ్చుకు రాగల 'జిమ్మిక్ బంటర్' అనిపిస్తాడు. అటువంటప్పుడు అయన చిత్రాలను మొత్తంమీద ఒక విధమయిన 'పిల్ల పిల్లం' కళాసృష్టిగా (Child Art) గా పరిగణించినా తప్పులేదు. అసలు హిచ్‌కాక్ చిత్రాలలోని వస్తుతత్వం నైతిక పరిణామాలు ఎటువంటివో ఆలోచించాడా అనే అనుమానం కలిగినా చిన్నపిల్లల కళాసృష్టిలో బాధ్యత తక్కువగానే ఉంటుందని సరిపుచ్చుకునే అవకాశం కూడా దొరుకుతుంది.

ఐక్యరాజ్య సమితిలో హత్య, డ్రాయింగ్‌రూమ్‌లో పిట్టలు ఎగరటం— ఇటువంటి సినిమా 'సమయాలు' హిచ్‌కాక్ ప్రత్యేకత. ఇవి మనని ఆకర్షించినా వాటి వెనుక ఏమీ లేదనే అనుమానం కలుగుతుంది. ఇందులోనే హిచ్‌కాక్ కళాసృష్టి రహస్యం దాగిఉంది—అసలు రహస్యమే లేకపోవటం.

హాలీవుడ్ వెళ్ళిన తర్వాత హిచ్‌కాక్ తన నైపుణ్యం కొంచెం కోల్పోయాడన్నారు కొందరు బ్రిటిష్ విమర్శకులు. సున్నితంగా, స్పష్టంగా ఉన్న అతని పద్ధతి మోటుగాను, భారంగాను తయారయిపోయిందన్నారు. కాహియర్ విమర్శకులు మాత్రం అంగీకరించలేదు. హిచ్‌కాక్‌ని చెడగొట్టటం మాట అటుంచి అతనిలో దాగిఉన్న ప్రతిభ మరింత వికసించటానికి హాలీవుడ్ విధానాలు సాయపడ్డాయన్నారు.

ఏ ఊహ సరి అయినది ? మొదటి చిత్రాలు సుఖాంతాలు కల 'థ్రిల్లర్'లు. 'ది మాన్ హూ న్యూ టూమచ్', 'ది లేడీ వానిషెస్' లలో ముఖ్య పాత్ర ప్రమాద వశాత్తూ అల్లకల్లోల పరిస్థితిలో ఇరుక్కోవటం జరుగుతుంది. చివరికి

అన్నీ సర్దుకుపోతాయి. హాలీవుడ్‌లో తీసిన బొమ్మల్లో కొంచెం మార్పు కనిపిస్తుంది. పాత్రలు మరింత ఎక్కువగా ఉన్నట్లు కన్పిస్తాయి. ఛాయా చిత్రాలు వ్యక్తులు మరింత ఉంటాయి. అయినా, క్రమంగా 'హిచ్‌కాక్–గుణాలు' బయటపడ్డాయి.

'ది ట్రబుల్ విత్ హారి' లోని నైతిక ప్రమాణాలు ఏవీ సరిగా అర్థంకావు. 'సైకో' లో రెడ్ లైడింగ్ హౌస్, బ్లూ బెర్డ్'స్ కాస్‌ల్ ల వాతావరణం వచ్చేస్తుంది. ('ది బర్డ్స్' లో ఒక చిన్న పిల్లవాడు "మన్ని తినేస్తాయా ?" అని అడుగుతాడు.) కాని, కనిపించిన మార్పులు కూడా పైపైనే. ఈ చిన్న పిల్లల 'ఫెయిరీ టేల్' వాతావరణం కూడా మొదట సుఖాంతంగా తీసిన చిత్రాలలో కనిపించేదాని వంటిదే. ఊర్యకుని నైపుణ్యం తెలుపుతాయి. 'బయటి నుంచి' తీసినట్టుగానే ఉంటాయి. అంతే కాని పీడకల వల్ల ఏర్పడే భయం ఏటికీ గోచరించదు. బయటి హంగులు కొత్త మెరుగు తీరినా లోపల ప్రపంచం ఎప్పటిలాగే శుభ్రంగా, 'క్రిములు లేకుండ,' జ్ఞాపకం అనే గుణం లేకుండా ఉంటాయి. ఇది చిన్న పిల్లల ప్రపంచం. బరువుగా ఉన్నా వాతావరణం ఉండదు. ఏటిని చూస్తే దువానియేర్ రూస్సో బొమ్మలు గుర్తుకి వస్తాయి.

యంత్రాల పట్ల మోజు ఈ దశలో బాగా కనిపిస్తుంది. కార్లు, ఎలెక్ట్రిక్ రేజర్లు, కెమెరాలు, వగైరా. వీ టన్నిటి మధ్యా మనిషి జీవితం దుర్భరం అవుతుంది. హత్యలు శుభ్రంగా జరిగిపోతాయి. కాని అమానుష వస్తువులు మాత్రం రక్తం అంటుకుంటే చికాకు పడుతున్నాయా, అన్నట్లుంటాయి.

హిచ్‌కాక్ ఎన్నుకునే కథనాయకులు నిబ్బరంగా ఉంటారు. కారీగ్రాంట్, గ్రేస్‌కెల్లీ, జేమ్స్ స్టువార్ట్, వీరి పల్లెటూరి వాలకం వెనకాల ఏదో కత్తివంటి గుణం దాగి ఉంటుంది. వీరి సహాయంతో అమెరికాలో 'సొసైటీ' గురించి హిచ్‌కాక్ అతి కృత్రిమమయిన స్వరూపం ఒకటి సృష్టించాడు. ఈ సమాజంలో వ్యక్తులు యంత్రాల వంటివారు. వారిలో భావాలు ఉండవు. ఉన్నట్లు నటిస్తారు, అంతే. 'రియర్ విండో' లో గ్రేస్ కెల్లీ 'మూడ్' మారినట్లు సూచించటానికి దుస్తులు మార్చుకుంటుంది. నిస్సారమయిన మన నిత్య జీవితం, ఉన్మత్త మయినమన అహం—వాటి రెండింటిమధ్యా ఒక గాజు కిటికీ పెట్టి చూపిస్తాడు హిచ్‌కాక్.

అనుభూతిలోని బాధలో నుంచి కళాసృష్టి జరిగితే, హిచ్‌కాక్‌కి విధానం ఉంది, కాని శైలి లేదనవచ్చు. మెరిసే అతని చిత్రాల 'స్టిల్' లు తక్కిన హాలీవుడ్ స్టిల్‌లతో పోలిస్తే భేదం కనిపించదు. హిచ్‌కాక్ పర్యకత్వంవల్ల 'సంపూర్ణమయిన' సినిమా తయారవుతున్నదేమో, కాని, కళాసృష్టిలో కృత్రిమ సృష్టి కొంత మాత్రమే ఉంటుందన్న విషయం జ్ఞాపకం చేసుకుంటే, కళ అమిశ్రితంగా ఉండదని గుర్తిస్తే, 'సంపూర్ణంగా సినిమా' కావాలనే ఆదర్శంయొక్క విలువని మనం శంకించవచ్చు.

హిచ్‌కాక్ తయారుచేసే సినిమా ప్రపంచం అతి నాగరిక మయినది. అందులో నివసించేవారు బలంగా, అందంగా కనిపిస్తారు. వారిలో మార్పు కలగదేమో అనే అనుమానం వేస్తుంది. అంటే, చిన్నపిల్లల దృష్టిలో పెద్దవాళ్ళ ప్రపంచం ఎలా ఉంటుందో అటువంటి ప్రపంచం ఒకటి సృష్టిస్తాడన్నమాట హిచ్‌కాక్. ఈ ప్రపంచ వాసులు బయటి ప్రపంచాన్ని గాజులో నుంచి చూస్తారు కాని వారిని కెమెరా పురుగుని పరిశీలించినట్లు పరిశీలిస్తుంది. హిచ్‌కాక్ దృష్టి 'వాయురిస్టిక్' (Voyeuristic) అంటారు కొందరు. జాలి అనేది ఉంటే అది చూసేవాడు చూడబడిన వాడితో కలిసిపోవటం వల్లనే! ఇది చూసే వ్యక్తికి తెలియక పోవచ్చు. 'ఫెయిరీ టేల్' లు తయారుచేసే హిచ్‌కాక్ తనే 'బ్యూటీ అండ్ ది బీస్ట్' కథలో ఇరుక్కుపోతాడు. నిర్విరామంగా ముద్దు పెట్టుకునే ప్రేమికులని చూస్తున్న శిశువు కసి తీర్చుకుంటుంది. నాగరిక ప్రపంచాన్ని నిర్మించి తర్వాత నాశనం చేస్తాడు హిచ్‌కాక్. 'రియర్ విండో' చివరి దృశ్యం కెమెరా ఫ్లాష్ బల్బులు ఎంత మెరిసినా, కళ్ళు మిరుమిట్లు కొల్పిన హంతకుడు ఎలాగో కథానాయకుడిని కిటికీలోనుంచి తోసివేస్తాడు. 'ది బర్డ్స్' లో అందమయిన కళ్ళు కల సుజాన్ ప్లెషెట్ కళ్ళని పక్షులు పొడిచేస్తాయి.

సాధారణంగా హిచ్‌కాక్ నాయకులు బలహీనంగానూ స్త్రీలు బలవంతంగానూ ఉంటారు. 'ది బర్డ్స్' లో వలె ఈ ఆడవారు రెండు తెగలు. రాకుమార్తెలు మంత్రకత్తెలు. మంత్రకత్తెలు సామాన్యంగా తల్లి పాత్రలు. వీరు చాలా నీచంగా చిత్రీకరింప బడుతారు. రాకుమార్తెలని మాత్రం ఇంకా నిశితంగా చిత్రీకరిస్తాడు హిచ్‌కాక్. అందుకని, అందమయిన ఆడవాళ్లని హింసించాలనే నిగూఢ వాంఛ కలవాడని అనటానికి వీల్లేదు. అతని క్రౌర్యంలో కూడా వేళాకోళం దాగిఉంటుంది.

అందుచేతనే వేళాకోళంతోబాటు సొగరు కూడా కలిసి ఉన్నప్పటికీ కోపం తెప్పించదు. సౌమ్యంగానే ఉంటుంది. ఎంత భీభత్సం ఉన్నా చివరికి హిచ్‌కాక్ సరసభావమే మిగులుతుంది. ఘూల్' లు (శవాలని తవ్వి తినేవి) లావుగా, సరదాగా ఉండగలిగితే హిచ్‌కాక్ ఘూల్ అవుతాడు.

అతన్ని గురించి నిదానంగా వ్రాయటం కష్టం. అతని చిత్రాలలో పౌరాణిక కథా వస్తువులు దాగి ఉండకపోవచ్చు; అయినప్పటికీ, గూఢచారులు, విదేశీ విఘాతకులు ఆధునిక పౌరాణిక కథ వస్తువులు కాబట్టి వీటిని గురించి వాత్సల్యం ఆలోచించకుండా ఉండలేము. మన సానుభూతులమీద సినిమా ప్రభావం ఇంతా అంతా కాదు. దీపాలు కాంతి విహీన మవ్వ సాగా మనం కుర్చీలలోకి చేరగిలబడి ఒంటికంటి ఇంద్రజాలికులూ, విదూషకులూ, చెడ్డ తోడేళ్లూ నివసించే ప్రపంచంలోకి వెళ్లిపోతాము .....

అంటే : పెద్దవాళ్లు ఆడుకొనా లనుకొనే చిన్నపిల్లల ఆటలలాగ ఉంటాయన్నమాట అతని చిత్రాలు. మెలియెస్, గ్రిఫిత్, రెన్వార్ మొదలయిన మార్గదర్శకులలో ఉండే ఉత్సాహం కనిపిస్తుంది—ఈ ఉత్సాహం అవతల వాళ్లకి అంటుకోగలదు. కెమెరా ఒక ఆట వస్తువుగా, సినిమా కొత్త సాధనమూ అనుకునే దర్శకులలో హిచ్‌కాక్ ఆఖరివాడేమో. ఈ అమాయకత్వాన్ని చూసే ఫ్రెంచి 'సినెస్ట్' (Cinestes) లు అతని అభిమానిస్తున్నారు కాని, అతని 'సినిమా తత్వం' దేనినో చూసి కాదని నేను అనుకుంటాను. ఇప్పు డతను వృద్ధుడు. కాని, 'ది బర్డ్స్' లో కనీసం మూడుసార్లయినా కేవలం ఉత్కృష్టమయిన 'ఫిల్మింగ్' లో మన గొంతుకలో ఏదో అడ్డుపడేలాగ చెయ్యగలిగాడు. నలభయి ఏళ్లుగా సినిమా పరిశ్రమలో పనిచేసిన తర్వాత కూడా తన ప్రమాణాల పరిమితిలో ఇంత సాధించగలగటం నిజంగా ఆశ్చర్యకరమయిన విషయం. కాలం గడిచినకొద్దీ అతని ఉత్సాహం, సామర్థ్యం ఎక్కువయ్యాయే గాని తగ్గలేదు. హిచ్‌కాక్ విజయం స్వల్పమయినది కాదు. తమ వృత్తిలో పరిపూర్ణత సంపాదించిన తక్కిన కళాకారులవలే, ఏది ఎట్లా వచ్చినా, లోలోపల ఔత్సాహికుడుగానే ఉండిపోగలిగాడు.

—(ఎన్ కౌంటర్ సౌజన్యంతో.)

ఆధునిక చిత్రాలు కొందరు ప్రదర్శకులు

రోమ్ హాలీవుడ్‌తో పోటీ పడుతోంది. కాని ఇంకా ప్రపంచంలో సినిమాల మొత్తం ఆదాయంలో అమెరికన్ సినిమాల భాగం సుమారు 66 2/3. అయితే ఆదాయం ఒకటే చిత్రాల ప్రభావానికి ప్రమాణం కాదు. 'కళ' దృష్ట్యా విశిష్టత మాట అటు ఉంచి, ఈ చిత్రాల నిర్మాణం చాలా చవకగా జరుగుతున్నదన్న విషయం గర్తించాలి. ప్రస్తుతం కెమెరాలు, స్టుడియో బల్బులు మొదలయినవి చాలా చవకగా దొరుకుతున్నాయి. సెట్టింగ్‌లు, తారలు పెద్ద ఖర్చుకి కారణాలు కాకపోయినట్లయితే చిత్రనిర్మాణం చేయగలిగిన ప్రతి ఒక్కరి అందుబాటులోనూ ఉంటుంది.

నేడు ప్రపంచంలో ప్రసిద్ధి పొందిన కొందరు దర్శకులు వారి చిత్రాలు :

1. మికెలాంజెలో అంటోనియోని—ఇతని వయస్సు సుమారు 49. ఇంతవరకూ మూడే చిత్రాలు నిర్మించాడు. 'లవెంచ్యురా', 'లనోత్తే', 'ఎక్లిప్స్'.

ఇతని బొమ్మలలో 'గమనం' చాలా నెమ్మదిగా ఉంటుంది. జీవితంలో వారి తెలివయిక, గమ్యస్థానం ఏదీ లేదనిపించిన కొందరు కామం ద్వారా జీవితం మరికొంత పరిపూర్ణంగా తయారవుతుందేమోనని ఆశించే వ్యక్తులని చిత్రీకరిస్తాడు. ఈ వస్తువు తప్ప వేరే దేనితోనూ సినిమా నిర్మించలేడు (ఇంతదాకా) ఇతను. అంటోనియోనీ ఇటలీ దేశస్థుడని వేరే చెప్ప నక్కరలేదు.

2. ఫ్రాంస్వాత్రుఫో— 'షూట్ ది పియానో ప్లేయర్' 'ది 400 బ్లోస్', 'జూల్స్ అండ్ జిమ్'—అనీ ఇంగ్లీషు శీర్షికలే ఇక్కడ ఇవ్వబడుతున్నాయి—తీసిన యీ ఫ్రెంచి దర్శకుడి వయస్సు 31 మాత్రమే. ఇతని చిత్రాలు సజీవంగా, సహజంగా ఉంటాయని ప్రతీతి. ఇతను ఫ్రెంచివాడు.

3. అలైన్ రెనె—ఇతనికి 41 ఏళ్లు. ''హిరోషిమా మై లవ్', ''లాస్ట్ ఇయర్ ఎట్ మారియన్ బాడ్', ఇతను తయారుచేసిన చిత్రాలలో రెండు. ఇతను సినిమా కళాభివృద్ధిలో పెద్ద పరిశోధకుడుగా కీర్తి సంపాదించుకున్నాడు. ఇతను ఫ్రాంసు దేశస్థుడే.

4. ఇంగ్‌మార్ బెర్గ్‌మాన్— 'వైల్డ్ స్ట్రాబెరీస్', 'వర్జిన్ స్ప్రింగ్' మొదలయిన చలనచిత్రాలు నిర్మించిన ఈ స్వీడిష్

దర్శకుడు నిజంగా గొప్ప కళాకారుడుగా పేరు పొందాడు. రచయిత 'నవలలు వ్రాసినట్లు సినిమాలు వ్రాస్తా' డన్నాడు, ఇతని గురించే ఫ్రాంస్వా త్రుఫో.

5. ఫెదరికో ఫెల్లినీ—ఇతను తన మనస్సు 'లోతులని' అనుశీలిస్తూ ఒక సినిమా తీశాడుట. దీనిపేరు 8½ (1963). ఈ 43 సంవత్సరాల వయస్సు కల దర్శకుడు తీసిన మరి కొన్ని బొమ్మలు—'లస్ట్రాడా', 'లదోల్చెవితా', 'రివెలేషన్',.

6. అకిరా కురొసావా—'రాషమన్' నిర్మించిన ఈ జపాన్ దర్శకుడి పేరు వినని వారు ఉండరు. చిత్రకళ కూడా అభ్యసించాడు. 'సెవెన్ సమురాయ్', 'ఇకిరు', 'యోజింబో', 'ఐవిన్ ఇన్ ఫియర్' మొదలైనవి ఇతని సుప్రసిద్ధ చిత్రాలు.

ఆధునిక చలనచిత్రాల ధోరణి ప్రారంభించిన మార్గ దర్శకుడు ఇతనేనని ఇంచుమించు అందరూ అనుకుంటారు.

7. సత్యజిత్ రాయ్ గురించి ఇక్కడ వ్రాయనే అక్కర్లేదు.

8. రోమాన్ పోలాన్‌స్కీ—30 ఏళ్ల ఈ పోలిష్ దర్శకుడు 'నైఫ్ ఇన్ ది వాటర్' అనే చిత్రంతో కీర్తి సంపాదించుకున్నాడు.

9. ఆంద్రెవాయ్‌దా—మరొక సుప్రసిద్ధ పోలిష్ దర్శకుడు.

10. మెక్సికో నుంచి బున్యుయెల్—తన 'ది ఎక్స్ టర్మినేటింగ్ ఏంజల్' అనే చిత్రంతో చాలామంది విమర్శకులని ఆకర్షించాడు.


11. టోనీ రిచర్డ్‌సన్—బ్రిటిష్ దర్శకుడు. 'లుక్ బాక్ ఇన్ ఆంగర్', 'ది ఎంటర్ టైనర్', 'ఏ టేస్ట్ ఆఫ్ హనీ' మొదలయినవి తీసిన ఇతను ఇంకా మహా దర్శకుడుగా పేరు పొందలేదు, కాని నటీనటులు అభినయించటానికి బాగా తోడ్పడుతాడని ప్రతీతి. కొందరు తారలని తయారుచేశాడు.

12. లియోపోల్డోతోరె నిల్సన్—'ది ఎండ్ ఆఫ్ ఇన్నోసెన్స్', 'హాండ్ ఇన్ ట్రాప్' నిర్మించిన ఈ 39 ఏళ్ల దర్శకుడిది అర్జెంటీనా. అమెరికా ఖండపు బెర్గ్‌మాన్‌గా చెలామణి అవుతున్నాడు.

హాలీవుడ్ ప్రభావం ఎలా ఉన్నప్పటికీ అమెరికాలో కూడా కొత్త ధోరణులు కనిపించకపోలేదు.

ఎడాల్ఫాన్ మెకాస్ (హెలులాజ ది హిల్స్) మారిన్ ఏంజల్ (వెడింగ్స్ అండ్ బేబీస్), ఫ్రాంక్ పెర్రీ (డేవిడ్ అండ్ లిసా) రాబర్ట్ డ్రూ—గ్రెగ్ షుకర్—రిక్కీ లీకాచ్ బృందం (దిఛైర్) జాన్ కస్సకటస్ (షాడోస్) కొందరు పేరుపొందిన దర్శకులు.





చిత్రం : లితోగ్రాఫు (రంగు). చిత్రకారుడు : శ్రీ ఎస్. వి. రామారావు
([illegible])

ఇక నా గురించి....


శ్రీ ఎస్. వి. రామారావు

నా గురించి ఏముంటుంది అంతగా వ్రాయడానికి? అందుకే వ్రాయను. సరే, అడిగారు గాబట్టి వ్రాస్తాను, క్లుప్తంగా. మొన్న ను

శ్రీమతి నియోమి మిచిసన్ (ఈవిడ ఇక్కడ ప్రముఖ నవలా రచయిత్రి, గ్రంథకర్త, భర్త శాసనసభ్యుడు, సోదరుడు మస

ఇండియాలో ఉన్న జె. బి. ఎస్. హాల్డేన్) నాచిత్రం కొన్నది. దీన్ని గ్లాస్కోదగ్గర వున్న ఆర్‌గైల్ కవుంటీలో ఉంచుతారు. స్కాట్లాండ్ ఎడ్యుకేషనల్ బోర్డ్‌కు ఈవిడ డిప్యూటీ ఛైర్‌మన్. తరచు ప్రపంచంఅంతా పర్యటిస్తుంది. స్పెక్టేటర్, బి. బి. సి, లిస్నర్ లలో వ్రాస్తుంది, వ్యాసాలు.

నా అమెరికా వెళ్లే వ్యవహారం ఇంకా ఒకరూపందాల్చలేదు. నన్ను మెసాచుసెట్స్ యూనివర్శిటీవారు (నేపంపిననా చిత్రాలు, ఫొటోలు, కలర్ ట్రాన్స్‌పరెన్సీలు చూశాక) పోస్ట్ గ్రాడ్యుయెట్ కోర్సుకి సెలెక్ట్‌చేశారు. స్కాలరుషిప్పు వారిచ్చేది సరిపోదని వ్రాశాను. మరల ఎంతఇచ్చేది వ్రాస్తామని అన్నారు-ఛెయిర్‌మన్ ఆఫ్‌ది ఆర్ట్‌డిపార్ట్‌మెంట్, మెసాచుసెట్స్ యూనివర్శిటి. ఈయనే స్వయంగా నాతో పర్సనల్‌గా ఉత్తర ప్రత్యుత్తరాలు జరిపి, నన్ను పోస్ట్ గ్రాడ్యుయేట్‌కు తీసుకుంటానికి ఒప్పుకున్న ఆయన. ఈయన ప్రముఖ చిత్రకారులు. నాచిత్రాలు నేషనల్ గ్యాలరీ న్యూఢిల్లీలో చూచారట. చాలా నచ్చాయట. ఇలా నలుగుతున్నది వ్యవహారం-కొద్దికాలం పడుతుంది, ఏ సంగతి తెలియడానికి. ఇక్కడ మూడవ సంవత్సరం ఎక్స్‌టెండ్ చేస్తానన్నారు కమిటి స్కాలర్‌షిప్పు. నా కోర్సునచ్చే జులైకి పూర్తి చేస్తున్నాను. ఆతర్వాత యు. యస్. ఎ. లేక ఇండియా.



చిత్రం : క్రీస్తు (తైలవర్ణం)
చిత్రకారుడు : శ్రీ ఎస్. వి. రామారావు
(ఢిల్లీలోని బ్రిటిష్ కౌన్సిల్ కేంద్రకార్యాలయంలో కామన్‌వెల్త్ విభాగంలో ప్రదర్శించినది)

నావిరెండు లితోగ్రాఫులు లిస్బన్‌లో ప్రదర్శించారు.ఇది పోర్చుగల్‌లోని గ్రవూరా అనే ఆర్ట్ ఎకాడమీవారు ఏర్పాటు చేసింది. ముఖ్యంగా పోర్చుగీస్‌వారి గ్రాఫిక్స (అంటే లితోగ్రాఫులు, ఎచింగ్‌లు అన్నమాట.) ప్రదర్శిస్తుంది. ఈమధ్య ప్రముఖ యూరోపియన్ చిత్రకారులను ఆహ్వానించి, వారి చిత్రాలను ప్రదర్శిస్తుంది. ఈ అకాడమి ప్రదర్శించడం అంటే ఎంతో గొప్పగా చూస్తారు యూరప్‌లో. నావి 'ఎగ్జిబిటెడ్ ఆన్ ఇన్విటేషన్.' యూరోపియన్ ప్రముఖులు ప్రదర్శించారు, యీ ప్రదర్శనలో. ఇది గ్రూపుషో. నేనొక్కణ్ణే ఆఫ్రో ఏషియన్ దేశాలనుంచి ప్రదర్శించింది ఇందులో. రెంటిలో నాది ఒకటికొన్నారు. (దాని తాలుకు ఫొటో, మరొకచిత్రం ఫొటో పంపాను వీలుంటే ప్రచురిస్తారని) నా చిత్రాలు లండన్ యూనివర్సిటి గ్రేడ్ స్కూలుద్వారా వెళ్లాయి. మీకు తెలుసుగా

మన ఇండియన్స్ అంటే పోర్ట్రెయిట్సు వారికి పడదని.

సర్ హెర్బర్ట్ రీడ్ గారు నావి రెండు ఫొటోగ్రాఫులు తీసుకున్నారు - పెర్సనల్ కలెక్షన్‌కు. ఈయన ప్రపంచంలో యిప్పుడువున్న సుప్రసిద్ధ అయిదుగురు 'అథారిటీస్ ఆన్ ఆర్ట్.'లో ఒకరు. ఈయన గురించి విననివారు, వారి పుస్తకాలు చదవని వారు కళారంగంలో ఉండరు ఎక్కడా. ఈయన కలెక్షన్సులో పికాసో, హెన్రీ మూర్ లాంటి వారి చిత్రాలు శిల్పాలు ఉన్నాయి. నా చిత్రాలు ఎంతో నచ్చాయి వీరికి. ఎంతగనో నచ్చి, "నా పేరును ధారాళంగా ఉపయోగించుకోవచ్చు 'రిఫరెన్సుకి'- యు. యస్. ఎ.లో ఎవరు వ్రాసినా నీ గురించి, నీ చిత్రాల గురించి చాలా ఘనంగా వ్రాస్తాను." అన్నారు. నేను నా స్కాలర్‌షిప్ ప్రయత్నానికి మీ పేరు 'రిఫరెన్సుకి' యివ్వొచ్చా అంటే అన్నమాట. నేను ఆయన్ని ఫొటో తీశాను. మేమిద్దరం కలిసి వున్నది అంతగా 'క్లియర్'గా రాలేదు. కొద్దిగా అవుట్ ఆఫ్ ఫోకస్ అయింది. ఆయన కలెక్షన్స్‌లోనికి వెళ్ళిన మొదటి ఇండియన్ ఆర్టిస్ట్ చిత్రాలు నావి.

కొద్దిగ అక్కడక్కడ అమ్మాను చిత్రాలు. వారు అంతగా ప్రముఖులుగారు. నచ్చితే చిత్రాలు కొనేవారు. అంటే టెక్నికల్‌గా స్టాండర్డ్ చూచికొనే తెగకు చెందిన్నమాట.

ఇక వుంటాను, ఇప్పటికే చాలా కాలం హరించాను మరి.



సమయజ్ఞుఁడు సమచిత్తుఁడు
సమశబ్దార్థ ప్రయోగచతురుఁడు భావ
క్రమ రసపోషణ రచనా
కమనీయ ప్రతిభుఁడైనను కవియనఁ బరఁగున్.

—అప్పకోట పెద్దన

నిరాకారుడు



శ్రీ వేగుంట ప్రసాదరావు

''తలుపు, తలుపూ, తలుపూ—
ఇక్క డెవళ్లన్నా గాని ఏవన్నా ఉన్నట్టు లేట్టా ?
గాళ్ళెంలేని, చిల్లులున్న, చిన్న చిన్న సిలువల తలుపూ !
కిటికీల్లేని సున్నంబట్టే గోడ తలుపూ !
వాన్నాల నాసిక లేని
గడి బాసి పెట్టా పేసుకున్నట్టున్న తలుపూ !
గోడలకు ఉమ్మలపాకు సున్నం గొట్టిన
పూరింటి చెక్కల నుక్కుల తలుపూ !

ప్రతిరోజని సగం ఒక్క ఒడిపిస్తున్న రాత్రిలో
చీకటి కాటుక కానుగచెట్ల ఆకుల బొట్లుగాని
తూనెం నరాల్లో, కన్నీళ్ల పలిగానీ, నేనా
నైలు దిగి రహస్యాయాత్ర మొక్కి నన్ను ;
నిద్ర ద్రాక్షపట్నా, తెల్లన్నం సుమ్మకొని
నైలుదారి, గుర్రం పరిగెట్టా లేదూ ఎందు.
నైలు అవి రోడులూ లొంది, గుర్రం పరుగుపెట్టి కొట్టుకుంటోంది.
ఇక్క డెవరో పెట్టుకొని పోయిం ది
ఒక్కొ ఒక్కొ నెత్తిమీంచి ఒక్క రెక్క దిబ్బకు పోయింది.
ఇంతకీ యిక్క డెవళ్ళన్నా ఉన్నట్టా,
లోపలున్న అబ్బాయో అమ్మాయో లేనట్టా ?
చాక్కొ గుండీ యిండి పెట్టుకోనట్టు
నాలాగా ఉండి లేనట్టా ?
ఓయ్యా, ఓరీ, ఓసీ, తలుపూ !''
''—వరున్నావ్ ?''
''సాకారుణ్ని.''
''ఆకారాలు వేరుం చేస్తే.
లాగేసుకొచ్చానా
బంగా తొడుక్కున ?''
''సిడ ల్లన్నప్పటి కప్పుడే ని
నిశి పులుముకొని
పూలతీవిందు పీఠ దంక పెట్టుకొని,
కళ్ళ గన్నా లట్టుకొని.

నిరాకారుడు

నా పెదాలు కాలిపోయినయ్
నీకు ముద్దులిచ్చి.
బుగ్గలు పాలిపోయినయ్.
ఆపిల్ పళ్ళు తిన్నా.
అందరూ నిరాకరించే నిరాకారుణ్ణి నేను.
మనుష్యుల ప్రపంచాన్నించి తగాదా పెట్టుకొని
పారిపోతున్న యీ వెన్నెల్లో కొచ్చా;
నీ కళంతా ఖరీదయిన ఐస్.
నా హృదయం గురించి నువ్వెక్కడయినా నాటకం వెయ్యొచ్చు.
టీకాలేసిన పక్షుల్లా ఆకాశంలో
చీకటి చెట్టు ఊడల జుట్టు పాపిట పూల సింహాసనంలో,
నీ మూడు గోడల్లోపల గవాక్షం నీవే.
ఇవ్వాళ నే రావాలని,
మేఘంలో వచ్చాను,
గుర్రపు రైలుబండి మీదలో వచ్చా నీ
పుస్తకంలో దానికో ఎర్ర సిరాతో
లాభం అని నల్ల సిరాతో పుస్తకంలో.
రాత్రుల్లా నాకు వచ్చి చూపిస్తావ.
ఒక్కొక్కడివే మేలుకు ఉంటావు
బొమ్మల పుస్తకం లేవా;
మంటా జలపాతా.
వెనక్కొస్తే క్కొల్పుతున్న నా చెట్టు పచ్చు చిగురిస్తుందా ?
నేలమీద వర్షం చుక్కలు ?
సంగం మృదంగం.''
''—నాగాసాకి చలువ తీసి నాని నువ్వెళ్ళద్దు
నా దేహాన్ని కొల్లగొట్టి బందిపో యున్నయ్.
ఎట్లా ఉంచుకోటం ?
ఏదన్నా ఎక్కడన్నా అటువంటి దేహన్నా
ఎక్కడోక చోట, ఎక్కడైనా సరే,
మాటో దారమో తాళమో పెట్టో
పోకుండా
ఎట్లా ఉంచుకోటం
ఒకదాన్ని ?
అందం ముళ్ళా వెనక్కి, అందముళ్ళా అందేట్లుగా, ఆ
విరి ఆవిరై పోకుండా ఎట్లా ఉంచుకోటం ?
ఎవర్నన్నా ఉంచుకోటం ?
కాలం నీళ్ళల్లో మునిగిపోతున్న ఈ ముసరి ముదుసలి
నుదుటి నడుమ బొదరు ముడుతలు
నలిగిపోయిన బట్టల మడతలు
జడలో ఒడిలిపోయిన కరివేప ఆకు

చామంతీ దవనం మరువం,
లోతుగ తవ్వి పాతిపెట్టిన కళ్ళు
నవ్వుతూ వస్తున్న శిరోజాలు
ఒంగి ఒంగొంగి నేలమీద పాకుతూ నమాదు త్వేరుగా
మిణుగురు పురుగుల మురుగులలో
ఇట్లా అయితే నే నెట్లా ?
ఏడన్నా దాకుందా ఎటున్నా పోటానికి ?
ఈ చీకట్లో వెన్నెల్లో సౌందర్యానికి !''

''ఉంటుంది.
[illegible] వెన్నెల [illegible].
నువ్వు చావబోయేలోగా ఏడన్నా
దయ్యాని కొక చీటీ యిచ్చి [illegible]
రాసిస్తా నేవన్నా తియ్యటి [illegible].
[illegible] వాటికి [illegible],
మరీ ఆకలేసి [illegible]
[illegible]
రెండంటే రెండు,
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
''[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible] ?''

''ఉన్నా మన్నానుగాని గరికి పుట్టి గరికి పెరిగినట్టి [illegible]
ఎండు కొచ్చింది గని ఇంకా నేపుంటే కోళ్ళు కూస్తాయ్
కాకులు లేస్తాయ్ కొమ్మలోంచిళ్లల్లోంచి
శాంతి ఒక్కొక్క బొట్టూ నడుస్తోంది నేకువ కళ్లల్లోంచి.
కట్టేసిన కన్నీటి మేలి ముసుగు కుళాయిల్లోంచి

ని రా కా రు డు

అర్ధరాత్రి చీకటు, మధ్యాహ్నం మణిజ్వలితం
సాయంకాలం నిండా పక్షుల రెక్కలు
హృదయంలో లోతైన మూల నొక జలపాతం ఉంది,
ఎంతో ఎత్తుమీంచి హిందూదేశం నెత్తిమీంచి
నీకు నిద్ర వృద్ధాప్యంలా ముంచుకొచ్చినప్పుడు
పరి కి తాకుతూ రాంకీర్తనలు గొణుగుతున్నప్పుడు,
నన్ను తల్చుకొని నీ పుస్తకం లోపలో పల చదువుకో.
ప్రేమ పర్వతాల మీద కెట్లా ఎగిరిందీ
పడిపోయి కాళ్ళెట్లా విరగ్గొట్టుకుందీ
పెళ్ళాం మనుష్యుల పరుపులమీద ఎట్లా అష్టదిష్టంగా నిద్రోయింది
నక్షత్రాల గుంపులో కళ్ళెట్లా దాచుకొందో
ము—భా—షి
నిన్నన్నా లేకుండా [illegible] నెట్లా [illegible]దో తెల్సుకో.
తల్పులు తెర్చుకో
మూసేసిన వెన్నెల పరిక తేసిన [illegible],
నే వెళ్ళొస్తా గడేసుకో.
ఊపిరి తుంగన్న పట్టుకొని సముద్రంమీద నక్షత్రాలు పిలిచి
ఒంటిలో ఒకటి నా ఉంగరంలో పెట్టుకొని వెళ్తున్నా
ఒక్కాంలో ఉంగరాలున్న చెయ్యి ఆశీర్వదిస్తోంది
ఊపిరి ఊపిరి కౌగిలా తోడుల్లా
ఒడి అంచు పట్టి పిరలు దిగొస్తున్నవ్
వెన్నెల పంచె అంచులు చీకటి మొక్కుక్కుతోస్తుని.
విడిపోయిన పొమునాటి జడల వెడల్పాటి పూలు
ముసుకు ముసుకు పెంటోన్ని చేతుల్లో పడి నలుగుతోస్తుని
అందం మంచు పంపిస్తా కానీ ముందు నువ్వు ఓటి రాసంపు.
నువ్వుండిక నన్ను పంపు. ఉంటా మరి. ఉంటా. నువ్వుండిక.''

మొల్లకాల నిర్ణయ సమస్య



"ఆరుద్ర"

మొల్లకవయిత్రి ఏ కాలంనాటిది ? ఇది నేడొక కొత్త సమస్యగా పరిణమించింది. దీనిని పరిష్కరించడానికి ఎన్నెన్నో ఆధారాలు కావాలి. నేను సేకరించిన కొన్ని విషయాలను ఈ చర్చ సాగిస్తున్న పెద్దలముందు నివేదిస్తున్నాను.

తన రామాయణం పీఠికలో తాను కవిత్వమంటే ఎలా ఉండాలనుకొంటుందో వివరిస్తూ, మొల్ల ఒక పద్యాన్ని వ్రాసింది. అది:

> పరిపక్వ సన్నవస్త్రపుటచ్చు
>
> వాసిగ గందపు బూత తొడుతన్
>
> గొంజిగ గాననున్న
>
> పసి గుబ్బ చనుంగవ కీవి నొప్పగా
>
> మెలగను చెప్పుచోటఁ
>
> గడు లేటల మాటలఁ గ్రొత్త రీతులం
>
> బొలుపు వహింపకున్న మరి
>
> పొందగునే పటుహాది శబ్దముల్

ఈ పద్యం అల్లసాని పెద్దన్నగారి 'పూత మెరుంగులున్' అనే మాలికను జ్ఞాపకం చేస్తుంది. కనుక మొల్ల పెద్దనగారికి అర్వాచీనురాలని శ్రీ ఖండవల్లి లక్ష్మీరంజనంగారు వ్రాశారు. అయితే వాస్తవానికి దీనికీ పెద్దనగారి మాలికకూ అట్టే పోలికలులేవు. పంచతంత్రాన్ని వ్రాసిన బైచరాజు వేంకటనాథకవి ఇచ్చిన నిర్వచనానికి ఇది దగ్గరలో ఉంది. అతడి పద్యం:

> ఘనతర ఘూర్జరీ కుచయుగ క్రియ
>
> గూఢముగాక ద్రావిడీ
>
> స్తన గతిఁ దేటగాక యరచాటగు
>
> నాంధ్రవధూటి చొక్కపుం
>
> జనుఁగవఁ బోలి గూఢమును
>
> బాటు దనంబును గాకఁ యుండ వె
>
> ల్సిన యదిపో కవిత్వ మనిపించు
>
> నగించటుగాక యుండినన్

ఈ రెండు పద్యాలలోనూ కొన్ని పోలికలు ఉండడం వల్ల ఈ ఇద్దరి కావ్యాలలోనూ మరి కొన్ని పోలికలు ఉన్నాయేమో చూడాలి. మొల్ల దశరథుడిని వర్ణిస్తూ, ఈ క్రింది సీస పద్యం చెప్పింది:

> తన కీర్తి కర్పూర తతిచేత వాసించెఁ
>
> బటుతర బ్రహ్మాండ భాండమెల్లఁ
>
> దన శౌర్య దీప్తిచే నినబింబ మనయంబుఁ
>
> బగలెల్ల మాఁగుడు పడఁగఁజేసెఁ
>
> దన దాన విఖ్యాతి నను దినంబును నర్థి
>
> దారిద్ర్యములు వెళ్ళఁబాఱఁ దోలెఁ
>
> దననీతి మహిమచే జనలోక మంతయుఁ
>
> దగిలి సంతతమును బొగడఁ దనరె
>
> ఘనుఁ! డొనియాడ బాత్రమై పరఁగినట్టి
>
> వైరి నృపజాల మేఘ సమీరణుండు
>
> దిన కరాన్వయ పాథోధి వనజ వైరి
>
> నిరతి కౌశల్యయుఁ కరుండు దశరథుండు
>
> (1—20)

బైచరాజు వేంకటనాథుడు కూడా ఇటువంటి సీస పద్యాన్నే పంచ తంత్రంలో విరచించాడు. చూడండి:

> తన దాన గౌరవంబునఁ బుణ్యజన పరం
>
> పర చిరస్వాస్థ్య సంపద వహింపఁ
>
> దన మహోజ్వమము పెంపునఁ జక్రవాళా ప
>
> రోత్తర తిమిరంబు లుఱ్ఱు కుడుపఁ
>
> దన ఘనావన బలోద్యమమున సతిమిత్ర
>
> గోత్ర కుంజర జాతి కుతుక మందఁ
>
> దన మరుంగున దురంత ప్రతాప స్ఫూర్తి
>
> పావకోంబు నినుడును వణఁగియుండ
>
> సమధి కాదృతిఁ బూని విశ్వంభరుండు
>
> తప్ప కెన్నడు కన్నులఁ గప్పుకొనఁగ
>
> వాలు సుగదంబు యత్యంత పసు సమృద్ధి
>
> దనరుఁ బ్రియ దర్శనుండు సుదర్శనుండు
>
> (1—70)

ఇలాగే ఇంకో రెండు పద్యాలలో కూడా కొన్ని పోలికలు ఈ ఇద్దరి కావ్యాలలో గోచరిస్తాయి. మొల్ల రామాయణం లోని ఈ పద్యం చూడండి:

> విరహాతిశయమున వృద్ధి బొందఁగలేక
>
> విష ధరుండును గోర విషముఁ బూనె
>
> తాపంబు క్రొవ్వెంచి తరియింప నోపక
>
> పలు మాఱుగడగండ్లఁ బడియెఁ గరులు
>
> కందర్ప శర వృష్టి నందనోపక ఘృష్టి
>
> వన వాసమునఁ గ్రుస్సి వనరు నూపె
>
> దీపించి వలపావ నోపక కూర్మంబు
>
> కుక్షి లోపలఁ దలఁ గ్రుక్కి కొనియె
>
> కుంభినీ కాంత తమమీది కూర్మి విడిచి
>
> ప్రకట రాజన్య మస్తకా, భరణ ముకుట

మొల్లకాలనిర్ణయసమస్య

చారు మాణిక్య దీపిత చరణుండైన
దశరథాధీశు . భుజపీఠిఁ దగిలినంత
(1—23)

ఈ పై పద్యం వేంకటనాథుడి పద్యానికి ఎంత దగ్గరలో ఉన్నదీ గమనించండి:

అరిషడ్ధు మద వికారత మేను లెరుగని
కరటుల సఖ్యము గ్రాహ్యమనియుఁ
నుత్తమ విసము వాకునఁ దీపుఁ గల పాప
జాతితో నెయ్యంబు జరుగదనియు
గబ్బి పోటములఁ ద్రవ్వి కడుపు బోసికొనెడి
పందితోఁ బొందు నిర్బంధమనియు
నిశిత కంటక సహాయతఁ బెంపు పెరిగిన
కఠిన మూర్ఖుల చెల్మి కష్టమనియు
ధరణి కరిఫణి కిటిధరేశ్వరుల మోసె
దుగ్రమత్త మహా విశ్రాంతరంగ
నాడి గర్వేశ్వరునిఁ గరుణార్ద్ర హృదయు
విష్ణు సన్నిభు సమ్మర్త్య విభునిఁ జేరె
(1—73)

ఈ ఇద్దరూ ఒక ప్రాంతంవాళ్లే. మొల్ల నెల్లూరు మండలంలోని గోపవరం వాస్తవ్యురాలు. బైచరాజు వేంకటనాథుడు నెల్లూరువాడే. తన పంచతంత్రంలో 'విక్రమ సింహపుర నికటవట కాంతారంబున' అని శ్లేషించాడు. ఇతని కాలం ఇదమిద్ధంగా మనకు తెలుసు. క్రీ. శ. 1500—1570 ప్రాంతాల వాడని చాగంటి శేషయ్యగారు నిర్ణయించారు. వేంకటనాథుడు పంచతంత్రం విరచించిన తరువాత మొల్ల తన రామాయణం వ్రాసిందేమో! అయితే ఆమె పదహారవ శతాబ్ద కవయిత్రి అవుతుంది.

ఇంకే రామాయణంలోనూ కనబడక ఒక్క మొల్ల రామాయణంలోనే ఉన్న ఘట్టంకూడ ఒకటి కాల నిర్ణయానికి పనికొస్తుందేమో. తెలుగు దేశంలో ప్రచారంలోవున్న కొన్ని అవాల్మీకమైన కథలను మన కవులు తమ రామాయణాలలో చొప్పించారు. మొల్ల కూడా అలాగే చేసింది. ఈ క్రింది ఘట్టం చూడండి:

చనుచు రాఘవుండు స్వర్ణది యొడ్డున
గుహునిగాంచి యతనిఁ గుస్తరించి
తడయ కోడఁ బెట్టి దాటింపు మనవుడు
నట్ల చేయఁదలఁచి యాత్మలోన.

నుడిగొని రాము పాదములు
సోఁకిన ధూళి వహించి రాయి యే
ర్పడ నొక కాంత యయ్యెనట
పన్నుగ నీతని పాదరేణు వి
య్యెడ పడి నోడ నాఁతిది
యేమగునోయని సంశయాత్ముఁడై
కడిగెఁ గుహుండు రామ పద
కంజయుగంబు భయంబు పెంపునన్
(2—31, 32)

ఈ విషయం రంగనాథ రామాయణంలోగాని, భాస్కర రామాయణంలోగాని లేదు. పోనీ కూచిమంచి తిమ్మకవి విరచించిన అచ్చ తెనుగు రామాయణంలో సైతం లేదు. తిమ్మకవి కాలం క్రీ. శ. 1690—1760 అని చరిత్రకారులు చెప్తున్నారు.

గుహుడు కాళ్లు కడిగి శ్రీరాముడిని పడవ ఎక్కించుకొన్నట్టు మొల్ల కల్పించడానికి కారణం ఏమిటి? ఆమె కాలం నాటికి ఇటువంటి ఊహకి ప్రచారం ఎలా వచ్చింది. వసుచరిత్ర అవతారికలోని మొట్ట మొదటి పద్యంలో కూడా ఇటువంటి కల్పనే ఉంది.

శ్రీ భూపుత్రి వివాహ వేళ
నిజ మంజీ రాగ్ర రత్న స్ఫురి
తాభి వ్యక్త వరాంఘ్రి రేణు భవ
కన్యా శీలం యంచున్ మదిం
దాభావింప శుభక్రమా కేవచే
ద్భద్రత్నముం గప్పు నీ
తా భామావతి ప్రోవుతం
దిరుమలేంద్ర శ్రీ మహారాయనిన్.

ప్రతిభా శాలియైన రామరాజ భూషణుడు ప్రచారంలోనికి తెచ్చిన ఈ భ్రాంతి మదలంకారాన్ని చదివాక మొల్ల ఇంకో మెట్టు పైకి పోయి, గుహుడు కాళ్లు కడిగి రాముణ్ణి పడవ యెక్కించుకొన్నట్టు కల్పన చేసిందా? వసు చరిత్ర "క్రీ. శ. 1569—70 ప్రాంతమున పెనుగొండలో తిరుమల దేవరాయని పట్టాభిషేకానంతరమున రచితమైనది" అని నిడుదవోలు వేంకటరావుగారు నిర్ణయిస్తున్నారు.

మొత్తంమీద మొల్ల పదహారవ శతాబ్ది చివరి రోజుల లోనిది కావచ్చనిపిస్తోంది.

'ఆముక్తమాల్యద'
రచనాకాలము : కావ్యపరిమితి

★

కృష్ణశ్రీ

రాయలు తన తెనుగు కృతిని [illegible] విభాగములుచేసి నట్లున్నారి. [illegible] ప్రారంభమున [illegible] ప్రార్థన కలదు. [illegible]

కథమధ్య [illegible] మంగళాంతము [illegible] ఇట్లివి [illegible] విధముగా నుండవచ్చును కదా?

2 "స్వాభిప్రాయాం కృత్వా, స్వనామాం కృత్వా,
ఇష్టనామాం కృత్వా,
మంగలాం కృత్వా, ఆశంసాం కృత్వా."

[illegible] చిహ్నితమైన చారిత్రాత్మక సూచనలు [illegible] [illegible] పద్యము [illegible] మందును.

రాయలు యుద్ధభూమి [illegible] [illegible] పద్య [illegible] [illegible] పద్యము [illegible]

ఇది [illegible] [illegible] కావ్యము [illegible] [illegible]

మ॥ ఇది కర్ణాట ధరాధిప [illegible]
[illegible]
[illegible] ఆముక్తమా
[illegible] నాధ్యాయమై [illegible].

(ఆ. మా. I-89)

[illegible] ఉదయగిరి [illegible]

ఇది భూమండన [illegible]
[illegible] మా
[illegible] నా
[illegible].

(ఆ. మా. [illegible] 101)

రాయలు కొండవీటి [illegible]

ఇది పాత్ర ప్రమాదేశ్వర [illegible],
[illegible] కొండవలి [illegible]

[illegible] రోద్యద్యశః కృష్ణరాయః [illegible] సంజ్ఞా [illegible] ముక్త మా
[illegible] హ్యా [illegible] మహీం [illegible] ల్యగున్.
(ఆ. మా. III [illegible])

[illegible]

[illegible] ఇది [illegible] కేసరి [illegible]
[illegible] ప్పనూరి [illegible] స్తంభో [illegible] లోట్టం కితాం
[illegible] కృష్ణరాయ [illegible] సంజ్ఞా [illegible] తాముక్తమా
[illegible] హ్యా [illegible] మహీం [illegible] గున్.
(ఆ. మా. IV-289)

[illegible]

మ॥ ఇది [illegible] కృష్ణరాయ [illegible] కుంభి [illegible] వా
[illegible]
[illegible] కృష్ణరాయ మహీ [illegible] తాముక్తమా
[illegible] హ్యా [illegible] పద్యంబులన్.
(ఆ. మా. V-161)

[illegible]

మ॥ ఇది [illegible] ప్రథమంబి స్ఫుర
[illegible] హస్తి [illegible]
[illegible] కృష్ణరాయ మహీ [illegible] తాముక్తమా
[illegible] హ్యా [illegible] పద్యంబులన్,
(ఆ. మా. VI-69)

[illegible]

మ॥ ఇది [illegible] వరాభ [illegible]
[illegible] కృష్ణరాయ మహీ [illegible] తాముక్తమా
మా [illegible] సప్తమంబులు హృద్యంబైన పద్యంబులన్.
(ఆ. మా. VI 75)

[illegible]

[illegible] ప్రబంధము

శ్రీ కొమ్మనమంచి జోగయ్యశర్మ

[illegible]

[illegible]

[illegible]

నన్నయ :

శబ్దశాసనా ! ఒక్క సంశయము, నీవు
భారతామ్నాయ గుంఫన పండితుఁడవు,
ఆంధ్ర శబ్ద చింతామణి నటుకనీఁడ
యెన్ని నాళ్ళుఁ దాఁచితివయ్య చెపుమ !

నన్నెచోడుఁడు :

నన్నెచోడ కవీ, 'నమోనమః' మున్ను
దేశి కవితను దిగుమతి చేసినావు
సంతసము, కాని, ఫాలాక్షు నందవాని
కేమయా గంగవెఱ్ఱు లెత్తించినావు !

తిక్కన :

ఉభయ కవిమిత్ర మనుటమే విభుఁ డొకొండె
సోమయాజికి ? అను మాట సొంపులెల్ల
నిల్చి బిల్లిగాఁ గవితలో నప్పి వానిఁ
దెలిసికొండని మన దుంప తెంచినాఁడు.

ఎఱ్ఱన :

తిక్కయజ్వకు నదియేమి తిక్కొ చూచి
వదిలి వైచినాఁ డరణ్య పర్వశేష,
మదిగదా భాగ్యమన్న నెఱ్ఱన్నగారు !
దక్కె నొకచోటు మా కవిత్రయము నడుమ.

శ్రీనాథుఁడు :

ఎవరయా మీరు ! మూర్తీభవించియున్న
యాంధ్ర కవితనా ! పుంభావ మందికొన్న
శారదా మూర్తివా ! కవి సార్వభౌమ
స్వాగతము, ఒక్కమాట కోపమ్ము వలదు.

తెనుఁగాధీశుల ముత్తెపుంజ వికలన్ డీనార టంకాలలో
మునుకల్ వెట్టి, యశో విలాసముల తా ముల్లోకముల్ నించి, చం
దన కర్పూర హిమాంబు సంకుమద మందం జూచితే ! కానియేన్
దినవెచ్చమ్ముకు నేని దాఁచితివిగా దేమందు నీ నైఖరుల్.

ఆంధ్ర విలాసిని యరవాటు పైఁటలో
రత్నాంగుళీయ విభ్రమము చూపి
ద్రవిడ నితంబినీ స్తన మండలములపైఁ
గ్రొవ్వాఁడి నఖరేఖ కుదురు కొల్పి
కర్ణాట భామినీ కటక సంధానిత
మణిమేఖలముల నేర్పున సడల్చి
కాంచీపురీ వారకాంతా ధరోష్ఠంబు
విసి ధాతువర్ధమ్ము నిర్వహించి
యేలుకొంటివి శృంగార మేకథాటి
బాల్యసఖుఁడైన యువతి లిప్పయ్య సెట్టి
యెంతవాఁడుండ జవ్వాది యగరు సెంటు
నడిగితివి సెంటు భూమ్మైన నడుగవైతి.

పోతన :

ఖర్చు వెచ్చమ్ములకు చేత కాసు లేక
కాకియును వ్రాలదా యింటి గడపమీఁద,
ఘోర దారిద్ర్య దుఃఖాన కుమిలి కుమిలి,
యేగతి రచించె పోతన్న భాగవతము !

శ్రీకృష్ణదేవరాయలు :

రాయవేశ్యా భుజంగ, సంగ్రామపార్థ
తింత్రిణీ పల్లవములపై లిపి వుల్చె,
నవ శృంగార రస సుధాస్వాదనలకు
వెగటు గలిగించెనా రాజ విభవమంత !

పెద్దన :

ముసలితనమున నదియేమి ముచ్చటయ్యొ
తాతగారికి ! మను చరిత్రమ్మునందు
వ్రేలిబాఁడు ప్రవరుని పేరుచెప్పి
ఎంత ప్రేమకలాప మాడించినాఁడు !

తిమ్మన :

తిమ్మన్న గుణము ముక్కుం
దిమ్మన్నకుఁ గలదు సత్యలీలని యంఁకన్
అమ్మదన జనకు తలనే
క్రుమ్మినదట ! యేమి వ్రాంత కూడా గుడ్డా !

రామకృష్ణుఁడు :

రామలింగన్నగార ! రారండు, నిగమ
శర్మ అక్కయ్య చూడ ముచ్చటకు వచ్చి
పుట్టి నింటికో ముక్కర పోయెనంచు
నేడ్చుకొన్నది, దొరకెనా యిప్పుడైన !

రామరాజభూషణుఁడు :

కుట్టన తేలువై గిరికకున్ నృపరాజును గూర్చి తేనియల్
ఉట్టిపడంగఁ జెప్పితివి యొక్క ప్రబంధము, నాస్వదించి తా
లొట్టలు వైచె నాంధ్ర కవిలోకము, తేఁది నిన్ను కుట్టినా
బట్టుకవి ! యదేమి యది ! బావురుమంచని యేడ్చె నెందుకో!

అప్పకవి :

అప్పకవీ ! నీ వన్నది
తప్పునుమీ ! పాదజాండు లగఁడా కవితల్

చెప్పుము, వినెద సూతుఁడ
చెప్పెం బురాణములు శౌనకాదులకున్.

"రాజావళి" చరిత్ర కల్పనాకృతి కాదు

శ్రీ శ్రీనివాసపురం నరసింహాచార్యులు

ఈ విశాల భారతమందలి విస్మృత చారిత్రక విషయములు దెలిసికొను కుతూహలము గలవార నగుటచే 'రాజావళి' యను నపూర్వ పురాతన చారిత్రక గ్రంథముపలబ్ధమైనదని నాఫెన్ (NAFEN) వార్తా మూలమున దెలిసి వచ్చినట్లు అక్టోబరు 1963 భారతి సంచిక 'కళగూరగంప' శీర్షికలో ప్రకటింపబడిన విషయము నన్నాకర్షించినది. మరియు నా ప్రతివయందే నవంబరు మాసమున 'లేఖల శీర్షిక' క్రింద నున్న శ్రీ పొన్నాబోవ నాగలింగ రెడ్డియోగిగారి వ్రాతలను గూడ దిలకించుట మొన్ననే తటస్థించినది. వానియందీ 'రాజావళి' ని గూర్చి చెప్పబడినట్టి సంగతి నీ దిగువ సంగ్రహముగ నుదాహరించుట యుక్తమనుతమగా నుండెనని దలంచెదను—

''ఢిల్లీ రాజధానిగా పాండవజ్యేష్ఠుడైన యుధిష్ఠిర చక్రవర్తి మొదలు ఏది వేర్వేరు వంశములలోని రాజులు పలువురు దాదాపు ఐదువేల సంవత్సరముల పర్యంతము పరిపాలన సాగించిన చరిత్ర, వారి పరిపాలన, సంస్కరణాది విషయములను గూర్చిన వివరములీ గ్రంథమున వ్రాయబడి యున్నవనియు, దీనివలన ప్రాచీన భారతదేశ చరిత్రయందజ్ఞాతములుగా నుండి పోయిన యనేక విషయములు బహిర్గతములు కాగలవనియు, కాంగ్రీ భాషలో నున్న అపురూపమైన ఈ గ్రంథమును, కాంగ్రీ మాజీ రాజుగారైన శ్రీ శ్రీ బలదేవ్‌సింగుగారు సంపాదించిరనియు, నిది ఆచార్య శ్రీ యదునందనశాస్త్రి, ఆచార్య గౌరీశంకర్‌గార్లచే పరిష్కరింపబడి పంజాబు ప్రభుత్వపు హిందీ విభాగము వారిచే త్వరలో ప్రకటింపబడనున్నదనియు వ్రాయబడి యున్నది.

ప్రాచీన భారతదేశ చరిత్ర దెలియగోరువారి కిది ఎంతయు సంతసమును గూర్చు వార్త యయ్యును, ఏ తదుక్త్యుత్కృష్ట గ్రంథ మే కాలమున వ్రాయబడినదో, గ్రంథకర్త యొక్క నామమును దవిలి ఏ యక్షరములు పావన మైనవో దెలిసికొనుటకు వీలు గానందున ఇందుక నిరాశాజనకమైన గ్రంథము ప్రకటితమౌట ఎప్పుడా ? యనిపించుచున్నది. ఈ గ్రంథముపలన భారతదేశ చరిత్రలో మరుగువడిపోయిన విషయము లనేకములు ప్రకటితములు గావచ్చునని చరిత్రకారు లాశించుటయు సమంజసము. గ్రంథస్థములైన విషయములలో 'స్థాలీపులాక న్యాయము'గ ప్రదర్శించినవానిలో పాండవ వంశముతోని రాజులు ముప్పదిమంది హస్తినాపురము రాజధానిగా పాలనము సాగించినని సం. తి శ్రీమద్భాగవతము లోని చంద్రవంశపు రాజుల ఇతివృత్తములతో సరిపోలుట చేతను, ఆ నగరము రాజధానిగా పరిపాలించిన చివరి హిందూ వంశము పృథ్వీరాజుతో మొదలైనట్లు తెలుపుచుండుటవలనను, తర్వాతివారు ముస్లిములుగా పేర్కొనబడుటచేతను అందలి విషయములు సత్యసమ్మతములైనట్టి చరిత్రలుగా నుండగలవనియు చెప్ప నొప్పును. నేనీ విషయమున నింకను విపులీకరించి వ్రాయుట చరిత్ర సర్వజ్ఞ మగును గావున నద్దానిని వదిలి:

ఈ 'రాజావళి' గ్రంథము నితఃపూర్వ మెవ్వరును జూచి యుండలేదా ? ఇది ఇప్పుడే బయలుపడినదా ? యనెడి విషయములు పాఠకలోకమున పెల్లింగింపవలసియే ఈ వ్యాస మును వ్రాయనలసుకొంటిని. ఇది ప్రస్తుతాంశమునకు ప్రవేశము.

శ్రీ అక్షయకుమార్ మజుందార్ (ఎ.కె.) గారు క్రీ. శ. 1917 లో తాము వ్రాసి ప్రకటించిన హిందూ హిస్టరీ* అను గ్రంథములోని మొదటి అధ్యాయము 20 పుటలో 6 వ విషయముగా దీసికొనిన పునర్నిర్మాణాధారములు (Sources of Reconstruction) అను శీర్షిక క్రింద 1. ఐతిహ్యము, 2. పురాతత్త్వ శాస్త్రములు, 3. సమకాలీన చారిత్రక ప్రకరణములు, 4. పాశ్చాత్య వర్ణనలు, అను వానిని తమ యీ రచనమునకు మూలాధారములుగా గ్రహించి యుండిరి. వీనిలో మొదటిదగు ఐతిహ్య విభాగమును (Tradition)గూర్చి వ్రాయుచు వారు-1. వేద వేదాంగములు, 2. సంహితలు, 3. సంస్కృత కావ్యములు, 4. చారిత్రక గ్రంథములు, అను నాలు గంశముల నద్దాని కాధారములుగ దీసికొనిరి. ఇందులో నాల్గవది యగు చారిత్రక గ్రంథములు అను నంశమునందు :—(అ) కల్హణుని రాజతరంగిణి, (ఆ) హేమచంద్రుని కుమారపాల చరితము, (ఇ) భోమరాయసము, (ఈ) పృథ్వీరాజ రాయసము, (ఉ) రాజావళి (ఊ) దీపవంశ, మహావంశములు, (ఋ) జాతక కథలు, (ౠ) శత్రుంజయ మాహాత్మ్యము, (ౡ) పురాణములు, (ౡ) తంత్రములు, (ఎ) సామాన్య గ్రంథములు, అను వానిని ప్రమాణములుగ గైకొనినట్లు తెల్పియుండిరి.

అంతేకాక వారు తమ గ్రంథమునకు వ్రాసిన భూమికలో ఆ గ్రంథ రచనమునకు తనకు ముప్పది దీర్ఘ సంవత్సరముల కాలము పట్టిన దనియును నుల్లేఖించి యుండిరి. కనుక శ్రీ మజుందార్‌గారు మనలో సంచలనము గలిగించిన ఈ 'రాజావళి' యను గ్రంథమును ఇప్పటికి 76 సం. కు పూర్వమే చూచియుండిరని ధ్రువపడుచున్నది కదా ? తాము నీ గ్రంథము దుదాహరించిన గ్రంథకర్త నామమునను, అది నాదే భాషలో చూచినదియు, వారును తెలిపియుండలేదు. ఈ కారణమున ''రాజావళి' కి కర్త ఏనుకీర్తియో, ఆత

* ఈ గ్రంథ మిప్పుడు లభించుటలేదు.

డేనాటివాడో యను విషయములను గూర్చి మన కింతకంటెను విశేషముగ దెలిసికొన వీలులేదు.

ఇది నే నెరింగిన విషయము. ఇక [illegible] నుంచి "అత్రి మొదలుకొని (బహ్మక్షత్రుని వరకును గల రాజుల సంఖ్య చాల పరిమితముగా నున్నది." అని మన నాగలింగ శివయోగిగారి [illegible] కొంత [illegible], పౌరవ లోకము యొక్క [illegible] యుధిష్ఠిరుని వరకును గల [illegible] 4753 సంవత్సరము [illegible].

చంద్రవంశపు రాజులకు మూలపురుషుడు అత్రి మహర్షియను [illegible]. అతనే రాజ్యముతో [illegible] చెప్పబడి యుండలేదు. కనుక అత్రి [illegible] రాజుగా పేర్కొనజాలము. చంద్రవంశపు రాజుల [illegible] ముగ [illegible] మహాయశస్వి (శ్రీ). [illegible] ఇల. ఈ ఇలాదేవి వైవస్వత మనువునకు (శ్రద్ధాదేవి) యను ధర్మపత్నియందు జన్మించిన పదుగురు సంతానములోని జ్యేష్ఠపుత్రిక. ఇక్ష్వాకుకు సహోదరి యగుచున్నది. మనువు తన మరణానంతరము తన [illegible] రాజ్యమును, వివాదములకు తావు గలుగకుండ తన సంతానమునకు వేర్వేర విభాగించి యొసంగి యుండెను. అందు తన వంతునకు వచ్చిన గంగా యమునా నదుల మధ్య గల భూభాగమునకు ప్రతిష్ఠానపురము (నేటి అలహాబాదు) ను రాజధానిగా చేసుకొని ఈమె క్రీ. పూ. దాదాపు 2790—80 ప్రాంతమునందు సింహాసన మధిష్ఠించి [illegible] పూరుష వ్యాపారముల కనువుగా 'సుద్యుమ్న' నామమున ప్రజాపాలనము సేయుచుండెను. ఈమెయే ప్రప్రథమమున రాజ్య పీఠ మధిరోహించిన హైందవ యువతి.

సప్తర్షి [illegible] రెండవ వాడగు అత్రి మహర్షి పుత్రుడును ఆ కాలమున మంగోలియా దేశ భూభాగము నేలుచుండిన సోముడు లేక చంద్రుడను నతని కుమారుడగు బుధుడనువా డీ ఇలాదేవిని పరిణయ మయ్యెను. ఈ ఇరువురకు నుద్భవించినవాడే పురూరవుడు. అగుట నితనిని చంద్రవంశపు రాజులలో మూడవ వానిగా మనము పరిగణింప వచ్చును. కావున ఆయువు నాలవవా డగుచున్నాడు. ఐదవ యాతడు నహుషుడు. 6. యయాతి, 7 పూరుడు, 8. జనమేజయుడు, 9. ప్రాశుడు, 10. ప్రవీరుడు, 10. మనాశ్యుడు, 12. చారుపదుడు, 13. సుద్యువు, 14. బహుగతుడు, 15. సంయాతి. 16. అహంయాతి. 17. రౌద్రాశ్యుడు, 18 ఋతేపువు 19. రంతినారుడు, 20. సుమతి. 21 [illegible], 22 దుష్యంతుడు. 23. [illegible], ([illegible] పిలువబడినది) 24. [illegible], (ఇతడే భరద్వా[illegible]) 25. [illegible], 26. బృహత్క్షత్రుడు, 27. హస్తి (ఇతని పేరనే హస్తినాపురము నిర్మింపబడినది.) 28. అజమీఢుడు, 29. ఋక్షుడు, 30. సంవరణుడు, 31. కురుడు (ఇతని వలననే కురుక్షేత్రమని పిలువబడినది) 32. జహ్నువు, 33. సురథుడు, 34. విదూరథుడు, 35. సార్వభౌముడు, 36. జయత్సేనుడు, 37. [illegible], 38. అయుతాయువు, 39. అక్రోధనుడు. 40. దేవాతిథి, 41. ఋక్షుడు (2 వ) 42. దిలీపుడు, 43. ప్రతీపుడు, 44. శంతనుడు, 45. విచిత్రవీర్యుడు, 46. భీష్ముడు (రాజ ప్రతినిధి), 47. పాండురాజు, 48. ధృతరాష్ట్రుడు, 49. యుధిష్ఠిరుడు. ఇతని తర్వాతి వారినే పాండవ వంశమని [illegible]. వీరిని [illegible] 'రాజావళి' [illegible]. [illegible] రాజుల [illegible] ఇంత [illegible] 'రాజావళి' అని శ్రీ [illegible] భావము బోధపడుటలేదు.

రాజ్యమునకును, సింహాసనమునకును అవినాభావ సంబంధము గలదు. గాన, ధర్మ సింహాసనమును గూర్చి [illegible] విశ్వాసయోగ్యమైన సంగతులు కొన్నియుండ [illegible] "ఈ ధర్మ సింహాసనము ధర్మరాజాది యుధిష్ఠిరుల [illegible] పరీక్షిత్తులు [illegible], అతని తర్వాత [illegible] వరకు గల ఇరువదియైదవ మంది రాజు [illegible] తర్వాత కదంబ వంశీయులైన మయూర శర్మకును, [illegible] రాజు, దుర్గుర్తి రాజు, కదంబరాయలకును, [illegible] విక్రమార్కునకును, [illegible] భోజరాజునకును, [illegible] రాజు [illegible], వారి తర్వాత కృష్ణుని [illegible] ప్రసిద్ధుడగు [illegible] వంశములోని వారికిని, [illegible] రాజులకును, వారి యనంతరము హొయసళ చక్రవర్తులకును, ప్రాప్తమైనది. వీరి తర్వాత [illegible] ప్రథమపురుషు మాలయైన ఓరుగల్లు ప్రతాపరుద్ర రాయలకును, అటు పిమ్మట హొయసల [illegible] పిమ్మట, [illegible] రాయుల మూలముగా ఈ సింహాసనము [illegible] ప్రాప్తమైనది" అని శ్రీ మాధవ విద్యారణ్యులవారు విజయనగర సామ్రాజ్య స్థాపకుడైన హరిహరరాయల పట్టాభిషేక సందర్భమున నుడివినట్లు కొన్ని వ్రాతలు గలవు.

వివాదగ్రస్తములైన ఇటువంటి విషయము లెట్లయినా ఈ 'రాజావళి' మూలమున పరిష్కృతములు కావచ్చుననియు, అమూల్యమైన ఈ గ్రంథమును సంధానించిన ఆ మహా మనీషి ఎవ్వడో? అతడే కాలపువాడో! తొలుదొల్త నది ఏ భాషలో రచియింపబడినదో? ఎటువంటి [illegible] అప్రస్తుతములైన సంగతులను గూడ గొన్నింటి నిట వివరింపవలసి వచ్చినందులకు పాఠకులు [illegible] గావుతమని ప్రార్థించుచు, ఈ 'రాజావళి' ని గూర్చిన విశేషములు తెలిసినవారున్నచో పత్రికాముఖమున దానిని ప్రకటించిరేని నావంటి చారిత్రకప్రియులైన వారి యనేకుల సందేహనివృత్తికి దోహదపడుననియు, అంతియగాక యావద్భారతదేశవాసులకును మన సత్య చరిత్ర యిట్టిదని తెలిసికొనుటకు నుపకరింపగలదనియు తలంచుచు ఇంతటితో విరమించుచుంటిని.

చాళుక్య సింహవల్లభుని పిష్టపుర శాసనములు


[ఈ శాసనములనుగురించి శ్రీ యస్వీ జోగారావుగారు వ్రాసిన వ్యాసము 1963 డిసెంబరు "భారతి"లో ప్రచురితమైనది]

శాసనము నెం. 1


1-వ రేకు 2-వ ప్రక్క.



2-వ రేకు 1-వ ప్రక్క.



2-వ రేకు 2-వ ప్రక్క.



3-వ రేకు 1-వ ప్రక్క.




శాసనము నెం. 2

1-వ రేకు 2-వ ప్రక్క.



కలగూరగంప


2-వ రేకు 1-వ ప్రక్క.




2-వ రేకు 2-వ ప్రక్క.



3-వ రేకు 1-వ ప్రక్క.



రాజముద్రిక



సోవియట్ వ్యవసాయము



"పరిశీలక్"

రెండు కారణాలవల్ల, ఇప్పుడు రష్యాలో వ్యవసాయం స్థితిగతులను పర్యాలోకన చేయవలసిన అవసరం ఏర్పడుతున్నది. ఒకటి : అమెరికా నుంచి కొన్ని లక్షల టన్నుల గోధుమలను రష్యా కొనడం. రెండు : ఇక రెండేళ్లలో పూర్తి కానున్న రష్యా సప్తవర్ష ప్రణాళికను సవరించి, రసాయనిక పరిశ్రమల అభివృద్ధికి హెచ్చు మొత్తాలను కేటాయించడం. ఈ రెండు కారణాలకు అవినాభావ సంబంధం ఉంది. రష్యాలో వ్యవసాయోత్పత్తులు దేశావసరాలకు తగినంతగా లేవని, వ్యవసాయాభివృద్ధికి భారీ పద్ధతులను (large scale) కాక, సాంద్ర వ్యవసాయ (Intensive farming) పద్ధతులను అనుసరించదలుస్తున్నారని, ఈ అవినాభావ సంబంధం వెల్లడిస్తున్నది. రష్యాలో 46 సంవత్సరాలనాడు కమ్యూనిస్టు ప్రభుత్వం నెలకొన్నా, వ్యవసాయరంగంలో అపూర్వమైన పెక్కు మార్పులు జరిగినా, వ్యవసాయోత్పత్తులు మాత్రం దేశావసరాలకు తగినట్లుగా పెరగక పోవడం ఆశ్చర్యం కలిగిస్తున్నది. అందువల్లనే రష్యాలోని కమ్యూనిస్టు వ్యవసాయ పద్ధతులను గురించి సమగ్రంగా తెలుసుకొనవలసిన అవసరం ఏర్పడుతున్నది.

కమ్యూనిజంలో వ్యవసాయానికి సిద్ధాంతరీత్యా ప్రత్యేకమైన స్థానం ఉంది. (1) సిద్ధాంతం, (2) వ్యూహం, (3) కార్యాచరణ, రీత్యా వేర్వేరు దశలు ఉన్నాయి. వీటిని ముందుగా అవగాహనం చేసుకుంటేనే గాని కమ్యూనిస్టు వ్యవసాయ రీతులు సులభంగా అర్థంకావు. కమ్యూనిస్టు సిద్ధాంతం ప్రకారం సొంత ఆస్తి అనేది ఎవ్వరికీ ఉండకూడదు. ఉత్పత్తి సాధనాలన్నీ సమాజపరం కావాలి. అలా కాకపోతే [illegible] ఆస్తి ద్వారా దోపిడి పెరిగి, కేపిటలిజం పుట్టి, [illegible] చెంది, ఇంపీరియలిజానికి దారితీస్తుంది. సమాజంలో ద్వేషాలను పెంచుతుంది. కనుక ప్రయివేటు ఆస్తి, భూస్వాములు [illegible] ఎవరికీ ఉండకూడదు. అయితే ఈ సిద్ధాంతాన్ని అమలు జరిపేటప్పుడు, సిద్ధాంత ప్రాబల్యాన్ని [illegible] దింపడంలో "వ్యూహం" ఉండాలి. అదే వర్గ పోరాట పద్ధతి. [illegible] రైతులను [illegible] రైతుల మీదికి రెచ్చగొడుతూ, [illegible] భూస్వాములను హతమారుస్తూ, ధనిక రైతులను ముందుగా "[illegible]" చేయాలి. ఆ తర్వాత వారిని కూడా ఒక వర్గంగా తొలగించాలి. చివరకు రైతు—కూలి అనే వ్యత్యాసం లేకుండా అందరినీ శ్రామికులుగా చేయాలి. ఇదీ కమ్యూనిస్టు వ్యూహం సారాంశం. అయితే ఇది చేసిన తర్వాత వ్యవసాయాభివృద్ధిని సాధించడానికి కార్యక్రమం కావాలి. అది కూడా కమ్యూనిస్టు సిద్ధాంతాలకు అనువుగా ఉండాలి. అందువల్లనే కార్యాచరణ భాగమనేది ఇంతవరకు స్థిరమైన రూపాన్ని ఇప్పటికీ పొందలేక పోయింది. వ్యవసాయ రంగంలో కమ్యూనిస్టు విధానాలు విఫలమైనట్లు అనుభవంమీద ధ్రువపడింది.

కమ్యూనిస్టు విధానాలు విఫలమైనా, వ్యవసాయానికి సంబంధించిన ఒక సంగతి మాత్రం ప్రపంచానికి స్పష్టంగా తెలియవచ్చింది. వ్యవసాయాన్ని కేవలం ఉత్పత్తి పెంచే (ఫ్యాక్టరీ) దృష్టితో కాక, ఉత్పత్తి కొనసాగించే మానవుల (రైతుల) పోషక వ్యవస్థ అనే దృక్పథంతో చూడక పోవడం పెద్ద లోపమని కూడా అనుభవంమీద ధ్రువపడింది. రైతుకు—పొలానికి, రైతుకు—పశువులకు, రైతు కుటుంబానికి—వ్యవసాయ జీవితానికి అవినాభావ సంబంధం కలదని, పంటలు పండడం, పండక పోవడం అనే దానికి వాతావరణం, నీటి సదుపాయాలు, ఎరువులు వగైరాలు ఎంతగా అవసరమో రైతుకు—భూమికి మధ్య ఉన్న అనుబంధం కూడా [illegible] ప్రస్తుత కమ్యూనిస్టులు ఇప్పుడిప్పుడు గ్రహిస్తున్నారు. పోలెండు, యుగోస్లేవియా, హంగరీ వగైరా తూర్పు యూరోపు కమ్యూనిస్టు రాజ్యాలలో రైతులను కొత్త దృష్టితో చూస్తూ, సిద్ధాంత విరుద్ధమైన మార్గాలలో, తప్పనిసరి పరిస్థితులలో ప్రోత్సహిస్తున్నారు. సోవియట్ రష్యా రైతులకు కూడా ఇలాంటి అదృష్టం పట్టుతుందనే ఆశ కూడా కొందరికి ఉంది. అది ఎంతవరకు సాధ్యమనేది తెలుసుకోవాలంటే రష్యాలో వ్యవసాయ పరిణామాలను సమగ్రంగా పర్యాలోకన చేయడం తప్పనిసరి.

2

రష్యాలో వ్యవసాయ పరిణామాలు నాయకులనుబట్టి మారుతూ వచ్చాయి. లెనిన్, స్టాలిన్, క్రుశ్చేవ్‌ల యుగాలు లేదా వ్యవసాయ విధానాలు అనే విభాగం కింద విభజించి పరిశీలించడం సులభం.

లెనిన్ నాయకత్వాన వ్యవసాయ విధానంలో కమ్యూనిస్టు సిద్ధాంతం కంటె, వ్యూహం కీలకమైనదిగా ఉంది. 1917 లో రష్యా ప్రభుత్వాన్ని చేపట్టడానికిగాను, పెద్ద రైతులను, చిన్న రైతులను రెచ్చగొట్టి భూస్వాముల ఎస్టేట్లు స్వాధీనం చేసుకొనడానికి అనుమతి ఇచ్చాడు. 1917 నుంచి 1927 వరకు ఈ విధానం సాగింది. పదేళ్ల దృక్పథంలో, రక్తపాతం మధ్య జరిగిన ఈ వ్యవసాయ సంస్కరణల చరిత్రను, నాటి పరిస్థితులను సోవియట్ ఆర్థిక చరిత్రను సమగ్రంగా పర్యాలోకన చేసిన మారిస్ డాబ్ (సోవియట్ ఎకనామిక్ డెవలప్‌మెంట్ 2 వ అధ్యాయం 9 వ భాగంలో) ఇలా వివరించాడు :

"1917—18 లో జరిగిన భూ సంస్కరణలలో పెద్ద ఎస్టేట్లను విభజించడమే కాక రైతుల కమతాలన్

సోవియట్ వ్యవసాయము

అంతటా [illegible] సమిష్టి [illegible] వ్యవసాయం చేసుకొనే వారి సంఖ్యను పెంచారు. [illegible] వ్యవసాయోత్పత్తిలో మార్పు వచ్చింది. రైతులు [illegible] సాగు చేసే భూమి నూటికి 70 నుండి 96 [illegible] పెరిగింది. 1914 నాటికి 180—190 [illegible] కుటుంబాలు ఉంటే, 1928 నాటికి 250 [illegible] పైగా ఉన్నాయి. అప్పుడే గ్రామీణ జనాభా పెరిగింది. [illegible] సరాసరి కమతం విస్తీర్ణం తగ్గింది. [illegible] మూడింట రెండు వంతులు 27 [illegible] తాలుగా ఉండేవి. అలాంటివి 1920 నాటికి [illegible] రెండు వంతులు [illegible]. యుద్ధానికి [illegible] భూమితో మొత్తం వంతుగా 15—27 [illegible] ఉండేవి. అలాంటివి ఇప్పుడు [illegible] మధ్యమ తరగతి రైతులు పెరిగారు.

"[illegible] వ్యవసాయ పరికరాల [illegible] సమానత్వం దాదాపు [illegible]. రైతు [illegible] వంతుకు వ్యవసాయం చేసుకోవడానికి [illegible] వల్ల బాడుగకు తెచ్చుకున్న నాటితో [illegible]. 1929 లో రష్యా ప్రణాళికా [illegible] రైతులలో సగం వంతుగా ఉన్న [illegible] వ్యవసాయోత్పత్తి సాధనాలలో నూటికి 35—45 [illegible] కొని ఉన్నవని తెలిసింది. ఈ [illegible] 1917 లో భూసంస్కరణలు జరిగినా, కులక్ భూస్వాముల [illegible].

"గ్రామీణ ఆర్థిక వ్యవస్థ 1917 కు [illegible] తీరునే ఉండిపోయింది. వ్యవసాయ పద్ధతులు [illegible] సాగినవి. ఉత్పాదక శక్తి [illegible]. [illegible] రకంగా ఉన్న అభివృద్ధి చెందలేదు. [illegible] పరిశ్రమలు, పెరిగిపోతున్న బస్తీల జనాభా [illegible] సరిపోవడంలేదు. వ్యవసాయ పరికరాలను [illegible] పెంచుదామంటే, అందుకు పెట్టుబడి [illegible] మైంది. వ్యవసాయ పరికరాలు [illegible] రైతులు [illegible] సాధనాలు పెంచినా ప్రయోజనం లేకపోయింది. [illegible] (1920) రష్యా పారిశ్రామికాభివృద్ధి కూడా [illegible]. 1924—25 లో 5000 ట్రాక్టర్లను 1925—26 నాటికి 17,000 ట్రాక్టర్లను దిగుమతి [illegible]. [illegible] 1800 దేశంలోనే తయారు చేసుకోవ[illegible]. [illegible] ఆ పది సంవత్సరాలలోను సాలీనా 23000 ట్రాక్టర్ల [illegible] మతి చేసుకుంటూ, దేశంలో 10,000 ట్రాక్టర్లు తయారు చేస్తూ వచ్చారు. అయితే వాటిని [illegible] వాడుకున్నందున లభించిన ఫలితం [illegible] సమిష్టి క్షేత్రాలలో మాత్రమే వాటిని [illegible]. రైతులకు దిగుమతి చేసిన [illegible], [illegible] విగా సప్లయి చేయడానికి తగిన [illegible] దేశంలో అభివృద్ధి చెందలేదు. అది కూడా [illegible].

"సమానంగా భూములు పంచిన [illegible] కటి కలదని 1925 తర్వాత కాని [illegible] లేదు. అప్పటి పంటలు బాగా పండినవి. సాగులో ఉన్న భూమి విస్తీర్ణం కూడా హెచ్చింది. కాని, మార్కెట్టుకు [illegible] ధాన్యం సప్లయిలు (మార్కెటబుల్ సర్‌ప్లస్) పెరగలేదు. అందువల్ల ఆహారధాన్యాల ఎగుమతులను తగ్గించి, బస్తీలకు తిండిగింజలు సప్లయి చేయవలసిన అవసరం వచ్చింది. ఆ మేరకు భారీఎత్తున పరిశ్రమాభివృద్ధికి అవసరమైన యంత్రం దిగుమతి తగ్గించాలి. లేదా, బస్తీలకు తిండి [illegible] సప్లయిని అయినా [illegible] సమస్య ఏర్ప[illegible]. భూములన్నీ పంపకం జరిగినందున నూటికి 85 [illegible] ధాన్యోత్పత్తి పేద, మధ్యరకం రైతులవద్ద ఉండి [illegible]. దీనికి తోడు వారు [illegible] [illegible] ప్రారంభించారు. దానితో గ్రామాల [illegible] ధాన్యాలు [illegible] [illegible]. మార్కెట్టుకు సప్లయిలు [illegible] సమస్య ప్రధానమై పోయింది."

ఈ కాలంలోనే లెనిన్ "నెప్" అనే నూతన ఆర్థిక [illegible] అనుసరించారు. [illegible] ధాన్యం [illegible] జరి[illegible]. అంతేకాని, రైతులకు [illegible] భూములు [illegible] పోలేదు. కమతాల పునర్నిర్మాణం, పునర్వ్యవస్థీకరణకు [illegible]. ఇదంతా 1917 నుంచి 1927 వరకు కమ్యూనిస్టు ప్రభుత్వం ఆధ్వర్యాన రష్యాలో జరిగింది. [illegible] కూడా భూసంస్కరణలు అమలు జరిపిన ప్రజాస్వామిక దేశాలన్నింటిలోను వ్యవసాయ పరికరాల లోపం, [illegible] కొరత, మార్కెట్‌కు పంటల సప్లయిల తగ్గుదల, రైతుల నిత్య జీవితావసర వాడకాల పెరుగుదల అనే సమస్యలు [illegible]. అయితే వీటిని ఎలా పరిష్కరించవలసి దాని [illegible] కమ్యూనిజానికి—ప్రజాస్వామ్యానికి తేడా [illegible]. కమ్యూనిజానికి [illegible] నియంతృత్వం ముఖ్యం. ప్రజాస్వామ్యానికి [illegible] సంక్షేమం ప్రధానం. కమ్యూనిజానిది వర్గ [illegible]. ప్రజాస్వామ్యానిది సామాజిక [illegible]. అందువల్ల [illegible] పెంచినా, నిర్బంధ ధాన్యసేకరణ కొనసాగించినా, [illegible] చేసినా ప్రజాభిప్రాయం— ప్రజాభిమానం అనేవి ప్రజాస్వామ్యంలో పనిచేస్తుంది. కమ్యూనిజానికి దాని [illegible] లేదు. అందువల్లనే స్టాలిన్ హయాంలో హింసా [illegible], రక్తపాతంతో కూడిన రెండవ వ్యవసాయ విప్లవం రష్యాలో సంభవించింది. దీనిని రష్యా చరిత్రకారులే (ఎ హిస్టరీ ఆఫ్. యు. ఎస్. ఎస్. ఆర్. 3 వ వాల్యూమ్. 155 అధ్యాయం) ఇలా వర్ణించారు :—

"1927లో సోవియట్ జాతీయ ఆర్థిక వ్యవస్థను [illegible] అభివృద్ధి చేయడానికి (1) వ్యవసాయ క్షేత్రాలు [illegible] ఉండడం, (2) [illegible] వ్యవసాయం సాగుతూ ఉండడం అనేవి [illegible] తయారైనవి. [illegible] సప్లయి [illegible] ధాన్యాలు [illegible] మార్కెట్ [illegible] ధాన్యముల యుద్ధాత్పూర్వం కంటె [illegible]. వ్యవసాయ క్షేత్రాలు చిన్న చిన్న కమతాలుగా [illegible] మనేది 1918 లో ప్రారంభమైనా విప్లవం సాగుతున్నన్ని సంవత్సరాలూ ఇది కొనసాగుతూ వచ్చింది. ఈ చిన్న కమతాలు

పూర్తిగా స్వయంపోషకం కాలేకపోయినవి. 1927 నాటి ఆహారధాన్యాల ఉత్పత్తి 1913 నాటి ఉత్పత్తితో సమానంగా ఉన్నా యుద్ధాత్పూర్వం మార్కెట్‌లోకి వచ్చే ధాన్యాలలో మూడవ వంతు మాత్రమే సప్లయి అవుతున్నవి. విప్లవానికి పూర్వం భూస్వాములు 104 లక్షల టన్నుల ధాన్యాలు అమ్మితే, వారిని అదుపులో ఉంచే విధానాలను సోవియెట్ ప్రభుత్వం అనుసరించినప్పటికి 20 లక్షల టన్నులను మాత్రమే అమ్మజూపారు. 1927 నాటికి సమష్టి వ్యవసాయ క్షేత్రాలు, ప్రభుత్వ వ్యవసాయ కేంద్రాలు కలిసి దాదాపు 5 లక్షల టన్నుల ధాన్యాలను మాత్రమే మార్కెట్టుకు అందివ్వగలిగినవి. ఇలా ఆహారధాన్యాల సప్లయి అతి తీవ్రంగా ప్రభుత్వాన్ని ఎదుర్కొన్నది. ఈ సమస్యా పరిష్కారానికి గాను, వ్యవసాయంలో వెనుకబాటుతనాన్ని తొలగించి, యంత్రాలను సప్లయిచేసి, అది కూడా భూమిని సమష్టిగా సాగు చేసే ప్రాతిపదికపైనే సులభం కాగలదు. కనుకనే ఈ కొత్త మార్గాన్ని (సమష్టి వ్యవసాయ క్షేత్రాల మార్గాన్ని) స్టాలిన్ సూచించాడు.''

''ఇంకా రష్యా వ్యవసాయ వ్యవస్థను సోషలిస్టు పద్ధతిని పునర్వ్యవస్థీకరించడం కూడా క్లిష్ట సమస్యగా తయారైంది. 1929 నాటికి 2½ కోట్ల వ్యష్టి (రైతు) వ్యవసాయ క్షేత్రాలు ఉన్నాయి. అందులో నూటికి 35 బీదలవి. 60 మధ్యమ తరగతి రైతులవి. నాలుగైదు పెద్ద భూస్వాములవిగా ఉన్నాయి. 1929 వరకు సోవియెట్ ప్రభుత్వం భూస్వాములను అదుపులో ఉంచే విధానాలను అనుసరించింది. వారిపై హెచ్చు పన్నులు విధించింది. నిర్ణీతమైన ధరలకు వారి ధాన్యాలు నిర్బంధంగా అమ్మేటట్లు చేసింది. భూములను కౌలుకు ఇవ్వడాన్ని శాసనరీత్యా కట్టుదిట్టం చేసింది. 1929 సంవత్సరాంతానికి సమష్టి వ్యవసాయ క్షేత్రాలు, ప్రభుత్వ వ్యవసాయ క్షేత్రాల సంఖ్య పెరగడంతో ఈ విధానా లన్నింటికి స్వస్తిచెప్పి భూస్వాములను ఒక వర్గంగా సమూలంగా నిర్మూలించే విధానాలను అనుసరించింది. 1918 లో పరిశ్రమలలో కేపిటలిస్టుల హక్కులను తొలగించినట్టుగానే ఈ భూస్వాముల హక్కులను కూడా 1929 లో తొలగించింది. భూస్వాముల ఉత్పత్తి సాధనలను ప్రభుత్వానికి కాక, సమష్టి వ్యవసాయ క్షేత్రాల పరం చేశారు. 1933 నాటికి అంటే తొలి పంచవర్ష ప్రణాళిక గడువు చివరకు ఈ కార్యక్రమం పూర్తిచేయాలని తలంచబడింది. కాని, 1930 మే నాటికే ప్రధానమైన ప్రాంతాలలో సమష్టి వ్యవసాయ క్షేత్రాలు ఏర్పాటుచేయడం నూటికి 40—50 వంతుల వరకు పూర్తి చేశారు. ఈ సందర్భంలోనే ''విజయ అహంకారం'' తగదని, తొందరపడడం మంచిదికాదని పార్టీ కార్యకర్తలను స్టాలిన్ హెచ్చరించాడు. 1930—33 మధ్య సమష్టి వ్యవసాయ క్షేత్రాలనుంచి మార్కెట్‌కు అందుబాటు కాగల ధాన్యాదులు 40 రెట్లు పెరిగినవి.''

ఈవిధంగా లెనిన్ కాలంలో రైతు లందరికీ సమానంగా పంచిపెట్టిన, అందుబాటులో ఉన్న భూములను పది సంవత్సరాలకే స్టాలిన్ హయాంలో లాక్కున్నారు. బలవంతాన సమష్టి వ్యవసాయ క్షేత్రాలను నెలకొల్పారు. రైతుల వ్యక్తిగతమైన కవతాలు పోయినవి. వ్యవసాయ కూలీల హోదాలో సమష్టి క్షేత్రాలలో పనిచేయవలసి వచ్చింది. కమ్యూనిస్టు సిద్ధాంతం ఆచరణలో అమలు జరిగినది. ఆహారధాన్యాలు హెచ్చుగా మార్కెట్టుకు సప్లయి అయినవి. వ్యవసాయ రంగంలో సోషలిస్టు పునర్నిర్మాణం జరిగింది.. కాని—

''50 లక్షల మంది ధనిక రైతులు, కులక్ భూస్వాములపై దారుణంగా పోరాటాన్ని సాగించి సమిష్టి వ్యవసాయ క్షేత్రాలను స్థాపించారు. అయితే దీనిని రైతులు ప్రతిఘటించారు. పంటలను నాశనం చేశారు. పశువులను చంపివేశారు. 1929—33 మధ్య రష్యాలో పశు గణాలు సగానికి సగం తగ్గిపోయినవి. అనేక లక్షలమంది ఆకలితో మరణించారు. ఈ కాలంలోనే జనన మరణాల లెక్కలను ప్రభుత్వం ప్రకటించలేదు. లక్షలమంది కులక్ భూస్వాములు నిర్బంధ కార్మిక శిబిరాలకు పంపించబడ్డారు. 1935 నాటికి దాదాపు వ్యవసాయరంగ మంతటిలోను సమష్టి పద్ధతి ప్రవేశపెట్టారు. రైతుల ప్రతిఘటన ఫలితంగా ప్రతి రైతు తన స్వంతానికి ఎక రంబాతిక భూమితోపాటు కొన్ని పశువులను కూడా సొంతంగా ఉంచుకొనే సౌకర్యాన్ని అప్పటికి పొందాడు.'' (ది కమ్యూనిస్ట్ కాన్‌స్పిరసీ—స్టిఫెన్‌కింగ్ హాల్ - పేజీ 156.)

''1913 నాటికి జారిస్టు రష్యాలో ఆరు కోట్ల పశువులు ఉండేవి. యుద్ధం, విప్లవం, అంతర్యుద్ధం, కరువు కాటకాల అనంతరం కూడా 1928 నాటికి వాటి సంఖ్య ఏడు కోట్లకు పెరిగింది. ఇవన్నీ రైతుల కింద ఉన్న పశుగణాలే. రైతు వ్యసాయానికి తోడ్పడుతున్నవే. ఆ తర్వాత సమష్టి వ్యవసాయ క్షేత్రాలు ప్రారంభమైనాయి. 1932 నాటికి తెలిసిన అంకెలనుబట్టి పశువుల సంఖ్య 410 లక్షలకు తగ్గింది. అదే కాలంలో పందుల సంఖ్య 260 లక్షల నుంచి 120 లక్షలకు, గొర్రెలు, మేకలు సంఖ్య 147 లక్షల నుంచి 52 లక్షలకు, గుర్రాల సంఖ్య 33 లక్షల నుంచి 20 లక్షలకు తగ్గింది. ఈవిధంగా వచ్చిన పశువుల నష్టాన్ని 1941 నాటికి గాని రష్యా భర్తీ చేసుకొనలేదు. సమష్టి వ్యవసాయ క్షేత్రాల స్థాపనకు ఎదురుతిరిగిన భూస్వాములు తమ పశువులను చంపివేసుకున్న పరిణామం ఇది.'' (ఎడ్వర్డ్స్ క్రాంక్ షా. 1955 బి. బి. సి. ప్రసంగం.)

ఈవిధంగా సమష్టి వ్యవసాయ క్షేత్రాలను స్థాపించినా, రైతులను ఒక వర్గంగా నిర్మూలించినా, సోవియెట్ రష్యాను తిరిగి కొత్త సమస్యలు ఎదుర్కొన్నాయి. అందులో పశుగణాభి వృద్ధి అనేది ముందు కానవచ్చింది. ఆ తర్వాత వ్యవసాయ పంటల సప్లయి సమస్య కూడా ఏర్పడింది. నాలుగు పంచవర్ష ప్రణాళికల ద్వారా 20 సంవత్సరాలు కృషి చేసినా, స్టాలిన్ హయాంలో జరిగిన వ్యవసాయ విప్లవంలో సంభవించిన నష్టం భర్తీ కాలేదు. 1953 వేసవి కాలంలో శ్రీ

సోవియట్ వ్యవసాయము

క్రుశ్చేవ్ చేసిన క్రింది ప్రకటన దీనిని ధృవపరుస్తూ ఉంది :

"దేశంలో ఆవుల సంఖ్య యుద్ధాత్పూర్వం కంటె 35 లక్షలు తక్కువగా ఉంది. 1928 తో పోల్చి చూస్తే (సమష్టి వ్యవసాయ క్షేత్రాల స్థాపనకు పూర్వ దశ) 89 లక్షలు తక్కువగా ఉంది. ఆనాడు 332 లక్షల గోవులు ఉంటే ఈనాడు 243 లక్షల గోవు లున్నాయి."

సమష్టి వ్యవసాయ క్షేత్రాలను నెలకొల్పడంలో సంభవించిన ఇలాంటి నష్టాలకు తోడు ద్వితీయ ప్రపంచ యుద్ధంవల్ల కూడా పెద్ద కష్టాలు నష్టాలు రష్యాకు సంభవించాయి. యుద్ధానంతరం వ్యవసాయరంగం పరిస్థితులను చక్కబరచడానికి ఐదేళ్లు పట్టింది. 1950 నుంచి శ్రీ క్రుశ్చేవ్ వ్యవసాయరంగంలో ముందుకు వచ్చాడు. అప్పటి నుంచి రష్యా వ్యవసాయంలో మూడవ విప్లవం ప్రారంభమైంది. ఇదికూడా వ్యవసాయ పదార్థాల సప్లయికి సంబంధించినదిగా ఉండడం గమనార్హం.

రష్యాలో కమ్యూనిస్టు సిద్ధాంతాలకు అనువుగా పంచవర్ష ప్రణాళికల ప్రకారం పారిశ్రామికాభివృద్ధి జరిగింది. బస్తీలలో నివసించేవారి సంఖ్య హెచ్చింది. వీరందరికీ పుష్టికరమైన ఆహారం సప్లయి చేయడం అనేది ద్వితీయ ప్రపంచ యుద్ధానంతరం రష్యాలో కీలక సమస్య అయింది. పొలాల నుంచి—పల్లెల నుంచి ఆహారధాన్యాలు, పాలు, మాంసం, గుడ్లు పట్టణాలకు పుష్కలంగా సప్లయి చేయించడం ప్రధాన సమస్య అయింది. ఈ సమస్యా పరిష్కారానికి సంబంధించిన విధానాలలోనే స్టాలిన్ అనంతరం రష్యా కమ్యూనిస్టు నాయకులు అంతర్గతంగా వివాదాలు పడ్డారు. స్టాలిన్ విధానాలను సవరించాలనే నిర్ణయానికి వచ్చారు. తద్వారానే కమ్యూనిస్టు రష్యా అధినేత కాగలిగాడు, యుక్రేన్ రైతుబిడ్డ శ్రీ నికితా క్రుశ్చేవ్.

శ్రీ క్రుశ్చేవ్ అనుసరిస్తున్న విధానాలను, సోవియెట్ రష్యా తాజా వ్యవసాయ పరిణామాలను తెలుసుకోవాలంటే, నేటి రష్యా వ్యవసాయిక వ్యవస్థ చరిత్ర కూడా స్థూలంగా అయినా తెలుసుకొనడం అవసరం. ఆ వివరాలు తెలియనప్పుడు కమ్యూనిస్టు వ్యవసాయ విధానాలు అర్థంకావు. రైతులకు కమ్యూనిజం బిగించే ఉక్కుచక్రటం ఆకళింపు కాదు.

3

రైతుల వ్యక్తిగత కమతాలను రద్దుచేస్తూ రష్యాలో నిర్మించిన సోషలిస్టు వ్యవసాయ వ్యవస్థలో రెండు ప్రధాన విభాగాలు ఉన్నాయి. ఒకటి : సమష్టి క్షేత్రాలు (కోల్ఖోజ్). రెండు : ప్రభుత్వ క్షేత్రాలు (సోవకోజ్). వీటి నిర్మాణం కూడా అంచెల వారీగా జరిగింది. సమష్టి క్షేత్రాల స్థాపనలో మూడు దశలు ఉన్నాయి. కమ్యూనులు, ఆర్టెల్, టోజ్ కమ్యూనులలో భూములను మాత్రమే కాక, ఉత్పత్తి సాధనాలను, శ్రామిక శక్తిని కూడా సమాజం పరం చేశారు. సోషలిజంలో ఇది అత్యున్నత దశ. ఇందులో ప్రయివేటు ఆస్తి అనేది ఏ రూపంలోనూ ఉండదు. ఆర్టెల్ అనేది కమ్యూన్ కంటె విభిన్నమైనది. దీనికింద భూ వసతులు సమాజ పరం చేసినా, దీనిలో పనిచేసే రైతులకు ప్రయివేటుగా గృహ కమతం అనేది యిస్తారు. రైతు సొంత కమతంతోపాటు ఆర్టెల్‌లో కూడా పని చేయవలసి ఉంటుంది. అదే ప్రధానమైన బాధ్యత కూడా. నివాస స్థలం, కుటుంబ సామానులు అనే వానిలో వ్యక్తిగతమైన ఆస్తి హక్కులు ఉంటాయి. ఇదొక రకమైన సహకార వ్యవసాయం వంటిది. ఇక టోజ్‌లో ఉత్పత్తి సాధనాలను సమాజపరం చేయరు. కాని సమష్టిగా పనులు చేయడం తప్పనిసరి..

సోవియెట్ ప్రభుత్వం తొలి రోజుల్లో ముందుగా కమ్యూన్‌లను ప్రోత్సహించారు. కాని అదొక ప్రజోద్యమంగా సాగించలేదు. ఆ తర్వాత టోజ్‌లను కూడా ప్రోత్సాహపరచారు. క్రమక్రమంగా ఈ కమ్యూన్‌లు, టోజ్‌లు విలీనమైపోయి, చివరకు ఆర్టెల్స్‌కు దగ్గర అయినాయి. 1929 నాటికి టోజ్‌లు నూటికి 70.2 గాను, ఆర్టెల్సు 33.6 గాను, కమ్యూనులు 6.2 గాను ఉన్నాయి. 1930 లో టోజ్‌ను పూర్తిగా కాదని, ఆర్టెల్ ప్రధానమైన వ్యవసాయ సంఘం అని రష్యా కమ్యూనిస్టుపార్టీ తీర్మానించింది. 1932 నాటికి ఇవి నూటికి 95.9 అయినాయి. 1934 నాటికి ఈ విధానం తిరిగి మారిపోయింది. కమ్యూన్ అనేది భవిష్యత్తుకు సంబంధించిన ఉత్తమ వ్యావసాయిక వ్యవస్థ అని, ఆర్టెల్ మాత్రమే ప్రస్తుతానికి ప్రధానమైనదని స్టాలిన్ ప్రకటించాడు. ఈ ఆర్టెల్స్ చివరకు కోల్ఖోజ్‌లు అయినాయి. 1934 జూన్‌లో ప్రభుత్వం జారీచేసిన ఉత్తర్వు ప్రకారం ప్రతి కోల్ఖోజ్ రైతు ఒక ఆవు, కొన్ని పందులు, మేకలు, కోళ్ళు, స్వంత ఆస్థిగా ఉంచుకొనడానికి వీలుపడింది. ఈవిధంగా (కోల్ఖోజ్‌లు) సమష్టి వ్యవసాయ క్షేత్రాలు ఏర్పడ్డాయి. రైతులు ఆస్తి హక్కు, భూమి హక్కు, సొంత కమతం లేని వ్యవసాయకూలీలు అయినారు.

సోవకోజ్ (ప్రభుత్వ క్షేత్రం) అనేది రష్యాలో అంతర్యుద్ధ కాలంలో ఏర్పడింది. భూస్వాములను నిర్మూలించి, వారి ఎస్టేట్లలో (వేలకొలది ఎకరాలలో) ప్రభుత్వ క్షేత్రాలను ఏర్పాటు చేశారు. సమష్టి వ్యవసాయానికి నమూనా కేంద్రాలుగాను, శాస్త్రీయ పద్ధతుల అనుసరణకు మార్గదర్శకంగాను, గ్రామాలలో ప్రభుత్వ "కార్మికుల" నాయకత్వం ఏర్పడడానికి, ప్రభుత్వానికి అవసరమైన వ్యవసాయపు సప్లయిలు సరాసరిని పొందడానికి వీనిని ఉద్దేశించారు. సుమారు పది సంవత్సరాల వరకు ఇవి ఆశించిన విధంగా పని చేయలేదు. వీనిలో రకరకాల మార్పులు చేశారు. కమతాల విస్తీర్ణం తగ్గించారు. పంటల రకాలు, పద్ధతులు మార్చారు. పశుగణాలను సమకూర్చడంలో కూడా మార్పులు చేశారు. అయినా లాభం లేకపోయింది. చివరకు ప్రభుత్వ క్షేత్రాలలోని భూములను సమష్టి క్షేత్రాలకు ఇవ్వడం సాగించారు. 1938 నాటికి ఈ మార్పులు పెద్దగా జరిగాయి. 1938 లో సగటున ప్రతి ప్రభుత్వ క్షేత్రంలోను 3130 హెక్టరుల పొలం, 330 మంది వ్యవసాయికులు ఉంటూ వచ్చారు. ఈ క్షేత్రాల

1932 లో 4337 ఉండగా 1938 లో 3961 మాత్రమే ఉన్నాయి. క్రమంగా ఇవి వ్యవసాయ పరిశోధన క్షేత్రాలు, నమూనా క్షేత్రాలుగా మారిపోయాయి.

ఇక ఈ సమిష్టి క్షేత్రాల (సోవకోజ్) వ్యత్యాసాలు నాలుగు ఉన్నాయి. (1) సోవకోజ్‌ల నిర్వహణలో ప్రభుత్వానిది తుది నిర్ణయంగా ఉంటుంది. నియామకాలు, ఏర్పాట్లు ప్రభుత్వ ఆదేశం ప్రకారం జరుగుతాయి. కాని కోల్కోజ్‌లో సభ్యులనుంచి ఎన్నికైన కార్యనిర్వాహకవర్గం ద్వారా జరుగుతాయి. కోల్కోజ్‌ల నియామకాలు, కార్యక్రమాలు ఎన్నికైన ప్రతినిధుల ద్వారా సాగుతాయి. (2) సోవకోజ్‌ను ప్రభుత్వం ఎక్కడైనా సరసరిని నెలకొల్పవచ్చు. కాని, కోల్కోజ్ అలా కాదు. రైతులు "స్వచ్ఛందంగా" సహకార పద్ధతిని కోల్కోజ్ ఏర్పరచుకుంటారు. (3) సోవకోజ్ బడ్జెట్లులు ప్రభుత్వం నిర్ణయిస్తుంది. కోల్కోజ్‌లకు అలా కాదు. కొంతవరకు స్వయం నిర్ణయాధికారం, పరిమితమైన స్వేచ్ఛ ఉంటుంది. (4) సోవకోజ్‌లో పని చేసేవారు, నివసించే ఇల్లు, ఇతర గృహాలతో చేర్చి 1.25 ఎకరాల స్థలాన్ని కలిగిఉండవచ్చు. కోల్కోజ్‌లోని వారు ఇల్లు, గొడ్లు, పాకలు కాక 2.5 ఎకరాలను ప్రయివేటు తోటగా కలిగి ఉండవచ్చు. ఈ వసతులు ప్రభుత్వ నిర్ణయాల ప్రకారం మారుతూ ఉంటాయి. ఈ వసతులు కలిగిఉండడంలో కూడా వ్యత్యాసం ఉంది. కోల్కోజ్ రైతు తన తోటలో మిగులు పంటలు పండించి బయట అమ్ముకోవచ్చు. సోవకోజ్ రైతుకు అలాంటి స్వేచ్ఛ ఉండదు.

ఈ రెండు రకాల వ్యవసాయ క్షేత్రాలలోను ఆస్తుల విభజన, ఆదాయం పంపిణీ, సాంఘిక హోదాలలో కూడా తేడాలు ఉన్నాయి. సోవకోజ్‌లో ఉత్పత్తి సాధనాలు, పంటలు కూడా ప్రభుత్వానివే. కోల్కోజ్‌లో అది ఉమ్మడి ఆస్తి. సోవకోజ్‌లో చేసిన నిర్ణీతమైన పనికి, దాని నాణ్యాన్ని బట్టి స్థిరమైన కూలి రేట్లు ఇస్తారు. కనుకనే సోవకోజ్‌లలో పని చేసేవారు సాంఘికంగా వ్యవసాయ కూలీలు. కోల్కోజ్‌లలో స్థితి ఇది కాదు. ప్రతి రైతుకు చేయవలసిన "శ్రామిక దినాలు" అని ఉంటాయి. కోల్కోజ్‌లో వచ్చిన ఆదాయంలో ఖర్చులు పోగా మిగిలిన సొమ్మును, చేసిన శ్రామిక దినాల పనిని బట్టి రైతులకు రాబడి వస్తుంది. కనుక సాంఘికంగా వారు వ్యవసాయ కూలీల కంటె హెచ్చు హోదా కలవారు.

వ్యవసాయ క్షేత్రాల తర్వాత వ్యవసాయ పరికరాలు, పన్నుల పద్ధతులను గురించి కూడా తెలుసుకోవడం అవసరం. వ్యవసాయ పరికరాలలో ముఖ్యమైనవి యంత్రాలు, ట్రాక్టర్ల వాని స్టేషనులు. వీనిని "యంటీస్" అంటారు. (మెషిన్—ట్రాక్టర్—స్టేషన్స్ అనే ఇంగ్లీషు పదం సంక్షిప్తరూపం.) ఇవి సోవియట్ వ్యవసాయంలో కీలకపాత్రను నిర్వహిస్తాయి. ఒక్కొక్క జిల్లాకు పరిస్థితినిబట్టి ఇవి రెండు మూడు స్టేషనులు ఉంటాయి. ఒక్కొక్క స్టేషనులను అవసరాన్ని బట్టి 50 వరకు ట్రాక్టర్లు, వానితో ఉపయోగించడానికి వీలైన ఇతరత్రా యంత్రాలు, విత్తడానికి, కోతకు, నూర్పులు వగైరాలకు ఉంటాయి. ఈ స్టేషనులకు వ్యవసాయశాఖ నియమించే ఒక డైరెక్టరు, ఒక రాజకీయ డైరెక్టరు, ఒక వ్యవసాయ నిపుణుడు, ఒక సీనియర్ మెకానిక్, నలుగురు ట్రావెలింగ్ మెకానిక్‌లు, ఒక అకౌంటెంటు, పెక్కుమంది గుమాస్తాలు, పదిమంది వరకు జిల్లా వ్యవసాయ అధికారులు, పెక్కుమంది ట్రాక్టరు డ్రయివర్లు, స్టోర్సు మేనేజరు, యంత్రాల డిపో మేనేజరు, గరాజీ కాపలాదారు వగైరా సిబ్బంది ఉంటుంది. వీ రందరికీ నిర్ణీతమైన జీతాలు ఉంటాయి. గ్రామాలలోని రైతుల బిడ్డలు శిక్షణపొంది ఈ ఉద్యోగాలు పొందవచ్చు. ఈ స్టేషనులలోనివారు బ్రిగేడ్ల పద్ధతిని పని చేస్తారు. ఒక్కొక్క బ్రిగేడుకు మూడు నాలుగు ట్రాక్టర్లు ఉంటాయి. క్షేత్రం విస్తీర్ణాన్నిబట్టి ఒకటి రెండు క్షేత్రాల పని వీనికి అప్పగిస్తారు. ఇలా పనిచేసిన కాలానికి కంట్రాక్టు రేటు ప్రకారం వ్యవసాయ క్షేత్రం వారు సొమ్ము చెల్లిస్తారు. ఆవిధంగా ఈ "యంటీస్" పోషణ వ్యవసాయ క్షేత్రాల ద్వారా జరుగుతుంది.

మూడు దశాబ్దాలుగా పనిచేస్తున్న ఈ "యంటీస్" చరిత్రకు కమ్యూనిజంలో రాజకీయ ప్రాధాన్యం ఉంది. సమిష్టి వ్యవసాయ క్షేత్రాలను, గ్రామాలను కంట్రోలు చేయడానికి ఆదిలో వీనిని ఉద్దేశించారు. ఉద్యోగాలు వగైరాలు పొందడంలో గ్రామీణులను ఇది ఆకర్షిస్తుంది. చేసిన పనికి వ్యవసాయ క్షేత్రాలనుంచి హెచ్చు కంట్రాక్టు రేట్లు పొందుతుంది. అంటే మానసికంగాను, ఆర్థికంగాను రైతాంగాన్ని ఇవి కట్టుడి చేయగలవన్నమాట. ఇక సమిష్టి క్షేత్రాల స్థాపనకు వ్యతిరేకించిన రైతులు తమ పశువులను వధించడం ద్వారా తెచ్చిన నష్టాన్ని భర్తీ చేయడానికి కూడా యంత్రాలను కమ్యూనిస్టులు ఉద్దేశించారు. అసలు పశుబలం వ్యవసాయానికి అనవసరం అనిపించారు. ఆధునిక వ్యవసాయానికి యంత్రబలం తప్పనిసరి చేశారు. మాంసంగా వినియోగించుకొనడానికి, ప్రయివేటు తోట కమతాలలో పనిచేయించుకొనడానికి మాత్రమే పశుబలాన్ని పరిమితం చేశారు. పొలాలలో విత్తనాలు జల్లడం, కోత కోయడం, దున్నడం అనే దానిలో కూడా మనిషికంటె యంత్రం ముఖ్యమని నిరూపించారు. కంబైనులు, హార్వెస్టర్లు వంటి భారీ యంత్రాలను ప్రవేశ పెట్టారు. రైతు శ్రమ, రైతు చొరవ, రైతు తెలివి తేటలు అనేవి అనవసరమని కళ్లముందు చూపారు. విశాలమైన వ్యవసాయక్షేత్రాలు—బ్రహ్మాండమైన యంత్రాల విరాట్ స్వరూపం ముందు రైతు అనామకుడై పోయాడు. కమ్యూనిస్టు సిద్ధాంతం అతనిని అలా చేసింది.

అయినా రైతు చేయవలసిన పనులు కొన్ని వ్యవసాయంలో ఉన్నాయి. అందుకోసం రైతును భూమి హక్కుగల వ్యవసాయదారుగా కాక, భూమి హక్కులేని వ్యవసాయ కూలీగా రష్యాలో కొన్ని ఏర్పాట్లు జరిగాయి. ఇందులో "శ్రామిక దినాలు" నిర్ణయం ముఖ్యమైనది. సమిష్టి వ్యవసాయక్షేత్రంలోని పనులన్నీ చిన్న చిన్న భాగాలుగా, వరుసలుగా

రీగా జరుగుతాయి. వీనిని రైతులు వంటరిగా గాని, జట్లుగా గాని పూర్తి చేస్తారు. ఇలా చేసినప్పుడు ఎవ్వరు ఎంత పని చేసిందీ లెక్కగట్టడానికి ప్రభుత్వం "శ్రామిక దినాల" జాబితా సిద్ధం చేసింది. అది ఇలా ఉంటుంది :—

ఒక హెక్టరు (సుమారు 2.40 ఎకరాలకు లోపు) మంచును తొలగిస్తే ఒక శ్రామిక దినం పని చేసినట్టు లెక్క. 0.20 హెక్టర్లలో బీటు దుంపలు వేస్తే ఒకటిన్నర శ్రామిక దినం పనిచేసినట్టు. 0.10 హెక్టర్లలో బీటు దుంపలు చాళ్ల మధ్య చదునుచేస్తే రెండున్నర శ్రామిక దినాలు పని చేసినట్టు. 0.15 హెక్టర్లలో చేతితో ఎరువులు జల్లితే ఒకటింబావు శ్రామిక దినాల పనికి సమానం. ఇవి రోజు వారీ పని కోటాలు. యంత్రాలతో కొంతమంది పని చేసినప్పుడు కూడా ఇదే పద్ధతి. ఉదాహరణకు: ఒక యంత్ర సహాయంతో కనీసం జరుగవలసిన పని 15 టన్నుల దుంపలు తీయడం. ఇది 40 మంది సహాయంతో జరిగిందనుకుందాము. ఈ పనికి వచ్చిన రాబడి పంపిణీలో మెకానిక్‌కు రెండు శ్రామిక దినాల కూలి. సిలిండరిస్టుకు ఒకటింపావు శ్రామిక దినం కూలి. సీనియర్ స్టాకర్, జూనియర్ స్టాకర్ వగైరాలకు ముప్పావు శ్రామికదినాల కూలి పోగా, మిగిలిన 36 మందికి ఒక్కొక్కరికి ఒకటింబావు శ్రామికదినం కూలి చొప్పున వస్తుంది. ధాన్యం మాసూళ్లలో తూర్పార పట్టినందుకు ప్రతి టన్నుకు 0.9 శ్రామికదినం కూలి పనిచేసినట్టు మదింపు వేస్తారు. ఈ పనులలో కొన్ని త్వరితంగా పూర్తి చేసినప్పుడు అదనపు శ్రామిక దినం పని జరిగినట్టు లెక్కిస్తారు.

ఈవిధంగా ఇంతపని—ఇన్ని గంటలలో అనేది ఒక శ్రామిక దినంగా ప్రభుత్వం నిర్ణయిస్తున్నది. శక్తివంతులైన ప్రతి ఒక్కరు సాలునకు ఇన్ని శ్రామిక దినాలు పనిచేసి తీరాలని ఆదేశిస్తుంది. ఇవి ప్రాంతాలనుబట్టి వేర్వేరుగా ఉంటాయి. ఉదాహరణకు యుక్రేన్‌లోని ఒక సమిష్టి క్షేత్రంలో ప్రతి పురుషుడు సాలుకు కనీసం 130 శ్రామిక దినాలు పని చేయాలి. 12—16 సంవత్సరాల వయస్సు గల బాలురు సాలుకు కనీసం 50 శ్రామిక దినాలు పనిచేయాలి. ఈ కనీసపు శ్రామిక దినాల పని సాలు పొడవునా వచ్చేటట్టు వర్గీకరిస్తారు. ఉదాహరణకు జనవరి 1 నుంచి జూన్ 15 నాటికి 30 శ్రామిక దినాలకు తగ్గని పని, జూన్ 15 నుంచి ఆగస్టు 15 నాటికి 40 శ్రామిక దినాలకు తగ్గని పని. ఆగస్టు 15 నుంచి అక్టోబరు 15 నాటికి 40 శ్రామిక దినాలకు తగ్గని పని, అక్టోబరు 15 నుంచి సంవత్సరాంతం లోగా మిగిలిన శ్రామిక దినాల పని ప్రతి ఒక్కరు చేసి తీరాలి. పంటల పనుల తరుణాన్ని, పనుల తీరునుబట్టి ఈ వర్గీకరణ జరుగుతుంది. అంతేకాదు· ఇలా ఒక్కొక్కరికి నిర్ణయించిన శ్రామిక దినాలను కుటుంబాల వారీగా తీసుకొని, ఒకరి స్థానే మరొకరు పనిచేసి, కనీసపు శ్రామిక దినాల పనిని పూర్తిచేసి, కుటుంబానికి ఆదాయాన్ని రాబట్టవచ్చు. శ్రద్ధగా హెచ్చు పని చేసి కూడా అదనపు ఆర్జన తీయవచ్చు.

మొత్తంమీద రైతు కుటుంబం ఆదాయం అనేది ఆతని కుటుంబంలోనివారు చేసే "శ్రామిక దినాల" పని మీద ఆధారపడి ఉంటుంది.

అయితే ఈ పనులన్నీ ఒక ప్రణాళిక ప్రకారం జరగడానికి రైతులను బ్రిగేడ్లు, దళాలుగా విభజించి, ఫలానావారు ఫలానా పని చేయాలని ఆదేశించబడతారు. ఇందుకుగాను బ్రిగేడియర్లు, దళ నాయకులు విడిగా ఉంటారు. వారు అదనపు శ్రామిక దినాలు పనచేసినట్టు లెక్క గడతారు.

ఇక పంటలకు, పశువుల పోషణకు నిర్ణీతమైన పథకాలు, పంచవర్ష ప్రణాళికల ద్వారా నిర్ణయమైనవి ఉంటాయి. ఇవి జిల్లా కేంద్రాల నుంచి వస్తాయి. వీనిని అక్కడా— ఇక్కడా సవరించడానికి సమిష్టి క్షేత్ర నిర్వాహక సంఘానికి నామమాత్రమైన స్వేచ్ఛ ఉంటుంది. మొత్తంమీద కోటాల ప్రకారం ఉత్పత్తిని సాగించవలసి ఉంటుంది.

ఇలావున్న సోవియట్ వ్యవసాయక వ్యవస్థ ఎలా పని చేస్తున్నదో ఒక వ్యవసాయ క్షేత్రం పంటల పంపిణీనిబట్టి తెలుసుకోవచ్చు. వివరాలు ఇవి:—

ఒక సమిష్టి వ్యవసాయ క్షేత్రంలో 10,220 సెంటినర్లు (ఒక సెంటినర్ 100 కిలో గ్రాములు) పంట పండగా అందులో ప్రభుత్వానికి 3,608 సెంటినర్లు చెందుతాయి. ఇందులో రైతు ఏడాదికి ఇవ్వవలసినవి 940 సెంటినర్లు. విడిగా ముందు ఇవ్వవలసిన లెవీ 1968 సెంటినర్లు. లెక్కలు తేలిన మీదట ఇవ్వ తేలిన లెవీ 700 సెంటినర్లు చేరి ఉంది. ప్రభుత్వానికి చెల్లించవలసిన ఈ ధాన్యాన్ని, క్షేత్రంలోని ఎకరాలకు ఎకరాకు ఇంత అనే లెక్కను నిర్ణయిస్తారు. పంటలు పండకపోయినా ఇది కనీసంగా చెల్లించవలసిన కోటాగా ఉంటుంది. ఇక ట్రాక్టరు స్టేషనులకు అవి చేసిన పనులకు చెల్లించవలసింది 2640 సెంటినర్లు. వచ్చే ఏడాదికిగాను చేసి పెట్టిన పనులకు అడ్వాన్సుగా ఇవ్వవలసింది 830 సెంటినర్లు. ప్రభుత్వ శకటాలలో ధాన్యం రవాణాకు ఛార్జీ కింద 472 సెంటినర్లు. ఈ విధంగా నానా రకాలుగాను క్షేత్రంలో పండిన 10,220 సెంటినర్ల ధాన్యంలోను 7,550 సెంటినర్లు ప్రభుత్వానికి ధాన్యరూపంలో చెందుతుంది. ఇందులో ప్రభుత్వం నేరుగా తీసుకొనే లెవీ కంటె, ట్రాక్టర్ల స్టేషన్ల సర్వీసు కింద పొందే భాగం హెచ్చుగా ఉండడం గమనార్హం. అందువల్లనే ట్రాక్టరు స్టేషనులు సమిష్టి క్షేత్రాలకు ఆర్థికంగా "కీలకాలు".

ఈ క్షేత్రంలో ఇక మిగిలిన ధాన్యంలో 1,300 సెంటినర్లు విత్తనాల నిధికి, 495 సెంటినరు భీమా, కరువు నివారణ నిధికి చెందగా, మిగిలిన 875 సెంటినర్ల ధాన్యం సమిష్టి క్షేత్రంలో సభ్యులైన రైతులకు "శ్రామిక దినాల" పనిని బట్టి చెల్లిస్తారు. ఈ లెక్కను శ్రామిక దినానికి ఏ 970 గ్రాములో ప్రతి రైతుకు రాగలవు. ఇవి కాక, సమిష్టి క్షేత్రంలో మిగిలిన దుంపలు; గుడ్లు; పశుగ్రాసం వగైరాలుకూడా రైతులకు పంపిణీ ప్రకారం రాగలదు: దానినిబట్టి సమిష్టి క్షేత్రం లాభ నష్టాలను సులభంగా ఊహించుకోవచ్చు.

ఇలాంటి వ్యవస్థ, ఇలాంటి పంపిణీ ఏర్పాట్లు గల.

సోవియట్ వ్యవసాయంలో రైతు కుటుంబాల ఆర్థికస్థితి ఎలా ఉంటుందో ఫెడోర్ బిలోవ్ అనే ఆయన ఒక సమష్టి క్షేత్రం మేనేజరుగా పొందిన అనుభవంతో రచించిన ''ఎ—హిస్టరీ—ఆఫ్—ఎ—సోవియట్—కలక్టివ్ ఫారం,' అనే గ్రంథంలో ఇలా వివరించాడు:

రైతు కుటుంబాలను వానిలోని సభ్యులనుబట్టి, అందులో పని చేయుగల వారి సంఖ్యనుబట్టి, వారికి గల పశువులు, వ్యవసాయ పరికరాలనుబటి ''పటిష్టమైన''—''సగటైన'' ''నాసిరకం'' కుటుంబాలకింద వర్గీకరిస్తారు. పటిష్టమైన కుటుంబంలో అయిదుగురు (భార్య, భర్త, పని చేయుగల వయస్సు గల మరొకరు ఇద్దరు పిల్లలు) ఉంటారు. వీరికి ఒకటిన్నర ఏకరం తోట కమతం, ఒక ఆవు, ఒకటి రెండు పందులు. 15—20 కోళ్లు, తేనె టీగలు, ఒక పశువుల చావడి, ఒక ఇల్లు ఉంటుంది. వీరు తోట కమతంలో ఆర్జన ద్వారా ఒక రేడియో లేదా గ్రామఫోను, బైసికిల్ మంచి బట్టలు గృహోపకరణాలు సంపాదించుకుంటారు. ఈ ఇంటి యజమాని సామాన్యంగా ',ఉద్యోగం'' చేస్తాడుకాని పొలంలో పనికి దిగడు. సగటు కుటుంబంలో కూడా ఇందరే సభ్యులు ఉంటారు. కాని, వీరిలో పిల్లలు హెచ్చు. నాసి రకం కుటుంబంలో పని చేయుగల వ్యక్తి ఒక్క కుటుంబ యజమాని మాత్రమే ఉంటాడు. ఇతనికి ఇల్లు, తోట కమతం, కొన్ని కోళ్లు మాత్రమే ఉంటాయి.

ఇక ఈ రైతు కుటుంబాల ఆదాయం సంగతి. ఇది రెండు రకాలు. ఒకటి: సమష్టి వ్యవసాయ క్షేత్రంనుంచి వచ్చేది. రెండు: తోట కమతం ద్వారా వచ్చేది. సగటున ప్రతి కుటుంబంలోను సాలుకు మగవారు 250 నుంచి 300 శ్రామిక దినాలు, ఆడవారు 150 నుంచి 180 శ్రామిక దినాలు, పిల్లలు 50—60 శ్రామిక దినాలు. ఇలా మొత్తం కుటుంబంలో 500 శ్రామిక దినాల పని చేస్తారు. వీరికి సమష్టి కమతంలో శ్రామిక దినానికి సుమారు ఒక కిలో గ్రాము ధాన్యం చొప్పున మొత్తం 500 కిలో గ్రాములు సాలుకు వస్తుంది. అందులో కొన్ని గోధుమలు, రై, బార్లీ, జొన్నలు ఉంటాయి. దీనికితోడు బంగాళా దుంపలు, పశుగ్రాసం, కొంత నగదు కూడా వస్తుంది. ఇది వీరి ప్రధాన రాబడి.

రైతు కుటుంబాలకు ఉండే తోట కమతం సుమారు ఒకటిన్నర ఎకరంలోను పదవ వంతు ఇంటికి, పశువుల శాలకు, పండ్ల తోటకు పోతుంది. మిగిలిన దానిలో మొక్కజొన్న, బంగాళా దుంపలు, నూనె గింజలు, కూరగాయలు వేస్తారు. ఇలా వేసే పంటలకు పశు పోషణకు సంబంధం ఉంటుంది. సమష్టి క్షేత్రంలో పని చేయగా మిగిలిన కాలంలో ఈ తోట కమతంలో సాంద్ర వ్యవసాయం శ్రద్ధగా చేస్తారు. అందువల్ల సమష్టి క్షేత్రంలోకంటె నూటికి 20 సెంటినర్ల పంట హెచ్చు పండుతుంది. ఈ విధంగా తోట కమతంలో 250—300 కిలో గ్రాముల ధాన్యాలు, 1,500 కిలో గ్రాముల బంగాళా దుంపలు పండుతాయి. అయితే వీనిమీద ప్రభుత్వానికి చెల్లించవలసినవి చాలా ఉన్నాయి. వివరాలు ఇవి:

ప్రతి కుటుంబం వ్యవసాయం పన్నుకింద (స్థానికంగా పాఠశాలలు, ఆరోగ్య వసతులు సమకూర్చడానికి) 600 రూబుళ్లు, సాంస్కృతిక పన్ను (క్లబ్బులు, పత్రికలు వగైరాలకు) 50 రూబుళ్లు, భవనాలకు (సంఖ్యనుబట్టి) భీమా పన్ను 30—50 రూబుళ్లు, ప్రభుత్వ ఋణ పత్రాలు (పెద్దలకు లేనరిని) 150—200 రూబుళ్లు. నగదుగా చెల్లించవలసిన వీటన్నింటి మొత్తం సాలుకు 830—900 రూబుళ్లు (రూబుల్ అనేది రష్యా నాణెము,) కమతంలో వేసిన పంటనుబట్టి ధాన్యాలు 80—100 కిలో గ్రాములు బంగాళా దుంపలు 100—150 కిలో గ్రాములు. ఆవులు ఉంటే ఒక్కొక్క దానికి 250 లీటర్ల పాలు. కోళ్లు, మేకలుఉంటే 40 కిలో గ్రాముల మాంసం. గుడ్లు 150. వీనిని వస్తు రూపంలో ఇవ్వలేనప్పుడు వానికి సమానమైన సొమ్ము చెల్లించవచ్చు. పోతే మంచి ఆదాయం వచ్చే పండ్ల తోటలు వేస్తే పన్ను అధికంగా చెల్లించాలి. కనుక అలాంటి తోటలు రైతులు పెంచరు. పిల్లలు లేనప్పుడు 18 సంవత్సరాల వయస్సు మించిన ప్రతి యువతీ యువకుడు సాలుకు 150 రూపాబుళ్లు, పిల్లలు ఉన్నప్పుడు (ఇద్దరు) సాలుకు 50 రూబుళ్లు అదనపు పన్ను కూడా రైతులు చెల్లించవలసి ఉంటుంది. ఇవి చెల్లించనప్పుడు జప్తులు, శిక్షలు మామూలు.

ఈ విధంగా సమష్టి క్షేత్రంలో పని చేసినందున నగదుగా వచ్చేది 400—500 రూబుళ్లుకాగా, రక రకాల పన్నులకింద సుమారుగా 800 రూబుళ్లు రైతులు చెల్లించాలి. ఈ మొత్తంకోసం ధాన్యాదులు, పాలు, మాంసం, గుడ్లు, కూరగాయల విక్రయం ప్రారంభిస్తారు. ఇందులో కూడా కొన్ని వ్యత్యాసాలు ఉన్నాయి. రెండు రకాల ధరలు ఉన్నాయి. రైతులనుంచి ప్రభుత్వం కొనేటప్పుడు చెల్లించే ధర కంటె, రైతులు మార్కెట్‌లో కొనవలసి వచ్చినప్పుడు చెల్లించవలసిన ధర హెచ్చుగా ఉంటుంది. ఉదాహరణకు: రైతు విధిగా సప్లయి చేయువలసిన పాలకు లిట్టర్‌కు 3—5 కోపెక్‌లు (రష్యా నాణెము) చెల్లిస్తుంది. బకాయిపడిన పాలకు మార్కెట్ ధరగా లిట్టర్‌కు మూడు రూబుళ్ల ధర కడుతుంది. అలాగే మాంసానికి కిలో గ్రాముకు రైతుకు వచ్చేది 14 కోపెక్‌లు కాగా, రైతు చెల్లించవలసి వచ్చేది 8—10 రూబుళ్లు. గుడ్లకు రైతుకు వచ్చేది 1·5 కోపెక్‌కాగా, రైతు చెల్లించవలసి వచ్చేది 50—60 కోపెక్‌లుగా ఉంటుంది. ఇలాగే ధాన్యాదుల ధరలు కూడా. వీనిని అమ్మడానికి సమష్టి వ్యవసాయ క్షేత్రాలలోని ప్రభుత్వ దుకాణాలు, డిపోలు మినహా మరొక మార్గంలేదు. అయినా కొందరు రైతులు సమీపంలోని రైలు స్టేషనులకు వెళ్ళి పాలు, మీగడ, కోళ్లు, కూరగాయలు, తిను బండారాలు వగైరాలు రైలు ప్రయాణీకులకు హెచ్చుధరకు విక్రయించి సొమ్ము చేసుకుంటారు. దీనిని ప్రభుత్వానికి పన్నుకింద చెల్లించి, ధాన్యాలు వగైరాలు కుటుంబ ఖర్చులకు వాడుకుంటారు. ఇంకా సొమ్ము మిగిలితే దుస్తులు, గృహోపకరణాలు సంపాదించుకుంటారు.

ఇదీ స్థూలంగా సోవియట్ వ్యవసాయ వ్యవస్థ. దాని రైతుల జీవితం. అది సోషలిజమన్నా, కమ్యూనిజమన్నా వ్యవ

సోవియట్ వ్యవసాయము

సాయ రంగం పునర్నిర్మాణానికి నమూనా మాత్రం ఇదే. అయితే ఈ వ్యవస్థలోను మరికొన్ని క్లిష్ట సమస్యలు ఉన్నాయి. వాని పరిష్కారానికి రష్యాలో రకరకాల విధానా లనుసరిస్తున్నారు.

5

సోవియట్ వ్యవసాయంలో కాన వచ్చే క్లిష్ట సమస్యలు రైతులు, వారి కుటుంబ జీవితం, ఇతర కష్ట నష్టాలకు సంబంధించినవి కాదు. అధికోత్పత్తికి సంబంధించినవి. పట్టణ ప్రజలకు చౌక ధరలకు ఆహార పదార్థాల సప్లయికి చెందినవి. అందువల్లనే 1950 నుంచి ఈ సప్లయిలు పెంచడానికి సోవియట్ ప్రభుత్వం రక రకాల చర్యలు తీసుకొన్నది. వాని వివరాలు ఇవి:—

(1) 1950 లోనే అసలే పెద్దవిగావున్న సమిష్టి క్షేత్రాలను విలీనంచేసి, యగ్రోగ్రాడ్‌లు (పెద్ద వ్యవసాయ గ్రామాలు) నెలకొల్పడానికి నిశ్చయించారు. దీనితో 250 వేలుగావున్న సమిష్టి వ్యవసాయ క్షేత్రాలు 89 వేలకు తగ్గినవి. స్టాలిన్ హయాంలోనే శ్రీ క్రుశ్చేవ్ నాయకత్వాన ఈ కార్యక్రమం అమలు జరిగింది. ఆశించిన ఫలితం కలగలేదు. చివరకు దీని విరమించారు.

(2) ట్రాక్టరు స్టేషనులకు అదనపు సిబ్బందిని ఇచ్చి, వాని అధికారాలు పెంచారు. ట్రాక్టరు స్టేషనులు పని చేసే సమయంలో సమిష్టి క్షేత్రంమీద పూర్తి ఆధిపత్యం కార్య నిర్వాహకవర్గంనుంచి తొలగించి వేశారు. మొత్తంమీద ట్రాక్టరు స్టేషనులది పైచేయి చేశారు. ఈ స్టేషనుల నిర్వహణకింద రాబట్టే ధాన్యం కోటాలు పెంచారు. అయినా లాభం లేకపోయింది. చివరకు 1958 లో ట్రాక్టరు స్టేషనులను (బిల్లాకు రెండు మూడుగా ఉండేవి) రద్దు చేసి, సమిష్టి క్షేత్రాలకు వాని ఆధిపత్యం పూర్తిగా అప్పగించ పెట్టారు. అంటే ట్రాక్టరు స్టేషనులు సమిష్టి క్షేత్రాలలో విలీనమై పోయినాయన్న మాట.

(3) 1953 లో మాలెంకోవ్ నాయకత్వాన సమిష్టి క్షేత్రాలనుంచి తేలిగా తీసుకొనే ధాన్యం కోటాలను స్థిర పరిచారు. రైతుల పంటలకు చెల్లించే పంటల ధరలను బాగా పెంచారు. వ్యవసాయపు పన్నుల రేట్లు తగ్గించారు. సమిష్టి క్షేత్రాలలో స్వేచ్ఛగా వ్యాపారం సాగడానికి అనుమతించారు. అయినా అవసరమైనంతగా అధికోత్పత్తి జరగలేదు.

(4) వ్యవసాయ యంత్రాలు, భవనాలు, రసాయనిక ఎరువులు వస్తువులమీద ప్రభుత్వం పెట్టుబడులను పెంచారు. కాని క్షేత్రాలకు అవసరమైనంతగా ఎరువులు, యంత్రాలు లభ్యం కాలేదు. ఇది కూడా అధికోత్పత్తి కృషిని దెబ్బ తీసింది.

(5) శ్రీ క్రుశ్చేవ్ నాయకత్వాన 1954 లో బంజర్లను సాగుచేసి అదనపు ధాన్యాలు పండించడానికి తలపెట్టారు. 1956 నాటికి సుమారు 690—740 లక్షల ఎకరాలను సాగులోకి తెచ్చారు. అంటే రష్యాలో విత్తనంవేసే భూమి విస్తీర్ణంలో నాల్గవ వంతును కొత్తగా సాగులోకి తెచ్చారు. విశాలమైన ప్రభుత్వ క్షేత్రాలు (సోవకోజు) ఏర్పాటు చేశారు. ట్రాక్టర్లను, ఇతర యంత్రాలను రైతు దళాలను మారుమూల ప్రాంతాలకు రైతు వలంటీర్లుగా పంపారు. భూసారం తక్కువగా ఉన్నందున, వాతావరణం అనుకూలించనందున, అనువైన విత్తనాలు లేనందున ఇంకా ఇతర కారణాల వల్ల కొత్తగా సాగు చేసిన ఈ బంజర్లలో పెట్టుబడికి తగిన పంట రాలేదు.

(6) సమిష్టి క్షేత్రాలలోను, ప్రయివేటు తోట కమతాలలోను తీసుకొనే పంటల కోటాలను తగ్గించారు. ప్రయివేటు కమతాలకు పన్నులు కొన్ని సందర్భాలలో పూర్తిగా విరమించారు. కోటాకుమించి ఇచ్చే ధాన్యాలకు హెచ్చు ధరలు చెల్లించే పద్ధతి ప్రవేశపెట్టారు. చివరకు 1962 లో మాంసం, గ్రుడ్లు, మీగడ వగైరాల చిల్లర ధరలు నూటికి 30 వంతులకు, సమిష్టి క్షేత్రాలనుంచి వచ్చే వీటి సప్లయిల ధరలను నూటికి 35 వంతులకు పెంచి, రైతులకు ఆర్థికమైన ప్రోత్సాహ మిచ్చారు. సమిష్టి క్షేత్రాలలో రైతులు పని చేయవలసిన శ్రామిక దినాల సంఖ్యను తగ్గించారు. తక్కువ పని, ఎక్కువ ఆదాయం. సమిష్టి క్షేత్రంలో తక్కువ పని. ప్రయివేటు కమతంలో ఎక్కువ పని. తద్వారా హెచ్చు ఉత్పత్తి అనే ధోరణి పెంచారు. అయినా అవసరమైనంత అధికోత్పత్తి జరగలేదు.

(7) అమెరికాలో మొక్కజొన్న పంట ద్వారా పశు గణాభివృద్ధి జరగడంచూచి, శ్రీ క్రుశ్చేవ్ ఆ పద్ధతిని రష్యాలో కూడా ప్రవేశపెట్టాడు. మొక్కజొన్న వేసిన మేరకు ఇతర ధాన్యాల ఉత్పత్తి తగ్గింది. వాతావరణం అనుకూలించనందున మొక్కజొన్న పంట కూడా దెబ్బతినిపోయి, లక్షించిన ఫలితాన్ని ఇవ్వలేకపోయింది.

ఈ విధంగా రష్యాలో అధికాహారోత్పత్తికిగాను 1950 నుంచి రక రకాల ప్రయత్నాలు చేస్తూ వచ్చారు. కాని పెరుగుతున్న జనాభాకు, పారిశ్రామిక వర్గాలకు తగినంతగా ఆహార పదార్థాల సప్లయి జరగలేదు. సోవియట్ వ్యవసాయంలో స్తబ్దత ఎంతగా ఏర్పడింది క్రింది ఉత్పత్తుల జాబితానుబట్టి తెలుసుకోవచ్చు: (ధాన్యాలు, మిలియనుల టన్నులు. గుడ్లు బిలియనులు)

	1958	1959	1960	1961
గోధుమలు	76.60	69.10	64.30	66.20
జొన్నలు	16.70	12.00	18.70	24.10
పత్తి	4.30	4.60	4.30	4.50
సుగర్ బీట్	54.40	43. 9	57.70	52.50
ఉన్ని	0.32	0.36	0.36	0.37
పాలు	58.70	61.70	61.70	62.50
గ్రుడ్లు	23.00	25.60	27.40	28.90

సోవియట్ వ్యవసాయాభివృద్ధి ఈ తీరుగా ఉన్నది. కమ్యూనిస్టు ప్రభుత్వం ఎన్ని విధానాలను అనుసరించినా తనకు సరిపోగల వ్యవసాయోత్పత్తులను సోషలిస్టు వ్యవసాయంనుంచి పొందలేకపోతున్నది. అందువల్ల ఇప్పుడు మరొక కొత్త మార్గాన్ని అవలంభించ దలుస్తున్నది. అది రసాయనిక ఎరువులను విరివిగా వినియోగించి, పంటలను హెచ్చుగా పండించడం. నిజానికి

ఈ విధానం రష్యాకు కొత్తకాదు. కెమికల్ పరిశ్రమ అభివృద్ధికి పూర్వంనుంచి కృషి జరుగుతున్నది. కాగా అనుకున్న ప్రకారం ఈ ఫ్యాక్టరీల నిర్మాణమై ఎరువుల సప్లయి జరగలేదు. 1958 లో ప్రారంభించిన ఫ్యాక్టరీలలో ఇప్పటికి 15 మాత్రమే పూర్తి అయినాయి. 125 కు ఇంకా పథకాలు సిద్ధం కాలేదు. అందువల్ల పెట్టబడివున్న ఈ ఫ్యాక్టరీల పనిని ఇప్పుడు జోరుగా పూర్తి చేయ దలుస్తున్నారు.

ఈ సందర్భంలోనే మరొక సంగతి కూడా గుర్తించాలి. సోవియట్ ప్రభుత్వానికి భారీ పరిశ్రమల మోజు ఎక్కువ. పశ్చిమ రాజ్యాలు, చివరకు జపాన్ కూడా తమ మొత్తం పెట్టుబడులలో నాటికి 10—13 వంతులు రసాయనిక పరిశ్రమల అభివృద్ధికి వినియోగిస్తూ ఉండగా, రష్యా 3—4 వంతులు మాత్రమే వినియోగిస్తూ వచ్చింది. అందువల్లనే సోవియట్ రైతు ఒక హెక్టరుకు 62 కిలోగ్రాముల ఎరువు వేసి వ్యవసాయం చేస్తూ ఉండగా, అమెరికా రైతు అంతకు నాలుగు రెట్లు, ఫ్రెంచి రైతు ఎనిమిది రెట్లు, బ్రిటిష్ రైతు పన్నెండు రెట్లు ఎక్కువ ఎరువువేసి అధిక పంటలు పండిస్తున్నాడు. కనుకనే ఫ్రెంచి రైతు పంటలో సగం చొప్పున అమెరికా, బ్రిటిష్ రైతుల పంటలో మూడవ వంతు చొప్పున సగటున ప్రతి హెక్టర్ భూమికి రష్యా రైతు పండించగలుగుతున్నాడు. రైతులను వ్యవసాయాన్ని ఈ స్థితిలో ఉంచినందునే సోవియట్ ప్రభుత్వం ఈనాడు అమెరికానుంచి ఆహార ధాన్యాలను దిగుమతి చేసుకొనక తప్పని పరిస్థితి ఏర్పడింది.

5

అమెరికానుంచి ఆహార ధాన్యాలను రష్యా ఈనాడు కొనదలుస్తున్నది కనుక అమెరికా—రష్యా వ్యవసాయపు సంగతులు కొన్ని పోల్చి చూడడంవల్ల సోవియట్ వ్యవసాయం నిజ స్వరూపం మరింతగా సుబోధకమవుతుంది. అమెరికాలో కంటె నూటికి 40 వంతులు ఎక్కువగా సాగుకు లాయకీ అయిన భూమి రష్యాకు ఉంది. విత్తనం జల్లిన భూమి 1961 లో అమెరికాలో 3100 లక్షల ఎకరాలు కాగా రష్యాలో 5050 లక్షల ఎకరాలు. 1950—60 మధ్య రష్యాలో విత్తనం జల్లే భూమి విస్తీర్ణం 1410 ఎకరాలు హెచ్చింది. మంచి పొలంలో హెచ్చు పంటలు పండించడం అమెరికా లక్ష్యం కాగా, విశాలమైన కమతాలలో పంటలు పండించడం రష్యాకు అలవాటు. అమెరికాలో విత్తనం జల్లిన భూమి ప్రతి 66 ఎకరాలకు ఒక ట్రాక్టరు ఉండగా, రష్యాలో ప్రతి 432 ఎకరాలకు ఒకటి ఉంది. 1962 జనవరి నాటికి అమెరికాకు 460 లక్షల ట్రాక్టర్లు ఉంటే, రష్యాకు 120 లక్షల ట్రాక్టర్లు ఉన్నాయి. గ్రెయిన్ కంబైన్లు అమెరికకు 10 లక్షలు ఉంటే రష్యాకు 5,03,000లు ఉన్నవి. ట్రక్కులు అమెరికాకు 290 లక్షలు ఉండగా రష్యాకు 790 వేలు ఉన్నాయి. ప్రజల ఆహారపు అలవాట్లనుబట్టి పంటలు పండించడం మామూలు. అందువల్లనే రష్యాలో గోధుమలు, రై, బంగాళా దుంపలు 2773 లక్షల ఎకరాలలో పండించగా అమెరికాలో 1600 లక్షల ఎకరాలలో మాత్రమే పండిస్తారు. అమెరికా, పంటలలో జొన్నలు అధికంగా ఉంటాయి. దీని ఫలితం పశు పోషణమీద, పాలు, మాంసం సప్లయిమీద కనవస్తున్నది. ఈనాడు అమెరికాలోకంటె రష్యాలోనే హెచ్చు సంఖ్యలో పందులు, ఆవులు, గొర్రెలు, ఇతర పశుగణాలు ఉన్నాయి. కాని వీటివల్ల రష్యాలో సప్లయి అవుతున్న మాంసం తక్కువ. అమెరికాలో సప్లయి హెచ్చు. అందువల్లనే ప్రతి కుటుంబం సగటున తన ఆదాయంలో నూటికి 30 వంతుల చొప్పున పశ్చిమ యూరోపా దేశాలలోను 60 వంతుల చొప్పున రష్యాలోను ఆహారంకింద ఖర్చు చేయగా, అమెరికాలో 19 వంతులు మాత్రమే వ్యయ పరుస్తున్నది. సంఖ్యలు— పశు పోషణకు కుటుంబంలో ఆహారం ఖర్చులకు మధ్యవున్న సంబంధాన్ని, వ్యవసాయాన్నిబట్టి ప్రజల జీవన ప్రమాణం పెరగడానికి గల అవకాశాలను దీనినిబట్టి గ్రహించవచ్చు.

అమెరికాలో ఆహారానికి ఖర్చు తక్కువగా ఉండడంతో పాటు, పన్నులు ఇతర ఖర్చులు పోను తలసరి మిగిలే ఆదాయం 1933 లో 913 డాలర్లు కాగా, 1962 లో 2051 డాలర్లకు పెరిగింది. దీని ఫలితంగా నూటికి 60 పైగా అమెరికా కుటుంబాలకు స్వంత గృహాలు సమకూరాయి. నూటికి 80 కుటుంబాలు రుణభారం నిర్వహిస్తున్నాయి. నూటికి 75 కుటుంబాలకు మోటారుకార్లు లభించాయి. అది అమెరికాలో సంపన్న సమాజాన్ని ఏర్పరచింది. కాని రష్యాలో అలాంటిది (సోషలిజంలో) ఇప్పటికి (కమ్యూనిస్టు ప్రభుత్వం ఏర్పడిన 46 ఏళ్లకు) కూడా సాధ్యపడలేదు. ఎప్పటికి ఏర్పడగలదో చెప్పలేము.

ఇప్పుడే ఇంకొక సంగతి కూడా చెప్పవచ్చు. అది రైతుకు పొలానికి మధ్య ఉన్న అనుబంధం. ఆస్తి హక్కుకు సంబంధించిన సంగతి. ఈ అనుబంధం—హక్కు అమెరికాలో యథాతథంగా వుంచారు. విశాలమైన కమతాలు (ఫారంలు) వ్యక్తులు, కంపెనీల హక్కు, అధికారం, అజమాయిషీకింద ఏర్పడ నిచ్చారు. కమతాల విస్తీర్ణం దృష్ట్యా చూస్తే సోవియట్ సమిష్టి క్షేత్రాలకు వీటికి వ్యత్యాసం ఉండదు. మేనేజర్లు, యంత్రాలు, పంటల ప్రణాళికలు కూడా ఒకే రీతిగా ఉంటాయి. కాని అమెరికా కమతాలు రైతులవి. రష్యా క్షేత్రాలు రైతులవికాదు. అమెరికా కమతాలలో రైతు చొరవ, శ్రద్ధ, అభిమానం, రిస్కు, వ్యాపార దృష్టి, పోటీ ఉంది. (వ్యక్తిగత వ్యవసాయంలో సర్వత్రా ఇవి ఉంటాయి) రష్యా కమతాలలో ఇవి పూజ్యం. కనుకనే సోవియట్ వ్యవసాయం ఉత్పాదక శక్తిగా, సాంఘిక వ్యవస్థగా నిరుపయోగం అని ఇప్పటికి ధృవపడింది. రైతుల పట్ల కమ్యూనిజం దృక్పథం మారనప్పుడు ఇక ముందు కూడా విఫలమవుతుంది. అయితే తూర్పు యూరపులోని హంగరీ, పోలండు, యుగోస్లావియా, కమ్యూనిస్టు ప్రభుత్వాలలోవలె రష్యా కమ్యూనిస్టు ప్రభుత్వంలో కూడా మార్పు వచ్చి, రైతుకు సొంత కమతాలు ఇచ్చినప్పుడు మాత్రం సోవియట్ వ్యవసాయ స్వరూప స్వభావాలు మారి పోగలవు. అందాకా ఇప్పటి క్రుశ్చేవ్ వ్యవస్థ ఇంకా బహుముఖంగా కొత్త రూపాలలో తలెత్తడం తథ్యం.

గ్రంథ విమర్శలు

మాకియవెల్లీ రాజనీతి

అనువాదము:—రోణంకి అప్పలస్వామి వెల : రూ. 2.75.
ప్రాప్తిస్థానము : ఆంధ్రప్రదేశ్ బుక్ డిస్ట్రిబ్యూటర్సు, సికింద్రాబాదు, సాహిత్య అకాడెమీ రవీంద్రభవన్, న్యూఢిల్లీ–1.

మాకియవెల్లీ ఇటలీదేశస్థుడు. అతడు రచించిన గ్రంథమునకు ఇంగ్లీషు భాషా నామము "ది ప్రిన్స్". ఈ గ్రంథ మనేక కారణములనుబట్టి ఇంతటి ఖ్యాతి పొందినది. ఆ గ్రంథము "మాకియవెల్లీ రాజనీతి" యను పేరుతో రోణంకి అప్పలస్వామిగా రనువదించిరి. ఈ యాంధ్రానువాదము "యునెస్కో" సహాయముతో ప్రచురింపబడినది. "యునెస్కో" ప్రాచ్య పాశ్చాత్య సఖ్యతను పెంపొందించుటకై ప్రసిద్ధ గ్రంథ పరివర్తనమునకు బాసటయై నిలిచినది. ఆ బాసటకు కార్యరూపము నిచ్చినది సాహిత్య అకాడెమీ. అప్పలస్వామిగారి అనువాదమా బాసటకు కొక గుర్తు.

పాశ్చాత్యులు రాజనీతి నొక కళగా సంభావించిరి. ప్లేటో మహర్షి కాలమునుండి ఈనాటిదాకా రాజనీతి కోవిదులగువారు బహు గ్రంథములు రచించిరి. భారతీయులు కూడ రాజనీతిని విశాలార్థములో నొక ప్రత్యేక శాస్త్రముగా పరిగణించిరి. కౌటిలీయార్థ శాస్త్రము జగత్ప్రసిద్ధమైనది. కౌటిల్యుడే మానవులు, బృహస్పత్యులు, ఔశనసులు, పారాశరులు, ఆంభీయులు, భారద్వాజులు, విశాలాక్షుడు, పరాశరుడు, పిశునుడు, కౌణపదంతుడు, వాతవ్యాధి, బాహుదంతీపుత్రుడు మొదలగు అర్థ శాస్త్రాచార్యుల పేర్కొనియున్నాడు. భారతమునం దెల్లెడ రాజనీతి ప్రస్తావనమున్నది. కామందక నీతిసారము, శుక్రనీతివంటి గ్రంథము లెన్నియో యున్నవి. కాని ప్రాచ్య పాశ్చాత్య గ్రంథముల స్వరూప స్వభావములు భిన్నములు. భారతీయుల గ్రంథములు ప్రాయికముగా పరిపాలనా విధానమును వర్ణించును. పాశ్చాత్య గ్రంథములు (నేటి కాలమునందలి కొన్ని పరిహరించబడినను) ఇట్టివిగావు. వానిలో రాజ్య తత్త్వ విమర్శ యధికము. "రాజుకు సర్వాధికార మున్నదా లేదా? రాజ్యాధికారముయొక్క యథార్థ లక్షణము లెట్టివి? వ్యక్తి స్వాతంత్ర్యమునకు, ప్రభుత్వాధికారమునకు పరస్పర విరోధమున్నదా? లేక వీని సమన్వయము సాధ్యమగునా? సర్వోత్తమమగు రాజ్యముయొక్క లక్షణము లెట్టివి?" యను విషయములను గురించిన ప్రశంస వీనిలో విస్తారముగ నుండును!! భారతీయ గ్రంథములలో ఈ విచారణ తక్కువ. రచనా పద్ధతియందును ప్రాచ్య పాశ్చాత్య గ్రంథములు భిన్న మార్గములు చేపట్టినవి. పాశ్చాత్య గ్రంథములు విధినిషేధములతో గూడి యుండుటయేగాక తదనుగుణముగా సోపపత్తికములై యుండును. భారతీయుల గ్రంథములు సూత్రసమన్వితములై యుండును. విధి నిషేధముల హేతు విచారణ ముండదు. ఆ హేతువులను పాఠకులే యూహించికొన వలయును. కౌటిలీయార్థ శాస్త్రమును మాకియవెల్లీ రాజనీతిని పరిశీలించిన ఈ తారతమ్యము స్పష్టముగ గోచరించును.

మాకియవెల్లీ రాజనీతి అధర్మమునకు పర్యాయపదమైనది. అది అసత్యమునకు తావు. ద్రోహమునకు పుట్టిల్లు. వంచనమునకు పట్టుకొమ్మ. హింసా క్రౌర్యములకు కొలువు కూటము.

ఈ విధముగా విమర్శకులు భావించిరి. ఇందు సత్యము లేకపోలేదు. గ్రంథ ప్రశస్తికి నిదియు నొక కారణము. ఇంత మాత్రమున ఆ గ్రంథము అపఠనీయముగాదు. మాకియవెల్లీ దీర్ఘదర్శి. అతనినాటి ఇటలీ దేశము చట్టాలిపై కొట్టిన కుండ పెంకులవలె చెల్లా చెదరయుండెను. బాహ్యాభ్యంతర ప్రపంచములలో ఆ దేశము పరాభవ పరాజయముల పొందుచుండెడి. సమస్త దేశమును ఏకముఖముగా నడిపింపగల్గిన సార్వభౌము డనాడు లేడు. ఇటలీ ఏకచ్ఛత్రాధిపత్యమునకు నోచుకొనలేదు. అనాడు ఫ్రాన్సు, స్పెయినులు ఆ భాగ్యమును పొందినవి. చెల్లా చెదరయిన ఇటలీని శక్తివంతమైన సర్వసత్తాక రాజ్యముగా రూపొందించు మార్గమేది? మాకియవెల్లీ యా మార్గమును చూపెను. అందుచే అతని అన్వేషణములో సర్వసత్తాక రాజ్య సంస్థాపనా లక్ష్యమే యధికము. మాకియవెల్లీ సాధ్యమునందే దృష్టిని కేంద్రీకరించెనుగాని, సాధనముల యుక్తాయుక్త విచారణము గావింపలేదు. ఏకచ్ఛత్రాధిపత్యము స్థాపించుటకై ఏ మార్గమైనను—అది ధర్మ్యమైనను గావచ్చు—

వాంఛనీయమే. మానవ స్వభావము జుగుప్సాకరమైనదనియు, అతి హేయమయినదనియు, దుర్గుణ నిధానమనియు మాకియ వెల్లి సిద్ధాంతము. జాతీయతాసృష్టికై యేయధర్మారంభమున కైన వెనుదీయరాదనియే యతని ప్రగాఢ విశ్వాసము. తన సిద్ధాంతములు బలీయములని తార్కాణించుటకై మాకియ వెల్లి భూత వర్తమాన కాలిక చరిత్రలనుండి యనేకోదాహరణ ములను చూపును. కాని యా సిద్ధాంతములను ఖండించు టకు నతని మాదరించిన చరిత్రనుండియే యెన్నో ధర్మ బద్ధమైన యుదాహరణములను చూపవచ్చును. మాకియవెల్లి స్వకీయ సిద్ధాంతములను బలపరుచు చరిత్రనే ప్రమాణముగా చూపెనక తప్పదు. సత్య దయా ధర్మ శౌచబద్ధమై, త్రిక రణ శుద్ధిగల మానవ ప్రవృత్తి యతనికి పొడగట్టలేదా? ఒకవేళ అది పొడగట్టినను తన లక్ష్యమునకు నిరుపయోగ కరమని అతడు దానిని త్రోసిరాజనెనా? అట్లు త్రోసిరాజను టకు సమకాలిక దేశ పరిస్థితులే కారణములా? మాకియవెల్లి యంతరంగ ప్రవృత్తియే యతని రాజనీతి రూపములో వెలు వడినదా? ఈ ప్రశ్నలు పాఠకులను పీడించక మానవు. సాధన శుద్ధిలేని సార్వభౌమత్వము సంస్థాపితమయిన పిదప పరిపాల నమే రీతిగా కొనసాగవలయును? చక్రవర్తి యసిధారావ్రత మూనవలయునని, సన్నివేశోచితముగా మిథ్యాలాపియై కపట నాటక సూత్రధారి కావలయునని మాకియవెల్లి గట్టి నమ్మిక. పాలకులకు పౌరుల యార్జనముపట్ల విశ్వాసము తగదనియే యాతని తీర్పు. కాని దేశ పరిపాలనాదులలో పౌరులు భాగ స్వాములు కావలెనని మాకియవెల్లి చెప్పును. తత్ఫలితముగా మాకియవెల్లి రాజనీతి యొక్క విచిత్ర సంకట స్థితికి లోనైన నది. అతనికి అప్రధృష్యుడగు సార్వభౌమునియెడ ననురాగము కలదు. పౌరుల పరిపాలనా భాగధేయముపట్ల మక్కువ గలదు. ఈ రెంటికి ఏక సూత్రత ఘటింపజేయుట సుసాధ్యమా? ఈ పరిస్థితిని గూర్చి జార్జి హెచ్. సెబైన ఈ విధముగా వ్రాసెను. "In more modern terms it might be said that he had one theory for revolutions and another for Government. Hence he recommended despotism only in two some what special cases, the making of a state and the reforming of a corrupt state. Once founded, a state can be made permanent only if the people are admitted to some share in the Government and if the prince conducts the ordinary business of the state in accordance with law and with a due regard for the property and rights of his subjects. Despotic violence is a powerful political medicine, needed in corrupt states, and for special contingencies in all states, but still a poison which must be used with the greatest cautiom"

దీనినిగూర్చి మాకియవెల్లి భావించలేదు. అతని కా యవకాశ మునులేదు. రాజ్య వ్యవస్థ ప్రతిష్ఠించిన వాడు గాన చాణక్యున కా యవకాశము లభించినది. మాకియవెల్లి సిద్ధాంతము లాచ రణము నం దెట్లుండెడివో? ఇది యంతయు కేవలము గ్రంథ తత్త్వ పరిశీలనము.

ఈ గ్రంథమునకు "ఇటాలియన్ ఇన్స్టిట్యూట్" వారు వ్రాసిన యుపోద్ఘాతము తిలక ప్రాయముగా నున్నది. ఆనిపిస్తున్నది. "ఈతని చింతనయందు విచారము నిగ్రహ భావము అంతర్లీనమై యున్నవి. పైకి కానబడకయే పసగా లోపల ఒదిగియున్నది. అందువలన నీతని రచన రసపూరితమై యుత్తమ కావ్యమును బోలె కాంతులీనుచుండును.

మూల గ్రంథము కావ్యమువలె నుండుట గాబోలు! అప్పలస్వామిగారి యనువాదము సరళముగా నున్నది. వారె యాంగ్ల గ్రంథమును మాతృకగా గొనిరో తెలియదు. అప్పల స్వామిగారు అనువాదములో సౌలభ్యమును సాధించినంతగా సౌందర్యమును సమకూర్చలేదు. అనువాదము కష్టసాధ్యము. మూల గ్రంథ భాష, యాంధ్రభాష సమాన ప్రకృతులుగావు. కారకము, నుడికారము భిన్న భాషలలో భిన్నముగా నుండును. భావములు మూల గ్రంథస్థములే. ఆ భావములను యథా మాతృకముగా మాతృభాషకు మరల్చునప్పుడే అనువాదకుడు సేవను చేయవలయును. సమానపద సంయోజనమునందు, భాషా సహజ కారక కలితమయిన వాక్య నిర్మాణమందు, ఆంధ్రత్వముద్ర ప్రకాశింపజేయుటయందు అనువాదకుని నైపుణ్యము గోచ రించును. ఈ నైపుణ్యమువలన రచనకు రమ్యత కలుగును. అప్పలస్వామిగారి యనువాదమునకీ గుణము రావలసి నంతగా రాలేదు. ఆంధ్ర భాషా కారకము పలుచోట్ల కుంటిత మయినది. మాండలిక ప్రాబల్యమువలననో లేక లేఖక కార ణము వలననో అప్పలస్వామిగారు "ఇవ" యను దానిని "లవి" యనుదానికి మారుగా బహుస్థలములందు ప్రయోగించిరి. కొన్ని చోట్ల నిది యనుచితము. మరికొన్నిచోట్ల నిది యనర్థ కము.

ఉదాహరణములు చూడుడు: "పాలకునకు ప్రజానురాగ మును భయ భక్తులను ప్రయాసలేమ లభ్యమగును. శత్రు రాజులు తనపై దాడి చేయుటకు సాహసింపరు" — "యీయా ప్రతిష్ఠ తగ్గి మిత్రులలో కొందరు తన శత్రువు లైరి" — "దురదృష్టవశమున కార్యరంగమున కురికిన యేడవ సంవత్సరమునకే తన తండ్రి పరమపదించెను." — "రోమన్ సైన్య మంతయు తన యధీనమున నుండుటయేగాక, రోము నగరము నందలి నాయకు లందరును తనకు పదాక్రాంతులైరి." ఇట్టి వాక్యము లెన్నో యున్నవి.

యథా మూలాను వాదమగుటచే — యథా వాక్యాను వాద మౌటచే — కొన్ని చోట్ల తెలుగు వాక్యము లీడ్వబడినట్లు న్నవి. అందుచేత సొగసు ఊడిగబడినది. ఈ వాక్యము లిందు ల కుదాహరణములు. "అక్విలెయ్యాను ముట్టడించి వశపరచు కొనలేక యనేక కష్టములకు లోనైన సైన్యములు ఈయన దౌష్ట్యములు సహింపలేక, ప్రజలందరు నీయనను ప్రతిఘ

చెంది తమందములను గ్రహించి, భయమును విడి శత్రువును వధ జేసెను". "ఆలెగ్జాండరు తండ్రి కాకతో ఏటియను క్వింటి యసుచే ఓడింపబడిన మాసిడోనియా రాజు ఫిలిప్పు తన దాడి సలిపిన రోమును గ్రీసు రాజులవలె విశాలమైన రాష్ట్రములే వాడైనను ప్రజలను భయపీడితులను గావించి పట్టణముల నుంచుకొని గెలుపొందెను. చాలకాలము శత్రువులతో పోరు చేయగలిగెను". "పాండవులు చాల దూరమున నున్న గుర్తును తన బాణము తాకవలెనని ప్రయత్నించుచుండిరి. అర్జునుడు కంటెనెత్తైన స్థలమునకు పోయి బాణముచే గురి చేయుచుండెను." అప్పలస్వామి గారు గ్రాంథిక భాషానువాదము చేసిరి. మంచిదే. కాని యది వ్యవహారిక వచనా శైలిలో కూడియున్నది. గ్రాంథిక భాషకు తగిన నవ్యపదములు కిటవడినవి. ఒకటి మాత్రము నిజము. మూల గ్రంథస్థ భావములు పాఠకుల మనస్సున కెక్కు సౌలభ్యము పొందుగ నున్నది.

మాకియవెల్లీ రాజనీతి, రాజ్య తంత్ర విజ్ఞానము సమీక్షించునది గాదు. ఆ రాజ్యతంత్రము చెడి పోవుటలో కలిసిన సంగతి చేకూర్చినది. సాక్ష్యముగా నూతన దృష్టితో సమీక్షించు మాకియవెల్లి అణగారియున్న స్వతంత్రతత్వము మారు చూపెను. మాకియవెల్లి రిపబ్లికన్ సంస్థల పరతంత్రము నుండి వేర్పడి స్వతంత్రముగా పరిపాలన ప్రారంభించిన వారు అందరికంటె యెక్కువ గొప్పవారు. ఇటలీ దుస్థితిని మూలముల నివారింప బూనిన వారగుటచే మాకియవెల్లి రాజనీతి విప్లవ జనితము కొత్త్యము దేశము ముద్రతో భాసించుచున్నది. అతని తరువాత ఒకటి రెండు శతాబ్దముల దాక పాశ్చాత్య రాజ్యాంగముల సార్వభౌమత్వ స్థాపనకు తోడ్పడినవి. అందరు పాశ్చాత్యులు మాకియవెల్లి భావస్వాతంత్ర్య స్వరూపమును దర్శించినాడని అభిప్రాయపడుచున్నారు. ఇది నిజము కావచ్చు. కాని పాశ్చాత్య రాజనీతి కోణమున కాదే యీ నూతన భావధనాన్వేషి సమకూర్చినది? ఈ ప్రశ్నకు సమాధాన మెంత? తాత్కాలిక స్థితిగతులను సింహావలోకనము చేయుచున్న యువ మహర్షులవాని సత్యసిద్ధాంతములు విప్లవ జనిత భావములు వేద జల్లగల్గిరి. మాకియవెల్లి ఆ కోవకు చెందిన వారు కారు. అతని రాజనీతిలో దేశకాలావధులను దాటిన దివ్య దర్శనము లోపించినది. ఇది రాజనీతి శాస్త్రముగాదు. మరి సుశిక్షితు డగు నొక సచివుని మంత్రాంగ దక్షతను చాటుచున్నది. దీనియందు పాశ్చాత్య సభ్యతా స్వరూపము ఏమంత గొప్పగా సాక్షాత్కరించును? సాహిత్య అకాడెమీ ఈ గ్రంథానువాదమును తోడ్పడియే నూతన భావోద్రేకము చేయునందు? ఈ రెండు మాటలు సాహిత్య అకాడెమీ కార్యకలాపములకు సంబంధించినట్టివే కాని అనువాదకుని గూర్చి వేయు విమర్శ గాదు.

స్వప్న మాధురి

కర్త : మల్లాది సూర్యనారాయణమూర్తి యం. ఏ. ఆంధ్రోపన్యాసకులు, కళాశాల, నంద్యాల. వెల: రూ. 0.75

దృష్టపూర్వా అపి హ్యర్థాః కావ్యేరస పరిగ్రహాత్
సర్వేనవా ఇవాభాంతి మధుమాస ఇవ ద్రుమాః

"కావ్యార్థములు దృష్టపూర్వములైనను రస పరిగ్రహము వలన వసంత కాలమున వృక్షములవలెనే నూతనముగా భాసిల్లు" నని యానందవర్ధను పూర్వకవుల గా అలంకారికు లేనాడో పల్కిరి. చిత్ర మేమన గాని హంపీ విజయనగర దృశ్యములను గూర్చి ఎందరు వ్రాయలేదు? ఎన్ని కావ్యములు ఎన్ని ఖండ కావ్యములు వెలువడలేదు? ఐనను ఈనాడు మల్లాది సూర్యనారాయణమూర్తి గారు హంపి విజయనగర దృశ్యములను గూర్చి "స్వప్న మాధురి" యను అరువది మూడు పద్యముల లఘు కృతిని రచించిరి. కొడాలివారి హంపీ క్షేత్రము తెలియని తెలుగు వాడుండడే. అయినను? "స్వప్న మాధురి"యు చదువదగిన గ్రంథముగా నున్నది. ఈ లఘు కృతి యనుభవాల ప్రధానమైనది. హంపి విజయనగర దృశ్యములను స్మృతి పథములో సూర్యనారాయణ మూర్తిగారు అత్యద్భుతముగా చిత్రించి చూపిరి. ఆ యా స్థలములను, ఆ యా శిల్పకళాసంపద్విగ్రహ శిల్పము లను పరికించి, విద్యారణ్యాదుల దలచి, రత్నాకర మస్తకమునకు వగచి సూర్యనారాయణమూర్తి గారీ కావ్యమల్లిరి. హంపీ దర్శనము నాటి వారికి స్వప్నలోక యాత్ర. ఆ యాత్రలో వారు పొందిన మాధురి స్వప్నమాధురి. దీని ద్వారము పరిమిత మగు ఆ స్వప్నమాధురిని రసిక లోకమునకు కవిగారు కృతార్థులైరి.

"పంపా విరూపాక్ష బహు జటా జూటికా" యను శ్రీనాథుని చాటు వీ లఘు కావ్యమునకు నాంది. ఈ పద్యములో ఎత్తుగీతిని మాత్రము కవిగారు స్వతంత్రముగా రచించిరి. 'ఆంధ్ర జాతీయతా ముద్ర యున్న దొకటె ఇపుడు కాన్పించ కుండబోయెనదిగాని" యని వాపోవుటలో ఎంతేని సొగసున్నది. చాటువునందలి షష్ఠి ఈ పద్యములో ప్రథమ యైనది. కవిగారు విజయనగర శిల్పకళా ప్రాశస్త్యము చాటిరి. పంపాపతి క్షేత్రము కన్నడుల కైనను నిలయమని యావేదనము పొందిరి. శ్రీకృష్ణదేవరాయలు సాహితీ రసికతా సమృద్ధుని గొనియాడిరి. పద్య కుసుమములతో విరూపాక్షుని, విద్యారణ్య స్వామిని పూజించిరి. తుదకు అగస్త్యుడు వారణాసికి వలె

హంపికి వీడ్కోలు సలిపి ఆత్మ హృదయము నావిష్కరించి కావ్యమునకు స్వస్తి చెప్పిరి. ఇది ఈ లఘు కావ్య స్వరూపము.

మల్లాది సూర్యనారాయణమూర్తిగారు ప్రాచీన సాహితీ సంస్కార బలము గలవారు. ఈనా డిట్టివా రెందరో లేరు. భావయుక్తిశక్తి ఏపాటిదో కల్పనాశక్తియు నట్టిదే. ప్రతి పద్యము శయ్యా నిర్వహణ సౌభాగ్యము గలది. కవిగారి సంస్కృత సమాసములు పటిష్ఠ బంధము కలవి. "మునిసాలాప నిసర్గ పండిత కవిప్రోక్త నానా రసోత్తర కావ్యామృత పాన తృప్త విబుధాధ్యక్ష్యంబు", "ఆంధ్ర వసుంధరా రమణ రత్నా సర్వ రత్న ప్రవర్తిత భోగీంద్ర ఫణామణి ప్రకర కాంతి స్ఫూర్తి విద్యోతితాప్సర దేహుడు". ఇవి వారి సమాస రచనమున కుదాహరణములు. "ఆ సేతు కటక పర్యంతాంధ్ర రాజ్య రమా మణీ కల్యాణ మందిరంబో" యను పద్య మెంతో సుందరి సొగసును చాటును. ఇట్లే యీ లఘు సీసపద్యము లెన్నో గడలో పలు పోకడలు పోయినవి. 51, 52 పద్యములు కవిగారి వేదాంత వాసనా బలమునకు తార్కాణములు. "చే యెత్తి దీవించి సెల వొసంగుము స్వామి! పంపాపతీ! పోయి వచ్చెదయ్య" యన్న పద్యము శ్రీనాథుని కూర్పు నమ్ము గ్రుచ్చినట్లున్నది. సూర్యనారాయణమూర్తిగారికి పలు కూర్పు సొబగులు తెలియును. ఇంతేకాదు, శ్రీనాథ పెద్దనలు వాడిన పదములు, కూర్చిన సమాసములు, రచించిన పద్యపాదములు సూర్యనారాయణమూర్తిగారు యథా తథముగా గ్రహించిరి. ఆ కవులు కుంతల దేశ రామణీయకమును, విజయనగర సౌందర్యమును ప్రత్యక్షముగా చూచి వర్ణించిరి. ఈ కవి శిథిల విజయనగర దృశ్యములను జూచి భావనా చక్షువుతో సౌందర్యమును దర్శించి యా ప్రాచీన కవుల పలుకులలోనే వర్ణించిరి. దీని యర్థ మిది. భౌతికలోకములో నశించిపోయిన సౌందర్యము భావనాలోకములో సాక్షాత్కరించును. ప్రాచీన కవుల మాటలనే కవిగా రుపయోగించుచున్నారు గాని ప్రత్యక్షముగా చూచిన యా కవుల యనుభూతితో, భావనాబలముగా చూచిన ఈ కవి యనుభూతి అభిన్నమైనదని యర్థము. ఆ విధముగా భాసింపజేయు శక్తి పంపాపతి క్షేత్ర దృశ్యములలో నున్నదని యర్థము. ఆ విజయనగర వైభవము శాశ్వతమని తాత్పర్యము. సూర్యనారాయణమూర్తిగా రొక కథను గైకొని యొక మధుర కావ్యమును రచింపగలరని ఈ కావ్యశక్తి కల్గించు నభిప్రాయము నెరవేరగలదు. రచింతురు గాక!

— శాక్యసింహా.

ఆమె చెప్పింది

(నవల—రచయిత : శ్రీ పి. వి. సుబ్బారావు. ప్రచురణ : మహోదయ పబ్లిషర్స్, తెనాలి. పుటలు : 298. మూల్యం : రు. 5.00)

"యథార్థాన్ని మించిన నీతిగాని, మానవత్వాన్ని మించిన పవిత్రత గాని, ఏ యుగంలోనూ లేవనుకుంటాను. ఉంటే అది నీతి కాదు. అది పవిత్రత కాదు. ఆ నీతి మేడిపండు.. ఆ పవిత్రతత దానిలోని పురుగులు మాత్రమే" అని ముగిస్తూ, ఈ నవల ఏ దృక్పథంతో వ్రాయబడిందో స్పష్టంచేశారు రచయిత. ఇది 'మౌలిక మానవత్వవాద (Radical Humanist) దృక్పథం. దీనికి అవతలిమెట్టులో ఉంది అస్తిత్వ వాదం ((Existentialism) కేవలం సామూహికమూ లేక సామాజికమూ (Group or Social) అయిన విలువల మీద ఆధారపడిన దక్పథంలోని అసంపూర్ణత్వాన్ని గ్రహించి దానిమీద తిరుగుబాటు చెయ్యటంలో ఒక వ్యక్తికీ, అతని స్వేచ్ఛకూ వైశిష్ట్యానికీ, లేక కేవలం అతని అస్తిత్వానికీ, విలువనూ, ప్రాధాన్యతనూ యిచ్చిన యీ రెండు వాదాలూ ఒక మార్గానికి చెందినవే. ఇది ప్రస్తుతం సాహిత్యంలో (మన సాహిత్యంలోనే కాదు విశ్వ సాహిత్యంలో) క్రమంగా ప్రస్ఫుట మౌతున్న మార్గం.

వైజ్ఞానిక విప్లవం (Scientific Revolution) పారిశ్రామిక విప్లవం (Industrial Revolution) తెచ్చిన ఎన్నో మార్పుల్లో కీలకమైనదీ, యిప్పుడిప్పుడే స్పష్టంగా అవగత మౌతున్నదీ, మనస్తత్వ విషయం ఒక్కటుంది. అది వ్యక్తికీ, సమాజానికీ మధ్య గల సంబంధం 'మానసికంగా' ఎలా పరిణామం చెందుతూ వస్తోందనే విషయం. సంప్రదాయబద్ధమైన మత విశ్వాసాలూ, సామాజిక నియమాలూ వైజ్ఞానిక విప్లవం ద్వారా సడలిపోవటం, కృశించటం బాగా గుర్తింపబడిన సంగతే. అవి పోవటంతో మళ్ళీ ఒక సుసంఘటితమైన సామాజిక రాజకీయ వ్యవస్థ ఏర్పడటానికి అనువుగా, ఆధారంగా ప్రజాస్వామ్య సిద్ధాంతమూ, దాని తరువాత సామ్యవాద సిద్ధాంతమూ గడచిన 150 ఏళ్ళలో ఎలా మానవాళి దృష్టిని ఆకర్షిస్తూ వచ్చాయో అదీ సువిదితమే. అయితే ప్రజాస్వామ్య సిద్ధాంతం కాని, సామ్యవాద సిద్ధాంతం కాని పూర్వయుగపు మత విశ్వాసాల ప్రగాఢ శక్తినీ, ఉన్నత స్థానాన్నీ, సాంఘికంగా పొందినా, వైయక్తికంగా పొందలేకపోయాయన్న సత్యం యిప్పుడిప్పుడే గుర్తింపబడుతోంది. అందుకు కారణం అన్వేషిస్తే, తేలే విషయం :— పూర్వ యుగంలో, మతం లోకాని, రాచకీయాల్లో కాని, సామూహిక దృక్పథానికీ, వ్యక్తి దృక్పథానికీ ఒక సమైక్యత (Integration) ఉండేది. ఆ సమైక్యత విశ్వాసంమీదా, భక్తి ప్రపత్తులమీదా ఆధారపడినది; హృదయగతమైనది; దానికి హేతువాదంతో, వ్యక్తియొక్క స్వయం వివేచనతో పనిలేదు; ఉన్నా, అటువంటి వివేచన సంప్రదాయానికి ఎప్పుడూ విధేయంగానే జరిగేది; అలా జరుగనిచోట్ల సంఘాన్నే మార్చి తనవైపుకు త్రిప్పుకో గలిగేది. ఏమైనా సమైక్యతకు భంగపాటు లేదు. వైజ్ఞానిక యుగంలో హేతువాదం, స్వయం వివేచన, యివే ప్రాముఖ్యత వహించటంతో ఒక వ్యక్తి మనస్సుకూ, మరియొక వ్యక్తి మనస్సుకు సంబంధం ఉన్నా సమైక్యత మాత్రం లేదు. సమాజంలో మనుష్యుల సంబంధాలు పారిశ్రామిక విప్లవంవల్ల క్లిష్టమై, సంకీర్ణం కావటంతో, జీవన విధానంలోని వైవిధ్యంతోబాటు దృక్పథ భిన్నత్వమూ నిరవధికంగా పెరగటంలో ఎవరి విశ్వాసాలూ,

గ్రంథ విమర్శలు

ఎవరి విలువలూ వారివే అవుతున్నాయి. వాటికి తగినట్లే హేతువులూ, వివేచనా ఉంటాయి. ఈ పరిస్థితిలో సామాజిక దృక్పథానికీ, వ్యక్తి దృక్పథానికీ సమైక్యత ఏర్పడటం అరుదు. సమైక్యత బదులు సంఘర్షణే తరచూ ఏర్పడుతూ ఉంటుంది. ఉదాహరణకు సామాజిక దృక్పథంలో ముఖ్య విలువ లైన 'ప్రజాస్వామ్యాన్నీ', 'మానవ సమానత్వాన్నీ' అందరూ అంగీకరించినా, ఈ అంగీకారము కేవలము బాహ్యమే. నినాదాలకు పరిమితం. ఏమంటే అంతర్యంలో ఒక్కొక్కరూ ఈ నినాదాలకు ఒక వ్యక్తిగతమైన అర్థాన్ని, స్వార్థంతో ముడిపడ్డ దాన్ని ఆపాదిస్తారు. అలాగే సిద్ధాంతరూపేణా అందరికీ సాధారణంగా అంగీకార్యమైన ఒక సామాజిక వ్యవస్థకానీ, ప్రతిపాదన కాని ఉందంటే, దాని ననుసరించి ఒక వ్యక్తి జీవితమూ ఆచరణా సాగుతూందో లేదో, ఆ వ్యవస్థ కొన్ని పరిస్థితుల్లో వ్యక్తి ప్రకాశానికీ (Self - expression), వ్యక్తి వికాసానికీ (Self - development) అవకాశమే అవుతుందో, అఘాతమే అవుతుందో నేటి సమాజంలో చెప్పటం కష్టం. ఇదీ యీ యుగానికి విశిష్టమైన లక్షణం. పూర్వ యుగంలో 'సమాజం—సంప్రదాయం' ఒక పెద్ద అద్దం వంటిది అనుకుంటే, అందులో ప్రతి వ్యక్తీ తన ముఖం చూచు కొని అందులోనే యితరుల ముఖం చూడటానికి వీలుండేది. ఈ యుగంలో ఆ అద్దం ముక్కలుచెక్కలై పోవటంతో ప్రతి వ్యక్తికీ తన ముక్కలో తన ముఖమే కనిపిస్తుంది, కాని ఇంకొకరి ముఖం కనుపించదు. కనిపించినా వంకరగా తప్పుగా కనిపిస్తుంది. సవ్యంగా కనిపించాలంటే అవతలి వ్యక్తి దగ్గరగా వెళ్లి అతని అద్దం ముక్కలోకి తొంగిచూడటం ఒక్కటే మార్గం. అటువంటి అనుభూతి ప్రసాదించటమే సాహిత్యం యొక్క పరమ ప్రయోజనం యీ యుగంలో!

ఉదాహరణకు వివాహ వ్యవస్థ ఉన్నది; ఏకదేశమైన ప్రేమ ధర్మం ఆలంబనముగా ప్రతిపాదితమైనది ఆదర్శ దాంపత్యం. సామాజికంగా దీనికి ఎంతో విలువా, ప్రయోజనం ఉన్నాయి. వ్యక్తిగతంగా కూడా దానికి అలానే అనర్ఘ్యమైన విలువ—అందరి వ్యక్తుల విషయంలోనూ-ఉంటుందనీ, ఉండాలనీ సాధారణమైన అభిప్రాయం. కాని, ఎంతమంది విషయంలోనో, వేరువేరు కారణాలవల్ల పరిస్థితులవల్ల, అలా లేకపోవటము నిత్యమూ మన కన్నుల ముందు కనిపించే నిజం. దాన్ని మనం సహనంతో అంగీకరించలేము. ఆ వ్యక్తుల్ని గౌరవించలేము. వారిని నీతిపథ చ్యుతులుగా తీసిపారవెయ్యటమే సామాన్యమైన తీర్పు. ఎందువల్ల? వైజ్ఞానిక విప్లవం తర్వాత సమాజంయొక్క సామూహిక మనఃఫలకము ముక్కలు ముక్కలై ప్రస్తుతము వ్యక్తులమధ్య భిన్న భిన్న సంబంధాలు తప్ప ఒక అవిచ్ఛిన్న సమైక్య మానసిక దృక్పథమంటూ ఏదీ లేదనీ, ఉండటానికి వీల్లేదనీ, యింకా మనం గుర్తించకపోవటమే అందుకు కారణం! అయితే యిప్పటి దృక్పథం—మంచి చెడ్డలనూ, నీతి అవినీతులనూ నిర్ణయించేందుకు—దేనిమీద, ఏ ప్రమాణంమీద ఆధారపడాలి? అనే ప్రశ్న వెంబడే ఉదయిస్తుంది.

ఒక్కొక్కరిని ప్రత్యేక వ్యక్తిగా పరామర్శ చెయ్యటం అవసరం. సంప్రదాయబద్ధమైన లేక సమాజ ప్రతిపాదితమైన ఆదర్శాన్ని, లేక విలువలను ఒక వ్యక్తి అనుసరించలేక పోవచ్చు. కాని, ఆ వ్యక్తి 'మానవత్వానికి', లేక 'అస్తిత్వానికి' సంబంధించిన విలువలంటూ ఏవో ఉండి తీరుతాయి. అవి ఏవో పరామర్శించి మనం తెలుసుకోవాలి; అలా తెలుసుకునే ఓపిక, ఆకాంక్ష, లేనిచోట్ల కనీసం అవతలి వ్యక్తికి కూడా మనవలెనే ఒక దృక్పథమూ, విలువలూ ఉంటాయని సహనంతో గుర్తించాలి. ఇదీ ప్రస్తుత యుగంలో తప్పనిసరిగా మనుష్యుల్లో ఏర్పడవలసిన దృక్పథం. అటువంటి దృక్పథమే మనుష్యైక కుటుంబానికీ, శాంతియుత సహజీవనానికి యీ యుగంలో పునాది అవుతుంది.

ఐన్‌స్టీన్ ప్రతిపాదించి నిరూపించిన (Relativity) సాపేక్ష సిద్ధాంతము వంటిదే యిదీను! 'కాలం' అనే వస్తువుకు ప్రదేశబాహ్యంగా (Unlinked with space) అస్తిత్వం ఎలా లేదో 'కాలం' ఒక్కొక్క స్థలానికి సంబంధించి ఎలా భిన్నంగా ఉంటుందో, ఆయన ఋజువు చేసినట్లే—మనోదృక్పథం అనేది కూడా ఒక్కొక్క వ్యక్తి అస్తిత్వం మీదా ఆధారపడినదే కాని, దానికి వ్యక్తి బాహ్యంగా కేవల సమాజంమీదే (On a social abstraction) ఆధారపడిన అస్తిత్వం ఏమీలేదు, అని మనం గ్రహించాలి. ఉందనుకుంటే ఆ అభిప్రాయం, కాలాన్ని గూర్చి ఐన్‌స్టీన్‌కు పూర్వం మనకున్న అభిప్రాయం లాంటిదే అవుతుంది—అనగా కేవలం భ్రమ మాత్రమే అవుతుంది. ప్రస్తుత సమాజంలో యీ భ్రమ అభివృద్ధినిరోధకమూ, అశాంతికరమూ అని మాత్రం చెప్పక తప్పదు.

ఈ విషయాన్ని గూర్చి యింత విస్తృతంగా చర్చించటానికి కారణం, ప్రస్తుత సాహితీరంగంలో వస్తున్న మార్పు ముఖ్యంగా 'మనోదృక్పథానికి' చెందినదనీ, యీ మార్పు విశ్వశ్రేయస్సుకు, మానవుని పురోగమనానికీ భంగకరం కాదనీ సూచించే ప్రయత్నమే! నూతన దృక్పథాన్ని గూర్చి రేకెత్తు

తున్న అపోహల్ని దూరం చెయ్యటానికే! ప్రస్తుతం సమీక్షకు వచ్చిన నవల యీ దృక్పథానికి చెందినది. కాని దృక్పథం నూతనమూ, మంచిదీ అయినంతమాత్రాన రచయిత సాహితీ క్షేత్రంలో సఫలీకృతుడు కాలేదు అనటానికే యీ నవలే చక్కని ఉదాహరణ! కథావస్తువు మృణాళిని అనే ఒక సినిమా తార యొక్క సంప్రదాయ విముక్తమైన జీవితం. ఆమె వ్యక్తిత్వం విశిష్టమైనది. ఆమెలోని 'మానవత్వపు' విలువలు ఎటువంటివో నిరూపించటానికి ప్రయత్నించారు రచయిత. అలాగే వివాహ వ్యవస్థలో 'నీతి' కి కట్టుబడకపోయినా ఆమె సోదరి సుజాతా, పినతల్లి కూతురు స్వరాజ్యలక్ష్మీ 'చరిత్ర హీనులు'గా తీసివేయదగిన వ్యక్తులు కారనీ, వారిని సానుభూతితో చిత్రించటానికి ప్రయత్నం జరిగింది. మృణాళినీ రజనీకాంతుల సంబంధం సామాజిక సూత్రాలకు అతీతమైన ఒక అనుబంధం. దాని ముగింపూ వింతగా విచిత్రంగా ఉంది. కాని, అసంభావ్యమేమీ కాదు! .... అయితే రచయిత పాత్ర చిత్రణంలో గాని, మానసిక ప్రవృత్తుల విశ్లేషణంలో గాని చూపవలసిన ప్రతిభ చూపలేకపోవటం విచార్యము. కథా గమనం 'సోది' లాగ తయారైంది. చాలచోట్ల అనవసరంగా సాగదీయటంతో ఉత్కంఠ చచ్చిపోయింది; ముఖ్యమైన విషయానికి రాకుండా శాఖా చంక్రమణం జరిగింది. ఇంతా చేసి 'ఇది కల్పన' కాదు, యదార్థం' అంటూ గమ్మత్తుగా ఏదో పెద్ద సాంకేతిక విజయం (Technical Triumph) సాధించిన ట్లనుకోవటం కేవలం భ్రమ! నేటి సాహితీ రంగంలో నవల ఉద్దేశం యదార్థాన్ని చిత్రించటమే అయినప్పుడు దాన్ని యిలా చమత్కారంగా నొక్కి చెప్పవలసిన అవసరమేమీ లేదు. "అలా కాదు, నేను యదార్థం అలానే వ్రాశాను అక్షరాలా, నాకు దొరికిన వ్రాతప్రతిని అలానే ప్రకటించాను" అంటే, అందులో గొప్ప ఏమీ లేదు. సాధించిన సాహిత్యప్రయోజనమూ లేదు! తగు సంస్కారంలేని రచనకు కావ్య గౌరవం లోపించి ఊరుకుంటుంది. పోతే, యిలా గమ్మత్తుచేసి, రచయిత తాను ఒక పాత్రగా నవలలో ప్రవేశించటంవల్ల ప్రయోజనానికి బదులు అనర్థమే సిద్ధించింది. పతివ్రతలమీద నాలుగు అక్షింతలూ, నవలలో ప్రవేశం లేని తన భార్యామణిమీద విసుర్లూ, ఏదో సాహిత్య సమావేశాన్ని గూర్చి, కవులను గూర్చి అనవసరపు అభిప్రాయాలూ, యిలా ఉన్నాయి ఆ దుష్ఫలితాలు.

నవలలో శిల్పం ఎలా ఉన్నా, సుబ్బారావుగారి దృక్పథం కొత్తది. అది ఆయన చివర చెపితేగాని తెలిని రీతిగా నవలలో అంతర్గతమైంది.

దేవానామ్ప్రియ....

నాటిక—రచన : శ్రీ కె. వి. ఆచార్య. ప్రచురణ : ప్రజ్ఞా సాహితి, బచ్చేరావు వీధి, కడప. పుటలు : 76. వెల : రు. 2.00.

ఇది అయిదు 'యవనికలు' గా విభజింపబడిన నాటిక. 'రంగం' అనటానికి బదులు క్రొత్తదనం కోసం 'యవనిక' అను పదం వాడారు రచయిత. అశోక చక్రవర్తిలో కళింగ యుద్ధానంతరం కలిగిన హృదయ పరివర్తనం ఇతివృత్తము. మొదటిదైన 'ప్రస్తావన' (Prologue) చివరిదైన 'ప్రబోధము' (Epilogue) వదలిపెట్టితే నాటికలో వస్తువు 'ప్రతీకారము', 'పరివర్తనము', 'ప్రస్థానము' అనే మూడు యవనికల్లోనూ యిమిడి ఉంది.

రచయిత చేసిన కల్పన—అశోకుని అహంకారానికీ, క్రౌర్యానికీ దోహదం చేసిన దుష్టశక్తిగా (Evil genius) ఖిల్లాతకుడు అనే దండ నాయకుని పాత్ర, అశోకునిలో నిభృతమై అణగద్రొక్కబడినా అడుగడుగునా వినయంగా హెచ్చరించే కరుణా ప్రవృత్తికి ప్రతీక వంటి రాధాగుప్తుడనే అమాత్యుని పాత్ర, అశోకుని కోసమై ఖిల్లాతకుని ద్వారా జరిగిన అశోక జ్యేష్ఠభ్రాతృ హత్యాస్మృతికి ప్రతీకయై అతని అంతఃకరణను మేల్కొల్ప ప్రయత్నించే బాలకుని పాత్ర, చివర ఖిల్లాతకుని చంపి అశోకునికి దురహంకారము నుంచి విముక్తిని ప్రసాదిస్తూ ధర్మస్ఫూర్తి కలిగించే మణిఘోషుని పాత్ర—ఈ పాత్ర లన్నింటిని అశోకుని చుట్టూ సమీకరించి అశోకుని జీవితంలో ప్రధాన ఘట్టాన్నీ, అతని మనస్తత్వాన్నీ వ్యాఖ్యానించటానికి రచయిత చేసిన ప్రయత్నం మెచ్చుకోదగినదే! కానీ, మనస్తత్వంమీద దృష్టి ఎంత ప్రధానమైనా, దాన్ని వ్యక్తం చేసేందుకు కల్పించే సంఘటనల్లో కార్యకారణ సంబంధం కూడా పదిలంగా, వాస్తవంగా ఉండేటట్లు చూడటం రచయిత కర్తవ్యం. ఆ కర్తవ్యం పాటించబడలేదు ఈ నాటికలో. ఉదాహరణకి—అంతఃపుర స్త్రీలు అశోకవృక్షా లన్నింటికీ నూనె గుడ్డలు చుట్టి నిప్పు ముట్టించి వినోదిస్తున్నారట! ఈ వార్త ఖిల్లాతకుడు తీసుకురాగా అశోకుడు వెంటనే ఆ స్త్రీల నందరినీ అగ్నిలో తొయ్యమని ఆజ్ఞాపిస్తాడు. ఆ స్త్రీలు అలా ఎందుకు చేశారో, హేతు వివరణా, విచారణా ఏమీ లేదు—'అది వాళ్ళ సౌందర్య గర్వం' అని తప్ప! రచయిత ఉద్దేశంలో అశోకుడు తన అధికార గర్వంతో స్త్రీల సౌందర్య గర్వం పోటీ పడటం సహించలేడనీ, సౌందర్యంమీద ద్వేషం చూపిస్తున్నాడనీ నిరూపించటానికి కల్పించినది యీ సంఘటన. ఏదో స్వప్నంలో జరిగే అర్థంలేని సంఘటనలా ఉంది కాని, యిది యదార్థం అనే భావం ఏమాత్రమూ మనలో కలిగించదు. అలాగే బాలకుని పాత్ర, అశోకుని మనస్సులోని 'నీడ' లాగే ఉంది కాని, నిజమైన పిల్లవాడిలా లేదు..... "కల్పకోటి సంఖ్యాకమయిన కాలం మా ప్రభువు కీర్తి చితాభస్మ మయిందని బాధగా ఉంది" అనేది 'ముక్కుపచ్చలారని ముద్దుబిడ్డ' మాట్లాడే భాషేనా? .... తెలుగు రచనలో అక్కడక్కడ బాగా లొట్రుపాటు కనుపిస్తోంది. ఉదాహరణ—"కేవలము రాజ్యకాంక్షతోనూ, అధికార వ్యామోహముతోనూ, మీరు పంపిన సందేశమును సవిమర్శముగా చదివితిమి" (ఉద్దేశం : మీరు కేవలము రాజ్యకాంక్షతోనూ అధికార వ్యామోహముతోనూ పంపిన సందేశమును ...... అని) "మౌర్య సామ్రాట్టు .... మా స్వాతంత్ర్యమును ధిక్కరించుట సమంజసము కాదు.", "ప్రజల ప్రాణాలను పందెంకట్టి......" వగైరా.

రచయిత షేక్స్‌పియరు ట్రాజెడీలను—ముఖ్యంగా మాక్‌బెత్, హేమ్లెట్, జూలియస్ సీజరు నాటకాలను—ఎక్కువగా మననం చేసినట్లు తెలుస్తోంది. ఫలితం మిశ్రమైనిక టించింది. ఏమంటే అశోకుడు మొత్తంమీద ఒక 'న్యూరాటిక్' లా కనిపిస్తాడు. అంతమాత్రాన అసంభావ్య మేమీ లేదు—హిట్లర్ 'న్యూరాటిక్' కావటం అందరకూ తెలిసిన విషయమే ! ఎటొచ్చీ చరిత్రలో ప్రసిద్ధుడైన మహత్తర మూర్తిని యీ 'న్యూరాటిక్' తో సమన్వయం చేసుకోవటం కష్టం !'

—ఆర్ ఎస్.

శ్రీశైల మల్లికార్జున మహాత్మ్యము

రచయిత: పైడి లక్ష్మయ్య. శ్రీశైల దేవాలయ ప్రచురణము. 1963. పుటలు : 121 + 23 = 144. వెల : 2.00. ప్రతులకు: ఎగ్జిక్యూటివు ఆఫీసరు, శ్రీశైల దేవాలయము, శ్రీశైలము, కర్నూలుజిల్లా.

ఆంధ్రవాఙ్మయమున పాల్కురికి సోమనాథుని పండితారాధ్య చరిత్రయందలి పర్వత ప్రకరణము మొదలుకొని, అత్తలూరి పాపకవి శ్రీశైల మహాత్మ్యము వరకు—శ్రీశైల మల్లికార్జునుని గూర్చిన వాఙ్మయ మెంతయో గలదు. శ్రీశైల దేవాలయ జీర్ణోద్ధారణకు ప్రయత్నములు జరిగినవి. ఫలోన్ముఖము లగుచున్నవి. కాని, ఆ శ్రీశైల వాఙ్మయమునకు సంబంధించిన గ్రంథములలో నొక్క పండితారాధ్య చరిత్ర తప్ప తక్కినవి జీర్ణస్థితి యందే యున్నవి. ఈ సందర్భమున ఆంధ్ర పత్రికవారు, శ్రీశైల జీర్ణోద్ధరణ నిధిని తమ పత్రికా ముఖమున వసూలుచేసి సమర్పించుట, ఆంధ్రమహాజను లభినందింపవలసిన విషయము.

ఇట్టి పరిస్థితులలో శ్రీశైల దేవాలయము ఎగ్జిక్యూటివ్ ఆఫీసరును, కవిచకోర చంద్రోదయ బిరుదాంకితులు నగు శ్రీ పైడి లక్ష్మయ్యగారు, "శ్రీ మల్లికార్జున మహాత్మ్యము" అనుపేర నొక నాటకము రచించి తెలుగువారి కందించుట యభినందింప దగినది. ఈ నాటకమునందైదంకములు, ముప్పదియైదు రంగములు గలవు. ఇతివృత్తము, మల్లమ్మ యను భక్తురాలు—అత్తతోటికోడండ్ర వాతనుబడి, పలు కష్టములకు లోనై, అచంచలమగు మల్లికార్జున భక్తిచే, తన యత్తవారిని నందఱిని శ్రీశైల మల్లికార్జున భక్తులుగా నొనరించిన కథ.

ఈ మల్లమ్మ కథనే తెలుగున పండ్రెండవ శతాబ్దియందే పాల్కురికి సోమనాథుడు "మల్లమదేవి పురాణము" అను పేర ద్విపద కావ్యమును రచించినాడు—ఆ తాళపత్ర ప్రతి క్రీ. శ. 1923 వఱకు నున్నది. (చూడుడు—కీ. శే. పెండ్యాల వేంకట సుబ్రహ్మణ్యశాస్త్రిగారి వ్యాసము. సారస్వత సర్వస్వము—1923.)

తెలుగున మల్లమ కథ కొంచెము భిన్నము. మల్లమయు నొక యింటి కోడలై శివపూజ సలుపుచుండగా, అత్త తోడికోడండ్రది సహింపలేక నామెను తమ యింటికి కొంత దూరముగా నున్న పశువుల కొట్టములో పాలకుండలు మొదలైనవాటిని శుభ్రపఱచు పని నిచ్చి—అందే యుండమని శాసించిరి. ఆమెయు, ఆ కుండ గోకుడులవలన లభించిన చమురుతో శివునికి దీపారాధన చేయుచు, ఆ దీపము నెవ్వరు చూడకుండ కొట్టములో నొక మూల గోడచేర్పున నుంచెడిది. కాలక్రమమున నా గోడకు కాటుక పాఱినది.

ఇంతలో పాల్కురికి సోమనాథునికి భవులను చూచుట వలన అంధత్వము ప్రాప్తించినది. సోమనాథునికి తక్కిన భక్తులు, మల్లమ పడుచున్న కష్టములను, ఆమె శివభక్తిని గూర్చి తెలిపిరి. సోమనాథుడును మల్లమ దీపారాధన వలన నేర్పడిన కాటుక వలన తన యంధత్వము పోవునని తలంచి ఆమె గృహమునకు వచ్చుచున్నానని కబురంపగా అత్త, తోడికోడండ్రాతని రానీయరైరి. ఇంట లేదనిరి. సోమనాథుడామె యునికి నెఱిగి పశువుల కొట్టముకడ కేగగా, నామె భక్తిప్రపత్తిచే నాతని బూజించి కాటుక తాను స్వయముగా కళ్లకు పెట్టిన తోడనే, సోమనాథునికి రెండు కండ్లును విప్పారినవి. తనకు దృష్టి దానము చేసిన యీ భక్తురాలి చరిత్రము నాతడు చిరస్థాయిగ నొనరించెను.

ఈ కథను నేను[1] బసవపురాణ ద్వితీయ ముద్రణ పీఠిక యందిచ్చితిని. నేనే యీ కథను కీర్తిశేషులగు నా జనకులు సుందరము పంతులుగారి వల్లను, శ్రీశైల నివాసి, పసపుల నాగయ్యయోగిగారి వలనను విని శివశ్రీ బండారు తమ్మయ్యగారికి తెలిపితిని. వారు దీనిని తమ పాల్కురికి సోమనాథుని జీవితమున పూర్తిగా నుదాహరించి యున్నారు.

ప్రకృత గ్రంథకర్తలకీ కథతో పరిచితి యున్నను లేకపోయినను పాల్కురికి సోమనాథుని వాక్యములు పంచమాంకము, పంచమ రంగమున నీ క్రింది పద్యమున రంగనాథ కవిచే బలికించిరి.

సీ. "చిరిగిరి నిలయనే—చివనె యాండవనే" యం
చని ద్రావిడుల్ భక్తి నరుగుదేర
"సిరిగిరి మల్లయ్య పరమేశ్వరయ్య" యం
చని కన్నడిగ జనం బరుగుదేర
"మఖరజేసిరి గిరి మల్లయ రాయణం
చదె మరాఠీ పరుసరుగుదేర
చేదుకో మాతండ్రి శ్రీశైల మల్లేశ
యనుచు నాంధ్ర జనాళి యరుగుదేర
తే. కవులు గాయక పండిత గణము స్వీయ
మాతృభాషల స్తుతి గీత మాలికలను
గట్టి పాడుచు వరుదేర గాలి నడక
మదికి నాశ్చర్య మొదవెను మహిమ యేమొ.

(పుట. 103)

1. బసవపురాణము—ద్వితీయ ముద్రణము. నాచే సంపాదితము. ఆంధ్ర గ్రంథమాల ప్రచరణము—1952.

పై పంక్తులన్నియు సోమనాథుని పండితారాధ్య చరిత్రము నుండి గ్రహింపబడినవి.2 చూడుడు : పర్వత ప్రకరణము. పుటలు : 370, 380, 388.

గ్రంథకర్తలు మున్నుడి (పుట. 20) లో నాటకమునకు వలయు నితివృత్తము కర్ణాట సాహిత్యము నలభ్య మైనదని వ్రాయుటచే నందు రంగనాయకని ప్రసక్తి కలదని యూహింప వచ్చును. అందుచేత గ్రంథకర్తలు తొలుత సంగ్రహముగా, కర్ణాటభాషయందీ కథ యెట్లున్నదో తెలిపిన ఎంతో సమంజసముగా నుండెడిది. విమర్శక లోకమునకే కాక, తక్కిన తెలుగువారికీ కథ సుపరిచితము కాదుగదా.

మూల కథలో చిదానందయోగి కలడో లేడో తెలియరాదు. గ్రంథమం దచ్చటచ్చట వీర శైవ సంప్రదాయమునకు భిన్నమైన భగవద్గీతా వాక్యము లుదాహృత మైనవి. ఈ నాటకమంతయు వీర శైవ సంప్రదాయిక మనుటలో విప్రతిపత్తి యుండబోదు. ఈ నాటకము ప్రదర్శనయోగ్యమని గ్రంథమునుండియే యెఱుగనగుచున్నది. ఆద్యమైన ఆంధ్ర వీర శైవ వాఙ్మయమున కొక యలంకారముగా నిట్టి నాటకమును వెలయించిన శ్రీ పైడి లక్ష్మయ్యగారు అభినందనీయులు.

శ్రీశైల జీర్ణోద్ధరణకు పూనుకొనిన గ్రంథకర్తలు శ్రీశైలాంధ్ర వాఙ్మయ గ్రంథ పునరుద్ధరణకు గూడ పూనుకొందురుగాక!

—రావు.

రసూల్ ప్రభు శతకము

రచయిత : షేక్ దావూద్ కవి, పండితులు, ఉస్మానియా కళాశాల, కర్నూలు. సంపాదక ప్రకాశకులు : శ్రీ జాస్తి వెంకట నరసయ్య. ఉ. భా. ప్ర : విద్వాన్ కోగంటి దుర్గా మల్లికార్జున రావుగార్లు. తెలుగులో, భారతీయ దైవములను గూర్చి శతకములున్నను, మహమ్మదు గూర్చి శతకము లేకపోవుటచే తానీ కొఱత దీర్చినట్లు నివేదనలో గలదు. 'రసూల్ప్రభూ' అను మకుటము—చంపకోత్పల మాలికలు. 110 పద్యములు. శైలి ధారాళము. పుటలు: 26. వెల : 50 న. పై. ప్రతులకు : భారతీసమితి, పామర్రు, కృష్ణాజిల్లా.

శ్రీనివాసహృదయమ్

కర్త : నోరి సీతారామశాస్త్రి, ఎమ్. ఏ. బి. యల్. అడ్వొకేటు, హైదరాబాదు. ఇది యాంధ్రుల కలవేల్పైన శ్రీ వేంకటేశ్వరుని స్తుతి. పేరు సంస్కృతముతో నున్నను నిందు 108 తెలుగు తేటగీతులున్నవి. వేంకటేశ్వర మాహాత్మ్యమునకు సంబంధించిన చారిత్రక విషయము లున్నవి. భక్తి ప్రపత్తిచే కాబోలు కొన్నిచోట్ల యతులు పాటింపబడలేదు. 22 పుటలు. వెల తెలియదు. ప్రతుల ప్రాప్తిస్థానము : గ్రంథకర్త, 3—6—597, హిమాయత్ నగర్, హైదరాబాదు.

గాలివాన

రచయిత: వాడ్రేవు చలమయ్య. ఇది యొక యపూర్వ కావ్యము. ఆంగ్ల నాటక చక్రవర్తి షేక్స్పియరు వ్రాసిన "టెంపెస్టు" అను కథ యిందలి యితివృత్తము. ప్రాచీన పద్ధతిని—ఆశ్వాసాద్యంతములు లేకపోయినను నాల్గాశ్వాసములుగా విభాజ్యమైనది. ఇష్టదేవతా స్తుతి, కవిస్తుతి, కథా ప్రశంస—కృతిపతి కథనము, షష్ఠ్యంతములు చివర గద్య యున్నది. నవ్య కవితాచ్ఛాయలు గానవచ్చుచున్నవి. పుటలు: 23. పోస్టేజీ కాక పబ్లికు సంస్థలకు ఉచితము. ప్రాప్తిస్థానము: వాడ్రేవు చలమయ్య, టవునుహాలు వీధి, విశాఖపట్నం—1.

స్రవంతి

సాహిత్య మాస పత్రిక. గిడుగు రామమూర్తి పంతులు గారి సంస్మరణ సంచిక. స్రవంతి సంపుటి 10, సంచిక 9 (డిసెంబరు 1963). వ్యావహారి కాంధ్రభాషా ప్రవర్తకులు, కీర్తిశేషులు గిడుగు రామమూర్తి పంతులుగారి శతవార్షిక జయంతి సందర్భమున వెలువడినది. ఇందు శ్రీ దాశరథి, శ్రీ నారాయణ రెడ్డి, ఆకుండి లక్ష్మినరసింహం, సన్నిధానం నరసింహశర్మ అను నల్గురివి పద్య రచనలు—శ్రీ వాత్సవ, నోరి నరసింహశాస్త్రి, క్రొవ్విడి రామం, పోరనంది జగన్నాథస్వామి, శ్రీ గిడుగు సీతాపతి గార్లవి యైదు వ్యాసములు. వీని యన్నింటియందు గిడుగు పంతులుగారి కీర్తనీయ భాషా పాండితి, బహుముఖ ప్రజ్ఞ నిరూపితము లైనవి. గిడుగువారికి సంబంధించనివి కామాయని, సింహబలుడు అను మరిరెండు శీర్షికలు నిందు గలవు. పుటలు : 80. వెల : 35 న. పై. ఈ పత్రిక వలయువారు : దక్షిణభారత హిందీ ప్రచారసభ, (ఆంధ్ర) 959, ఖైరతాబాదు, హైదరాబాదు.

2. పండితారాధ్య చరిత్ర—ఆంధ్ర గ్రంథమాలా ప్రచురణము—(1939).

లేఖలు

"హిమాంశురాయి గొప్పవాడు"

భారతి సంపాదకులకు:

ఆర్యా,

నవంబరు 'భారతి' సంచికలో శ్రీయుతులు శ్రీపాద గోపాలకృష్ణమూర్తిగారు లక్ష్యలక్షణాలపు "ఆంధ్ర కవిత్వము—నవ్యాభాసికులు" అన్న వ్యాసములో ఒకచోట యిట్లా అన్నారు :

'శ్రీ శ్రీ ప్రాసక్రీడలలో 'కురాయి కంటె ఆకురాయి కంటె కీచురాయికంటె హిమాంశురాయి గొప్పవాడు'లో ప్రాసలు శ్రీ శ్రీ కోసరమే ప్రవేశిస్తాయి గాని అర్థాన్ని సాగించవు."

సుప్రసిద్ధ చలనచిత్ర నిర్మాత హిమాంశురాయి చనిపోయినప్పుడు శ్రీ శ్రీ పై నాలుగు పంక్తులు వ్రాసి జోహారు అర్పించారు. హిమాంశురాయి అంటే ఎవరో బాగా తెలిసిన వారికిగాని అందులోని అర్థం అవగాహన కాదు. అర్థం అవగాహనమైనప్పుడు స్వర్ణపదాలుగా గోచరించడం సహజమే.

అంగములన్నిటికి ఉత్తమాంగము శిరస్సు. శిరస్సుపైన తలపాగో, కిరీటమో ఉంటుంది. దానిపైన కురాయి ఉంటుంది. కురాయికి అంతటి ఉన్నత స్థానం ఏర్పడింది. రాజులు, మహారాజులు, దేవతలు తప్ప సామాన్యులు కురాయి ధరించరు. హిమాంశురాయి కూడా చలనచిత్ర నిర్మాణములో చాలా ఉన్నతమైనవాడు.

హిమాంశురాయి బొంబాయ్ టాకీస్ సంస్థను స్థాపించి అనేక పేరుగల చిత్రాలను నిర్మించాడు. భారత దేశములో మొట్టమొదటగా 'కర్మ' అను ఇంగ్లీషు చిత్రం నిర్మించాడు. అందులో ఆయనే నాయక పాత్ర ధరించాడు. ఆయన భార్య శ్రీమతి దేవికారాణి నాయికా పాత్ర ధరించింది. ఇంకా అచ్యుత్ కన్య, కంగన్, బంధన్, ఇజ్జత్, సావిత్రి మొదలగు చిత్రాలను నిర్మించాడు. అనేకమంది నూతన నటీ నటులను సృష్టించాడు. అప్పటి నటుడు అశోక్‌కుమార్ ఇప్పటికి నవ యువకుడుగానే నటిస్తున్నాడు. అనేకచిత్రాలలో 'రాయి' భార్య దేవికారాణి నాయికా పాత్ర ధరించింది.

హిమాంశురాయి నిర్మించిన అఛూత్ కన్య చిత్రం పండిత జవహర్‌లాల్ నెహ్రూ చూచి, ముగ్ధుడై ప్రశంసా పత్రం వ్రాసి హిమాంశురాయికి పంపించాడు. అప్పుడు బొంబాయ్ టాకీస్‌లో ప్రచారకశాఖలో పనిచేస్తున్న శ్రీ కె. ఎ. అబ్బాస్ (సుప్రసిద్ధ రచయిత, దర్శకుడు) ఆ జాబును పబ్లిసిటీకి (ప్రచారానికి) ఉపయోగించుకుంటానని తెలియజేశాడు. హిమాంశురాయి, పెద్దవారి జాబులను వ్యాపారసరళికి ఉపయోగించుకోరాదని వారించాడట. ఈ విషయం—శ్రీ అబ్బాసుగారే హిమాంశురాయి చనిపోయిన తరువాత బయట పెట్టాడు. నిజంగా హిమాంశురాయి కురాయికంటె గొప్పవాడు.

పనితనములో ఆకురాయి ఆఖరి పనిముట్టు. ఏ వస్తువునైన తయారుచేసిన తరువాత సానపెట్టడానికి, నగిషీ చేయడానికి ఆకురాయి ఉపయోగపడుతుంది. అట్లనే హిమాంశురాయి ఆకురాయివలెనే తాను తీసిన చిత్రాలకు సానబెట్టి నగిషీ చేసి, నాణ్యం చూచి విడుదల చేస్తాడు. విద్యాసంస్కృతిగల నటీనటులను, దర్శకులను ఎన్నుకొని, సొంతమైన ఇంపైన కథలను తీసుకొని చిత్రనిర్మాణం చేసేవాడు. చిత్రాలకు సాన పెట్టడమే కాక నటీనటులకు, టెక్నీషియన్లకు హిమాంశురాయి సానబెట్టినాడు. అందుకే హిమాంశురాయి ఆకురాయి కంటె గొప్పవాడు.

అనుకరించడం హిమాంశురాయికి గిట్టదు. కథలను కాపీకొట్టడం చేతకాదు. డబ్బింగ్ అనే మాట అప్పటికి లేనే లేదు. పాశ్చాత్య సభ్యత సంస్కృతి బాగా తెలిసినప్పటికీ కూడా భారతీయ సంస్కృతిని, గ్రామీణ సంస్కృతినీ తన చిత్రాలలో చొప్పించినాడు. అనేకమంది చిత్ర నిర్మాతలు ఒక భాషలో పేరుపొందిన చిత్రాన్ని వెంటనే కాపీకొట్టి తీస్తున్నారు. పలుకుడురాయి వలె ఒకరు చేసిన శబ్దాన్ని ప్రతిధ్వనింప చేస్తున్నారు. హిమాంశురాయి పలుకుడురాయి వంటివాడు కాడు. ఆయన కీచురాయి వంటివాడు. కీచురాయి స్వయం శబ్దగమనం కంది. దానంతట అదే శబ్దించుతుంది. కీచురాయి కంటె హిమాంశురాయి గొప్పవాడు.

శ్రీ శ్రీ మహాకవి, మహాతపస్వి. భవభూతి అన్నట్లు మహాకవుల మాటలవెంట అర్థం పరుగెడుతూ పోతుంది.

(అనంతపురం) —వి. రామకృష్ణ.

ఖేరీ యోగము

ఆర్యా,

నేను డిశంబరు భారతి 90 పుటలో ఖేరీ యోగమును గురించి వ్రాసిన సందేహమునకు తూర్పు గోదావరిజిల్లా పొడగట్లపల్లి (Via ర్యాలి) గ్రామ వాస్తవ్యులు సుప్రసిద్ధ పండితులు, సిద్ధాంతులు, నాల్గు అర్థపాలు గల మహావిజ్ఞాన భూయిష్ఠమైన మేఘసందేశ కావ్య విషయములను, 4 అర్థ

ములు గల రామాయణాంతర్గత 1000 శ్లోకములకు వ్యాఖ్యానమును 3 అర్థములు గల (చారిత్రక, వైజ్ఞానిక—వేదాన్త) భగవద్గీతా వ్యాఖ్యానమును వ్రాసిన విమర్శకాగ్రగణ్యులు అగు బ్రహ్మశ్రీ పిడపర్తి శేషాచల శాస్త్రిగారు 14—12—63 తేదీ గల లేఖలో సమాధానమును వ్రాశారు. అం దిట్లున్నది :

"లగ్నేశే పరమోచ్చస్థే సతి=లగ్నాధిపతి పరమోచ్చ భాగలయం దెచ్చటనున్నను—ధనరాశి సమన్వితే గ్రహే=ధన స్థానమందున్న గ్రహము—రాజ్యనాథేన సందృష్టే సతి=రాజ్యాధిపతిచే చూడబడుచుండగా—భేరీ యోగ ముశంతిహి=భేరీయోగముగా జెప్పుచున్నారు. ఇట్లు సమన్వయించినచో బాగుండునని తోచినది. ఇచట రాజ్యాధిపతియొక్క దృష్టి ద్వితీయమందున్న గ్రహమునకేగాని లగ్నాధిపతికి కాదని అవ్యవధానముచే చెప్పవలెను."

ఈ సమన్వయం బాగున్నదని నాకూ తోచినది. మరే విధంగానైనా సమన్వయం కుదిరితే ఎవరైనా వ్రాయగలందులకు ప్రార్థన.

(అవనిగడ్డ) కవితా కామేశ్వరశర్మ.

ఆర్యా,

భారతి (డిసెంబరు 1963) లేఖలు అను శీర్షిక క్రింద శ్రీ కవితా కామేశ్వరశర్మగారు భేరీ యోగమును గూర్చిన తమ సందేహమును తీర్చవలసినదని కోరియున్నారు. వారు సూచించిన రీతిగా ఏ లగ్నమునకు గూడ ద్వితీయము లగ్నాధిపతికి పరమోచ్చ స్థానము గాదు. అట్టి అవకాశము లేనే లేదు. శ్లోకము తప్పు అని చెప్పనక్కరలేదు. ఈ క్రింద సూచించినట్లు రెండు రకములుగా అర్థములు గ్రహించవచ్చును.

మొదటి అర్థము :—లగ్నాధిపతి పరమోచ్చ యందుండి రాజ్య స్థానాధిపతిచే చూడబడినను, లేదా లగ్నాధిపతి ధన భావమందుండి రాజ్యాధిపతిచే చూడబడినను భేరీయోగము అగుచున్నది.

రెండవ అర్థము :—లగ్నాధిపతి పరమోచ్చగతుడైనను, ధనస్థానమందున్నను, రాజ్యాధిపతిచే చూడబడినను భేరీ యోగము.

ఈ రెండు అర్థములలోను మొదటిది గ్రహింపదగినది.

బృహత్పారాశర హోరా శాస్త్రమునందు ఈ భేరీ యోగము మరియొక విధముగా అభివర్ణింపబడినది.

శ్లో. సభలే భాగ్యపే భేరి ఖగైః స్యాంత్యోదయాస్తగైః
సబలే భాగ్యపే వా. సౌ కేంద్రే శుక్రేజ్య లగ్నపైః.

నవమాధిపతి బలవంతుడై యుండగా సమస్త గ్రహములు 12, 1, 2, 7 భావములను ఆశ్రయించినను, నవమాధిపతి బలవంతుడై గురు, శుక్రులు, లగ్నేశుడు కేంద్రముల నాశ్రయించినచో భేరీ యోగము అగుచున్నది.

భేరీయోగము యొక్క రీతిలోనే భిన్నభిన్న అభిప్రాయములు కలవని తెలియుచున ది.

లగ్నాధిపతికి ధన భావము పరమోచ్చ మగుట అసంభవమే యగుటవల్ల, అర్థ వ్యాకోచము ద్వారా నేను సూచించిన విధముగా సమన్వయించుకోవచ్చునని తలంచుచున్నాను.

(కదిరి) సి. హెచ్. వీరభద్ర రావు.



విసయంబును ఘనవిజ్ఞానము
సజ్జనుల కెప్పుడును సహజములు
విడువని యాసలు వేవేలు చింతలు
జడులకు నెంతును సహజములు.

— తా. అన్నమయ్య

Printed & Published For Nageswara Rao Estates (Private) Ltd , bv S. Radhakrishna at The AndhraPatrika Press 6 & 7. Thambu Chetty Street, Madras-1
Acting Editor : S. Radhakrishna